The landowners/persons interested therein are further called upon to surrender or deliver the possession of the subject land to the undersigned, failing which the possession of subject land will be taken with police assistance on expiry of the period of 60 days.

**Sd/- CALA & Joint Collector**
**Ananthapuramu**


# నెల్లూరు జిజిఎహెచ్‌లో భద్రత కరువు చిన్నారి కిడ్నాప్.. పట్టించుకోని అధికారులు

**నెల్లూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త- వైద్యం** నెల్లూరు జిల్లాకే రిఫరల్ ఆసుపత్రిగా ఉన్న ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి(జీజీహెచ్)లో రోగులకు, చిన్నారులకు భద్రత కరువైంది. నగరంలోని రామకోటయ్య నగర్‌కి చెందిన తిరపతమ్మ అనే మహిళ కడుపు నొప్పితో ఆమె బిడ్డ సన్నీతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం వారం రోజుల క్రితం చేరింది. తిరుపతమ్మను ఆమె భర్త ఏడాది క్రితమే విడిచివెళ్లిపోవడంతో ఆమె, బిడ్డ ఉంటున్నారు. ఆసుపత్రిలో చేరిన అదే రోజు వైద్యులు ఆమెకు మందులు రాసిచ్చి వెళ్ళమని చెప్పారు. అయితే ఆమె ఇంటికి వెళ్లకుండా గత రెండు రోజులుగా తన బిడ్డ కనిపించడం లేదంటూ ఆసుపత్రి ప్రాంగణంలోనే ఉంటూ ఆసుపత్రి ప్రాంగణమంతా రెండు రోజుల నుంచి బిడ్డ కోసం కలియ తిరుగుతూ చివరకు ఆసుపత్రి ప్రాంగణంలోనే ఉన్న అవుట్ పోలీసు స్టేషన్ పోలీసులకు తన బిడ్డ కనిపించడం లేదని ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో ఆమెకు తోడుగా ఉంటున్న నాలుగేళ్ల మగ బిడ్డను మంగళవారం సాయంకాలం కొంత మంది వ్యక్తులు కిడ్నాప్ చేశారు.

జిల్లాలో సంచలనంగా మారిన ఈ సంఘటనతో లోపాలు మరోసారి వెలుగు చూశాయి. ప్రభుత్వ ఆసుపత్రి దాదాపు 130 మంది సెక్యూరిటీ గార్డులు, మూడు షిఫ్టుల్లో పనిచేస్తున్నపటికి రక్షణ చర్యలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఒంటరిగా ఉన్న ఆ మహిళ బిడ్డపై కన్నేసిన రాజమండ్రి ప్రాంతానికి చెందిన వారిగా భావిస్తున్న కొంత మంది ఆ బిడ్డను తమకు ఇస్తే భాగా చూసుకుంటామని ఆ తల్లిని కోరారు.

అయితే ఆమె అందుకు అంగీకరించలేదు. బిడ్డని ఇచ్చే ప్రసక్తే లేదని ఆమె తేల్చి చెప్పారు. దీంతో కిడ్నాపర్లు గత నాలుగైదు రోజులుగా ఆసుపత్రి ఆవరణలోనే తిరుగుతూ ఆ బిడ్డకు తినుబండారాలు ఇస్తూ మచ్చిక చేసుకున్నారు. అక్కడే ఆ బిడ్డకు వారే స్నానం కూడా చేయించేవారు. ఈ క్రమంలోనే ఆ చిన్నారిని కిడ్నాప్ చేసి తీసుకెళ్లారు. **ఆసుపత్రి సిబ్బంది హస్తం:** ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ ఆ బిడ్డ కిడ్నాప్ కు సహకరించాలని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. డబ్బులు తీసుకొని సహకరించారని ఆ బిడ్డ తల్లి ఆరోపిస్తుంది. సమగ్ర విచారణ జరిపించి కిడ్నాప్‌కు సహకరించిన సిబ్బందిపై చర్యలు చేపట్టాల్సిన పెద్ద ఆసుపత్రి అధికారులు మిన్నకుండిపోవడం ఆందోళన కలిగిస్తుంది. ఇప్పటికైనా తగు చర్యలు చేపట్టి ఆ బిడ్డను తల్లి చెంతకు చేర్చాల్సిన అవసరం ఉందని, ఆమెతో పాటు ప్రజలు కూడా డిమాండ్ చేస్తున్నారు. ఆ బిడ్డ ఆచూకీ కోసం నాలుగో పట్టణ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# వైకుంఠద్వార దర్శనం అనుభూతి – తిరుమలలో ప్రముఖులు

**తిరుమల,డిసెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని వైకుంఠద్వార దర్శనంలో దర్శించుకోవడం గొప్ప అనుభూతినిచ్చిందని ప్రముఖులు తెలిపారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్‌లో లోక్‌సభ పార్లమెంటరీ ఎస్టిమేట్స్ కమిటీ సభ్యులు, తెలంగాణా ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ వైకుంఠ ద్వారంలో శ్రీవారిని దర్శించుకున్నారు.


**GOVERNMENT OF INDIA**
**MINISTRY OF ROAD TRANSPORT AND HIGHWAYS**

**Public Notice**

**Announcement of Award for acquisition of land for construction of a National Highway for Land owners/ persons interested therein**

Kind attention of all landowners/ interested persons is invited to the Notification dated 02-02-2023 issued under Section 3A of the NH Act, 1956 for acquisition of land for construction of Tadipatri bypass of 2 lane with paved shoulders on NH-67 stretch of land from Km 0.000 to Km 6.277 of (Tadipatri Bypass Section) and the Gazette Notification **No. 1982 dated 01-05-2023** issued under Section 3 D of the NH Act., 1956 and published in the following newspapers:

| Sr. No. | Notification | Names of the Newspapers in which published | Date of Newspaper |
|---|---|---|---|
| 1 | Section 3A | 1. Vaartha Telugu Daily<br>2. Hans English Daily | 05.02.2023<br>05.02.2023 |
| 2 | Section 3D | 1.Gazette No. 1985 | 01.05.2023 |

It is informed that the undersigned has announced the Award in respect of the lands acquired in **Sajjaladinne Village of Tadpatri Mandal** under Section 3 G of the NH Act, 1956 vide **Award No.11/2023 dated 19-07-2023.** The land acquiring agency (MORTH/NHAI NHIDCL) has placed the requisite amount of compensation at the disposal of the undersigned. Notices have also been issued to the concerned landowners/interested persons as required under Section 3E of the NH Act, 1956.

Accordingly, all the concerned landowners/ interested persons are hereby informed/ notified through this additional **Public Notice** that the Compensation amount is hereby offered to all the landowners. further, it may be noted that:

- The compensation amount in respect of all such landowners, who have already submitted their Bank account details, is being credited to their respective bank Accounts through RTGS;
- The landowners, who have not submitted their Bank Accounts details, may do so immediately in the office of the Revenue Divisional Officer, Ananthapuramu and the amount shall be credited to their accounts within one week of the receipt of such Bank Account details.
- All other claimants entitled to receive the compensation amount to submit Bank Account details to Revenue Divisional Officer, Ananthapuramu on any working day between 10:00 AM to 5:00 PM within a period of 60 days.

It may further be noted that since the amount of Compensation has been determined an tendered to the concerned landowners/persons interested therein through this additional public notice, any failure to collect the compensation amount would be to their account and the amount shall be deemed to have paid on expiry of this period of sixty days from the date of publication of this notice.

The landowners/persons interested therein are further called upon to surrender or deliver the possession of the subject land to the undersigned, failing which the possession of subject land will be taken with police assistance on expiry of the period of 60 days.

**Sd/- CALA & Joint Collector**
**Ananthapuramu**

నేర్చుకున్న దాంట్లో ఒక గ్రాము ఆచరణలో పెట్టేందుకు పది గ్రాముల ఇంగిత జ్ఞానం అవసరం.

-ఆల్బర్ట్ కామూ

# పేదరికమే మూలం!

చేసిందని చెప్పుకోవడం సులభం. కాని చెప్పింది చేయడం మాత్రం ఎంతో కష్టతరం. అలా హామీలిచ్చి ఆ తర్వాత మాటమార్చిన నేతలెందరో కాలగర్భంలో కలిసిపోయారు. కేవలం కొందరు మాత్రమే ఇచ్చిన మాటను నిలబెట్టుకొని ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకొని చిరస్థాయిగా నిలిచిపోతారు. అందుకే మాట ఇచ్చే ముందు అన్నికోణాల్లో ఆలోచించి ఆచరణయోగ్యమా? కాదా? అందుకు తగిన వనరులు ఉన్నాయా? తదితర అంశాలన్నీ పరిశీలించుకొని మాట ఇవ్వాలి. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన విషయంలో పాలకులు మాటలు నిలబెట్టుకోలేకపోతున్నారు. చట్టాల మీద చట్టాలు చేశారు. ఎందరో అధికారులను నియమించారు. అవేమీ ఆశించిన ప్రయోజనాలు చేకూర్చడం లేదు. ఇందుకు ప్రధాన కారణం అమలులో త్రికరణశుద్ధి లేకపోవడమనేది కాదనలేని వాస్తవం. చట్టాలు చేసేటప్పుడు నిబంధనలు విధించేటప్పుడు ఉన్న శ్రద్ధ ఆచరణకు వచ్చేసరికి ఉండడం లేదు.అందుకే ఈ వ్యవస్థ రోజురోజుకు పెరిగిపోతున్నది. కరోనా రక్కసి ప్రభావం విద్యారంగంపై కూడా ముఖ్యంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలపై తీవ్రంగా చూపింది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది విద్యార్థులు, మరీ నిరుపేదల పిల్లలు బడిబాట మానేసి బాలకార్మికులుగా అవతారం ఎత్తారు. ఆర్థిక వసతులు లేకపోవడం, కంప్యూటర్, వాట్సాప్ ఫోన్లు కొనలేక, కొన్నా సాంకేతిక పరిజ్ఞానం లేక, ఇవన్నీ ఉంటే ఇంటర్నెట్ సౌకర్యం లేకపోవడంతో చాలా మంది విద్యార్థులు చదువుకు స్వస్తి చెప్పారనే చెప్పొచ్చు. ఆ తర్వాత పాఠశాలలను తెరిచినా ఆవైపు చూడడం లేదు. ఇప్పటికీ వ్యవసాయ పనుల్లోనో, పరిశ్రమల్లోనో కార్మికులుగా జీవనం గడుపుతున్నారు. దీంతో బాలకార్మిక వ్యవస్థ మరింత పెరిగిపోయిందని చెప్పొచ్చు.అప్పుడప్పుడు అధికారులు దాడులు చేసి ఈ కూపంలో ఉన్న బాలకార్మికులను బయటకు తీసుకువచ్చి స్వగ్రామాలకు పంపినా తిరిగి వారు ఏదోరకంగా మళ్లీ అక్కడికే చేరుకుంటున్నారు. ఇందుకు ప్రధాన కారణం ఈ వ్యవస్థ నుంచి బయటకు తీసుకువచ్చిన బాలకార్మికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలోపాలకులు విఫలమవడమే. క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను పరిగణనలోకి తీసుకొని నిర్దిష్ట చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. ఇది ఎన్నోఏళ్ల నుంచి జరుగుతున్నా చాలా మంది అధికారులకు తెలిసినా పాలకులను నమ్మించేందుకు కాగితాలమీద ఏదో రాసుకొని కాలం గడుపుతున్నారు. ఆనాటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ నుండి నేటి ప్రధాని నరేంద్రమోడీ వరకు రాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణ, అబ్దుల్‌కలాం తదితర పెద్దలెందరో బాలలపట్ల అత్యంత ప్రేమాభిమానాలు చూపిన వారే. ఈ బాలలే భావిభారత పౌరులని, వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆశించినవారే. మరెన్నో పథకాలు, కార్యక్రమాలు చేపట్టి ప్రోత్సహించినవారే. రాజ్యాంగ నిర్మాతలు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. రాజ్యాంగంలోని 24వ అధికరణ బాలకార్మిక వ్యవస్థను సమూలంగా వ్యతిరేకిస్తున్నది. పద్నాలుగు సంవత్సరాల్లోపు వయసుగల పిల్లలను వ్యక్తులు కానీ, సంస్థలు కానీ పనిలో పెట్టుకోకూడదని నిర్దేశిస్తున్నది. రాజ్యాంగంలోని 39(ఇ) అధికరణ కూడా ఇదే విషయాన్ని స్పష్టంగా పేర్కొంటున్నది. లేత వయసులో ఉన్న పిల్లలను వారి వయసుకు మించిన పనుల్లో పెట్టకూడదని రాజ్యాంగ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. తల్లిదండ్రులు కూడా తమ ఆర్థిక అవసరాల నిమిత్తం పిల్లలను వయసుకు మించిన పనుల్లో నియమించరాదని రాజ్యాంగ నిబంధనలు ఘోషిస్తున్నాయి. మరొకపక్క ప్రమాదాలకు అవకాశం ఉన్న పరిశ్రమలు, గనుల వంటి ప్రదేశాల్లో బాలకార్మికులను నియమించరాదని మరో చట్టాన్ని కూడా తీసుకువచ్చారు. రాజ్యాంగ నిర్దేశాలు, చట్టాలున్నా అంతగా ఫలితం లేకపోగా బాలకార్మిక వ్యవస్థ అంతకంతకు పెరిగిపోతున్నది. ఆ తర్వాత కూడా ఎన్నో చట్టాలు తీసుకువచ్చారు. బాలలను పనుల్లో నియమించుకునేవారిపై క్రిమినల్ కేసులు పెట్టి జరిమానాలతో పాటు జైలుశిక్ష కూడా విధిస్తామని ప్రకటించారు. మరొకపక్క ఆకస్మిక దాడులు నిర్వహించి వెట్టిచాకిరితో మగ్గిపోతున్న బాలలెందరినో బయటకు తీసుకువచ్చారు. కానీ వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో విఫలం కావడంతో తిరిగివారు తమతమ పాత పనులవైపే మొగ్గు చూపుతున్నారు. కోట్లాది రూపాయలు నిరుపయోగం అవుతున్నాయి. చట్టాలు తెచ్చామని సంబరపడితే సరిపోదు. అవి అమలుకు అవసరమైన సిబ్బందిని, వాతావరణ పరిస్థితులను కల్పించాలి. తల్లిదండ్రులే తమ పిల్లలను నాలుగు డబ్బులకోసం ఇలాంటి పనుల్లో చేర్పిస్తున్నారన్న వాదనలో వాస్తవం ఉంది. లేతవయసులో చదువు సంధ్యలతో ఆడుతూపాడుతూ కళ్లముందు ఉండాల్సిన పిల్లలు ఎక్కడో కన్పించని ప్రాంతాలకు పనికోసం పంపుతున్న ఆ తల్లిదండ్రులు ఎంతటి మానసిక క్షోభకు గురవుతున్నారో ఒక్కసారి మనసుపెట్టి ఆలోచించాలి. ఆ పిల్లలు చేయరాని, చేయలేని, చేయకూడని పనులు ఎన్నో చేస్తూ ఇంకెన్నో బాధలు అనుభవిస్తున్నారనే విషయం కూడా తల్లిదండ్రులకు తెలియంది కాదు. అయినా వారి ఆర్థిక పరిస్థితులు నోరు విప్పనీయడం లేదు. ఇందుకు కేవలం ఆ కుటుంబాన్ని పట్టిపీడిస్తున్న దారిద్ర్యమే ఏకైక కారణం. ఆ కోణంలో ఆలోచిస్తే కొంతమేరకైనా ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది.

# భూహక్కు చట్టంలో చిక్కులు వీడేనా?

**న్యాయపరిధి నుండి తొలగించి అధికారులకుహక్కులు కట్టబెట్టే యత్నం ఈచట్టం ద్వారా ప్రభుత్వాలు చేస్తున్నాయి.అసలు న్యాయ శాస్త్రంపై అవగాహనలేని అధికారులు భూ వివాదాలను పరిష్కరించే హక్కులు ఎలా నిర్ణయిస్తారు అనే దానికి వివరణలేదు. ఈ హక్కు చట్టం కోసం కొత్తగా ఏర్పాటుచేసే టైట్లింగ్ ఆథారిటీ వ్యవస్థ కోసంచేసే ఖర్చును విస్తృత పరిధిలో న్యాయస్థానాలు ఏర్పాటు చేయడంపై పెడితే సివిల్ క్రిమినల్ కేసులు సత్వరమే పరిష్కరించబడటానికి అవకాశం ఏర్పడుతుంది. రాజకీయ జోక్యాన్ని నివారించే అవకాశం కలుగుతుంది.**



రుద్రరాజు

ప్రపంచ బ్యాంకు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సర్వే 2019 లెక్కల ప్రకారం ఆస్తి రిజిస్ట్రేషన్ విషయంలో భారత్ 154వ స్థానంలో ఉంది. అంతేకాక 66 శాతం సివిల్ కేసులు భూమికి సంబంధించినవే కోర్టుల్లో పెండింగ్ ఉన్నాయి. చట్టాలను అమలు చేసే విషయంలో ఇండియా 163స్థానంలో ఉంది. ఈ నేపథ్యంలో న్యాయవ్యవస్థను పటిష్ట పరిచేవిధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నించకుండా వీటి సత్వర పరిష్కారానికి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కోసం దేశంలోనే మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో భూ హక్కుల చట్టం ఎపి ల్యాండ్ టైట్లింగ్ చట్టం 2023ని అక్టోబరు 31నుంచి అమల్లోకి తెస్తూ ప్రభుత్వం ఇటీవల జీవో నంబర్ 512 జారీ చేసింది. ప్రజల స్థిరాస్తులను డిజిటలైజ్ చేయాలన్న కేంద్ర ఆలోచనకు అనుగుణంగా నీతిఆయోగ్, భూమికి సంబంధించిన ఒక విధానాన్ని రూపొందించి చేసిన సూచన మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ భూహక్కు చట్టాన్ని తీసుకువచ్చింది. భూమి హక్కులకు సంబంధించి ప్రస్తుతం మనరాష్ట్రంలో 30కిపైగా రికార్డులున్నాయి. గ్రామస్థాయిలో 1బి,అసైన్‌మెంట్, ఈనాం వంటి 11 రిజిస్టర్లు ఉన్నాయి.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కొన్ని,సర్వేకార్యాలయంలో మరికొన్ని, సబ్‌రిజిస్ట్రార్, పంచాయతీ, మున్సిపాల్టీ కార్యాలయాల్లో భూములకు సంబంధించి వివిధరికార్డులను నిర్వహిస్తున్నారు. అటవీ, దేవాదాయ, వక్ఫ్‌వంటి పలు శాఖల్లోనూ భూముల రికార్డులు ఉన్నాయి. ఇన్ని రికార్డులు ఉన్నా చట్టపరంగా ఏదీకూడా తుది రికార్డు కాదు.ఈ రికార్డుల్లో పేరున్నా వేరేవాళ్లు అది తనదని అప్పీల్ చేసుకునే అవకాశం ఉంది.భూ యజమానికి తన భూమి తనదనే పూర్తి భరోసా లేదు. ప్రభుత్వ గ్యారంటీ కూడా లేదు. ఇటువంటి పరిస్థితులలో టైట్లింగ్ చట్టం ద్వారా భూ యజమానులకు తమ భూములపై భరోసా వస్తుందని భూ యజమాని హక్కులకు పూచీ ప్రభుత్వానిదే అని ఈ చట్టం చెబుతోంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూమి హక్కు చట్టం భూ వివాదాలకు పరిష్కారం చూపకపోగా మరింత సంక్లిష్టం చేస్తుందన్న విమర్శలు వస్తున్నాయి. ఈ చట్టం అమలు తీరుతో ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండాపోతుందన్న ఆక్షేపణలు వ్యక్తమవుతున్నాయి. భూమి, స్థిరాస్తి వ్యవహారాలు అంటేనే చాలా సంక్లిష్టమైనవి, సున్నితమైనవి. విస్తృత వ్యవస్థలు పనిచేస్తున్నా ఎన్నోరకాల సమస్యలువాటి విషయంలో వేధిస్తుంటాయి. అయితే ఈ చట్టం ద్వారా ఒకేసారి పరిష్కారిస్తాం అని చెప్పడంలో ఔచిత్యం ఏమిటో అర్థం కావడంలేదు. రెవెన్యూవ్యవస్థపై ప్రజల్లో ఎంత విశ్వసనీయత ఉందో అందరికీ తెలిసినదే.ఏ చిన్నపని కావలన్నా ఆఖరికి మంత్రివర్యులు సైతం సిఫార్సు చేసినా వాళ్లకు లంచాలు చెల్లిస్తే కానీ పనికాదు అనేది సర్వ విదితమే.నేడు సివిల్ కోర్టుల చుట్టూ తిరుగుతున్న చిన్న,సన్నకారు రైతులు అందరూ రెవెన్యూ వారు వేసిన చిక్కుముడులే కారణం కాదా? ప్రస్తుతం దేశంలోగల ఏ రాష్ట్రాలలో పరిశీలించినా అక్కడి పోలీసు, రెవెన్యూ సిబ్బంది విధివిధానాలను పక్కన పెట్టి అధికారంలో ఉన్న రాజకీయ నాయకుల ఆదేశాలను తు.చ తప్పకుండా పాటిస్తున్న ఘటనలు నిత్యం మనం అనేకం చూస్తూనే ఉన్నాం.అంతేకాదు స్వయం ప్రతిపత్తిగల రాజ్యాంగ సంస్థలు కూడా కొన్ని రాజ్యాంగ ఆశయాలను పక్కనపెట్టి అధికార ప్రభుత్వాల ఆజ్ఞలను శిరసావహిస్తున్న ఘటనలు కూడా తక్కువేం కాదు. ఇటువంటి సమయంలో ప్రభుత్వాలచే నియమింపబడిన అధికారులు రాజకీయ పలుకుబడి ఉపయోగిస్తే ప్రజల ఆసక్తి భద్రత ఏముంటుంది? ప్రభుత్వ లక్ష్యం ప్రజల హక్కులకు భద్రత కల్పించడమా లేదా సివిల్ న్యాయస్థానాల జోక్యంలేకుండా కార్యానిర్వాహకశాఖ ఆధిపత్యాన్ని నిరూపించుకోవడమా అనే విషయంలో సందేహాలు మొదలయ్యాయి.హక్కుల పరిరక్షణకు



న్యాయశాఖపై ప్రజలకు గలనమ్మకాన్ని తొలగించి కార్యనిర్వహకశాఖ చొరబాటు చేసినట్లేకదా. ఇది రాజ్యాంగ బద్ధమా? అవినీతిని ప్రోత్సహించడంకాదా? దీనిద్వారా భూ వివాదాల్లో సివిల్ కోర్టులు జోక్యం చేసుకునే అవకాశాన్ని లేకుండా కట్టడి చేయడం అంటే న్యాయశాఖలో కార్యనిర్వహక వర్గం చొరబాటు చేయడమే అవుతుంది. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాలతో సంబంధం లేకుండా స్థిరాస్తి హక్కుల వివాదాల పరిష్కారం న్యాయవ్యవస్థ పరిధి నుంచి తొలగించి, సహజ న్యాయసూత్రాల ఆధారంగా తీర్పులు ఇవ్వడం జరుగుతుందని చట్టంలో పేర్కొన్నారు. సహజ న్యాయం అంటే అధికారుల విచక్షణ మేర తీర్పులు ఇవ్వడమే అవుతుంది.ఈ సహజ న్యాయతీర్పులలో రాజకీయ ఒత్తిళ్లు ఏర్పడితే సామాన్య ప్రజానీకానికి ఏ విధంగా న్యాయం జరుగుతుంది. ప్రస్తుతం నెలకొన్న వివాదాలకు సంబంధించి తీర్పులు రావడంతో జాప్యం జరుగుతున్న మాటవాస్తవమే.దీనికి కారణంకోర్టులు, న్యాయవాదుల సంఖ్య తక్కువగా ఉండటమే.ప్రజల స్థిరాస్తిని కాపాడాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే సివిల్ కోర్టుల సంఖ్యనుపెంచి, వాటిద్వారా కేసుల విచారణను వేగవంతం చేయాలేతప్ప సివిల్ కోర్టులవల్ల ఆలస్యం అవుతుందనే సాకుతో రెవెన్యూ ట్రిబ్యునల్స్ అధికారులకు విస్తృత అధికారాలను కట్టబెట్టడం ఎంతవరకూ సబబు? న్యాయశాస్త్రాలపై సరైన పరిజ్ఞానంలేని అధికారులు భూ యాజమాన్య హక్కులను ఎలా నిర్ణయిస్తారు అనేప్రశ్నలకు ఈచట్టంలో సమాధానం లేదు.గతంలో సుప్రీంకోర్టు భూ యాజమాన్య హక్కులను రెవెన్యూ అధికారులు నిర్ణయించలేరని స్పష్టమైన తీర్పునిచ్చింది. దానికి భిన్నంగా హక్కులను తేల్చే బాధ్యతను టైటిలింగ్ చట్టం ద్వారా రెవెన్యూ అధికార యంత్రాంగం చేతిలో పెట్టి సివిల్ న్యాయస్థానాలకు అవకాశం లేకుండా చేయడం అనేది సుప్రీం తీర్పును రాష్ట్ర ప్రభుత్వం విస్మరించినట్లేకదా. ప్రజాస్వామ్యానికి మూలస్తంభమైన న్యాయ వ్యవస్థ ద్వారానే ప్రజల ఆస్తులకు హక్కులను నిర్ధారించే అవకాశం ఉన్నప్పుడే వారికి న్యాయం జరుగుతుంది అనడంలో ఎటువంటి సందేహంలేదు. అలా కాకుండా ఎలాంటి న్యాయ పరిజ్ఞానంలేని రెవెన్యూ అధికారులు ప్రజల ఆస్తులకు హక్కుల నిర్ధారించే చట్టాన్ని అమలుచేస్తే చిన్న సన్నకారు రైతులు ఆస్తులను కోల్పోయే ప్రమాదం లేకపోలేదు. భూ వివాదంలో ఉన్నా, లేకున్నా రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి ఎవరో ఒకరి పేరుతో టైటిల్ రిజిస్టర్లో చేర్చే అవకాశముంది. రిజిస్టర్లో పేరు నమోదు ముసుగులో చిన్న,సన్నకారు, పేద, దళిత రైతుల భూములు ఆక్రమించే ఆస్కారం కూడా లేకపోలేదు. రికార్డు ఆఫ్ టైటిల్స్‌లో ఒసారి యజమాని పేరు నమోదు చేసిన తర్వాత రెండుసంవత్సరాలలోపు దానిపై ఏ విధమైన అభ్యంతరాలు రాకపోతే ఆ యజమానే హక్కుదారుడు అని నిర్ధారణచేస్తూ తిరుగులేని సాక్ష్యంగా పరిగణించడాన్ని న్యాయనిపుణులు తప్పుపడుతున్నారు. ఎందుకంటే రైతులలో ఎక్కువమంది చిన్న,సన్నకారు రైతులు ఉంటారు. వీరిలో అత్యధికులు నిరక్షరాస్యులు కావడం వలన ఏ రికార్డుల్లో ఏ పేరుఉంది అనేది ఎవరైనా చెబితే తప్ప తనకు తానుగా తెలుసుకోలేరు.తెలిసే సమయానికి రెండు సంవత్సరాలు పూర్తయితే వాళ్లపరిస్థితి ఏమిటి?సామాన్య ప్రజానీకం తమ ఆస్తుల హక్కుల విషయంలో ఏర్పడిన అభ్యంతరాలు జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో ఏర్పాటయ్యే రెవెన్యూ ట్రిబ్యునల్లో తేలకపోతే అంతిమంగా హైకోర్టులో పిటిషన్ వేసుకోవాలి. దీనికయ్యే ఖర్చును సామాన్యులు భరించగలరా అనే విషయాన్ని ఈచట్టం పరిగణనలోనికి తీసుకోలేదు. రెవెన్యూ అధికారుల తప్పులవలనే చాలామంది రైతులు భూహక్కులను కోల్పోయి సివిల్ కోర్టుల చుట్టూ తిరుగుతున్న నేపథ్యంలో మరలా ఆ రెవెన్యూ అధికారులకు భూమిశాశ్వత హక్కులు కల్పించే అధికారాన్ని కట్టబెట్టడం ఎంతవరకూ సమర్థనీయం.ఈచట్టం వలన భూ యజమానులకు హక్కుల విషయంలో ఎన్నో ప్రయోజనాలు లభిస్తాయి.అవి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతూ ఉన్నప్పటికీ వాటి లక్ష్యం మాత్రం వేరొకటి ఉంది. అదేమిటంటే న్యాయస్థానాలను ప్రభుత్వాలు ఏవిధంగానూ ప్రభావితం చేయలేవు. అదే అధికారులను అయితే తమ ఒత్తిళ్లద్వారా సామాన్యులకు అన్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టవచ్చు. అందుకే న్యాయపరిధి నుండి తొలగించి అధికారులకుహక్కులు కట్టబెట్టే యత్నం ఈచట్టం ద్వారా ప్రభుత్వాలు చేస్తున్నాయి.అసలు న్యాయ శాస్త్రంపై అవగాహన లేని అధికారులు భూ వివాదాలను పరిష్కరించే హక్కులు ఎలా నిర్ణయిస్తారు అనే దానికి వివరణలేదు. ఈ హక్కు చట్టం కోసం కొత్తగా ఏర్పాటుచేసే టైట్లింగ్ ఆథారిటీ వ్యవస్థ కోసంచేసే ఖర్చును విస్తృత పరిధిలో న్యాయస్థానాలు ఏర్పాటు చేయడంపై పెడితే సివిల్ క్రిమినల్ కేసులు సత్వరమే పరిష్కరించబడటానికి అవకాశం ఏర్పడుతుంది. రాజకీయ జోక్యాన్ని నివారించే అవకాశం కలుగుతుంది●

కాలం డబ్బుతో సమానం అంటుంటారు. కాదు అది అంతకంటే విలువైనదే.



నెపోలియన్

ఒక వ్యక్తి గుణగణాలు పరీక్షించి చూడాలంటే అతనికి అధికారం ఇచ్చి చూడాలి.



అబ్రహం లింకన్

# నెమ్మదించిన ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలు!

కోలాహలం రామ్‌కిశోర్

బిజెపి ప్రభుత్వం కేంద్రంలో 2014న అధికారంలోకి వచ్చింది. ఆనాటి నుంచి ఇప్పటివరకు దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థల పెట్టుబడులను ఉపసంహరించే విషయంపై తన దృష్టి నిలిపింది. దానికి అనుగుణంగా ఇప్పటివరకు ఈ అమ్మకాల ద్వారా సాధించిన నికర విలువ సుమారు రూ. 4,30,336 కోట్లుగా ఉంది. వాస్తవానికి ఈ పదేళ్లకాలంలో ప్రభుత్వరంగ కంపెనీలో వాటాలను విక్రయించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం సేకరించాలి అనుకున్న మొత్తం రూ. 9,42,925 కోట్లు. అయితే ఈ విషయంలో ఉద్యోగ, కార్మిక సంఘాల నుంచి తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమైంది. దానితో ప్రభుత్వానికి ఆశించిన స్థాయిలో కొనుగోళ్లదారుల నుండి ఆశించిన ప్రతిస్పందన దొరకలేదు. దీనితోపాటు స్టాక్ మార్కెట్‌లో ఒడిదుడుకులు ఇతరత్రా తలెత్తిన పరిస్థితులు కూడా అనుకూలించకపోవడంతో దాదాపు సగం లక్ష్యాల సాధనకే కేంద్ర ప్రభుత్వం పరిమితం కావలసి వచ్చింది. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణే ధ్యేయంగా ముందుకు అడుగులు వేసిన కేంద్ర ప్రభుత్వం ఎయిర్ ఇండియా, నీలాచల్ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఎన్.ఐ.ఎన్.ఎల్) కంపెనీలతోపాటు ఇతర కంపెనీలను అమ్మివేసి, ప్రభుత్వం తన పంతాన్ని నెరవేర్చుకుంది. అయితే ప్రభుత్వ ఆధీనంలో నష్టాల ఊబిలో కూరుకుపోయిన ఎయిర్‌ఇండియా, నీలాంచల్ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ కంపెనీలను టాటా గ్రూప్ చేజిక్కించుకొన్న కొద్ది కాలంలోనే, అవి ఇప్పుడు నిలకడగా రాణిస్తూ లాభాల బాటపడుతూ ఉండడం ఆశ్చర్యం కలుగుతుంది.అంటే ప్రభుత్వరంగంలో మేనేజ్‌మెంట్ ఈ విషయంలో సమర్థవంతంగా పనిచేయక విఫలం కావడాన్ని మనం గమనించాలి. గత సంవత్సరం జులై నెలలో రూ.12,100 కోట్లకు ఎన్.ఐ.ఎన్.ఎల్‌ను టాటా స్టీల్ లాంగ్ ప్రొడక్ట్స్ కొనుగోలు చేసింది. అయితే ఏప్రిల్, సెప్టెంబర్‌లలో ఆ సంస్థ రూ. 3000 కోట్ల రెవెన్యూను సాధించడం విశేషం. ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో శిధిలమై, తుప్పు పట్టిపోయిన యంత్రాలతో కళావిహీనంగా మారిన ఎన్ఐఎన్ఎల్ ప్లాంటును కేవలం 90రోజుల్లోనే పునరుద్ధరించడం చెప్పుకోదగ్గ విశేషం. వర్తక, వ్యాపార కంపెనీలపై ప్రైవేట్ రంగానికి ఉన్న శ్రద్ధాసక్తులు ప్రభుత్వరంగ సంస్థలో అధిక వేతనాలను పొందుతూ కూడా మేనేజ్‌మెంట్‌కు,అక్కడ పనిచేసే సిబ్బందికి లేకపోవడం శోచనీయం.రాష్ట్రీయ ఇస్పాత్ నిగంలిమిటెడ్ లేదా వైజాగ్‌స్టీల్, ఐడిబిఐ అమ్మకాలు కేంద్ర ప్రభుత్వానికి సాధ్యపడట్లేదు. ఆశించినస్థాయిలో ఆదరణలేకున్నా ఎయిర్ ఇండియాను ఎలాగోలాగా అమ్మి చేతులు దులుపుకున్న కేంద్ర ప్రభుత్వం వైజాగ్ స్టీల్ విక్రయం విషయంలో మాత్రం పప్పులుడకలేదు. ఇక్కడ కార్మికుల నుంచి భారీస్థాయిలో నిరసనలు, ధర్నాలు వెల్లువెత్తాయి.వామపక్షాలు,సామాన్య ప్రజల మద్దతుతో ఆందోళనలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఎన్నికలు దగ్గరపడుతూ ఉండడంతో ఈ ఆర్థిక సంవత్సరం ఈ సంస్థల జోలికి కేంద్ర ప్రభుత్వం వెళ్లకపోవచ్చు. అలాగే ఐడిబిఐ బ్యాంక్ సేల్ విషయంలోనూ,చివరకు ప్రభుత్వరంగసంస్థ ఎల్ఐసి సాయంతీసుకోవాల్సి వచ్చింది.ఈ బ్యాంకు ప్రైవేటీకరణకు ప్రభుత్వ నిబంధనలు, రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా అనుమతులు కూడా అడ్డంకిగా ఉంటున్నాయి. అందువల్ల ఇప్పడికిప్పుడే ఐడిబిఐ బ్యాంక్ ప్రైవేటీకరణ ప్రసక్తి కూడా ఉండకపోవచ్చు. అలాగే ముందుకు కదలని బిపిసిఎల్, ఎస్.సి.ఐ, ఎన్ఎండీసీ స్టీల్ లిమిటెడ్ వంటి భారీ పెట్టుబడుల ఉపసంహరణలు ఈ ఆర్థిక సంవత్సరంలోనే ఎస్ఎస్‌సిఐ,ఎన్‌డిసి స్టీల్ లిమిటెడ్, బిఈఎంఎల్, అలాగే హెచ్.ఎల్.ఎల్.లైఫ్ కేర్, ఐడిబిఐ, బ్యాంకుల వ్యూహాత్మక వాటావిక్రయాల లక్ష్యాలు కూడా ఉండకపోవచ్చు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యం రూ.51,000 కోట్లు కాగా,ఇప్పటిదాకా సమకూరింది రూ. 10,049 కోట్లు మాత్రమే. గడిచిన పదేళ్లలో సమీకరించిన రూపాయలు రూ.4.30లక్షలకోట్లలో మైనార్టీ స్టేక్ సేల్స్ తో 3.15లక్షల కోట్లు కాగా ఆర్థిక వ్యవహారాలపై కేబినెట్ కమిటీ ఆమోదంఉన్నా ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ, పెట్టుబడి శాఖ నుండి గ్రీన్‌సిగ్నల్ రాకపోవడంతో నిధుల సమీకరణ నెమ్మదించింది. వచ్చే యేడాది జరిగే లోక్‌సభ ఎన్నికలు ముగిసిన తర్వాతే మళ్లీ ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ విషయం ఊపందుకొనే సూచనలు కనిపిస్తున్నాయి. ●

# ప్రజావాక్కు



### పుస్తక పఠనం అవసరం

పుస్తకం హస్త భూషణం అని ఏనాడో చెప్పారు పెద్దలు. అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞాన దీపంతో జీవితంలో వెలుగు నింపేది చదువు మాత్రమే. దానికి మన ముందు తరం పెద్దలు ప్రపంచవ్యాప్తంగా ఎన్నో భాషలు, ఎన్నో ప్రాంతాల గ్రంథాలను పరిశోధించిశ్రమకోర్చి మనకందించిన అపారమైన జ్ఞానసంపద పుస్తక రూపంలో ఇంతకు మునుపు ఎన్నో పురాతన గ్రంథాలయాల్లో ఉచితంగా చదువుకోవడానికి లభించేది. కాలక్రమేణా వాటికి ఆదరణ తగ్గడంలో చాలావరకు మూతపడ్డాయి.టెక్నాలజీ పెరిగిన కారణంగాను,ఆసక్తి లోపించడంవల్ల పుస్తక పఠనం తగ్గిపోయింది.వితండవాదాలకు, విపరీత ధోరణులకు అలవాటుపడి అక్షరాస్యునికి, నిరక్షరాస్యునికి తేడా లేకుండా పోతుంది.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### బిజెపికి ప్రత్యామ్నాయం కాంగ్రెస్సే

**తాము** దేశాన్ని రాష్ట్రాలను బాగు చేస్తున్నామని ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తమది సుపరిపాలన అని అందుకే మూడు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో గెలుపొందామని గొప్పలు చెప్పుకుని సంబరపడ్డారు నరేంద్ర మోడీ.అంతటితో ఊరుకోక ఓడిన కాంగ్రెస్ పార్టీకి సుద్దులు చెప్పి అవమానించారు.ఓడిపోయిందని తక్కువ చేసి మాట్లాడారు. తాము గెలిచామన్న అహంకారాన్ని ప్రదర్శించారు. అయితే కాంగ్రెస్‌పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోలేదు. మూడు రాష్ట్రాలలోను బిజెపికి ప్రధాన పోటీదారుగా నిలిచింది. బిజెపికి వ్యతిరేకంగా చాలా పార్టీలు పోటీ చేసినా మూడు రాష్ట్రాలలోను రెండోస్థానం,ప్రతిపక్షహోదా కాంగ్రెస్ పార్టీకి దక్కాయి. అదే పదివేలు.

-ఎమ్.ఎన్.శర్మ, హైదరాబాద్

### అధికారం ఒక్కరి సొత్తుకాదు

**తొమ్మిదేళ్లపాటు** పాలించామని బిఆర్ఎస్‌కిఇప్పుడు కాంగ్రెస్‌కి ఇలా ప్రజలు ఎవరికి అవకాశంఇస్తే వారే అధికారంలోకి వస్తారు. పార్టీల భవిష్యత్తు మొత్తం ప్రజల చేతుల్లో ఉంటుంది.పాలకులనుపార్టీలను మారుస్తూవారు అధికార బదలీ చేస్తూ ఉంటారు. ఎల్లకాలం ఒకరినే అధికారంలో ఉంచటమనే పనివారు చేయరు.అంతా వారిష్టమే.ప్రజాస్వామ్య దేశంలో కర్త, కర్మ, క్రియ, ప్రజలే.

-మిథునం, హైదరాబాద్

### కొలనూరును మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి

**పంతొమ్మిదివందల** ఇరవైఏడులో రైల్వేస్టేషన్, 1960 దశకం లోనే పెద్దపెల్లి జిల్లా కొలనూరులో ఉన్నత పాఠశాల సబ్‌పోస్ట్ ఆఫీస్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం,పశువైద్యశాల మొదలగు ప్రజోపయోగ ప్రభుత్వ సంస్థలు ఏర్పాటుచేశారు. వీటికి అదనంగా ఆనాటికాలంలోనే ఆర్ఎంపి వైద్యసౌకర్యాలు ఉన్నగ్రామం. చుట్టు పదిఊళ్లకు కనీస వైద్య సౌకర్యాలులేని రోజుల్లోనే ఇక్కడి నుంచే ప్రాథమిక వైద్యం అందించబడేది.ఇంతేగాక ప్రైవేట్ బస్సు సౌకర్యంకూడా ఆ రోజులలోనే కలిగిఉన్నది. ఐదు రైల్వే లైన్లు, మూడు ఫ్లాట్‌ఫారాలు కలిగి ఉన్న క్రాసింగ్ రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్సులు,ఇతరప్రైవేట్ రవాణా సౌకర్యాలు కలిగిన ప్రధాన గ్రామం. రోడ్డురవాణా సౌకర్యం నిరంతరంగా అంతరాయం లేకుండా కొనసాగుటకు రైల్వే లైన్లపై ఫ్లైఓవర్‌కు అనుమతి లభించింది.ఇన్ని సౌకర్యాలు ఉన్న కొలనూరును మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, కొలనూరు

### కట్టడి చేయాలి

**కేరళలో** కొత్త సబ్ వేరియంట్ వెలుగు చూసింది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కొవిడ్-19 కేసులు పెరుగుతున్నాయి. రానున్నది పండుగల సీజన్. వైరస్ విజృంభించడానికి అవకాశాలు ఉన్నాయి.ఇవన్నీ ఆందోళన కలిగించే విషయాలు. ఈనేపథ్యంలో కరోనా సమయంలో తీసుకున్న జాగ్రత్తలు అందరూ తీసుకొని కరోనాన్నికట్టడి చేయాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### ఉచిత ప్రయాణం సబబే

**మన** రాష్ట్రంలో మహిళలకు ఆర్.టి.సి బస్‌లలో ఉచిత ప్రయాణాన్ని ప్రభుత్వం కల్పించింది. కాని ఇందులో కొన్ని ఇబ్బందులు కూడా వచ్చే అవకాశం ఉంది. ఈ పథకాన్ని పేద, మధ్య తరగతి మహిళలకు మాత్రమే వర్తింపచేయాలి. గవర్నమెంట్ ఉద్యోగాలుచేసే మహిళలకు ఈ పథకం అవసరం లేదు. అంతేకాక పనిపాటలేకుండా తిరిగే మహిళల సంఖ్య ఎక్కువైపోతుంది.కేవలం ఆర్డినరీ బస్సులకు మాత్రమే ఉచిత ప్రయాణం అని ప్రకటిస్తే మెట్రో బస్సుల్లో రద్దీ ఎక్కువగా ఉండదు. ఉద్యోగాలు చేసేమహిళలకు ఇబ్బంది ఉండదు. మహిళలకు అవసరాన్ని బట్టే ఉచితప్రయాణాలు కల్పించాలి. ఉచిత ప్రయాణానికి సమయాన్ని కూడా కేటాయిస్తే బాగుంటుంది. ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# వృద్ధులపై పెరుగుతున్న వేధింపులు!



మేకిరి దామోదర్

మనుషుల మధ్య బంధం లేకపోతే ఈ సమాజమే లేదు. అలాగే అణువుల మధ్య బంధం లేకపోతే వస్తువుకు రూపంలేదు. మానవ సంబంధాల్లో ముఖ్యమైనవి సామాజిక, మానసిక బంధాలు. అవి పరస్పర సహకారం, మానవత్వంతో నిండుకున్నప్పుడు సర్వజనులకు సౌభాగ్యం.అదే లోక కళ్యాణంగా మారుతుంది. వ్యక్తుల మధ్య సంబంధాలు ఎంత బలంగా ఉంటే సమాజంఅంత దృఢంగా ఉంటుంది. సమాజ సంక్షేమానికి, అభివృద్ధికి, మానవీయతకు సత్సంబంధాలు పునాదులు అవుతాయి. అవి కొరవడినప్పుడే బంధాలు బలహీనపడతాయి. దానితో స్వార్థం పెచ్చరిల్లి అమానుష, అమానవీయ ఘటనలతో సమాజంలో సామాజిక స్పృహ కొరవడుతుంది.ఇది వ్యక్తుల మధ్య, కుటుంబాల మధ్య, రాష్ట్రాల మధ్య, దేశాల మధ్య కావొచ్చు. కలిస్తేనే ప్రగతి పరిణతి, లేదంటే? అగాధాలు పెరిగిపోయి విడిపోయి,పడిపోతాయి. మనిషి పేగు బంధాలతో పుట్టి, ఆ తర్వాత వివాహ బంధం, మైత్రి తదితర సంబంధాలతో జీవితం కొనసాగుతుంది. ఈ బంధాలు కలుస్తుంటాయి, విడిపోతుంటాయి. ఇంకొన్ని రుణానుబంధాలు రుణం తీరగానే ముగిసిపోతాయి. మళ్లీ కొత్తవి సంతరించుకుంటాయి. ఇదే జీవిత సత్యం. ఏ బంధమైనా 'మనం, మనది' అనే భావన ఉన్నంతవరకు సాఫీగా జీవితం సాగుతుంది. అలా కాకుండా 'నేను -నాది' అనే అహంభావం పెరిగితే బంధాలు విచ్ఛిన్నం అవుతున్నాయి. ఇది నేటి సమాజానికి, భావితరాలకు క్షేమంకాదు. నేటి ఉరుకులు, పరుగుల జీవితంలో సంపాదనపై ఉన్న మక్కువ దానిని సంపాదించిన వృద్ధులపై లేకపోవడం శోచనీయం. యుక్త వయసులో శక్తియుక్తులను,సుఖసంతోషాల్ని త్యాగంచేసి, జీవితమంతా బంధాల కోసం ధారపోసి ఆలసి వయసు పెరిగిపోవడంతో అనారోగ్య సమస్యలు, ఆస్తులు కూడగట్టినా ఆలనా, పాలనా చూసుకునేవారు లేని ఒంటరి జీవితం. ఇవే నేరగాళ్లకు అవకాశంగా మారుతున్నాయి.



ఒంటరిగా ఉండే వృద్ధులపై దాడులు, వేధింపులు ఓవైపు. మరోవైపు ఆర్థిక నేరాలు పెరుగుతున్నాయి. అనారోగ్యం, ఇతర రుగ్మతలతో బాధపడడం చూసి దగ్గరవుతున్న మోసగాళ్లు ఈ రూ.కోట్ల విలువైన ఆస్తులు, స్థలాలు కొట్టేస్తున్నారు. సంతకాలు ఫోర్జరీ చేసి ఆస్తిమార్పిడి చేయించుకుంటున్నారు. కొన్నేళ్లుగా రాష్ట్రంలో ఈ తరహా నేరాలు వరుసగా పెరుగుతున్నాయి. నిందితుల్లో ఎక్కువమంది సొంత కుటుంబ సభ్యులు, సమీప బంధువులు సన్నిహితులుగా మెలిగే వారే ఉండటం గమనార్హం. ఆస్తికోసం తల్లిదండ్రులనే స్పృహ లేకుండా కన్న వాళ్లే వేధింపులు, దాష్టీకాలు, హత్యలకు దిగుతున్న సందర్భాలు కొన్నైతే, ఏం చేసినా ఎదురు తిరగలేరన్న ధీమాతో ఆస్తులు కాజేయాలని కొందరు ప్రబుద్ధులు ఈ తరహా మోసాలకు తెగిస్తున్నారు. ఇంకొందరు దర్జాగా స్థలాలు, ఇళ్లు ఆక్రమిస్తున్నారని పోలీసుల పర్యవేక్షణలో తేలింది. జాతీయ నేర గణాంకాల సంస్థ 2022 ప్రకారం గత యేడాది తెలంగాణలో 60ఏళ్లు దాటిన వృద్ధులు బాధితులుగా 2,181 నేరాలు నమోదయ్యాయి. ఈ మొత్తం 1,001 కేసులు ఫోర్జరీ, నమ్మకద్రోహం, మోసం బలవంతంగా ఆస్తులు స్వాధీనం చేసుకోవడం వంటి ఘటనలే ఉన్నాయి. అంటే దాదాపు 45.8శాతం ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన నేరాలే అని తెలుస్తుంది. బలవంతంగా ఆస్తుల స్వాధీనం,ఫోర్జరీ మోసాల్లో దేశంలోనే తెలంగాణ తొలిస్థానంలో నిలుస్తుంది. 941 నేరాలతో మహారాష్ట్ర రెండవ స్థానంలో ఉంది. మరే ఇతరరాష్ట్రాల్లో ఈ స్థాయిలో నమోదు కావడం లేదు.మొత్తంగా 60యేళ్లు దాటిన వృద్ధులపై జరిగే నేరాల్లో దేశంలోనే తెలంగాణ నాలుగోస్థానంలో ఉంది. మధ్యప్రదేశ్ 6,187,మహారాష్ట్ర 5059, తమిళనాడు 2376 వరుసగా తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. గత మూడేళ్లలో గణాంకాలను పరిశీలించగా రాష్ట్రంలో యేటా 10నుంచి 20శాతం చొప్పున నేరాలు పెరగడం ఆందోళన కలిగిస్తుంది.వృద్ధులపై జరిగే నేరాల్లో మెజార్టీ కేసుల్లో బాధితులు ఫిర్యాదు చేసేందుకు వెనకాడుతున్నారని పోలీసులు చెప్తున్నారు. ప్రస్తుతం నమోదయ్యే నేరాలు సగానికికంటే తక్కువేనని బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే ఈసంఖ్య మరింత పెరుగుతుందని అంటున్నారు.గత యేడాది వృద్ధులపై జరిగిన 389 నేరాల్లో ఒక్క ఆధారం లభించలేదు. 253 కేసులు తప్పని తేలడం,సరైన సౌకర్యాలు లేక వీగిపోయాయి.సమాజంలో విలువలు,నైతిక ప్రవర్తన మృగ్యమవుతుంది. ఆధునిక టెక్నాలజీ మనుషుల్లో బంధాలను, మానవత్వాన్ని పెంపొందించలేవు. మహనీయులుగా కాకపోయినా కనీసం మనుషుల్లాగా బతకండి. వృద్ధులు అనుభవాల ఆస్తి. ●

28-12Pg5:Layout 1 1/1/02 6:16 AM Page 1



# కొబ్బరికి గిట్టుబాటు ధరలు



## బీహార్‌లో గంగానదిపై కొత్త వంతెన

## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** కేంద్రప్రభుత్వం ముడి కొబ్బరి కొనుగోలుధరలను 2024 సీజన్‌కు గాను క్వింటాలుకు 300 రూపాయలు పెంచింది. ప్రధాని మోడీ అధ్యక్షతన ఉన్న ఆర్థికవ్యవహారాల కేబినెట్ కమిటీ ఈమేరకు ఆమోదంతెలిపింది. అలాగే మిల్లింగ్ జరిగే కొబ్బరికి క్వింటాలుకు 250 రూపాయలు పెంచేందుకు నిర్ణయించింది. ఇకపై సగటుధర క్వింటాలుకు 11,160 రూపాయలు గాను, మిల్లింగ్ జరిగే కొబ్బరికి 2024 సీజన్‌లో క్వింటాలుకు 12వేల రూపాయలుగాను నిర్ణయించింది. కేంద్రప్రభుత్వం బడ్జెట్‌లోనే అన్ని పంటలకు ఉత్పత్తి వ్యయానికి 1.5 రెట్లు కనీస మద్దతు ధరలు ఉండాలని ఆవిధంగానే ప్రణాళికలు అమలుచేస్తామని ప్రకటించింది. గడచిన పదేళ్లలో ప్రభుత్వం మిల్లింగ్ కొబ్బరికి, కొబ్బరి గుండ్లకు క్వింటాలుకు 5250గాను, 5,500 రూపాయలుగాను అమలు చేసింది. 2014-15 నాటి ధరలను సమీక్షించి 2024-25 సంవత్సరానికి 12 వేల రూపాయలుగా నిర్ణయించింది. ఒక్కసారిగా ముడికొబ్బరికి 113శాతం, మిల్లింగ్ కొబ్బరికి 118శాతం చొప్పున కేంద్రం కనీస మద్దతుధరలను పెంచింది. నూనె తయారీకి వినియోగించే కొబ్బరిని డ్రైఫ్రూట్‌గా పరిగణిస్తారు. అంతేకాకుండా ఆధ్యాత్మికప్రయోజనాలకు కూడా వినియోగిస్తారు. అలాగే మిల్లింగ్ కోప్రానుమాత్రం కేవలం నూనె తయారీకి మాత్రమే వినియోగిస్తారు. 2023సీజన్‌లో కేంద్ర ప్రభుత్వం 1.33 లక్షల మెట్రిక్‌టన్నుల కోప్రాను 1493 కోట్లతో కొనుగోలుచేసింది. అంతకుముందు సీజన్ కంటే 227శాతం ఎక్కువ కొనుగోళ్లు జరి పింది. అలాగే బీహార్‌లో గంగానదిపై 4.56 కిలోమీటర్ల పొడవైన వంతెన నిర్మాణానికి కూడా ఆమోదం తెలిపింది. వంతెన నిర్మాణ పనులు 42 నెలల్లోనే పూర్తిచేయాలని నిర్ణయించింది. దిఘానుంచి సోనేపూర్‌లమధ్యలో ఈవంతెనను నిర్మిస్తారు. ఈ వంతెన నిర్మాణ వ్యయం 3064.45కోట్లుగా ఉంటుంది.

వీటిలో సివిల్‌పనులకే 2233.81 కోట్లుగా ఉంటుందని కేబినెట్‌లో వెల్లడించారు. అలాగే ఖోవై హరినా జాతీయ రహదారిని కూడా విస్తరించేందుకు ఆమోదం తెలిపింది. త్రిపురలోని 135 కిలోమీటర్ల నిడివికలిగిన రోడ్డు నిర్మాణానికి 2486.78 కోట్లరూపాయలు వ్యయం అవుతుంది. ఈ మొత్తంలో 1511.70 కోట్ల రుణం ఉంది. రుణ సాయం జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ జైకా అందిస్తోంది. అఫీషియల్ డెవలప్‌మెంట్ అసిస్టెన్స్ వనరుల కింద ఈ మొత్తం అందిస్తున్నట్లు కేబినెట్‌లో చర్చించారు. ఈప్రాజెక్టు నిర్మాణానికి రెండేళ్లు పడుతుందని, ఈహైవేల నిర్వహణ ఐదేళ్లు అవసరమైతే పదేళ్లపాటు ప్రభుత్వమే నిర్వహిస్తుందని కూడా నిర్ణయించారు.

## అమ్మోనియా గ్యాస్ లీక్.. 12 మందికి అస్వస్థత

**చెన్నై, డిసెంబరు 27:** తమిళనాడులోని కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. ఈ పరిశ్రమ పైపులైన్ నుంచి అమ్మోనియా గ్యాస్ లీక్ అయింది. ఈ ప్రమాదంలో 12 మంది ఆసుపత్రి పాలైనట్లు పోలీసులు తెలిపారు. అమ్మోనియా అన్‌లోడ్ చేస్తున్న సబ్-సి పైప్‌లైన్‌లో లీకులు ఏర్పడినట్లు తెలిసింది. ఎన్నూర్‌లో ఉన్న కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఒక ప్రైవేట్ కంపెనీ. ఎరువులు తయారు చేస్తుంది. ఇందుకు అమ్మోనియాను ముడిసరుకుగా ఉపయోగిస్తారు. అయితే మంగళవారం అర్ధరాత్రి సమయంలో పరిశ్రమ పైప్‌లైన్ నుంచి అమ్మోనియా గ్యాస్ లీక్ అయింది. రాత్రి 12:45 సమయంలో పోలీసులకు సమాచారం అందింది. పైప్‌లైన్ ప్రీ-కూలింగ్ ఆపరేషన్ సమయంలో ఈ ఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. గ్యాస్ లీకేజీ వల్ల స్థానిక పెరియకుప్పం, చిన్నకుప్పం వంటి గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారను. ఘాటైన వాసన రావడంతో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడిందని తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే అప్రమత్తమైన ఆరోగ్య శాఖా అధికారులు, ఆయా గ్రామాల్లో అంబులెన్స్‌లు, ఇతర ట్రాన్స్‌పోర్టు సదుపాయాలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం 12 మంది ఆసుపత్రిలో చేరినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వెల్లడించారు. గ్యాస్ లీకేజీతో స్థానిక గ్రామాల ప్రజలను పునరావాస ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు.

సముద్ర తీరానికి సమీపంలో అమ్మోనియా అన్‌లోడ్ చేస్తున్న సబ్-సీ పైప్‌లైన్‌లో మంగళవారం రాత్రి 11:30 గంటలకు లీకు ఏర్పడినట్లు కోరమండల్ సంస్థ తెలిపింది. వెంటనే అమ్మోనియా సరఫరాను తక్కువ చేసి పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకువచ్చామని పేర్కొంది. ఘటనపై సంబంధిత అధికారులకు సమాచారం అందించామని వెల్లడించింది.

## భారత్-బంగ్లా సరిహద్దుల్లో తేనెటీగల కాపలా



### పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన బిఎస్ఎఫ్!

**న్యూఢిల్లీ,డిసెంబర్ 27:** భారత్ -బంగ్లాదేశ్ సరిహద్దుల నుంచి మనదేశంలోకి అక్రమ చొరబాట్లు రోజురోజుకు ఎక్కువవుతున్నాయి. ఈ నేపథ్యంలో చొరబాట్లు కట్టడి చేసేందుకు బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. తేనెటీగల సాయంతో చొరబాట్లను అడ్డుకునేందుకు సన్నాహాలు చేస్తున్నది. పైలట్ ప్రాజెక్టుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిన బీఎస్ఎఫ్ ప్రయోగం విజయవంతమైతే పెద్ద ఎత్తున తేనెటీగల పెంపకాన్ని చేపట్టేందుకు సిద్ధమైంది. అక్రమంగా దేశంలోకి వస్తున్నవారిని సరిహద్దు భద్రతా బలగాలు నిలువరిస్తున్నప్పటికీ వారి కన్నుగప్పి ఏదో చోటునుంచి చొరబడుతూనే ఉన్నారు. అందుకే ఈ ప్లాన్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం చొరవతో ఇప్పటికే తేనెటీగల పెంపకాన్ని ప్రారంభించింది. పైలట్ ప్రాజెక్ట్‌లో భాగంగా బీఎస్ఎఫ్ భారత్-బంగ్లాదేశ్ మధ్య 4.96 కిలోమీటర్ల పొడవున ముళ్లకంచెను ఏర్పాటు చేసింది. ఈ ముళ్లకంచె వెంబడి బాక్సులను ఏర్పాటు చేసి వాటిలో తేనెటీగలను పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నది. అందుకోసం తేనెటీగలకు అవసరమైన మకరందం ఇచ్చే కొన్ని రకాల పూల మొక్కలను ఆ ముళ్లకంచెలో పెంచుతున్నారు. వాటికోసం సహజ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. కాగా భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు వెంట ముళ్లకంచె మీద ఏర్పాటు చేసే ఈ బాక్సుల నిర్వహణ బాధ్యతను స్థానిక గ్రామాల ప్రజలకు అప్పగించనున్నట్లు బీఎస్ఎఫ్ అధికారులు తెలిపారు. ఆయా బాక్సులలో తేనెటీగల నిలువచేసే తేనెను సేకరించుకునే అవకాశాన్ని కూడా వారికే కల్పించనున్నామని చెప్పారు. ఈ వినూత్న పద్ధతిని అమలు చేయడానికి పెద్దగా ఖర్చు ఉండదని, పైగా తేనే సేకరణ ద్వారా సరిహద్దు గ్రామాల ప్రజలకు ఆదాయం వస్తుందని అంటున్నారు. సరిహద్దులోని ముళ్లకంచె వెంట తేనెటీగలను పెంచే బాక్సులను ఉంచడం వల్ల చొరబాటుదారులు ముళ్లకంచెను తాకగానే అది ఊగుతుందని, దాంతో బాక్సుల్లోని తేనెటీగలు బయటికి వచ్చి చొరబాటుదారుని తరిమివేస్తాయని బీఎస్ఎఫ్ అధికారులు అంచనా వేస్తున్నారు.

## సహకార వ్యవస్థను గ్రామీణ భారత్‌కు చేరువ చేసే లక్ష్యం

### పాడిపరిశ్రమ, చక్కెర ఉత్పత్తిరంగాలకు విస్తరణ: ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** గ్రామీణుల జీవితాల్లో సహకార వ్యవస్థలను కీలక భాగస్వాములను చేసే లక్ష్యంతోనే ఈవ్యవస్థను పటిష్ఠంచేస్తున్నట్లు ప్రధాని మోడీ పేర్కొన్నారు. వ్యవసాయం, మత్స్యరంగాల్లో సహకార వ్యవస్థను మరింత పటిష్ఠంచేస్తామని తెలిపారు. ఇతరత్రా కూడా డైయిరీ, చక్కెర ఉత్పత్తి రంగాలకుకూడా సహకార వ్యవస్థను విస్తరించనున్నట్లు తెలిపారు. వికసిత్‌భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా కొందరు లబ్ధిదారులతో మోడీ ముచ్చటించారు. గడచిన పదేళ్లలో తమ ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలవల్ల కోట్లాదిమంది లబ్ధిపొందారని అన్నారు. లబ్ధిదారులతో ముచ్చటించిన సమయంలో వారిలో నెలకొన్న ధైర్యం, ఆత్మ విశ్వాసం తనకు ఎంతో సంతృప్తినిచ్చాయని అన్నారు. కోటిమందికిపైగా ఆయుష్మాన్ కార్డులు పొందారని, 1.25 కోట్లమందికి వైద్యపరీక్షలు జరిగాయని, 70 లక్షలమంది టిబి బాధితులకు చికిత్సలు అందించినట్లుతెలిపారు. తమ ప్రభుత్వం వచ్చే ముందువరకూ కూడా లబ్ధిదారులు ఆఫీసులు చుట్టూ ప్రదక్షిణలుచేసేవారని తమ ప్రభుత్వం వచ్చినతర్వాత పారదర్శకంగా కార్యాచరణ అమలుచేయడంతో లబ్ధిదారుల్లో ఎంతో సంతృప్తి వ్యక్తం అవుతున్నదని అన్నారు. పదేళ్ల తమ ప్రభుత్వంలో పదికోట్లమంది మహిళలు స్వయం సహాయక బృందాల్లో, చేరారని, 7.5 లక్షలకోట్ల వరకూ బ్యాంకుల ద్వారా వీరికి సాయం అందించామని చెప్పారు. తమహయాంలోనే రెండుకోట్ల మంది మహిళలు లక్షాధికారులు కావాలన్న లక్ష్యంతో పథకాలు అమలుచేసామన్నారు. అంతేకాకుండా రైతులకు ప్రయోజనంకోసం లక్షలాదిగా గిడ్డంగుల వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో సహకార వ్యవస్థను బలోపేతంచేస్తే వ్యవసాయ రంగానికి మరింత మేలుజరుగుతుందని, తద్వారా సన్నచిన్నకారు రైతులకు ఎంతోమేలుచేసినట్లవుతుందని పేర్కొన్నారు.

# అంతరిక్ష పరిశోధనలో భారత్ ముందంజ

## అగ్రరాజ్యాలను సైతం అధిగమించిన ఇస్రో



జాబిల్లి దక్షిణ ధ్రువంపై దిగుతున్న చంద్రయాన్-3



అంతరిక్షంలో సూర్యుని వైపు దూసుకుపోతూ రాకెట్ నుంచి విడిపోయిన ఆదిత్య ఎల్1

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి/శ్రీహారికోట**

**రివ్యూ-2023**

అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు 2023లో చరిత్ర సృష్టించారు. అగ్రరాజ్యాలకు ధీటుగా పరిశోధనలు, ప్రయోగాలు చేపట్టారు. ఒకే ఏడాది సూర్యచంద్రుల పరిశోధనల కోసం రెండు ఉపగ్రహాలను రూపొందించి మన తెలుగు నేల శ్రీహారికోటనుంచి విజయవంతంగా ప్రయోగించారు. జాబిల్లి దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3 దిగిన ఘట్టం ప్రపంచ అంతరిక్ష పరిశోధన చరిత్రలోనే కొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఒకే ఏడాది ఎనిమిది రాకెట్లు షార్ నుంచి ప్రయోగిస్తే అందులో ఐదు విభిన్న రాకెట్లు ఉండటం విశేషం. దేశీయ అవసరాల కోసం సాధారణంగా రూపొందించి ప్రయోగించే ఉపగ్రహాలతో పాటు భవిష్యత్తులో జరిగే మానవ సహిత ప్రయోగానికి ముందస్తు ప్రయోగం ఈ ఏడాదే విజయవంతంగా చేపట్టారు. జాబిల్లిని శోధించడానికి చంద్రయాన్-3, సూర్యుని రహస్యాలను పసిగట్టడానికి ఆదిత్య ఎల్1ను సైతం ఈ ఏడాది అంతరిక్షంలో లక్షల కిలోమీటర్ల దూరాన్ని అధిగమించాయి. వీటిలో చంద్రయాన్-3 ప్రపంచ రికార్డు సాధించగా, ఆదిత్య ఎల్1 మరో వారంరోజుల్లో ఆ దిశగా పయనిస్తోంది. ఇక 2023లో జరిగిన ఇస్రోకు సంబంధించి వివిధ ప్రయోగాలు, పరిశోధనలను అవలోకనం చేసుకుందాం.

**స్మాల్ శాటిలైట్‌తో మొదలుపెట్టి గగన్‌యాన్ శోధన దాకా..**

2023లో శ్రీహారికోట నుంచి మొట్టమొదటి రాకెట్ ప్రయోగం ఫిబ్రవరి 10న చేపట్టారు. స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో ఇది రెండోది. ఎస్ఎస్ఎల్వి డి2 పేరుతో రూపొందించిన ఈ రాకెట్ విజయవంతంగా కక్ష్యకు దూసుకెళ్లింది. అంతకు ముందు ఈ సిరీస్‌లోని మొదటి రాకెట్ గురి తప్పగా, ఈరెండోరాకెట్ విజయవంతమై సిరీస్‌లో తొలి విజయాన్ని నమోదు చేసింది. ఈ ఛోటా భాయ్ రాకెట్ సక్సెస్‌తో ఇస్రో ఘనంగా మొదలుపెట్టింది.

మార్చి 26న ఎల్‌విఎం3-ఎం3 పేరుతో మన బాహుబలి రాకెట్ విజయవంతంగా అంతరిక్ష కక్ష్యకు చేరింది. యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన 36 వన్‌వెబ్ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చి ఇస్రోకు డాలర్ల పంట పండించింది. అంతకు ముందు కూడా ఇదే తరహా రాకెట్‌తో ఇంకో 36 వన్‌వెబ్ కంపెనీ ఉపగ్రహాలను శ్రీహారికోట నుంచి ప్రయోగించి ఉన్నారు.

ఈ ఏడాది ఏప్రిల్ 22న పిఎస్ఎల్వి సి-55 రాకెట్ ద్వారా రెండు సింగపూర్ ఉపగ్రహాలను వారి దేశీయ అవసరాల కోసం ప్రయోగించారు. సూపర్ సక్సెస్ సాధించిన ఈ కమర్షియల్ ప్రయోగంతో ఇస్రో మరోసారి వాణిజ్య లాభాలను ఆర్జించింది. అదే సమయాన వరుసగా మూడు ప్రయోగ విజయాలతో హ్యాట్రిక్ కొట్టింది.

మే 29న జిఎస్ఎల్వి ఎఫ్12 రాకెట్ ద్వారా మన దేశీయ అవసరాల కోసం రూపొందించిన బరువైన నావిక్ ఉపగ్రహాలను విజయవంతంగా అంతరిక్ష కక్ష్యలోకి చేర్చారు. దీని వల్ల దిక్సూచి సేవలు మరింత మెరుగై దేశ ప్రజలకు ఉపయోగపడే అవకాశం దొరికింది.

జూలై 12న భారత శాస్త్రవేత్తల కఠోరశ్రమ చంద్రయాన్-3 ప్రయోగంతో సిద్ధించింది. అమెరికా, రష్యా, చైనాల తర్వాత చంద్రయాన్-3ని విజయవంతంగా చంద్రుని సమీప కక్ష్యకు శాస్త్రవేత్తలు చేర్చగలిగారు. ఎల్‌విఎం3 ఎం4 రాకెట్ ద్వారా మన షార్ నుంచి ప్రయోగించిన చంద్రయాన్-3 16.6 నిమిషాల వ్యవధిలోనే శాస్త్రవేత్తలు నిర్దేశించిన మొదటి సురక్షిత కక్ష్యకు చేరింది. ఆ తర్వాత ఆగస్టు 23న జాబిల్లి దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3 క్షేమంగా దిగి భారత జెండాను రెపరెపలాడించింది. ఈ ప్రపంచ రికార్డుతో అగ్ర దేశాలు సైతం భారత్ ఘన విజయాలకు స్వాగతం చెప్పక తప్పలేదు. ఇదిలావుంటే జూలై 30న పిఎస్ఎల్వి సి-56 రాకెట్ ద్వారా ఒకేసారి ఏడు సింగపూర్ ఉపగ్రహాలను అలవోకగా అంతరిక్షంలోకి చేర్చారు. దీని ద్వారా మరోసారి భారత్ కమర్షియల్ లాభాలను ఆర్జించింది. దీనితో ఈ ఏడాది వరుసగా 6వ విజయం దక్కించుకొని డబుల్ హ్యాట్రిక్ సాధించింది. సెప్టెంబర్ 2న మన దేశీనికి సంబంధించి మరో చారిత్రక ఉపగ్రహం ఆదిత్య ఎల్1 సూర్య పరిశోధనల కోసం ప్రయోగించారు. షార్ నుంచి పిఎస్ఎల్వి సి57 రాకెట్ ద్వారా ఈ ఆదిత్య ఎల్1 లాగ్రాంజ్1 పాయింట్ వైపు దూసుకెళుతోంది. బహుశా ఇది జనవరి 6వ తేదీ సిద్ధించవచ్చని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. ఇప్పటికే ఆదిత్య ఎల్1 తన ప్రయాణంలో అనేక మైలురాళ్లు దాటింది.

అక్టోబర్ 21న శ్రీహారికోట నుంచి ఒక విభిన్న ప్రయోగం విజయవంతంగా చేపట్టారు. మానవ సహిత గగన్‌యాన్‌కి ముందు ఇది ఒక టెస్టింగ్ ప్రయోగం. టెస్ట్ వెహికల్ డి1పేరుతో దీని ద్వారా క్రూమాడ్యూల్ అనే పరికరాన్ని అంతరిక్షంలో ప్రవేశపెట్టి అక్కడి నుంచి పారాచూట్ల సాయంతో సముద్రంలోకి చేర్చి ఆ తర్వాత ఒడపైకి మళ్లించి మళ్లీ భూమికి తీసుకొచ్చారు. భవిష్యత్తులో గగన్‌యాన్ ప్రయోగంలో విపత్తు చోటుచేసుకుంటే వ్యోమగాములను రక్షించడానికి ఇటువంటి ముందస్తు ప్రయోగాలు చేపడుతున్నారు.

ఇటువంటివి ఎన్నో..ఎన్నెన్నో పరిశోధనలు. సాధారణంగా రాకెట్ ప్రయోగాలంటే ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చి అవసరమైతే వాటిని నియంత్రిస్తూ నిర్ణీత కక్ష్య ద్వారా పరిభ్రమిస్తున్న శాటిలైట్ల నుంచి మనకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని అందుకోవడం. అయితే 2023లో భూకేంద్రాల నుంచి అంతరిక్షంలోనే ఉపగ్రహాలను లక్షల కిలోమీటర్ల దూరం నడిపించి కక్ష్యకు చేర్చారు. ఇది సామాన్యమైన ప్రక్రియ కాదు. చంద్రయాన్-3 ఇప్పటికే ఆ లక్ష్యాన్ని చేరుకోగా, ఆదిత్య ఎల్1 ఇంకా ఎక్కువ లక్షల కిలోమీటర్లు నడుస్తోంది. ఈ కఠోర పరిశోధనలతో పాటు గగన్‌యాన్ ప్రయోగంలో వ్యోమగాములను పంపించడానికి ఆ ప్రయోగం అన్ని విధాలా క్షేమంగా జరగడానికి అవసరమైన ఎన్నో ప్రయోగాలు, పరిశోధనలు చేపట్టారు. మొత్తం మీద ఈ పరిశోధనలతో ఇస్రోకు భవిష్యత్తులో రీయూజబుల్ రాకెట్ల ప్రయోగానికి కూడా ఈ ఏడాది ఊతమిచ్చింది.



# కన్నడ భాష అమలుపై చెలరేగిన ఉద్రిక్తతలు

### కన్నడరక్షణ వేదిక ఆధ్వర్యంలో నిరసనలు

### ఇతర భాషల సైన్‌బోర్డులు పీకేస్తున్న కెఆర్‌వి సేన

**బెంగళూరు, డిసెంబరు 27:** బెంగళూరు మహా నగరంలో ఉన్న షాపులు ఇతర వ్యాపార సంస్థలన్నీ కూడా 60శాతం కన్నడభాషను వినియోగించాల్సిందేనన్న నగరపాలిక ఉత్తర్వులు అమలు కార్యాచరణ ఉద్రిక్తంగా మారుతోంది. కన్నడ మాతృ భాషగా కొనసాగాలని, విధిగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చినవారుకూడా కన్నడభాష నేర్చుకోవాల్సిందేనని, అలాగే వ్యాపార, విద్యా, ఇతర సంస్థలన్నీకూడా కన్నడభాషలోనే నేమ్‌ప్లేట్లు ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు జారీచేసిన సంగతి తెలిసిందే. కార్యాచరణ అమలుకోసం కన్నడ భాషా అభిమానులు, భాష అమలు సంఘాలప్రతినిధులు నగరంలోని ఆంగ్లం, హిందీల్లో ఉన్న నేమ్‌ప్లేట్లను తొలగించి ఉద్రిక్తతలను రెచ్చగొట్టారు. భాషా సంఘాలు కర్ణాక రక్షణ వేదికే ఆధ్వర్యంలో భారీ నిరసనలు చేపట్టింది. రాష్ట్ర రాజధాని బెంగళూరు, కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం, ఎంజి రోడ్, బ్రిగేడ్‌రోడ్డు, లావెల్ల రోడ్, సెయింట్ మార్క్స్ రోడ్డులలో ఉన్న షాపులన్నింటిపైనా ఉన్న ఇతర భాషా బోర్డులను తొలగించారు. ఇంగ్లీషులో ఉన్న బోర్డులను ధ్వంసం చేసారు. ఇలాంటి బోర్డులు కన్నడ భాషకు ఉన్న ప్రాధాన్యతను తగ్గిస్తున్నాయని ఆరోపించారు. వేదిక కన్వీనర్ టిఎ నారాయణ గౌడను పోలీసులు అధుపులోకి తీసుకుని కొంతమేర ఉద్రిక్తతలను తగ్గించారు. నిబంధనలప్రకారం 60 శాతం సైన్‌బోర్డులన్నింటాకన్నడభాషలోనే ఉండాలి. గడువు ఫిబ్రవరి 8వరకూ ఉంది. నిబంధనలు ఉల్లంఘిస్తే నోటీసులు జారీచేయడం, అయినా అతిక్రమిస్తే జరిమానాలు లేదంటే లైసెన్సులనే రద్దుచేయడం జరుగుతుందని బెంగళూరు నగర పాలిక ఛీఫ్ కమిషనర్ ఉత్తర్వులు జారీచేసిన సంగతి తెలిసిందే. కన్నడ అక్షరాలను చిన్నవిగా చూపించినా, లేదా కన్నడ సైన్‌బోర్డులు లేకపోయినా ఎవ్వరినీ వదిలిపెట్టేదిలేదని కెఆర్‌వి సేన హెచ్చరించడంతో పోలీసులు రంగంలోకి దిగారు. మహిళలు, పురుషులు సంయుక్తంగా రోడ్లపైకి వచ్చి ఇంగ్లీషులో ఉన్న సైన్‌బోర్డులను పీకిపారేయడం కనిపించింది. సెలూన్లపై ఉన్న ఇంగ్లీషు బోర్డులను ఛిద్రంచేస్తూ కెఆర్‌వి కార్యకర్తలు ధ్వంసంచేస్తున్న విడియోలు వైరల్ అయ్యాయి. దీనితో పోలీసులు రంగప్రవేశంచేసి ఎక్కడికక్కడ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు.

బిబిఎంపి చీఫ్ తుషార్ గిరినాథ్ మాట్లాడుతూ నగరపాలక సంస్థపరిధిలో ఉన్న వాణిజ్యసంస్థలు వచ్చే ఫిబ్రవరి 28వ తేదీలోపు తమ ఉత్తర్వులు అమలుచేయాలని విఫలం అయితే చట్టప్రకారం చర్యలుంటాయని, అవసరమయితే లైసెన్సులు రద్దవుతాయన్నారు.

## తైవాన్.. చైనాలో భాగంకాక తప్పదు: జిన్‌పింగ్



**బీజింగ్,డిసెంబరు 27:** తైవాన్ ద్వీపం తమ దేశంలోని అంతర్భాగమేనని తరచూ చైనా వాదిస్తూనే ఉంటుంది. తాజాగా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ నుంచి ఇదే తరహా ప్రకటన వచ్చింది. చైనా, తైవాన్ మధ్య విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. తైవాన్ తమ దేశంలో విలీనం కాక తప్పదని చైనా అధ్యక్షుడు షీజిన్‌పింగ్ వ్యాఖ్యానించారు. జనవరిలో ఈద్వీపంలో ఎన్నికలు జరుగనున్న తరుణంలో జిన్‌పింగ్ నుంచి ఇటువంటి స్పందన రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. చైనాను పాలించిన మావో 130 జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'మాతృ భూమితో పునరేకీకరణ జరగాలి. అది అనివార్యం. తైవాన్‌ను చైనా నుంచి వేరు కానీయం. తైవాన్ జలసంధి అంతటా శాంతియుత సంబంధాలను ప్రోత్సహించాలి అని జిన్‌పింగ్ ప్రతిజ్ఞ చేశారు. తైవాన్ విషయంలో వైఖరిని ఆయన పునరుద్ఘాటించారు. త్వరలో అక్కడ జరగబోయే ఎన్నికలు, తైవాన్‌పై బలప్రయోగం వంటి అంశాలను ఆయన ప్రస్తావించలేదు. చైనా నుంచి ముప్పు ఎదుర్కొంటున్న తైవాన్ జనవరి 13న దేశంలో ఎన్నికలకు సిద్ధమవుతోంది. 2027లో తైవాన్‌పై దండయాత్రకు చైనా సిద్ధంగా ఉండాలని షీ జిన్‌పింగ్ ఆదేశించినట్లు ఆమెరికా సైనికవర్గాలు చెబుతున్నవేళ ఈ ఎన్నికలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. డెమొక్రాటిక్ ప్రొగ్రెసివ్ పార్టీ నేత లయ్‌చింగ్-టే ఈఎన్నికల్లో విజయం సాధించే అవకాశం ఉన్నట్లు అంచనాలున్నాయి. తైవాన్‌లో ఎన్నికలు తమ అంతర్గత వ్యవహారమని చైనా వాదిస్తోంది. తన విధానాలకు విరుద్ధంగా వ్యవహరించిన ప్రతిసారి తైవాన్ మీద యుద్ధవిమానాలు, నౌకలను పంపి చైనా కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. కొద్దిరోజుల క్రితం తైవాన్ భవిష్యత్తు అభివృద్ధికి బ్లూప్రింట్‌గా చెబుతున్న ఓ ప్లాన్‌ను చైనీస్ కమ్యూనిస్ట్ పార్టీ సెంట్రల్ కమిటీ విడుదల చేసింది. తైవాన్‌తో సమగ్ర అభివృద్ధికి పూజియాన్‌ను 'ప్రత్యేక జోన్‌'గా మారుస్తానని పేర్కొంది.

## నేటి నుంచి శబరిమల ఆలయం మూసివేత!

**తిరువనంతపురం, డిసెంబరు 27:** ఈ మధ్య కాలంలో శబరిమల అయ్యప్పస్వామి ఆలయం తరచుగా వార్తల్లోకెక్కింది. శబరిమల అయ్యప్ప స్వామి ఆలయానికి ఈసారి భక్తులు ఏ స్థాయిలో వెళ్లాలో అందరికీ తెలిసిందే. స్వామివారి దర్శనం చేసుకునేందుకు వచ్చిన భక్తులకు సరైన వసతులు అందించడంలో అధికారులు కూడా ఎన్నో ఇబ్బందులకు గురయ్యారు. డిసంబర్ 27 నుంచి ఈ ఆలయాన్ని మూసివేస్తున్నారు. అయ్యప్ప మాల వేసిన భక్తులు ఇరుముడితో కేరళ బయలురేరుతారు. ఈ ఇరుముడితో అక్కడపూజలు నిర్వహిసారు. అయితే ఈ పూజలు డిసెంబర్ 27తో ముగుస్తాయి. రాత్రి పూజా కార్యక్రమాల అనంతరం అర్ధరాత్రి 11 గంటలకు అయ్యప్ప ఆలయాన్ని మూసివేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. మండల పూజల అనంతరం శబరిమల ఆలయాన్ని మూసివేయడం జరుగుతుంది. ఎందుకంటే ఈ సమయంలో అక్కడ మకరవిళక్కు ఉత్సవం నిర్వహిస్తారు. డిసెంబర్ 30న సాయంత్రం అయిదు గంటలకు ఆలయ తలుపులు తీస్తారు. ఈ జ్యోతి దర్శనం జనవరి 15న సాయంత్రం 636 గంటలకు ఉంటుంది. మండల పూజల అనంతరం మకరజ్యోతి దర్శనం ఉంటుంది. ఈ జ్యోతి దర్శనం కోసం అయ్యప్ప భక్తులు భారీ సంఖ్యలో వస్తారు.

## బెంగళూరులో దేశంలోనే అతి ఎత్తైన వీక్షణ గోపురం



**బెంగళూరు,డిసెంబర్ 27,ప్రభాతవార్త ప్రతినిధి :** దుబాయ్‌లోని బుర్జుఖలీఫా మాదిరిగా బెంగళూరు కబ్బన్‌పార్కులో 10 ఎకరాల్లో 360 మీటర్ల ఎత్తైన స్కై టవర్‌ను నిర్మించేందుకు కర్ణాటక ప్రభుత్వం సన్నద్ధం అవుతోంది. ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఉపముఖ్యమంత్రి డికె. శివకుమార్ పాల్గొన్న పవర్ ప్రజంటేషన్ కార్యక్రమంలో ఈమేరకు ప్రవేట్ సంస్థలు ప్రతిపాదనలు పెట్టాయి. గతంలో యడ్యూరప్ప సర్కారు కాలంలో బెంగళూరులోనే అతి ఎత్తైన నాడదేవత భువనేశ్వరీ దేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని బడ్జెట్‌లో అనౌన్స్ కూడా జరిగింది. ఆతరువాత ఏమైందో కానీ ఇది ఆచరణకు నోచుకోలేదు. తాజాగా బెంగళూరులో దేశంలోనే అతి ఎత్తైన స్కైటవర్‌ను 360మీటర్ల ఎత్తుతో నిర్మించాలని సర్కారుకు ప్రతిపాదనలు వచ్చాయి. బెంగళూరుకు చెందిన బిగ్ బ్యానియన్ గ్రూప్ ఈ టవర్‌ను నిర్మించేందుకు సిఎంకు మనవి చేశాయి. చైనాలోని శాంఘై నగరంలోని శాంఘై టవర్ మాదిరిగా ఇది ఉండాలని సిఎం సలహా ఇచ్చారు. కబ్బన్ పార్కు మరియు యశవంతపుర ఈ రెండు ప్రాంతాల్లో పది ఎకరాల భూమిని కేటాయిస్తే స్కై టవర్‌ను నిర్మిస్తామని వారు చెప్పినట్లు సమాచారం. ఈ ప్రాజెక్టు జారీ అయితే బెంగళూరు నగర ప్రజలు అతిఎత్తైన టవర్ నుంచి నగర అందాలను వీక్షించవచ్చు. ఈ టవర్ దిగువున రెస్టారెంట్లు, షాపింగ్ మాల్స్, రెస్టురూములు, తదితర సౌకర్యాలు ఉంటాయన్నారు. ప్రస్తుతం బుర్జుఖలీఫా 828 మీటర్లు, శాంఘైటవర్ 623మీటర్లు, చైనాలోని శాంజెన్‌లోని పింగ్అన్ ఫైనాన్స్ సెంటర్ 599మీటర్లు, చైనా గువాంగ్యు క్యాంటన్ టవర్ 597మీటర్లు, దక్షిణకొరియాలోని లాట్టేవరల్డ్ టవరు555మీటర్లు ఎత్తులో స్కైటవర్లుగా పేరుపొందాయి. కబ్బన్‌పార్కులో ఈ వీక్షణా గోపురం నిర్మాణం అయితే భారతదేశంలో ఇదే అతి ఎత్తైన గోపురంగా రికార్డు కానుంది. తమిళనాడులోని రామేశ్వరం గోపురం 323 మీటర్లు గుజరాత్‌లోని సర్దార్ వల్లభభాయ్ పటేల్ విగ్రహం 182 మీటర్ల ఎత్తులో ఉంది.

# వైఎస్సార్సీ అభ్యర్థుల ఎంపికలో తీవ్రస్థాయిలో కసరత్తు

- ఎమ్మెల్యేతోపాటు ఎంపి అభ్యర్థుల ఖరారుకు కూడా కసరత్తు
- తెరపైకి మాజీ మంత్రి శ్రీరాములు సోదరి శాంత, చిట్రా వెంకటేష్ పేర్లు
- పెనుకొండ ఎమ్మెల్యే టికెట్ మంత్రి ఉషాశ్రీ చరణ్‌కేనా?
- కళ్యాణదుర్గం సీటు ఎంపి తలారి రంగయ్యకేనా?

**అనంతపురం, డిసెంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో** తాడేపల్లి కేంద్రంగా వైసీపీ అభ్యర్థులు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల కసరత్తు ముమ్మరంగా సాగుతోంది. జిల్లాలోని పలువురి ఎమ్మెల్యేలను పిలిపించుకుని చర్చలు జరపడం హాట్ టాపిక్‌గా మారింది. ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ, మడకశిర ఎమ్మెల్యే డా.తిప్పేస్వామి, కదిరి ఎమ్మెల్యే డా.సిద్దారెడ్డి, రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిలను బుధవారం ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కార్యాలయం పిలిపించి చర్చలు జరిపినట్లు సమాచారం. రాష్ట్రప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, ఇతర ముఖ్యులు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు సీట్ల విషయంలో ఎమ్మెల్యేలతో సమాలోచనలు చేసినట్లు తెలుస్తోంది. అనంతపురం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు విజయవాడకు వెళ్తే సీట్ల మార్పు విషయం చర్చ జరుగుతుందన్న కారణంతో కొందరు ఎమ్మెల్యేలు వ్యూహాత్మకంగా తమ గన్‌మెన్‌లను పిఎలను బెంగుళూరులోనే ఉంచి వారికి తెలియకుండా విజయవాడ వెళ్లినట్లు చర్చ సాగుతోంది. ఎమ్మెల్యే ఎక్కడికి వెళ్లింది తమ అనుచరులకు తెలియకుండా ఉండేందుకు అలా చేసినట్లు తెలుసోత ంది. ఇదిలా ఉండగా.. బుధవారం తాడేపల్లి కేంద్రంగా సీట్ల విషయంలో ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి తదితర ముఖ్యులతో చర్చలు ముగిశాయని, రాత్రి ఏదో ఒక సమయంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వద్ద చర్చలు జరగనున్నాయని సీఎంతో నేరుగా సీట్ల మార్పు విషయం పార్టీలో బాధ్యతల విషయం స్పష్టంగా ఎమ్మెల్యేలకు తెలియజెప్పనున్నారని విశ్వసనీయ వర్గాల సమాచారం. అందిన తాజా సమాచారం ప్రకారం.. పెనుకొండ అసెంబ్లీ నుంచి వైసీపీ తరపున మంత్రి ఉషాశ్రీ చరణ్, కళ్యాణదుర్గం అసెంబ్లీ స్థానం నుంచి ఎంపి తలారిరంగయ్య, వచ్చే ఎన్నికల్లో బరిలో దింపాలని వైసీపీ పెద్దలు నిర్ణయించినట్లు సమాచారం. ఇది అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఇదే సమయంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని హిందూపురం, అనంతపురం లోక్‌సభ స్థానాలకు వైసీపీ తరపున ఎవరిని బరిలోకి దింపితే బాగుంటుందన్నది సమాలోచన చేస్తున్నట్లు తెరపైకి కొన్ని పేర్లు వచ్చినట్లు సమాచారం. కొత్తగా బోయ సామాజిక వర్గానికి చెందిన బళ్లారి మాజీ ఎంపి శాంత పేరు, రాప్తాడు మండలం పాలచెర్లకు చెందిన కురుబ సామాజిక వర్గానికి చెందిన చిట్రా వెంకటేష్ పేర్లు పార్టీ ముఖ్యుల వద్ద చర్చకు వచ్చినట్లు సమాచారం. బళ్లారి మాజీ ఎంపి శాంత, బళ్లారి మాజీ మంత్రి శ్రీరాములు సోదరి. ఆమె గుంతకల్లులో పెళ్లి చేసుకుంది. గతంలో శ్రీరాములు సహకారం వల్ల బళ్లారిలో ఎంపిగా పని చేసింది. బోయ సామాజిక వర్గంలో పేరుంది. ఆమెను హిందూపురం లేదా అనంతపురం లోక్ సభకు వైసీపీ తరపున బరిలోకి దింపితే ఎలా ఉంటుందని వైసీపీ రాష్ట్ర నాయకులు సమాలోచన చేస్తున్నట్లు తెలియవచ్చింది. రాప్తాడు మండలం పాలచెర్లకు చెందిన చిట్రా వెంకటేష్ జిల్లా కురుబ సంఘంలో ఉంటూ వైసీపీ జిల్లా ఉపాధ్యక్షునిగా ఉన్నారు. రియల్ ఎస్టేట్ చేసి ఆర్థికంగా ఉన్న చిట్రా వెంకటేష్ మొదటి నుంచి వైసీపీలో చురుగ్గా ఉండటంతో చిట్రా వెంకటేష్ పేరును కూడా హిందూపురం లోక్ సభకు పరిశీలిస్తున్నట్లు తెలియవచ్చింది. ఇదే సమయంలో మాజీ మంత్రి శంకర్‌నారాయణ, తనకు రాబోయే ఎన్నికల్లో పెనుకొండ టికెట్టే కావాలని అడుగుతున్నప్పటికీ అనంతపురం లేదా హిందూపురం లోక్ సభ అభ్యర్థిగా బరిలో దింపితే ఎలా ఉంటుందన్నది పార్టీ ముఖ్యులు సమాలోచన చేస్తున్నారు. ఎమ్మెల్యే టికెట్లతోపాటు ఎంపి టికెట్లపైన కూడా వైసీపీ ఫోకస్ పెట్టడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సామాజిక మాధ్యమాల్లో పలు పేర్లు చక్కర్లు కొడుతున్నాయి. పార్టీ అధిష్టాన వర్గం అధికారికంగా ప్రకటిస్తేనే స్పష్టత వస్తుంది.

# ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య

- ఆత్మహత్యగా చిత్రీకరించిన వైనం
- శవం వెలికి తీత, పోస్టుమార్టం నిర్వహించిన అధికారులు

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** ఓ మహిళ ప్రియుడితో కలిసి గుంటూరులో భర్తను నవంబర్ 27న హతమార్చింది. వివరాల్లోకి వెళ్తే.. ప్రకాశం జిల్లా కురిచేడు మండలం అలవలపాడుకు చెందిన చిన్నకత్తి రామచంద్రయ్య(42), భార్య వెంకటరమణలు కొంత కాలంగా గుంటూరులోని లక్ష్మీనగర్‌లో నివాసముంటున్నారు. అక్కడ దగ్గర్లో గల కొత్తకాలనీకి చెందిన రమేష్ అలియాస్ చిన్న అనే వ్యక్తితో వెంకటరమణకు అక్రమ సంబంధం ఏర్పడింది. ఇది మరింత బలపడి భర్తను అడ్డుతొలగించుకోవాలని వారిరువురు భావించారు. ఇందుకై ప్రియుడితో కలిసి భర్తను చంపడానికి నవంబర్ 26న ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. దీని కోసమై ప్రియుడు చిన్ను, శ్యామ్‌లు అనే కిరాయి హంతకులను లక్ష రూపాయలకు సిపారి ఇచ్చే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారు. నవంబర్ 27న రాత్రి వెంకటరమణ, రమేష్‌లు కాళ్లు చేతులు పట్టుకోగా హంతకులు కండువాతో మృతుని గొంతుకు కండువా చుట్టి దానిని బలంగా లాగి హతమార్చారు. ఇందుకై మృతురాలి భార్య వెంకటరమణ తన నల్లపూసల గొలుసును హంతకులకు సుపారిగా ఇచ్చేసింది. వెంటనే ఆమె తన ప్రియుడితో కలిసి ఫ్యాన్‌కు ఉరివేసుకున్నట్లుగా చిత్రీకరించింది. తెల్లవారే సరికి తన భర్త ఉరివేసుకుని చనిపోయినట్లు బంధువులకు సమాచారం ఇచ్చింది. అలవలపాడుకు చెందిన తమ బంధువులు మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చి పూడ్చి వేశారు. అయితే హత్య జరిగిన నాలుగు రోజుల తరువాత రమేష్ చిన్ను, శ్యామ్‌ల వద్ద నుంచి నల్లపూసల గొలుసును తీసుకుని ఓ బ్యాంకులో తనకా పెట్టి రూ.99వేలు తీసుకొచ్చాడు. అందులో హంతకులకు రూ.60వేలు మాత్రమే ఇచ్చి మిగిలిన రూ.39వేలు తను వాడుకున్నాడు. హంతకులు రమేష్‌ను పదేపదే మిగిలిన రూ.40వేలు ఇవ్వమని అడగడం ప్రారంభించారు. రమేష్ వారికి సరైన సమాధానం చెప్పకపోవడంతో వారు తన స్నేహితులు, మిత్రులతో ఈ విషయాన్ని పంచుకున్నారు. ఈ విషయం అలా అలా హత్య జరిగిన ప్రాంతానికి చెందిన నగర పాలక పోలీసు స్టేషన్‌కు చేరింది. సీఐ కే.మల్లిఖార్జున్ అక్కడి వీఆర్వో పి.శ్రీనుతో ఫిర్యాదు తీసుకుని కేసును సమోటోగా తీసుకున్నారు. దర్యాప్తు ప్రారంభించి వెంకటరమణ, రమేష్, చిన్ను, శ్యామ్‌లను అదుపులోకి తీసుకుని వివరాలు సేకరించారు. ఈ క్రమంలో బుధవారం నాడు కురిచేడు మండలానికి వచ్చి కురిచేడు తహశీల్దార్ అయిన జ్వాలా నరసింహం, అలవలపాడు గ్రామ పెద్దలు, వీఆర్వో కే.కాశయ్య సమక్షంలో శవాన్ని వెలికితీసి పోస్టుమార్టంను నిర్వహించారు. ఈ పోస్టుమార్టంను గుంటూరు జీజీహెచ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రమోద్‌కుమార్ నిర్వహించారు. అనంతరం తిరిగి శవాన్ని ఖననం చేశారు.

# తెలుగు వెలుగులకు ప్రతిష్టాత్మక పూర్ణకుంభ పురస్కారాలు

## ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ వెల్లడి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** అంతర్జాతీయ స్థాయిలో 72 మంది తెలుగు వెలుగులకు, సంస్థలకు ఆంధ్ర సారస్వత పరిషత్ ప్రతిష్టాత్మకో౦ పూర్ణకుంభ పురస్కారాలును ప్రకటించింది. ఆంధ్ర సారస్వత పరిషత్ మరియు చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం గైట్ కళాశాల ప్రాంగణంలో జనవరి 2024 5, 6, 7 తేదీల్లో నిర్వహించబడుతున్న 2వ అంతర్జాతీయ తెలుగు మహాసభలలో భాగంగా జనవరి 5వ తేదీ సాయంత్రం 5గంటల నుండి సాయంత్రం 7గంటల వరకు ప్రతిష్టాత్మక ౦ పూర్ణకుంభ పురస్కారాలును ప్రధానం చేయనున్నట్లు డాక్టర్ గజల్ శ్రీనివాస్, చైతన్యరాజు, రెడ్డప్ప ధవేజీలు తెలిపారు. ముఖ్య అతిథిగా ౦ అశ్విని కుమార్ చౌబే, ౦ కేంద్ర పర్యావరణ మరియు అటవీశాఖ మంత్రి, విశిష్ట అతిథిగా జస్టిస్ బి.కృష్ణమోహన్‌లు పాల్గొంటారని తెలిపారు.

౦ పూర్ణకుంభ పురస్కార గ్రహీతలు

౦ కీర్తి శేషులైన తెలుగు వెలుగుల కుటుంబాలు

1. తరిగొండ వెంగమాంబ, భక్తి సాహిత్యం 2.కవి మొల్ల, భక్తి సాహిత్యం 3. కవి తిక్కన సోమయాజీ, ఆంధ్ర పురాణ సాహిత్య 4. డొక్కా సీతమ్మ, ఆధ్యాత్మిక సేవా రంగం 5. గుర్రం జాషువా, సాహిత్యం 6. శ్రీపాద కృష్ణమూర్తి, ఆధ్యాత్మిక సాహిత్యం 7. మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి, తెలుగు సాహిత్యం 8.కందుకూరి వీరేశలింగం పంతులు, సాహిత్య మరియు సేవ రంగాలు 9. పెది ్దంటి దీక్షిత్ దాసు, హరికథ 10.దామోదరం సంజీవయ్య, ప్రజాసేవ 11. బోయి భీమన్న, తెలుగు సాహిత్యం 12.అల్లూరి సత్యనారాయణ రాజు, ప్రజాసేవ 13.ఘంటసాల వెంకటేశ్వరరావు, చలనచిత్ర సంగీతం 14. మండలి వెంకట కృష్ణారావు, తెలుగు భాషా సేవ 15. సాలూరి రాజేశ్వరరావు, చలనచిత్ర సంగీతం 16. పిబి శ్రీనివాస్, చలనచిత్ర రంగం 17. బసవరాజు పద్మనాభం, చలనచిత్రం 18.బాపు, చలనచిత్రం మరియు చిత్రలేఖనం 19. జంధ్యాల, రంగస్థల నాటక రచన మరియు చలనచిత్రం 20. శ్రీ సివి రాఘవాచారి, పత్రికా రంగం 21.తుర్లపాటి కుటుంబరావు, పత్రికారంగం 22.జాలాది రాజారావు, తెలుగు సాహిత్యం 23. కాళీపట్నం రామారావు, తెలుగు సాహిత్య సేవ 24. సిరివెన్నెల సీతారామశాస్త్రి, చలనచి త్ర సాహిత్యం 25.. డాక్టర్ దాసరి నారాయణరావు, చలనచిత్రం 26. సురభి జమున రాయలు, సురభి రంగస్థలం 27. పాతపాటి సర్రాజు, ప్రజాసేవ 28. కె.నాగేశ్వరరావు, సాంస్కృతిక సేవ 29. పరవస్తు చిన్నయ సూరి, తెలుగు భాషా వికాసం

పూర్ణకుంభ పురస్కారాలు- రాజవంశీకులు..

30. మైలవరం సంస్థానాదీసులు 31. చింతపల్లి సంస్థానాదీసులు 32. విశ్వనాథ గోపాలకృష్ణ, తెలుగు వాఙ్మయం 33. ఆచార్య శలాక రఘునాథ శర్మ, తెలుగు వాఙ్మయం 34. దాట్ల బుచ్చి వెంకటపతి రాజు, సేవారంగం 35. జిత్ మోహన్ మిత్ర, కళా సేవరంగం 36. తల్లావఝుల పతంజలి, సాహిత్యం 37. డాక్టర్ ఎలూరి శివారెడ్డి, సాహిత్యం 38.రసరాజు, సాహిత్యం 39. తనికెళ్ళ భరణి, చలనచిత్రం 40. వేదాంతం రాధే శ్యామ్, కూచిపూడి నృత్యం 41. కూచిబొట్ల ఆనంద్, భారతీయ సంస్కృతి సేవ 42. బాదం బాలకృష్ణ, సేవారంగం 43. కెటి రామరాజు, సేవారంగం 44. డాక్టర్ కె.సుధాకర్‌రెడ్డి, వనితారెడ్డి, అంతర్జాతీయ సేవారంగం 45. డాక్టర్ టి.గౌరీశంకర్, తెలుగు భాషా సేవ 46. వదలి రమేష్‌కుమార్, అంతర్జాతీయ సేవారంగం 47. మహ్మద్ ఆలీ, చలనచిత్రం 48. కెవి ప్రదీప్, తెలుగు బుల్లితెర 49. అన్నాబత్తుల నాగమణి, రంగస్థలం 50. ఆలూర్ అశోక్‌కుమార్, తెలుగు బుల్లితెర 51. గోగినేని శిల్ప, గాత్రదానం మరియు బుల్లితెర 52. చెరుకువాడ రంగ సాయి, సాహిత్యం

పూర్ణ కుంభ పురస్కారాలు -పత్రికలు, సాహితీ సాంస్కృతిక సంస్థలు..

53. స్వాతి పత్రిక -వేమూరి బలరాం - తెలుగు పత్రిక 54. కళ పత్రిక - మహ్మద్ రఫీ - తెలుగు పత్రిక 55. తెలంగాణా సారస్వత పరిషత్ - డాక్టర్ చెన్నయ్య 56. వంశీ ఇంటర్నేషనల్ - వంశీ రామరాజు 57. రసమయి - ఎం.కె రాము 58.కిన్నెర మద్దాలి రఘురాం 59. ముంబై తెలుగు సంఘం - బి.సహదేవ్ 60. ముంబై తెలుగు కళా సమతి - మాదిరెడ్డి కొండారెడ్డి 61. కువైట్ కళాసమితి - పెండ్యాల వెంకటేశ్వరరావు 62. అమెరికా తెలుగు అసోషియేషన్ - జి. రామచంద్రారెడ్డి 63. సిల్వాస తెలుగు సంఘం - కంబాల ఆదికాశి విశ్వేశ్వరరావు 64. సాహితి సంస్థ , గుంటూరు - సింగం లక్ష్మీనారాయణ, పి.రామచంద్రరాజు 65.నవ్యాంధ్ర రచయితల సంఘం - కలిమి శ్రీ 66. ప్రకాశం జిల్లా రచయితల సంఘం -ఒంగోలు 67. హనుమంతురాయ గ్రంధాలయం - విజయవాడ 68. గౌతమి గ్రంథాలయం - రాజమహేంద్రవరం 69. నన్నయ్య భట్టారక పీఠం -తణుకు 70. సేవ సంస్థ - నెల్లూరు 71. చింతలూరు ఆయుర్వేద ఫార్మసీ - చింతలూరు 72. నాట్స్ - కలిదిండి ప్రేమ్ స్వరూప్.

# స్కిల్ స్కామ్ కేసును సిబిఐకి అప్పగించాలన్న పిటిషన్‌పై విచారణ వారం వాయిదా

**విజయవాడ,డిసెంబరు27,ప్రభాతవార్త ప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసును సీబీఐకి అప్పగించాలని కోరుతూ మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ దాఖలు చేసిన పిటిషన్ ఈ రోజు ఏపీ హైకోర్టు విచారించింది. ఈ కేసులో విపక్షనేత చంద్రబాబు కీలక నిందితునిగా ఉన్నారు. ఆయనపై ఏపీ సిఐడి నమోదు చేసిన కేసులో 52 రోజుల పాటు జ్యూడిషియల్ రిమాండ్‌లో ఉన్నారు. ఈ కేసులో ఆరోగ్య కారణాలతో ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ క్రమంలో చంద్రబాబుపై అభియోగించిన స్కిల్ డెవలప్‌మెంట్ కేసును సీబీఐకి అప్పగించాలంటూ ఏపీ హైకోర్టులో ఉండవల్లి పిటిషన్ దాఖలు చేసారు. ఈ కేసులో 14 మంది ప్రతివాదులు పలు కారణాలతో నోటీసులు తీసుకోలేదని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్ళారు.

ఇంట్లో ఎవరు లేకపోవడం, ఇతర కారణాలతో నోటీసులు వెనక్కి వస్తున్న విషయాన్ని హైకోర్టు ప్రస్తావించారాయన. ఈ కేసులో కొందరు ప్రతివాదులు తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, ఢిల్లీలోను ఉన్న విషయాన్ని తెలియజేస్తూ ఆయా ప్రతివాదులకు పత్రికా ప్రకటన ద్వారా నోటీసులు ఇస్తామన్నారు. ఈ విషయంపై మెమో ఫైల్: చేసినట్లు కోర్టుకు తెలిపారు. ఈ క్రమంలో హైకోర్టు తదుపరి విచారణను వారం రోజులకు వాయిదా వేసింది.

# తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి నిరసన

- వైఎస్సార్సీ జెండాలు తొలగిస్తుంటే అడ్డుకున్న పోలీసులు

**అనంతపురం, డిసెంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా తాడిపత్రి మున్సిపల్ చైర్మన్‌గా ఉన్న జెసి ప్రభాకర్‌రెడ్డి తమ మున్సిపాలిటీలో వైసీపీ జెండాలు తొలగించాలని పోలీస్‌స్టేషన్ బుధవారం నిరసన వ్యక్తం చేశారు. తమను అరెస్టు చేయండి అని నిరసన చేయడంతో పోలీసులు అదుపులో తీసుకొని ఇంటి వద్ద విచిపెట్టారు. వివరాల్లోకి వెళ్లే.. తాడిపత్రి పట్టణంలో కొత్త సంవతసర్ం వేడుకలను జనవరి ఒకటో తేదీ



ఘనంగా నిర్వహజంచేందుకు డివైడర్ల వద్ద ఉన్న వీధి దీపాలకు విద్యుత్తు దీపాలతో అలంకరించడానికి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి సన్నాహాలు ప్రారంభించారు. ఇందులో భాగంగా రెండు రోజుల క్రితం వీధిలైట్లకున్న వైఎస్ఆర్‌సిపి జిల్లాలను తొలగిస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు అడ్డుకోవడంతో జెసి ప్రభాకర్‌రెడ్డి రోడ్డుపైన బైఠటాయించి నిరసన వ్యక్తం చేయడంతో రెండు రోజుల్లో సమస్యల పరిష్కరిస్తామని ట్రైనీ డిఎస్పీ హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. ఈ నేపథ్యంలో బుధవారం తాడిపత్రికి ఆర్డిఓ వెంకటేష్ రావడంతో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో టిడిపి కౌన్సిలర్లు వినతిపత్రం అందజేసి తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఆర్డిఓ వెంకటేష్ మాట్లాడుతూ.. ఇది రాజకీయ వ్యవహారం అని తొలగించడానికి వీలు లేదని చెప్పడంతో జెసి ప్రభాకర్‌రెడ్డి టౌన్ పోలీస్‌స్టేషన్ వద్దకు వెళ్లి తనను అరెస్టు చేయండి అంటూ నినాదాలు చేశారు. పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకొని ఇంటికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో దిగి తన ఇంటికి నడుచుకుంటూ వెళ్లిపోయారు. ఈ సందర్భంగా జెసి ప్రభాకర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఆర్డిఓ వెంకటేష్ వైస్ఆర్‌సిపి తొత్తని ఆరోపించారు. లంచాలు తీసుకోవడానికి తాడిపత్రికి వచ్చారని పేర్కొన్నారు. చట్ట ప్రకారం జెండాలు తొలగించడం వల్ల ఇబ్బందులు ఏవి ఉండవని తెలిసి కూడా అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరించారన్నారు.

# నయనమనోహారంగా శివకామసుందరి నటరాజస్వామివార్ల కళ్యాణోత్సవం



కొడాలినానికి శ్రీ అమ్మవారి మెమొంటో అందజేస్తున్న ఇఓ

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 27, ప్రభాతువార్త' :** దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ శివకామసుందరి నటరాజస్వామివార్ల కళ్యాణోత్సవం వైదిక పండితులు నయన మనోహారంగా నిర్వహించారు. ఆర్ద్రోత్సవాల్లో భాగంగా రెండవరోజు ఉదయం వైదిక క్రతువులను వేదోక్తంగా నిర్వహించి హోమం నిర్వహించారు. సాయంసంధ్యాకాలంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై శ్రీ స్వామి అమ్మవార్లను వేంచేపు చేసి భక్తుల కోలాహలం మధ్య అంగరంగవైభవంగా కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. రాత్రి లింగోద్భవ కాలంలో అన్నాభిషేకం నిర్వహిస్తామని ఇఓ తెలిపారు.

- పలు టెండర్ల ఆమోదం:

దుర్గమ్మ ఆలయంలో భక్తుల సౌకర్యార్థం పలు టెండర్లను పాలక మండలి ఆమోదించినట్లు ఇఓ కెఎస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబులు బుధవారం మీడియాకు వెల్లండించారు. జమ్మిదొడ్డిలోని కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన పాలకమండలి సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించారు. ఈ తీర్మానాల వివరాలను మీడియాకు వెల్లడించారు. భవానీ దీక్షల విరమణల సందర్భంగా తరలివచ్చే భక్తులకు 20గ్రాముల లడ్డూను ఉచితంగా అందజేయనున్నామన్నారు. భవానీ దీక్షల ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించి ఏర్పాట్లు చేయడానికి ఆమోదించామన్నారు. భవానీ దీక్షల విరమణలకు 20 లక్షల లడ్లు అందుబాటులో వుంచుతామన్నారు. గిరి ప్రదక్షిణ మార్గంలో 14 వైద్యబృందాలు, స్నానానికి 800 షవర్లు, భవానీఘాట్, పున్నమిఘాట్, సీతమ్మవారి పాదాల వద్ద కేశఖండన శాలలు ఏర్పాటు చేస్తామన్నారు. రాజగోపురానికి పెయింటింగ్ ముస్తాబు, లడ్డుపోటులో డ్రైయింగ్ డక్ట్ సిస్టం ఏర్పాటు, కొబ్బరి చిప్పలవేలం, భక్తులు సమర్పించిన ఇరుముడి బియ్యం వేలం, క్యాలైన్లకు భద్రతా కారణాలతో మెష్‌ఏర్పాటు, వైదిక కార్యక్రమాలకు గాను పలు వస్త్రాలను సప్లయి చేయడానికి తదితర పలు టెండర్లకు పాలకమండలి ఆమోదం తెలిపిందనా ్నరు. అలాగే దసరా ఉత్సవాల్లో జరిగిన ఏర్పాట్లకు సంబంధించి పలు టెండర్లకు ఈ సమావేశంలో ఆమోదం పొందిందన్నారు. ఈ సమావేశంలో పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

దుర్గాస్తుతి లోకానికి రక్ష:

అఖిలలోకాలకు శక్తిని అనుగ్రహించే దుర్గాదేవి స్తుతి లోకానికి రక్షగా నిలుస్తుందని నైమిశారణ్య పీఠాధిపతి శ్రీ బాల బ్రహ్మానంద సరస్వతి స్వామి ప్రవచించారు. బుధవారం ధర్మపథంలో భాగంగా ఆయన భక్తులకు చేసిన ధార్మిక ప్రసంగంలో సకల కామ్యాలను ఈడేర్చే దుర్గమ్మ తన చల్లని చూపులతో దేవి శాతాక్షిగా పూజలందుకుంటుందన్నారు. ఈ విధంగా లోకాలను రక్షించే దుర్గమ్మ అనేకానేక రూపాలతో అవతరించి భక్తులను కాపాడుతుందన్నారు. ప్రవచనం అనంతరం ఇఓ ఆయనకు సన్మానం చేశారు. శ్రీ అమ్మవారి ప్రసాదాలను అందజేశారు.

-నిత్యాన్నదానానికి రు.3లక్షల విరాళం:

దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి బెంగుళూరుకు చెందిన అట్లూరి శ్రీదేవి, రజనీకాంత్, యువన్‌కృష్ణలు రు.3లక్షల 22వేలను విరాళంగా అందజేశారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు అనంతరం వారికి ప్రసాదం, శేషవస్త్రం, మెమంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

- దుర్గమ్మ సేవలో కొడాలి నాని:

దుర్గమ్మను బుధవారం మాజీ మంత్రి గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ దర్శనం అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమంటోలను ఇఓ అందజేయగా వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

- అయోధ్యలో శ్రీరాముని ప్రతిష్టకు ఆహ్వానం:

అయోధ్యలోని శ్రీ రామజన్మభూమి కార్యక్రమంలో జనవరి 17న జరిగే శ్రీ రాముని ప్రతిష్టకు రావాలని ఇఓ కెఎస్ రామారావుకు ఆహ్వానం అందింది. ఒరిస్సా పూరి క్షేత్రం ప్రధాన పండాస్ బుధవారం ఇఓను కలిసి ఈమేరకు ఆహ్వాన పత్రికను అందజేశారు.

# కన్నుల పండువగా నటరాజస్వామికి షోడశాభిషేకాలు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 27 ప్రభాతవార్త** ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని జన్మనక్షత్రం సందర్భంగా బుధవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో విశేష పూజలతో స్వామిఅమ్మవార్లను భక్తులు దర్శించుకున్నారు. సాధారణంగా ప్రతి ఏడాది ముక్కోటికి తరువాత ఆరుద్రనక్షత్రం' వస్తుంది. ఆరుద్ర బుధవారం రావటంతో భక్తుల తాకిడి తక్కువగా ఉండటంతో స్థానికులు సుదర్శనం చేసుకున్నారు. వేకువ జాము నుంచి ఆలయంలో ఉద్దిపిండి లింగానికి జరిపే అభిషేకం తిలకించటానికి స్థానిక భక్తులు బారులు తీరారు. ధనుర్మాసం కావటంతో వేకువ జాము నుంచి స్థానిక మహిళా భక్తులు ఆలయానికి విశేష సంఖ్యలో హాజరయ్యారు. ఆరుద్ర రావటంతో స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆరుద్ర రోజున ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు.

ఉద్దిపిండి లింగానికి నేయ్యాభిషేకం:

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన స్వయంభువు వాయులింగేశ్వరుని జన్మదిన సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు ఏర్పాటు చేసారు. ఈ రోజు మహాశివరాత్రికన్నా ప్రాధాన్యత సంతరించుకుంది. వేకువ జామున స్వామి గర్భాలయంలో ఉద్దిపిండితో అర్చకులు లింగాకారాన్ని తీర్చి దిద్దారు. భక్తిశ్రద్ధలతో ఉద్దిపిండి లింగానికి నేతితో అభిషేకాలు జరిపారు. ఆరుద్ర సందర్భంగా స్వామి అమ్మవార్లకు భక్తుల అభిషేక సేవల్ని రద్దు చేశారు. దేవస్థానమే సేవల్ని నిర్వహించింది. ఉదయం నుంచి ఆలయంలో భక్తులు సంబరాలు జరుపుకున్నారు. వేకువ జాము 3గంటలకు జే గంట, 3.30గంటలకు మంగళవాయిద్యాలు నిర్వహించారు. 3.45గంటలకు తిరుమంజనం, 4గంటలకు గోపూజను నిర్వహించి భక్తులకు సర్వదర్శనానికి అనుమతించారు. 4.30గంటలకు స్వామి గర్భగుడిలో లింగోద్భవ అభిషేకం నిర్వహించారు. ఈ అభిషేకం మహాశివరాత్రి నాడు నిర్వహించే 11వ కాలాభిషేకం దర్శనం కన్నా శ్రేష్టమని ఆర్చకులు తెలిపారు. తరువాత స్వామి గర్భగుడిలో వెలసిన మూలవిరాట్టుకు నైవేద్యదీపారాధనలు జరిపారు. ఇఓ కె.యస్ రామారావు సూచనలతో ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరుతారక శ్రీనివాసులు పూజల్లో పాల్గొన్నారు. ఏర్పాట్లను డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, ఎఇఓ ధనపాల్, సతీష్‌మాలిక్, నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు హరియాదవ్ పర్యవేక్షణలో కార్యక్రమాలు జరిగాయి.

నటరాజునికి షోడషాభిషేకాలు:

శివుడు అభిషేక ప్రియుడు, నాట్యప్రియుడంటారు. అందుకే కైలాసనాధునికి నటరాజు అనే పేరుకూడా ఉంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శివకామి సమేత నటరాజస్వామికి ఆరుద్రనక్షత్రం సందర్భంగా అర్చకులు, సురేష్, సూరి గురుకుల్ సారధ్యంలో షోడషాభిషేకాలు నిర్వహించారు. ఆలయ అభిషేక గురుకుల్ డాక్టర్ స్వామినాధన్ శాస్త్రోక్తంగా పూజలు నిర్వహిస్తుండగా ప్రధానార్చకులు కరుణాకరుగురుకుల్, సంబంధం గురుకుల్స్, అచ్చితా గురుకుల్ సహాకరించారు. ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేదమంత్రాలను పఠించారు. మొదట పాలాభిషేకం, తరువాత గంధం, పన్నీరు. పెరుగు, టెంకాయనీళ్ళు, పసుపు, విభూది ఇలా 16 రకాల అభిషేకాల్ని సూరి గురకుల్ పర్యవేక్షణలో నిర్వహించారు. వేదపండితులు వేదమంత్రాల్ని చదువుతూ సంకల్పం చేయగా శనీశ్వరస్వామి ఆలయం ఎదురుగా నటరాజస్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు స్థానిక భక్తులే కాకుండా పొరుగురాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు కూడా పాల్గొన్నారు. అనతరం చక్కగా శివకామిని సమేత నటరాజస్వామిని అలంకరించి ఆలయంలోనే ఊరేగించారు. ఈ కార్యక్రమాను ఆలయ అభిషేక గురుకుల్ డాక్టర్ స్వామినాధన్ హోమాలు నిర్వహించగా ఆలయ ప్రధానార్చకులు సంబంధ గురుకుల్, కరుణాకర్‌ల పర్యవేక్షణలో నిర్వహించారు. సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, దఫేదార్ తదితరులు హాజరయ్యారు.

ఉయ్యాల సేవ:

ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఆలయంలో స్వామి అమ్మవార్లకు వేడినీళ్ళ అభిషేకమే కాకుండా అమ్మవారి సన్నిధిలో ఉత్సవర్లకు ఉయ్యాల సేవను నిర్వహించారు. తరువాత నిత్య ఉత్సవాన్ని ఆలయం చుట్టూ నైవేద్యాల్ని సమర్పించారు. మధ్యాహ్నం ఉచ్చికాలాభిషేకం నిర్వహించారు. సాయంత్రం ప్రదోష కాలాభిషేకం దీపారాధన జరిపారు. ఈ కార్యక్రమాలను ఆలయార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో నిర్వహించారు.

# కాశీ, అయోధ్య యాత్రకు ప్రత్యేక ఆర్టీసి బస్సు

**రావులపాలెం, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** ఏపీఎస్ ఆర్టీసీ రావులపాలెం డిపో నుండి కాశీలోని నూతన కాశీ విశ్వేశ్వర మందిరం, అయోధ్యలోని నూతన రామ మందిరం దర్శనానికి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ కేడిఎంఎస్ కుమార్ తెలిపారు. బస్సు జనవరి 21వ తేదీన బయలుదేరి కాశీ, అయోధ్య మీదుగా ఫిబ్రవరి 3వ తేదీకి రావులపాలెం చేరుకుంటుందని తెలిపారు. టికెట్ ధర రూ. 13,700 అని, ఈ సౌకర్యాన్ని భక్తులు వినియోగించుకుని సంస్థను ఆదరించాలని డిఎం కోరారు. మరిన్ని వివరాలు, టికెట్ల కోసం అసిస్టెంట్ మేనేజర్ ( సెల్ నెంబరు - 73829 11871) ను సంప్రదించాలని సూచించారు.



# ద్రవిడ వర్సిటీ నూతన ఉపకులపతిగా మధుజ్యోతి నియామకం

**కుప్పం, డిసెంబర్ 27 ప్రభాతవార్త :** ద్రవిడ భాషల సంస్కృతి, పరిరక్షణకు ఏర్పాటైన ద్రవిడ విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతిగా ఆచార్య కొలకలూరి మధుజ్యోతిని నియమిస్తూ బుధవారం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి శ్యామలరావు ఉత్వర్వులు జారీ చేశారు. నేటినుంచి మూడేళ్లపాటు ఉపకులపతిగా ఆచార్య కొలకలూరి మధుజ్యోతి కొనసాగను న్నారు. ప్రస్తుతం ఆచార్య కొలకలూరి మధుజ్యోతి తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో తెలుగుశాఖ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఆచార్య మధుజ్యోతి 26 ఏళ్లుగా వృత్తిలో కొనసాగుతున్నారు. సాహిత్యం, అనువాదం, లింగ్విస్టిక్స్, ఫోక్ లిటరేచర్‌లో ప్రత్యేక ప్రతిభ కలవారు. ఇప్పటివరకు ఆచార్య మధుజ్యోతి రచించిన 26 పుస్తకాలు ప్రచురితమయ్యాయి. పరిశోధనలపై 77 ఆర్టికల్స్ ప్రచురితమయ్యాయి. ఆచార్య మధుజ్యోతి 1990లో దివంగత దామోదరం సంజీవయ్య గోల్డ్‌మెడల్, 1989లో డా॥జిఎన్‌రెడ్డి స్మారక అవార్డుతో పాటు మొత్తం14 అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా ద్రవిడ వర్సిటీ ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టనున్న ఆచార్య మధుజ్యోతి ౦ ప్రభాతవార్తుతో ఫోన్‌లో మాట్లాడారు.

# కాణిపాకం హుండీ1.78 కోట్లు ఆదాయం



**కాణిపాకం, డిసెంబర్ 27 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానంకు హుండీ లెక్కింపు ద్వారా రికార్డు స్థాయిలో 1.78 కోట్లు రూపాయలు ఆదాయంగా వచ్చింది. బుధవారం స్థానిక ఆస్థాన మండపంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశుల ఆధ్వర్యంలో ఆలయ హుండీలను లెక్కించారు. ఈసందర్భంగా 21 రోజులకు గాను హుండీల ద్వారా 1,78,40,869 రూపాయలు ఆదాయంగా లభించింది. అలాగే 56 గ్రాముల బంగారు, 570 గ్రాముల వెండి ఆదాయంగా వచ్చింది. అలాగే గోసంరక్షణ హుండీ ద్వారా 11,284 రూపాయలు ఆదాయంగా వచ్చింది. దీనితో పాటు 853 అమెరికా డాలర్లు, 340 ఆస్ట్రేలియా డాలర్లు, 500 ఇంగ్లాడ్స్ ఫౌండ్స్, 5 యూఏఈ దినార్స్, 100 సింగపూర్ డాలర్లు, 71 మలేషియా రింగిట్స్ ఆదాయంగా వచ్చింది. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఏఈఓలు ఎస్వీ. కృష్ణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, హరిమాధవరెడ్డి, ధనంజయ, సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీధర్‌బాబు, కాణిపాకం యూనియన్ బ్యాంకు, ఆలయ సిబ్బంది, సేవకులు పాల్గొన్నారు.

## ఏపీ ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దుచేయాలి

### -గాజువాక బార్ అసోసియేషన్ న్యాయవాదులు



8లో

## ఫ్యూచర్ స్కిల్స్‌లో దేశంలోనే ఎపి టాప్

### - ఎంపి విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి

నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేస్తూ యువతకు ఉపాధి వైపు నడిపించడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం యావత్ దేశానికి ఆదర్శంగావుందని రాజ్యసభ సభ్యులు, ఐకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. సోషల్ మీడియా వేదికగా బుధవారం పలు అంశాలపై ఆయన స్పందించారు. ఫ్యూచర్ స్కిల్స్ అందించడంతో రాష్ట్రంలో దేశంలోనే అగ్రభాగాన నిలిచిందని ఈ మేరకుఇండియా స్కిల్స్ రిపోర్టు-2024 స్పష్టం చేసిందని అన్నారు. అలాగే ఇంటర్న్‌షిప్ పై ఆసక్తి కనబరుస్తున్న విద్యార్థుల్లోను ఎపి దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. విద్యలో ధృడసంకల్పం, మిగతా 8లో

## అవంతి కళాశాలలో మెగా జాబ్‌మేళా




విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో డిసెంబర్ 28, 29న తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నామని ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి సాయి కృష్ణచైతన్య తెలిపారు డిసెంబర్ 28, 29తేదీలలో 1800పోస్టుల భర్తీ కోసం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ జాబ్ మేళాలో ఐటీ, ఫార్మా, మాన్యుఫ్యాక్చరింగ్, రిటైల్ ఆటో మొబైల్, బ్యాంకింగ్, మార్కెటింగ్ బీపీవో సెక్టార్స్‌కి సంబం ధించిన 40కంపెనీలు పాల్గొంటాయని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలియజేశారు. నిరుద్యోగ యువతీ యువకులు ఏపీస్కిల్ యునివర్సి యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసి అడ్మిట్ కార్డుతో హాజరు కావాలని తెలియజేశారు. స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా ఉందని తెలియజేశారు. టెక్ మహీంద్రా టెక విజన్, మీరకల్ సాఫ్ట్వేర్, బీ డేటా టెక్నాలజీస్ రోవర్ ఐటీ టెక్నా లజీస్ చందూసాఫ్ట్ టెక్నాలజీస్ డాక్టర్ రెడ్డీస్, హెటిరోడ్రగ్స్, సై మల్క్స్ లేబరోటోరీస్ డెక్కన్ ఫైన్ కెమికల్, అరబిందో , లీ ఫార్మా, ఆపోలో ఫార్మసి సెయింట్ గోబియాన్ యోకోహామా టైర్స్ సినెర్జిస్ క్యాస్టింగ్స్ జయభేరి ఆటోమోటివ్స్ లక్ష్మి హ్యుందాయ్, ముతూట్ ఫైనాన్స్ - మిగతా 8 లో

# వైసిపికి వరుస షాక్‌లు

### - మొన్న పంచకర్ల, నేడు వంశీ, రేపు ఎవరో?

### - దక్షిణం, చోడవరం, పాయకరావుపేటకు కొత్తముఖాలు









విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

వైసిపికి తగులుతున్న షాకులు ఆ పార్టీ అధిష్టానానికి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. మొన్నటి వరకు కార్పొరేటర్ల రాజీనామాలే కదా అని లైట్ తీసుకున్న కీలకనేతలు ఇప్పుడు ఏకంగా ఒక ఎమ్మెల్సీ పార్టీని వీడడం వైసిపిలో ప్రకంపనలు సృష్టిస్తోంది. తొందర్లోనే ఎమ్మెల్యేలు కొందరు పార్టీకి రాజానామా చేయనున్నారని తెలీడం కేడర్‌లో టెన్షన్ పెంచుతోంది. ఎంపి విజయసాయిరెడ్డి ఉత్తరాంధ్ర పార్టీ సమన్వయకర్తగాఉన్నప్పుడు జివిఎంసి ఎన్నికల్లో వైసిపికి వన్‌సైడ్‌విక్టరీ అందించారు. స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచిన సాధిక్, కందులనాగరాజు వంటి వారిని పార్టీలోకి వచ్చేట్టు చేసారు. అంతేకాకుండా టిడిపి కార్పొరేటర్లు కాకిగోవిందరెడ్డి,లేళ్ళ కోటేశ్వరరావు తదితరులను వైసిపికి జై కొట్టేట్టు చేసారు. ఆవిర్భావం నుంచి పార్టీకి వెన్నంటి ఉన్నవారికి కూడా పెద్దపీట వేయడం ద్వారా అసంతృప్తులు లేకుండా చేయడంలో విజయం సాధించారు. మాజీ మంత్రి పి.బాలరాజు, మాజీ ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్ బాబు, ఎస్ఎ రెహ్మాన్ వంటి వారిని పార్టీలోకి తీసుకువచ్చి విశాఖలో పార్టీని పటిష్టమైన స్థితికి చేర్చారు. అయితే అదంతా ఇప్పుడు గతం. ఏ కీలక నాయకులు ఎప్పుడు పార్టీ నుంచి జారిపోతారో అనేది ఊహకందక పార్టీలోని ప్రతి నాయకుడిని అనుమానంతో చూడాల్సి వస్తుంది. పెందుర్తి వైసిపి టికెట్ హామీ ఇవ్వకపోవడంతో పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న పంచర్లరమేష్‌బాబు రాజీనామా చేసి జనసేనలో చేరిపోయారు. ఇక ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ మొదటి నుంచి వైసిపితోనే ఉన్నారు. మేయర్ పదవి ఇస్తామని చెప్పి కార్పొరేటర్‌గా పోటీచేయించి చివరకు మొండిచేయి చూపించారు. ఎమ్మెల్సీ పదవి ఇచ్చి బుజ్జగిం చినప్పటికి వంశీ ఎమ్మెల్యేగా పోటీచే యాలని భావించారు. అయితే సిఎం జగన్మోహన రెడ్డి దగ్గర తిరుగులేని ప్రాముఖ్యత గల ఎంపి ఎంవివి సత్యనారాయణ తూర్పు మిగతా 8లో

## క్రీడాస్ఫూర్తి కోసమే ఆడుదాం ఆంధ్రా

### - ఎంపీ, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవివి



8లో

## పవన్ సమక్షంలో జనసేనలోకి వంశీకృష్ణ



విశాఖసిటీ, డిసెంబర్ 27, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ వంశీకృష్ణ బుధవారం మంగళగిరిలో జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. ముందుగా వంశీకృష్ణకు పవన్ కళ్యాణ్ కండువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం వంశీకృష్ణ మాట్లాడుతూ వైసీపీకి రాజీనామాచేసి జనసేన పార్టీలో చేరాన న్నారు. కొన్ని కారణాలు, శక్తులవ్ల ఆయన వైసీపీకీ రాజీనామా చేయ్యావలసి వచ్చిందని స్పష్టం చేసారు. రానున్న ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గంలో ఎమె ్మల్యేగా పోటీ చేయాలని భావించానని హైకండ్ మాత్రం తనను కాదని విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని భావించారని అది తనకు చాలా బాధ కలిగిందని చెప్పారు. ఈ నిర్ణయం తకు నచ్చక పార్టీలో మనుగడ కష్టం అని భావించి రాజీనామా నిర్ణయం తీసుకున్నానని స్పష్టం చేసారు. తాను మొదటి నుండి పవన్‌కళ్యాణ్ అభిమానినని, ఆయన సినిమా వస్తే మొదటి రోజే చూస్తానని అన్నారు. వారి కుటుంబంపై ఉన్న అభిమానంతోనే ప్రజారాజ్యం పార్టీలో చేరానని తరువాత ఆయన ఏపార్టీలో ఉన్నా వారిపై అభిమానం మాత్రం తగ్గలేదని చెప్పారు.

## విశాఖలో కమ్మేసిన పొగమంచు

### - ఒకదానికొకటిగా ఢీకొన్న ఐదు వాహనాలు - కొమ్మాది కూడలిలో రోడ్డు ప్రమాదం



విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

నగర పరిసర ప్రాంతాల్లో పొగమంచు వ్యాపించింది. ఎదురెదురుగా వెళుతున్న వాహనాలను సైతం గుర్తించలేని చలి వాతావరణం ఏర్పడింది. దీంతో కొమ్మాది కూడలిలో బుధవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. పొగమంచు కారణంగా ఐదు వాహనాలు ఒకదానినొకటి ఢీకొన్నాయి. ప్రవేటు బస్సు ట్యాంకర్ మూడు కార్లు ఢీకొని ప్రమాదం చోటుచేసుకుంది. అయితే.,., ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదం కారణంగా కొమ్మాది కూడలిలో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు.

## జగనే మా నమ్మకం అనేది కొత్త నాటకం

### - టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

జగనే మా నమ్మకం అనేది కొత్త నాటకం అని తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో 57 నెలలుగా సీఎం జగన్ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ వస్తున్నారు. జగనే మా నమ్మకం అనే కొత్త డ్రామాకు సీఎం జగన్ తెరలేపారు.సీఎం జగన్ మోసానికి నమ్మకద్రోహానికి కేరాఫ్ అడ్రస్ వ్యక్తులను వాడుకొని వదిలేసే నైజం ఉన్న వ్యక్తి సీఎం జగన్ అని అన్నారు.రాష్ట్రంలో బీసీలను వాడుకొని వారి మీద దాడులకు పాల్పడుతున్నారు. జగన్‌రెడ్డి విధానాల వల్ల అనేక మంది బీసీ విద్యార్థులకు అడ్మిషన్లు దొరకడం లేదు చివరికి తనను అడ్మిషన్లు దొరకడం లేదు చివరికి తనను గెలిపించిన పలివెందల ప్రజలను సీఎం జగన్ మోసం చేస్తున్నారన్నారు. పులివెందల పర్యటనకు వెళుతున్నా జగన్‌ను ప్రజల నిలదీస్తున్నారు. పెంచి పెద్ద చేసిన బాబాయినే హత్య చేయించిన వ్యక్తి జగన్ అని అన్నారు. రాష్ట్ర ప్రజలను జగన్ మా నమ్మకం కాదు నమ్మకద్రోహి జగన్ అని అంటున్నారు. అని చెప్పారు. పక్క రాష్ట్రాల ప్రయోజనాల కోసం నది హక్కులను కాలరాస్తున్నారు. సొంత మిగతా 8లో

## విశాఖ కలెక్టర్ పై సీబీఐ విచారణ జరిపించాలి



విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

ముదపాక ల్యాండ్ పూలింగ్ విషయంలో జిల్లా కలెక్టర్ ఏ.మల్లికార్జున దుర్మార్గంగా వ్యవహరించాడ్ని నిరసిస్తూ దళిత రైతులు ఆందోళన చేపట్టారు గుట్టు చప్పుడు కాకుండా కోర్టు ఉత్తర్వుల్ని కూడా లెక్క చేయకుండా దొంగ రిజిస్ట్రేషన్లు చేయించడాన్ని దళితలు తప్పు బట్టారు పెందుర్తి మండలంలో వున్న భూములకు గోపాలపట్నం కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు చేయడమే ఇందుకు నిదర్శనమన్నారు. కోర్టు ధిక్కారానికి పాల్పడ్డమే కాకుండా దళారీ జలవిహార్ రామరాజు ఇంట్లో పనిచేసే ఉద్యోగిలా కలెక్టర్ మల్లికార్జున వ్యవహరిస్తున్నారని దళిత నాయకుడు ముదపాక రమణ ఆరోపించారు. ఇంతవరకూ ఏ జిల్లా కలెక్టరు ఇలా బరితెగించి దళారీలతో చేతులు కలపలేదని దళితులు వాపోయారు. ఏదైనా సమస్య వస్తే పరిష్కరించాల్సిన జిల్లా కలెక్టరే దళారీలతో చేతులు కలిపితే ఇక తమ సమస్యల్ని ఎవరికి చెప్పు కోవాలంటూ ప్రశ్నిస్తున్నారు. ఇంతటి దుర్మార్గమైన కలెక్టర్ చర్యలపై సీబీఐ విచారణ జరిపించాలని ముదపాక రైతులు డిమాండ్ చేశారు. అప్పటి వరకూ మల్లికార్జునను నగర బహిష్కరణ చేయాలని రైతులు డిమాండ్ చేశారు.

## ఏపీలో ఇంకా ఆడటానికి ఏముంది..?

### - రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు అనిత



విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

ఏపీలో ఇంకా ఆడటానికి ఏముంది అని రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు అనిత అన్నారు. బుధవారం జిల్లా తెలుగుదేశ పార్టీ కారా ్యలయంలో జరిగిన విలేకరుల సమావేశం లో ఆమె మాట్లాడుతూ నేను ఉన్నాను నేను విన్నాను అని చెప్పి ఎన్నికలో గెలిచిన తర్వాత అన్ని వర్గాల ప్రజలను జగన్ మోసం చేసి ఆడుకున్నారు. ఇంకా ఆడటానికి ఏముంది అని ఎద్దేవా చేశారు. ఇప్పుడు ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో ఆడుదాం ఆంధ్ర అనే ప్రొగ్రాం పెట్టడం హాస్పదంగా ఉంది నాలుగున్నరేళ్ళుగా ఆంధ్రప్రదేశ్ ప్రజలతో జగన్ ఆటలు అడుకుంటున్నారు. ఆశ వర్కర్స్ మున్సిపాలిటీ వర్కర్స్ ఆంగన్వాడీ వర్కర్స్ అందరితోసైకో జగన్ ఆడుకుంటున్నారు ప్రభుత్వ ఉద్యోగులు కి సమయానికి జీతాలు ఇవ్వకుండా ఆడుకుంటున్నారు అని అన్నారు. మధ్యతరగతి ప్రజల జీవితాలతో ఆడుకున్నావు క్యోసినో కొడాలి నాని, బెట్టింగ్ అనిల్‌కుమార్ వైసీపీ లో ఉన్నారు. పేకాట ఆడే వైసీపీ నాయకులని జగన్ తయారు చేశారు. అని అన్నారు. ఆడుదాం ఆంధ్ర పేరుతో 100కోట్లు ఖర్చు పెడుతున్నారు. సరైన గ్రౌండ్స్ ఉన్నాయా? అని ప్రశ్నించారు. ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను మోసం చేసి ఆడుదాం ఆంధ్రా మిగతా 8లో

## ముత్తంశెట్టిని కలిసిన అంగన్వాడీ కార్యకర్తలు



విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

గత కొన్ని రోజులుగా సమె ్మ చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు స్థానిక శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు కలిశారు. ఈసందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు నేరుగా అవంతి శ్రీనివాస్‌కి వారి స్థితి గతులు తెలిపి వారి డిమాండ్లను శ్వేతపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ముత్తంశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ విషయం ప్రభుత్వం పెద్దలకు తెలియపరిచి మీ డిమాండ్లకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అదీప్‌రాజ్ ఇల్లు ముట్టడి

### - పెందుర్తిలో అంగన్వాడీల ర్యాలీ



విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు నిరవధిక సమ్మె పోరుబాటలో భాగంగా పెందుర్తి మండలంలో అంగన్వాడీ కార్యకర్తలు పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ ఇంటిని ముట్టడి చేశారు. వర్కర్ల ప్రధాన డిమాండ్లు కనీస వేతనాలు పెంచాలి గ్రాడ్యుటీ అమలు చేయాలి, ఇతర సమస్యలను తక్షణమే పరిష్కరించాలంటూ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం తమ సమస్యలపై సానుకూలంగా స్పందించక పోతే సమ్మెను తీవ్ర తరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం చర్యలకు పిలిచి మమ్మల్ని అవమానపరిచారని మండిపడ్డారు. అంగన్వాడీ కార్యకర్తలు ముఖ్యంగా రోడ్ ఎక్కడానికి కారణం ఈ ప్రభుత్వామేనని అన్నారు. గత నాలుగున్నర ఏళ్ళుగా ఎన్నికల ముందు ఇచ్చే హామీలను నెరవేరుస్తారని ఎదురు చూసామని కనీసం ఎన్నికలు ముందైన ఇచ్చిన హామీలను అమలుచేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సి.ఐ.టి.యు జిల్లా ప్రధాన కార్యకర్త లెక్కల దేవి, కె బృంద, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఏఐసీయూటీ బి ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

## సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన కెకె రాజు



విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులైన గుడాల రామకృష్ణ పరమహంసకు ఐదు లక్షలు ఆళ్ళ నరేష్‌బాబుకు లక్ష, లంకపల్లి ఆనందరావుకు 65 వేలు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని ఆయన చేతుల మీదుగా అందజేశారు. కెకె రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి ప్రతీ ఒక్కరికి వైద్యం అందాలనే ఉద్దేశంతో అనేక రకాలు మార్పులు తీసుకువచ్చారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ సూర్య నారాయణ రాజు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్ రాజు, సాడి పద్మరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఆళ్ళ శివగణేష్, వార్డు ప్రెసిడెంట్ పైడి రమణ, నీలి రవి పాల్గొన్నారు.

## పేద మత్స్యకార బాలులకు ఆర్థిక సహాయం



విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

పేద మత్స్యకార బాలులకు వన్‌టౌన్ కంచరవీధి కనకమాలక్ష్మి గుడి వద్ద నివసిస్తున్న తల్లిదండ్రులు అల్లిపిల్లి చిన్నారావు సత్యవతి కుమారులు లక్ష్మీనారాయణ వయసు 14, శ్రీమన్నా రాయణ వయసు 11 సంవత్సరాలు కోయంబత్తూర్‌లో జరిగిన బాలుర విభాగంలో కిక్ బాక్సింగ్‌లో నేషనల్ పోటీలలో గోల్డ్ మెడలు సాధించిన పేద మత్స్యకార బాలురకు ఇద్దరు అన్నదమ్ములు ఎక్స్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు , జెడ్ ఆర్ యు సి సి రైల్వే బోర్డు మెంబరు జివి రామచంద్రరావు ఎనిమిది వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో టిడిపి జోన్ 1 మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి పోతన రెడ్డి టీడీపీ ఉపాధ్యక్షులు మత్స్యకార నాయకుడు పి.సి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.




# ఏపీ ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దుచేయాలి

విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభావార్త

రాష్ట్రప్రభుత్వం ఈ మధ్య చేసినటువంటి ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ (ఆంధ్రప్రదేశ్ భూ యాజమాన్య హక్కు) చట్టాన్ని రద్దు చేయమని కోరుతూ గాజువాక బార్ అసోసియేషన్ న్యాయవాదుల అధ్యక్షులు కెవి స్వామి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా బారోసియేషన్ న్యాయవాదులు అందరూ స్థానిక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణం ఈ రిప్రజెంటేషన్ (వినతిపత్రాన్ని) ముఖ్యమంత్రికి పంపి స్తామని తగిన విధంగా న్యాయం జరిగేటట్లు చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కె వి స్వామి మాట్లాడుతూ న్యాయవాదులందరూ కోర్టు విధులను బహిష్కరించి భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ నిరసన చేపట్టామని తెలిపారు. ప్రభుత్వం చేసినట్వుంటి ఈ చట్టం ప్రజల హక్కులను కాలరాస్తుందని రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని ఈ చట్టం రద్దు అయ్యే అంతవరకు తాము నిరసన కార్యక్రమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ప్రజలను కూడా భాగస్వామ్యం చేసి ప్రజా ఉద్యమంగా మార్చి ప్రభుత్వం తక్షణం ఈ చట్టం వెనక్కి తీసుకుని విధంగా మేము ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బివిఎం కృష్ణ, కోశాధికారి పల్లా శ్రీనివాసరావు కార్యనిర్వాహక సభ్యులు బీటీవీ ప్రసాద్ ఎల్ సత్యనారాయణ, ఈ గిల్బర్ట్ , జె శ్యామల రావు, సీనియర్ న్యాయవాదుల ఎస్ రమణబాబు, డివి రామారావు, రొయ్యి విశ్వనాధ్, ఎం. వేణు, తదితరులు పాల్గొన్నారు.

# అవంతి కళాశాలలో మెగా జాబ్‌మేళా

7వ పేజీ తరువాయి..

పేటిఎమ్, ఫ్లిప్కార్ట్ నవతా రోడ్డు ట్రాన్స్పోర్ట్, నోవెల్ పేటెంట్ సర్వీసెస్, గ్రీన్ టెక్ ఇండస్ట్రీయస్‌తో పాటు మరిన్ని కంపెనీలు పాల్గొంటాయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. సెయింట్ గోబియన్ లో డిప్లొమా పాస్ లేదా ఫైనల్ ఇయర్ చదవుతున్న ఫిమేల్స్ కూడా అవకాశం ఉందని తెలియజేశారు. మరిన్ని వివరాలకు 85558686దl, 9948768778 సంప్రదించాలని తెలియజేశారు.

# వైసిపికి వరుస షాక్‌లు

7వ పేజీ తరువాయి..

నియోజకవర్గ సమన్వయకర్తగా నియామకం సాధించుకోవడం వంశీతో పాటు అప్పటివరకు తూర్పు సమన్వయకర్తగా అక్కర మాని విజయనిర్మలకు మింగుడుపడలేదు. వైసిపిలోనే కొనసాగితే భవిష్యత్ ఉండదనే నిర్ణ యానికి వచ్చిన వంశీ రాజకీయంగా అరంగేట్రం చేసిన పిఆర్‌పి, పరిచయాలను యాక్టివేట్ చేసుకుని, జనసేన కండువా కప్పుకున్నారు. పార్టీ వ్యవహారాలు చూస్తున్న కీలకనేతలు కూడా కనీసం వంశీని బుజ్జగించే ప్రయత్నం చేయలేదు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలాగురువులను వంశీతో మాట్లాడడం ఏమాత్రం ఫలితాన్నివ్వలేదు. గాజువాకలో ఎమ్మెల్య తిప్పల నాగిరెడ్డి కుమారుడు దేవన్‌రెడ్డిని సమన్వయకర్తగా తప్పించి, కార్పొరేటర్ ఉరుకూటి చందుకు పదవి కట్టబెట్టడం గాజువాక నియోజకవర్గంలో ప్రకంపనలు సృష్టించింది. మరో నాలుగు నెలలు మరో వైపు దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్లబాబురావు, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీలకు సిఎం ఆఫీసు నుంచి పిలుపురావడంతో ఆయా స్థానాల్లో అభ్యర్థుల మార్పు ఉంటుందని భావిస్తున్నారు. యలమంచిలి, అనకాపల్లి అసెంబ్లీ స్థానాలకు, విశాఖ, అనకాపల్లి ఎంపి స్థానాలకు కొత్త ముఖాలు పోటీకి దింపుతారని వైసిపి కీలక నాయకుల నుంచి అందుతున్న సమాచారం. వీరిలో ఎందరు తిరుగుబాటుబావుటా ఎగురవేస్తారో చూడాలి. ఒకప్పుడు ఎంతో పటిష్టంగా ఉన్న వైసిపి 2014లో జగన్మోహనరెడ్డి తల్లి విజయమ్మ ఘోర పరాజయం పాలైన టైంలో ఉన్న కీలకనేతల వైఫల్యం వల్లే పార్టీ అత్యంత బలహీనంగా తయారయ్యిందని కేడర్ పరోక్ష విమర్శలు చేస్తున్నారు. విశాఖలో మెజార్టీ స్థానాల్లో వైసిపి జెండా ఎగరేయాలన్న కోరిక ఈసారి తీరేట్టు కనిపించడం లేదు.

# ఫ్యూచర్ స్కిల్స్‌లో దేశంలోనే ఎపి టాప్

7వ పేజీ తరువాయి..

నైపుణ్య పెంపుతోనే ఈ ఘనత సాధ్యమయ్యిందన్నారు. విద్యార్థులను ఆర్టిఫిషీయల్ ఇంటెలిజెన్స్ సృష్టికర్తలుగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సంకల్పం సాకారం అవుతోందన్నారు. దేశంలోనే అత్యధిక న్యూమరరికల్ స్కిల్స్ కనబరుస్తున్న విద్యార్థుల్లో గుంటూరు, విజయవాడ నగరాలకు చోటు దక్కిందన్నారు.

**-ఎపిలో అమృత్ భారత్ ట్రైమ్ నడపాలి**

ఆంధ్రప్రదేశ్ నుంచి ఇతర ప్రాంతాలకు అలాగే ఇతర ప్రాంతాల నుంచి ఆంధ్రప్రదేశ్‌కు ప్రయాణించే ప్రయాణికుల సౌకర్యార్థం ఆంధ్రప్రదేశ్‌లో అమృత్ భారత్ ట్రైన్లు నడపాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను విజయసాయిరెడ్డి కోరారు. ప్రస్తుతం ఈ ట్రైన్లలో సెకండ్‌క్లాస్ కోచ్‌లు/స్లీపర్ల సంఖ్య తక్కువగా ఉండడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురౌతున్నాని ఈ మేరకు రైల్వేమంత్రి దృష్టి సారించాలని విజయసాయిరెడ్డి కోరారు.

# క్రీడాస్ఫూర్తి కోసమే ఆడుదాం ఆంధ్రా

విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

ప్రతీ ఒక్కరిలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ప్రభుత్వ తరపున నిర్వహిస్తున్నారని పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ అన్నారు. ఈమేరకు మంగళవారం ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్లో నిర్వహించిన ఆడదాం ఆంధ్ర కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన త్వరగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు శరీరకంగా మానసికంగా ధృడంగా ఉండేందుకు క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. క్రీడల్లో ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. అలాగే ఆరోగ్యం కోసం ప్రతీ ఒక్కరూ యోగా మెడిటేషన్ వంటి కార్యక్రమాల్లోనూ పాల్గొనాలని కోరారు. ప్రభుత్వ నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ద్వారా నిర్వహించే క్రీడల్లో పాల్గొనే వారికి బహుమతులతోపాటు సర్టిఫికేట్లు కూడా అందజేశ్తారని అవి క్రీడాకారులకు భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడతాయన్నారు. కాగా ప్రతీ ఒక్కరూ ఈ పోటీల్లో పాల్గొనాలన్నారు. అనంతరం క్రికెట్ కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకొని అనంతరం టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ విజయలక్ష్మీ, నెడ్క్యాప్ చైర్మన్ కె కె రాజు, డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీస్, తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఆళ్ళ శివ గణేష్, వివిధ వార్డుల కార్పొరేటర్లు వివిధ వార్డుల వైసీపీ అధ్యక్షులు ఇన్చార్జిలు పాల్గొన్నారు.

# జగనే మా నమ్మకం అనేది కొత్త నాటకం

7వ పేజీ తరువాయి..

తల్లి, చెల్లిని పక్క రాష్ట్రానికి పంపించిన ద్రోహి జగన్ అని అన్నారు. బీసీ ఎస్సి మైనారిటీలు సంబంధించిన 120 పధకాలను సీఎం జగన్ తొలగించారన్నారు. యువత భవిష్యత్తు ను సీఎం జగన్ నాశనం చేస్తున్నారు. జగన్ నాసిరకం మధ్యాన్ని సరఫరా చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు అని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సీఎం జగన్ మోసం చేస్తున్నారు. ఎన్నికల్లో జగన్ ను గెలిపించిన పికెని మోసం చేసిన ఘనుడు జగన్ అని అన్నారు. సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిన విజయ్‌కుమార్ రాష్ట్ర రజక కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాజమండ్రి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో ఇంకా ఆడటానికి ఏముంది..?

7వ పేజీ తరువాయి..

పెట్టి ఆటలు ఆడుతున్నారు. ఆడుదాం ఆంధ్ర కాకుండా దోచుకొంద్ర ఆంధ్ర అనే పెడితే మీకు మీ పార్టీకి సరిపోతుంది అని వ్యంగ్యంగా అన్నారు. డబ్బులను దోచుకోవానికి ఆడుదాం ఆంధ్ర ప్రోగ్రాం చేస్తున్నారు. జగన్ ఎన్ని రకాలుగా ఆంధ్రప్రదేశ్ తో ఆడుకోవాలో ఆడుకుంటున్నారు. ఇప్పుడు ప్రజలు మీతో మీ వైసీపీ పార్టీతో ఆడుకునే సమయం వచ్చింది. ఇక మీ ఆటలు చెల్లవు అని అన్నారు.

# కోర్కెల కోసం కాదు - బకాయిల సాధనకై ధర్నా

**- యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు చిట్టిబాబు**

అరకులోయ, డిసెంబర్ 27, ప్రభాతవార్త:



యుటిఎఫ్ పోరాటం కోర్కెల కోసం కాదని, బకాయిల సాధన కోసమని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పి చిట్టిబాబు అన్నారు. బుధవారం తహసీల్ధారు కార్యాలయం ఎదుట జరిగిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బకాయిల సాధనకై యుటిఎఫ్ పోరాటం చేస్తుందని, దీనిలో భాగంగానే ధర్నా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. పిఆర్‌సి మరియు డిఏ, ఏరియల్స్ వెంటనే చెల్లించాలని, మెడికల్ రీయంబర్స్‌మెంట్, సరెండర్ లీవ్, ఎన్‌క్యాష్ మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని, 1 వ తేదీన జీతాలు సక్రమంగా చెల్లించాలని, పిఎఫ్, ఏపిజిఎల్ఐ లోన్స్, పెన్షన్ బకాయి లు తక్షణమే చెల్లించాలని, అలాగే 12 వ పిఆర్‌సి అమలు చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేసారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి డొంబు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ కె రఘునాధ్, ఉమ్మడి విశాఖ జిల్లా నాయకులు ఎస్ రాంబాబు, యుటిఎఫ్ నాయకులు యు. గంగరాజు, ఎస్ బాలకృష్ణ, ఎం బాబురావు , తదితరులు పాల్గొన్నారు.

# మోదకొండమ్మను దర్శించుకున్న ప్రముఖులు





పాడేరు, డిసెంబర్27, ప్రభాతవార్త:

పాడేరు సబ్‌కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడానికి వచ్చిన నూతన సస్‌కలెక్టర్ ధాత్రిరెడ్డి ముందుగా ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి అమ్మవారినిబుధవారం ఉదయం దర్శిం చుకున్నారు. అమ్మవారిని దర్శిం చుకోవడానికి వచ్చిన పాడేరు సబ్‌కలెక్టర్ ధాత్రి రెడ్డికి ఆలయమర్యాధలతో ప్రధాన అర్చకులు సుబ్రమణ్యంశర్మ స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో సబ్‌కలెక్టర్ ధాత్రి రెడ్డి, చింతపల్లి ఎఎస్పీకిశోర్‌కుమార్ పేర్లతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాన్ని అందజేసారు. అనంతరం తొలిసారిగా అమ్మవారి ఆలయాన్ని సందర్శించిన పాడేరు సబ్‌కలెక్టర్ ధాత్రిరెడ్డి, చింతపల్లి ఎఎస్పీ కిశోర్ కుమార్‌లకు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా ఆలయ కమిటీ సత్కరించారు. వీరికి సత్కరించిన వారిలో ఆలయకమిటీ సభ్యులు కొట్టగుల్లి రామారావు, ఉప్పల వెంకటరత్నం చేయగా పాడేరు మండల తహశీల్దార్ వంజంగి త్రినాధనాయుడు రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన నూతన సబ్‌కలెక్టర్ ధాత్రిరెడ్డి

పాడేరు, డిసెంబర్27, ప్రభాతవార్త:



పాడేరు సబ్‌కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పి. ధాత్రిరెడ్డి అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సబ్‌కలెక్టర్ మర్యాధ పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నూతన సబ్‌కలెక్టర్ ధాత్రిరెడ్డికి జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేసారు. నూతన సబ్‌కలెక్టర్ ధాత్రి రెడ్డికి పాడేరు నియోజకవర్గంలో ఓటరు జాబితా సవరణలో భాగంగా అందిన ఫిర్యాధులపై ప్రత్యేక దృష్టి సారించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్ సూచించారు.

# ఇంటి వద్దకే పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం : ఎమ్మెల్యే



రాజవొమ్మంగి, డిసెంబరు 27, ప్రభాతవార్త

ఊరుదాటకుండా ఇంటివద్ధకే నేరుగా పథకాలను అందించే ప్రభుత్వమే వైయస్ఆర్ ప్రభుత్వమని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. బుధవారం అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి పంచాయతీలో గల బొరుగుపల్లి, వయ్యాడ, శాంతినగర్ గ్రామాల్లో గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. బొరుగుపల్లి గ్రామంలో ఎమ్మెల్యేకు పూలమాలలు వేసి హారతులు ఇచ్చి గిరిజనులు ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో పించను కోసం తిరగాల్సి వచ్చేదన్నారు. నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పించను నెలకురూ. 3,000లు పెంచి ఇంటివద్ధకే వలంటీర్లు వచ్చి అందిస్తున్నారు. గతపాలనలో వ్యక్తిగత మరుగుదొడ్లు కట్టకుండానే నిధులను డ్రాచేసి కాజేసారన్నారు. కరోనా లాంటి కష్టకాలంలో కూడా పధకాలను ఆపకుండా ప్రజాసంక్షేమం కోరే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. బొరుగుపల్లి, వయ్యాడ, శాంతినగర్ గ్రామాల్లో లబ్ధిదారులకు ఇప్పటివరకూ అందిన పథకాల లబ్ధిని వివరిస్తూ, సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, వైస్ యంపిపి సప్పా సత్యచంద్రరాణి, , యంపిటిసి కనిగిరి గంగదుర్గ, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, మిరియాల గణిలక్ష్మి, ఆగూరి సుబ్బలక్ష్మి, మిరియాల సత్యవతి, చీడి శివ, తొంటా ఆదిరాజు, ఉపసర్పంచ్ అధికారి సత్యనారాయణ, డిప్యూటీ తహాశీల్ధారు అల్లు సత్యనారాయణ, యంపిడిఓ యం. విజయరంగారావు, ఏపిఓ సురేష్‌కుమార్., ఏఓ రమేష్‌నాయుడు, ఏపియం ఆదినారాయణ, సిడిపిఓ ఎల్. దేవమణి, సూపర్‌వైజర్ అరుణలత, ఏఇ యాళ్ళవీరభద్రరావు, విద్యుత్ ఏఇ చిన్నబాబు, వైసిపి నేతలు జుర్రా జాన్‌బాబు, సప్పా ప్రసాద్, నాగులపల్లి కుశరాజు, మంతెన ముసలయ్య, చీడిపల్లి శాంతకుమారి, కనిగిరి దుర్గాప్రసాద్, చింతలపూడి వెంకటరమణ, ఈగల జ్ఞానేశ్వర్, పార్టీ శ్రేణులు, యస్‌బి హెడ్‌కానిస్టేబుల్ దుర్గారావు, ఎస్ఐ టి. రఘునాధరావు పాల్గొన్నారు.

# 121 మంది ఉపాధ్యాయుల జీతాలకు బాధ్యులు ఎవరు..

రాజవొమ్మంగి, డిసెంబరు 27, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి, వైరామవరం మండలాల్లో పనిచేస్తున్న 121 మంది ఉపాధ్యాయులకు డిసెంబరు నెల జీతాలు బిల్లులు చేయలేదు. రాజవొమ్మంగి మండల విద్యాధికారి కె. తాతబ్బాయిదొర సస్పెండ్ కావడం జరిగింది. రెండో యంఇఓ టి. సూరయ్యరెడ్డి(ఎఫ్.ఏ.సి ) ఆర్డర్డు ఇవ్వాల్సి ఉంది. ఇన్‌చార్జిగా ఉన్నా ట్రెజరీకి జీతాలు బిల్లులు పంపడానికి ఆర్డరు ఉన్నతస్థాయి అధికారులు పంపలేదు. సమగ్ర శిక్ష సిబ్బంది సమ్మెలో ఉన్నారు. ఈనెల జీతాలు బిల్లులు వచ్చే నెల ప్రత్యేకంగా 10 తేదీలోపు ట్రెజరీకి ఇచ్చినా వారు ఆమోదించాలి. అందరి జీతాలు బిల్లులతో కలిపి పంపడానికి వీలులేదు. ఈవిషయంపై జిల్లా ఇన్‌చార్జి డిఇఓను ప్రభాతవార్త ఫోన్‌లో వివరణ కోరగా మండల విద్యాధికారి .2 పేరున ఆర్డరు ఇవ్వడానికి ఆర్‌జెడికి పంపుతామన్నారు. 22 మండలాల్లో కనీస విద్యాశాఖ సమస్యలపై ఉన్నతస్థాయి అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు విన్పిస్తున్నాయి.

# వాలీబాల్‌లో డౌనూరు విద్యార్థి ప్రతిభ

కొయ్యూరు, డిసెంబర్27, ప్రభాతవార్త



వాలీబాల్‌లో మండలంలోని డౌనూరు గిరిజనసంక్షేమ ఆశ్రమపాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థి గెమ్మెలి ప్రకాష్ ఉత్తమప్రతిభ కనబరిచాడు. ఈనెల22నుండి 26వరకు ఒరిస్సా రాజధాని భువనేశ్వర్‌లో జరిగిన అండర్14 జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వాలీబాల్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వాలీబాల్‌జట్టు తృతీయస్థానంలో నిలిచింది. ఈ జట్టులో డౌనూరుపాఠశాల విద్యార్థి ప్రకాష్ సభ్యుడు కావడంపై పలువురు హర్షం వ్యక్తంచేస్తున్నారు. దేశస్థాయి వాలీబాల్‌పోటీల్లో విజయం సాధించిన విద్యార్థి గెమ్మెలి ప్రకాష్‌ను ఎంఇఓ ఎల్. రాంబాబు, ఎటిడబ్ల్యుఓ క్రాంతికుమార్, ప్రధానోపాధ్యాయులు ప్రభుదాస్, పాఠశాల ఉపాధ్యాయులు జెవిగిరిబాబు తదితరులు, సర్పంచ్ పొట్టికభవాని, ఎంపిటిసి బిడిజనఅప్పారావు, గ్రామస్థులు కలిసి విద్యార్థి ప్రకాష్‌ను, వ్యాయామో పాధ్యాయుడు సెగ్గెపోతురాజు అభినందించారు. ఈ విద్యార్థి ఇప్పటికే పలుజిల్లాస్థాయి పోటీల్లో విశేషంగా రాణిస్తూ పలుబహుమతులు పొందాడు. ప్రకాష్ మరిన్ని విజయాలు సాధించి, మిగిలిన విద్యార్థులకు స్ఫూర్తి కావాలని ఆకాంక్షించారు.

# 'డ్యూటీ'లో రూలర్..సేవకు బ్రాండ్ అంబాసిడర్..!

**- ఎంతో సౌమ్యుడు..సిఐ స్వామినాయుడు-'బదిలీ'తో ఘన సన్మానం**



కొయ్యూరు, డిసెంబర్27, ప్రభాతవార్త

విధి నిర్వహణలో తప్పక కాస్త కటువుగానే ఉన్నప్పటికీ, ప్రజలతో నిత్యం సత్సంభంధాలు కొనసాగిస్తూ, ప్రజలతో మమేకమై సాగించిన సేవాకార్యక్రమాలకు అలాగే ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు నిర్వహించిన 'కమ్యూనిటి పోలీసింగ్'కు ఆయన బ్రాండ్ అంబాసిడర్'గా మారారంటూ బదిలీకాబడిన సిఐ అల్లు స్వామినాయుడిని ఉద్ధేశించి పలువురు వక్తలు కొనియాడారు. గత రెండుసంవత్సరాలుపైగా కొయ్యూరులో సిఐగా పనిచేసిన సిఐ అల్లు స్వామినాయుడికి, ఇటీవల రాజవొమ్మంగి బదిలీకావడంతో బుధవారం కొయ్యూరు, మంప పోలీసుస్టేషన్ల ఆవరణలో ఎస్ఐలు రాజారావు, లోకేష్, సిబ్బంది ఆధ్వర్యంలో సిఐ స్వామినాయుడు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా ఏర్పాటుచేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని సిఐ స్వామినాయుడు చేసిన సేవలను కొనియాడారు. ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, తహశీల్దార్ తిరుమలరావు, వైస్‌ఎంపిపి అంబటినూకాలమ్మ, వైసిపిఅధ్యక్షుడు జల్లిబాబులు, సర్పంచులు ముసిలినాయుడు, పొట్టికశ్రీను, పీటాసింహాచలం, సోమన్నదొర, సుర్లచంద్రరావు, జె. వెంకటలక్ష్మి, నేమానినూకాలమ్మ, ఎంపిటిసి బిడిజనఅప్పారావు, టిడిపినేతలు అనిశెట్టిచిరంజీవి, బి. శివరామరాజు, బిజెపినేతలు మురళీకృష్ణ, కిరణ్‌మాస్టారు, అరిమెలరాజు, రీమెలచంద్రరావు, సిపిఎంనేత ఎస్. సూరిబాబు, అలాగే దొండప్రసాద్ తదితరులు సిఐ స్వామినాయుడు దంపతులను దుశ్శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆత్మీయసమావేశంలో మాట్లాడుతూ-విధినిర్వహణలో మానవత్వం మేళవించిన అరుదైన వ్యక్తి సిఐ స్వామినాయుడు అని అన్నారు. ఒక అధికారిగా కాకుండా సామాన్యవ్యక్తిగా ప్రజలతో కలిసి, ప్రజల కష్టనష్టాల్లో పాలుపంచుకోవడం అతని నైజమని కొనియాడారు. గంజాయి, నాటుసారా నిర్మూలనకు ఆయన వహించిన పాత్ర ఎనలేనిదన్నారు. కాగా అతనితో కలిసి పనిచేయడం ఒక అదృష్టంగా భావిస్తున్నట్టు గత కొయ్యూరు ఎస్ఐ నాగేంద్ర, ప్రస్తుత కొయ్యూరు, మంప ఎస్ఐలు రాజారావు, లోకేష్ అభిప్రాయపడ్డారు. ఇటువంటి అధికారి బదిలీకావడం కొయ్యూరు సర్కిల్‌పరిధి ప్రజల దురదృష్టమన్నారు. ఇటువంటు నిస్వార్ధపరుడు జీవితంలో ఉద్యోగరీత్యా మరింత ఉన్నతశిఖరాలను అధిరోహించాలని, కుటుంబీకులతో ఆయురారోగ్యాలతో గడపాలని పలువురు ఆకాంక్షించారు. కాగా సన్మానగ్రహీత సిఐ స్వామినాయుడు మాట్లాడుతూ- తనను ఇంతగా అభిమానిస్తున్న, ఆరాధిస్తున్నవారికి దూరమవుతున్నందుకు కొంత బాధగా ఉన్నప్పటికీ బదిలీ అనివార్యమన్నారు. అనంతరం కొయ్యూరు, మంప ఎస్ఐలు అతిధులకు విందు ఏర్పాటుచేసారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# 88 కిలోల గంజాయి పట్టివేత..!

కొయ్యూరు, డిసెంబర్27, ప్రభాతవార్త



మండలంలోని చీడిపాలెం జంక్షన్‌లో తమ సిబ్బందితో కలిసి బుధవారం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఒరిస్సా రాష్ట్రం నుండి ఆటోలో తునివైపు తరలిస్తున్న 88కిలోల గంజాయి పట్టుబడినట్టు కొయ్యూరు ఎస్ఐ రాజారావు తెలిపారు. ముందస్తు సమాచారంమేరకు మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ తమ సిబ్బందితో వాహనతనిఖీలు నిర్వహిస్తుండగా ఓ ఆటోలో ఒరిస్సా రాష్ట్రంనుండి తునివైపు తరలిస్తున్న గంజాయి తరలిస్తున్న విషయం బట్టబయలైందన్నారు. ఈ సంఘటనలో గంజాయితోపాటు ఐదుగురు నిందితులను, ఆటోను స్వాధీనపర్చుకుని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్ఐ వివరించారు. ఆపరేషన్ పరివర్తనలో భాగంగా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు మండలంలో గంజాయి సాగు, రవాణాల నిర్మూలనకు ప్రత్యేకచర్యలు చేపట్టినట్టు ఎస్ఐ రాజారావు తెలిపారు. ఎవరైనా గంజాయి సాగుకుగాని, రవాణాకు గాని పాల్పడితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

# ప్రజాప్రతినిధుల ఘోరావ్..!

**- ఎంపిపి, జెడ్పీటిసిలను చుట్టుముట్టిన అంగన్‌వాడీలు**



కొయ్యూరు, డిసెంబర్27, ప్రభాతవార్త

తమ న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలంటూ గతకొన్నిరోజులుగా వివిధ రూపాలలో ఆందోళనలు చేస్తున్న అంగనవాడికార్యకర్తలు, హెల్పర్లు ఇందులోభాగంగా బుధవారం స్థానిక అధికారపార్టీ ప్రజాప్రతినిధులను చుట్టుముట్టారు. ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, డౌనూరు ఎంపిటిసి బిడిజలఅప్పారావు, వైసిపి మండలాధ్యక్షుడు జల్లిబాబులు, వైస్‌ఎంపిపి అంబటినూకాలమ్మ, చిట్టింపాడు సర్పంచ్ నేమానినూకాలమ్మ తదితరులను చుట్టుముట్టిన అంగనవాడికార్యకర్తలు, హెల్పర్లు, తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి కృషిచేయాలని డిమాండ్ చేసారు. ఈ సంధర్భంగా పెద్దఎత్తున నినాదాలుచేసారు. కార్యక్రమంలో సిఐటియునేత ఎస్. సూరిబాబు, అంగనవాడి యూనియన్‌నేతలు అచ్చియమ్మ, ముత్యాలమ్మ పలువురు అంగనవాడికార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

# ఎం.భీమవరంలో పోస్టల్ 'డాక్'సేవా కేంద్రం!

కొయ్యూరు, డిసెంబర్27, ప్రభాతవార్త

మండలంలోని అతిమారుమూల మఠంభీమవరంలో పోస్టల్‌శాఖ పరిధిలో మంగళవారం డాక్ సేవాకేంద్రాన్ని ప్రారంభించారు. కాకినాడ పోస్టల్ సూపరింటెండెంట్ ఆదేశాలమేరకు ప్రారంభించిన ఈ కార్యక్రమంలో పెద్దాపురం పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ఎల్. నాయుడు, మెయిల్ ఓవర్‌సీర్ ఎవివి స్వామీజీ, సర్పంచ్ సువర్ణకుమారి, ఉపసర్పంచ్ గొల్లోరి ముక్త, మాజీసర్పంచ్ పల్లాలబాలారెడ్డి తదితరులు పాల్గొనగా, డాక్ సేవాకేంద్రం ద్వారా వినియోగదారులకు అందించనున్న వివిధ రకాల పోస్టల్‌సేవలను వివరించి. వాటిని సద్వినియోపర్చుకోవాలని పోస్టల్ ఇన్‌స్పెక్టర్ నాయుడు కోరారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువతీయువకులు, తదితరులు పాల్గొన్నారు.



# అలరించిన సినీ సంగీత విభావరి



జగదాంబ, డిసెంబర్ 27,ప్రభాతవార్త

శ్రీశివసాయి అధినేత, గాయకుడు గోపాలరావు సారధ్యంలో 'నీకోసమే నేజీవించునది' శీర్షికన ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి సంగీతప్రియులను అలరించింది. బంగార్రాజు, వాసంతి ఆలపించిన చెక్కెలిమీద, సాత్విక శివనారాయణ పచ్చబొట్టేసిన, అప్పారావు, శ్వేత, ఎర్రగులాబీ విరిసింది. గోపాలరావు, జాస్మిన్, మల్లెలు కురిసిన,శివరావు, మోహనరూపా సావిత్రి..రాజుతోనైనై తదితర గీతాలు శ్రోతలను ఆకట్టుకున్నాయి ముందుగా కళారంగ ప్రముఖులు భయ్యాశ్రీనివాస్, పి.శ్యామ్సుందర్, లక్ష్మీస్వరూప, లోకేష్, వి.గోపాలరావు తదితరులు జ్యోతిప్రజ్వలన చేసికార్యక్రమాన్ని ప్రారంభించారు. సంగీత విభావరిలో ఎంఎన్ మూర్తి, వికెవి రత్నం, దుర్గాప్రసన్న, సత్యం, సునీత, పూర్ణామాధురి, మాధుర్య పలు సినీ గీతాలను మధురంగా ఆలపించారు.

# అక్రమంగా ఓటు హక్కును తొలగించిన ప్రతి ఒక్కరినీ శిక్షించాలి



విశాఖసిటీ డిసెంబర్ 27, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చెప్పిందుకే యంత్రాంగం ఓట్లను తొలగించిందని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. అక్రమంగా ఓట్ల తొలగింపునకు కారణమైన ప్రతి ఒక్కరూ కూడా శిక్షార్హులేనని తమ కుటుంబంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఓటు హక్కు కోల్పోయిన అందరికీ తిరిగి ఓటు హక్కును పురరుద్ధరించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. నగరంలో ఒక హోటల్లో సిటిజన్ ఫర్ డెమోక్రసీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎన్నికల మాజీ కమిషనర్ నిమ్మగడ్డ రమేష్కుమార్ నేతృత్వంలో త్రిసభ్య కమిటీ రౌండ్ టేబుల్ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ కుటుంబంతో పాటు రాష్ట్రంలో లక్షలాది మంది ఓటు హక్కును కోల్పోయిన విషయాన్ని త్రిసభ్య కమిటీ ముందు రామ్ ప్రస్తావించారు. తన ఓటును తొలగించిన విషయాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారికు ఫిర్యాదు చేయడంతో పాటు ఢిల్లీలో కేంద్ర ఎన్నికల కమిషనన్ మానవ హక్కుల కమిషన్కు కూడా ఫిర్యాదు చేశామన్నారు. రామ్ ఫిర్యాదదుకు త్రిసభ్యకమిటీ స్పందిస్తూ ఫారం 6 ద్వారా తిరిగి ఓటు హక్కును మళ్లీ పొందవచ్చని సూచించింది.

**తేడా వస్తే రాష్ట్రపతి పాలనే ...**

సవరించిన ఓటర్ల జాబితాను జనవరి 5వ తేదీన నాటికి రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేస్తుందని త్రిసభ్యకమిటీ తెలిపింది. ఆ జాబితాలో కూడా లోపాలు ఉంటే సుప్రీంకోర్టు ఆదేశాలతో తిరిగి మళ్లీ నూతనంగా ఓటర్ల జాబితా రూపొందించాల్సి ఉంటుందని అప్పటి వరకు రాష్ట్రంలో రాష్ట్రపతి పరిపాలన కొనసాగుతుందని త్రిసభ్య కమిటీ హెచ్చరించిందని తెలిపారు.

# సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగించడం అభినందనీయం



జగదాంబ, డిసెంబర్ 27, ప్రభాతవార్త

మిరాకిల్, శాంతిసదన్ మినిస్ట్రీస్ల ద్వారా ఎన్నో సేవాకార్యక్రాలునిరంతర ప్రక్రియగా కొనసాగిస్తున్న మిరకిల్ మినిస్ట్రీలస్ అధినేత బిషప్ వై.శ్రావణ్కుమార్ ఆయన సతీమని సంధ్య శాంతిసదన్ మినిస్ట్రీష్ అధినేత బిషప్ శిర3ఈషాజాషువా అభినందనీయులని రాష్ట్రక్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్కార్పొరేషన్ చైర్మన్ డా.బొల్లవరపు జాన్వెస్లీ పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలుమండలం కడలికి చెందిన మిరకిల్మినిస్ట్రీస్శాంతిసదన్ మినిస్ట్రీస్సంయుక్త ఆధ్వర్యంలో అమెరికా నుంచి వచ్చిన కంటైనర్లోని వస్తువులను బుధవారం పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా పాల్గొన్న డా.జాన్వెస్లీ, వైసిసి సీనియర్ నాయకులు, డ్సీడ్ ఫౌండేషన్ చైర్మన్ కుంచే రమణారావు,రాజోలు డిప్యూటీతహశీల్దార్శ్రీనివాస్, రాజోలు ఎస్సై జి.పృద్వీకడలి సర్పంచ్ చొప్పల గుణనాథ్ తదితరులు హాజరై ప్రసంగించారు.ఈ కంటైనర్ ద్వారావస్తువులను రప్పించి అంబేద్కర్ కోనసీమ జిల్లాపరిధిలోని అనేక మంది పేదలకు అందచేస్తున్న సంస్థల సేవలను కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ కులాలు, మతాలకతీతంగా చేస్తున్నసేవలు అభినందనీయమన్నారు. వైసిపిసీనియర్ నాయకులు కుంచే రమణారావు మాట్లాడుతూ కరోనా సమయంలో ఈ రెండు సంస్థలు ఎందరికో కరోనా సమయంలో ఆపన్న హస్తం అందించారన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎఇ వై.శశిభూషణ్, కె.కిమ్నాతాన్, డాక్టర్ జాషువా స్వరూప్, డీన్ రిచర్డ్స్ సుందర్బాబు, జి.యేసురత్నం, పలు ప్రాంతాల నుంచి విచ్చేసిన పాస్టర్లు, సేవకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మోదీ దిగొచ్చేవరకు స్టీల్ప్లాంట్ పోరాటం

## జిందాల్తో జరిగిన ఒప్పందాన్ని బహిరంగ పర్చాలి -స్టీల్ పరిరక్షణ ఉద్యమం

## వెయ్యి రోజులు సందర్భంగా విశాఖలో భారీ ర్యాలీ సభ

విశాఖసిటీ, డిసెంబర్ 27, ప్రభాతవార్త




విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రభుత్వరంగంలోనే కొనసాగిస్తామని నరేంద్రమోదీ ప్రకటన చేసేవరకు స్టీల్ ఉద్యమం ఆగదని స్టీల్ప్లాంట్ పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్, సీఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, ఎఐటియుసి స్టీల్ప్లాంట్ గుర్తింపు యూని యన్ నాయకులు ఆదినారాయణలు స్పష్టం చేసారు.స్టీల్ప్లాంట్ ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో జీవిఎంసీ గాంధీ విగ్రహం వద్ద కొనసాగుతున్న దీక్షా శిబిరానికి వెయ్యిరోజులు పూర్తయింది. ఈసందర్భంగా రైల్వే డిఆర్ఎం కార్యాలయం నుండి జీవిఎంసీ గాంధీ విగ్రహం వరకు భారీ ప్రదర్శన ఆనంతరం సభ నిర్వహించారు. జెసి చైర్మన్ ఎం.జగ్గునాయుడు, వైస్ చైర్మన్ మన్మధరావు, కన్వీనర్ నాగభూషనం అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం విశాఖపట్నం స్టీల్ప్లాంట్ ను జిందాల్కు కట్టబెట్టేందుకు రహస్య ఒప్పందం చేసుకుందని ఆ ఒప్పందాన్ని బయటపెట్టమని ఉద్యోగులు, కార్మికులు డిమండ్ చేస్తున్నా పెడచెవిన పెడుతుందన్నారు. స్టీల్ప్లాంట్ ఉన్న విలువైన భూములను కాజేయడం కోసం నరేంద్రమోడీ ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తోందని వారు ఆరోపించారు. ఎఐటియుసి నాయకులు ఆదినారాయణ, వెంకట సుబ్బాయ్యలు మాట్లాడుతూ స్టీల్ప్లాంట్ను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరించడం కోసం సొంతగనులు కేటాయించకపోవడం, వర్కింగ్ క్యాపిటల్ ఇవ్వకపోవడం, బ్లాస్ట్ఫర్నేస్ను మూసివేసే చర్యలలకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండించారు. ఐఎన్టియుసి నాగభూషణం, ఐఎఫ్టియు వెంకటేశ్వర్లు, సిఎఫ్టియుఐ సురేష్బాబు, టిఎన్టియుసి రామ్మోమన్రావులు మాట్లాడుతూ దేశంలో ఏ స్టీల్ప్లాంట్కు లేని ఆస్తులు, వనరులు,విశాఖ స్టీల్ప్లాంట్ కు ఉన్నాయని మోడీ ప్రభుత్వం దీనిని కారుచౌకగా అమ్మేయడానికి పూనుకుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఐద్వాజిల్లా అధ్యక్షులు బి.పద్మ, పిఒడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మి, అంబేద్కర్ మెమోరియల్ అధ్యక్షులు బొడ్డు కళ్యాణరావు, హెచ్ఎంఎస్ నాయకులు డొమ్మేటి అప్పారావు, ఎఐసిటియు నాయకులు మోహన్రావు, ఎపిఎఫ్టియు నాయకులు దేవా, ఎన్ఎఫ్ఐడబ్ల్యు కార్యదర్శి బేగం, రైతు సంఘం నాయకులుజి.నాయునబాబు తదితరులు పాల్గొన్నారు.

# అచ్చుతాపురంలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ప్రారంభం

## యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు

విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త



అచ్చుతాపురం పోలీసు స్టేషన్ గ్రౌండ్స్ నందు ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ఎలమంచిలి నియోజకవర్గం శాసనసభ్యులు యు వి రమణమూర్తి రాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్ వర్మ (తేజ) రిబ్బన్ కటింగ్ చేసి పోటీలను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అధికారులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కన్నబాబురాజు మాట్లాడుతూ క్రమం తప్పకుండా ఆటలు ఆడడం వ్యాయామం చేయడం వల్ల బీపీ, దయాబెటిక్ లాంటివి ఆదుపులో ఉంటాయి. మంచి ఆరోగ్యానికి క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం ఈ యొక్క క్రీడా పోటీలను యువత సద్వినియోగం చేసుకొని నియోజకవర్గం, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ ఆడుదాం ఆంధ్ర క్రీడ పోటీలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో అచ్చుతాపురం మండలం ప్రభుత్వ అధికారులు వ్యాయామ ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు నాయకులు క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# బిఎస్పి అంటే సామాన్య, పేదల భరోసా



జగదాంబ, డిసెంబర్ 27, ప్రభాతవార్త

బిఎస్పి అంటే సామాన్యుల, పేదల భరోసా అని విశాఖపట్నం జిల్లా ఇన్చార్జి,విశాఖ దక్షిణ నియోజకవర్గం కన్వీనర్, న్యాయవాది కదిరి రాము నిర్వహించారు. విశాఖపట్నం జిల్లా బహు జన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో విశాఖపట్నంజిల్లా బిఎస్పీ ఇన్చార్జి విశాఖపట్నం జిల్లా బిఎస్పి ఇన్చార్జి విశాఖపట్నం దక్షిన నియోజకవర్గం కన్వీనర్గా నియమితులైన న్యాయవాది ఇరిరాము సన్మాన కార్యక్రమం కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సన్మాన గ్రహీత ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో మధ్యతరగతి,సామాన్య, ఏదలకడగండ్లు తుడిచి వారి తలరాతలు మార్చే ఏకైక పార్టీ హుజనసమాజ్పార్టీ అని కొనియాడారు. పేదలకు కావాల్సింది పథకాలు కాదని, వులను రాయితీలుకాదని రాజ్యాదికారం కావాలని నిలదీశారు. పేదలను ప్రజా ప్రతినిధులు గాను, సామాన్యులను శాసనకర్తలగాను, ధృతరగతి ప్రజలను అన్యాయంను ప్రశ్నించే సామాజిక శక్తుఉగాను మార్చే రాజకీయ వేదికబిఎస్పి అని వివరించారు.ఈ కార్యక్రంలో పలువురు రాష్ట్ర, జిల్లాస్థాయి బిఎస్పి నాయకులు పాల్గొనిప్రసంగించారు. విజయవాడలో టీవల రిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఉ కీలకన్నోయాలు తీసుకోవడం జరిగిందన్నారు. బిఎస్పి ఎపి రాష్టట ప్రధానకార్యదర్శి కరణం తిరుపతిరావు, కార్యదర్శి పెదపెంకి శివప్రసాదరాదు, నగర బిఎస్పి అధ్యక్షుడు బోనికృష్ణ, జిల్లా మహిళా అధ్యక్షురాలు పెద్దాడ మహాలక్ష్మి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దివకాల గంగరాజు భీమిలి నియోజకవర్గం ఇన్చార్జి పోటిటరజనీకాంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఐఎన్ఎస్ కళింగ కమాండింగ్ అధికారిగా కమోడోర్ ప్రదీప్ బాధ్యతలు స్వీకరణ



విశాఖసిటీ డిసెంబర్ 27, ప్రభాతవార్త

ఐఎన్ఎస్ కళింగలో జరిగిన కార్యక్రమంలోకమోడోర్ సిఎస్ నాయర్ నుండి ఐఎన్ఎస్ కళింగ, స్టేషన్ కమాండర్,నేవల్ స్టేషన, భీమునిపట్నం కమాండింగ్ అధికారి కమోడోర్ ప్రదీప్ పటేల్ బాధ్యతలు స్వీకరించారు. కమోడోర్ 1996 జనవరి1 నౌకాదళంలోకి చేరారు. రంజీత్, ప్రళయ, తబర్,త్రికాండ్లో ఫ్రంట్లైన్ యుద్ధనౌకలలో తూర్పు, పశ్చిమ నౌకాదళ కమాండ్లు రెండింటిలోనూ ఆయన పనిచేసారు. వెస్ట్రన్ ఫ్లీట్లో ఫ్లీట్ ఎలక్ట్రికల్ అధికారిగా నియామకాన్ని ఆయన తీసుకున్నారు. కమోడోర్ ప్రదీప్ బంగ్లాదేశ్లోని జూనియర్ స్టాఫ్ కాలేజీ, సిడీఏసి నుండి ఐటి మేనేజ్మెంట్ కోర్సును అభ్యసించారు. మద్రాస్,ముంబై విశ్వవిద్యాలయం నుండి డిఫెన్స్ స్ట్రాటజిక్ స్టడీస్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసారు.

# పేద మత్స్యకార బాలలకు ఆర్థికసహాయం

జగదాంబ, డిసెంబర్ 27, ప్రభాతవార్త



వన్టౌన్ కంచరవీధి కనకమహాలక్ష్మి గుడివద్ద నివసిస్తున్న తల్లిదండ్రులు అల్లిపిల్లి చిన్నారావుసత్యవతి కుమారుడు లక్ష్మీనారాయణ (14) శ్రీమన్నారాయణ (11) కోయంబత్తూర్లో రిగిన బాలుర విభాగంలో కిక్బాక్సింగ్లో నేషనల్ పోటీలలో గోల్డ్మెడల్ సాధించిన పేద మత్స్యకార బాలలు ఇద్దరన్నదమ్ములు ఎక్స్ ఫిలిం సెన్సార్బోర్డు సభ్యులు, జెడ్ఆర్యుసిసి రైల్వేబోర్డు సభ్యులు వి రామచంద్రరావు ఎనిమిదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. టిడిపిజోన్1 మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డిపోతనరెడ్డి, టిడివి ఉపాధ్యక్షులు మత్స్యకార నాయకుడు బిసి అప్పారావుపాల్గొన్నారు.

# భూ దోపిడీ కోసమే టిఆర్ఓ విధానం అమలు

## ఎపిలాండ్ టైట్లింగ్ చట్టం తక్షణమే రద్దుచేయ్యాలి

## -తెలుగుదేశం యువనేత ఆడారి కిషోర్కుమార్ మండిపాటు

విశాఖసిటీ డిసెంబర్ 27, ప్రభాతవార్త




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వగత నెలలో అమల్లోకి తెచ్చిన ఏపి ల్యాండ్టైటిలింగ్ యాక్టు 2022 ప్రజలు పాలిట యమపాశం కాబోతుందనీ తెలుగుదేశం నాయకులు ఆడారి కిషోర్ కుమార్ మండిపడ్డారు. బుధవారం విశాఖజిల్లా కోర్టు వద్ద న్యాయవాదుల ధర్నాకి ఆయన సంఘీభావం ప్రకటించారు. ఈశిబిరానికి విచ్చేసి నిరసనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడేతూ స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ళ పాటు ప్రజలతో మమేకమై సేవలు చేసిన రిజిస్ట్రేషన్ వ్యవస్థ, రెవిన్యూ ,న్యాయ వ్యవస్థ ఇక ముందు రద్దు కబోతున్నాయన్నారు. గత కాంగ్రెస్ పాలకులు ప్రవేశ పెట్టేన వక్ఫ్ చట్టం లాంటిదే ఇది అన్నారు. పైన తెలిపిన చట్టం ప్రకారం భూప్రాధికార సంస్థ, టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి నియమితమైన తరువాత ప్రజలు తాలూకు స్థిరాస్తులన్నీ అట్టే టిఆర్ఓ పరిధిలోకి పోతాయన్నారు. మీ పిల్లలకు మీరు పోలం ఇస్తూ ఆనపట్టి దస్తావేజు వ్రాయించాలంటే టిఆర్ఓ నుంచి అనుమతి పొందాలన్నారు. మీ ఆస్తికి సంబంధించి ఇక ముందు మీరు ప్రతిక్షణం టిఆర్ఓ కనుసన్నల్లో బ్రతకాల్సుంటుందని చెప్పారు. ఈ టిఆర్ఓ స్థానిక శాసన సభ్యుడు , పార్లమెంట్ సభ్యుడు చేతిలో ఉంటాడనీ తెలిపారు.

# భారత్ దేఖో.. ఫిట్ రహో అని సైకిల్ యాత్ర



విశాఖసిటీ, డిసెంబర్ 27, ప్రభాతవార్త

లెఫ్టినెంట్ జనరల్ అనిల్పురి భారతదేశ తూర్పు తీరం వెంబడి భారత్ దేఖో ,ఫిట్ రహో అని సైకిల్ యాత్ర సందర్భంగా ఆర్మీ అధికారులతో మాట్లాడారు. లెఫ్టినెంట్ జనరల్ అనిల్ పూరి జీవిత భాగస్వామి కల్నల్ డాక్టర్ సోనియా పూర్తి (కంటి సర్జన్) భువనేశ్వర్నుండి తమ నినాధంతో స్ఫూర్తిదాయకమైన సైక్లింగ్ యాత్రను ప్రారంభించారు. ఈ జంట 2024 జనవరి 2 నాటికి సైకిళ్లపై భారతదేశ సౌందర్యాన్ని అన్వేషించాలనే ఆలోచనను ప్రచారం చేస్తూ పుదుచ్చేరికి చేరుకొనే లక్ష్యం పెట్టుకున్నారు. ఐఎన్ఎస్ విశ్వకర్మలో ఆర్మీ వెంటరన్లు, వీర్నారీష్తో అనుభవజ్ఞులైన జంట అర్థవంతమైన పరస్పర చర్యను కలిగి ఉన్నారు.

# నేడు కన్యకాపరమేశ్వరి ఆలయంలో జరగనున్న కార్యక్రమాలు

జగదాంబ, డిసెంబర్ 27, ప్రభాతవార్త

వన్టౌన్ ప్రాంతలో గల కన్యకాపరమేశ్వరి ఆలయంలో జరుగుతున్న మార్గశిమాస ఉత్సవాల్లో భాగంగా మూడో లక్ష్మివారం ఈనెల 28వ తేదీ నాడు జరిగే కార యక్రమ వివరాలను నిర్వాహకులు తెలిపారు.28వ తేదీ తెల్లవారుజామున జరిగేప్రత్యేక అభిషేకాలు,పూజలు, అనంతరం అమ్మరికి ముత్యాలవస్త్రధారి రూపంలో అలంకరణ ఉంటుందని, నంతరం దేవాలయ ప్రాంగణంలో ఉదయం 10.30గంలకు సుమారు 250మంది మహిళల సామూమిక కుంకుమ పూజలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి కార్యక్రమం విశేషాలను పత్రికల్లో ప్రచురించాల్సిందిగా ఆలయ పిఆర్ఓ వెదుళ్ళపల్లిబాబూరావు తెలిపారు.

# విశాఖలో సమర్ధవంతమైన పోలీసింగ్ పూర్తి సహకారం

## రెవెన్యూ, జ్యుడిషల్, ఇతర శాఖలతో ఏన్యువల్ క్రైమ్

## రిప్యూ సమావేశం నిర్వహించిన సీపీ రవిశంకర్

విశాఖక్రైమ్, డిసెంబర్ 27, ప్రభాతవార్త




విశాఖలో సమర్ధవంతమైన పోలీసింగ్కు పూర్తి సహకారం అందిస్తామని నగరపోలీసు కమిషనర్ రవిశంకర్ అయ్యాన్నర్కు రెవిన్యూ, జ్యుడిషనల్, ఇతర శాఖల అధికారులు తెలియజేసారు. బుధవారం సీపీ రవిశంకర్ అధ్యక్షతన ఏ.యు కన్వెన్షన్ సెంటర్లో ఏన్యువల్ క్రైమ్ రిప్యూ నిర్వహించారు. నగర కమిషనర్తో పాటు, జిల్లా కలెక్టర్ ఏ.మల్లికార్జున, ప్రధాన న్యాయమూర్తి ఏ.గిరిధర్ ఇతర శాఖల ఉన్నతాధికారులు, నగర పోలీసు అధికారులకు మరింత సమర్ధవంతముగా పోలీసింగ్ చేయడానికి అవసరమైన విధానాలను తెలియజేసారు. అనంతరం ఈ సమావేశంలో ఈ ఏడాదిలో నగరములో లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, క్రైమ్లపై ఆయా అధికారులతో విశ్లేషణ జరిపి, ప్రతీ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్ఓలతో మాట్లాడుతూ ఈ ఏడాదిలో వారి స్టేషన్ పరిధిలో చేసిన ఉత్తమ పోలీసింగ్ కోసం వివరించమని, రాబోవు సంవత్సరం చేయాల్సిన, తీసుకోవలసిన చర్యలను వివరించారు. విశాఖలో అన్ని శాఖలను సమన్వయపరిచి క్రైమ్ రిప్యూ నిర్వహించిన నగర పోలీస్ కమిషనర్కి అధికారులు అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వాడుకుని వదిలేయడం జగన్రెడ్డి నైజం

## -తన సొంత ప్రయోజనాల కోసం ఎవరినైనా బలి పెట్టడం లక్షణం

## టీడీపీ జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్

విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త



వాడుకుని వదిలేయడం జగన్రెడ్డి నైజంమని తన సొంత ప్రయోజనాలు కోసం ఎవరినైనా బలి పెట్టడం అతను లక్షణం మని జగన్రెడ్డి 57నెలల పాలనలో ప్రజలకు స్పష్టమైందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీశ్వరరావు బుధవారం పార్లమెంటు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో జగన్రెడ్డిపై విరుచుకుపడ్డారు. ఎత్తుకొని పెంచిన చిన్నాన్న ను రాజకీయాల కోసం అతి కిరాతకంగా హత్య చేసిన నేరస్తులను కాపాడుతున్నా క్రూరమైన మనస్తత్వం కలిగిన జగన్రెడ్డి అని పులివెందుల శాసనసభ్యుడిగా కడప పార్లమెంట్ సభ్యుడిగా అత్యధిక మోజార్టీతో గెలిపించిన ప్రజలను మోసం చేశారని స్టీల్ ప్లాంట్ 2023 డిసెంబర్ నాటికి ప్రారంభమవుతుందని అన్నమయ్య డ్యాం బాధితులను నెట్టేటి ముంచిన మోసగాడు జగన్రెడ్డిని ఏద్దేవా చేశారు. సొంత తల్లి విజయమ్మకు చెల్లి షర్మిలకు నమ్మించి మోసం చేసిన వ్యక్తిని తండ్రి ఆత్మగా పేరుపడ్డ కెవిపి రామచంద్రరావు, నీడగా ఉన్న సూర్యుడు నేడు జగన్రెడ్డి వెంటలేరని నమ్ముకున్న జైల్ మేట్ విజయ్ సాయిరెడ్డికి అన్యాయం చేశారని నమ్మిన ఎమ్మెల్యేలకు ద్రోహం చేశారని నమ్మి ఓట్లేసిన దళితులు మైనార్టీలకు ద్రోహం చేసి సిటిజెన్ బిల్లుకు పార్లమెంట్లో ఓటు వేయించిన ఘనుడిని అన్నారు. ఎమ్మెల్యేలకు అభివృద్ధి నిధులు మంజూరు చేయడానికి అవకాశం లేక ప్రజల ముందు పలిచినయ్యారని ఇక సిపిఎస్ రద్దు హామీపై ఉద్యోగ ఉపాధ్యాయులను నట్టేట ముంచారని మద్య నిషేధం చేసి ఓట్లు అడుగుతానని నమ్మబలికి మద్యం ఆదాయాన్ని బ్యాంకులకు తాకట్టు పెట్టిన దేశంలో ఘనతకెక్కిన ముఖ్యమంత్రిగా పేరు సాధించారని నాసిరకం మద్యం పోసి మహిళలు మాంగల్యాన్ని తెంచుతున్నారని రైతు భరోసా కింద మే నెలలో ప్రతి సంవత్సరం 12,500ఇస్తామని చెప్పి రైతులకు ద్రోహానికి పాల్పడ్డారని విద్యుత్ చార్జీల పెంచనని హామీ ఇచ్చి మాటతప్పి మడం తిప్పి 64వేల కోట్లు విద్యుత్ భారాలు విద్యుత్ వినియోగదారులపై మోపారని కరెంటు కోతలు పెట్టారని అన్నారు. 120సంక్షేమ పథకాలు రద్దు చేశారని, 14లోల ఎకరాల అసైన్మెంట్ భూములు కబ్జా చేశారని బ్యాక్లాగ్ పోస్టులు 1.40లక్షల భర్తీ చేయకుండా సామాజిక న్యాయం గోంతు కోశారని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తానని ప్రభుత్వంలో ఉన్న 2లక్షల 30వేల ఉద్యోగాలు భర్తీ చేస్తానని హామీ ఇచ్చి, నిరుద్యోగులను నమ్మించి ద్రోహం చేశారని నారాయణరావు మండిపడ్డారు. బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాదంశెట్టి నీలాబాబు ప్రజలను నమ్మించి మోసం చేసి నమ్మకద్రోహం చేసినందుకు వచ్చే ఎన్నికలలో జగన్రెడ్డిని సాగనంపడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారని జగన్రెడ్డికి మంగళవారం పాడడానికి సిద్ధంగా ఉన్నారని నీలాబాబు జ్యోష్యం చెప్పారు.

# రూరల్ జిల్లాలో జనసేన పార్టీ నూతనంగా నియమితులైన కార్యవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం

విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త



ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లాలో నూతనంగా నియమితులైన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకరం చేయించిన ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షులు జనసేన పార్టీ ఇంచార్జి పంచకర్ల రమేష్బాబు అనకాపల్లి జిల్లా సిటీలో ఉన్న పెంటకోట కన్వెన్షన్ సెంటర్లో ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా కార యవర్గం సభ్యులు ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో నూతనంగా నియమితులైన విశాఖ రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు కార్యదర్శులు సంయుక్త కార్యదర్శులుతో ప్రమాణస్వీకారం చేయించిన ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి పంచకర్ల రమేష్బాబు ఈకార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పీఏసీ సభ్యులు గాజువాక నియోజకవర్గం ఇంచార్జి కోన తాతారావు నూతన కార్యవర్గ సభ్యులతో జనసేన పార్టీ భవిష్యత్తు కార్యక్రమాలపై అవగాహన కల్పించి అంత:కరణ శుద్ధితో విధులు నిర్వహించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ సీనియర్ నాయకులు అధికార ప్రతినిధులు, సంఘాల కార్యవర్గ సభ్యులు, జనసేన నాయకులు, వీర మహిళలు, పాల్గొన్నారు.

# ఎన్ఐఓతో గీతం అవగాహన ఒప్పందం

విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త



దేశంలోని ప్రఖ్యాత సముద్ర పరిశోధన సంస్థలలో ఒకటైన నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ (ఎన్ఐఒ) తో సంయుక్త పరిశోధనలు జరపడానికి పరస్పర సహకారానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బుధవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్, శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ కె ఎస్ కృష్ణ సమక్షంలో గీతం రిజిస్ట్రార ప్రొఫెసర్ డి గుణశేఖరన్, ఎన్ఐఒ ఇన్చార్జి శాస్త్రవేత్త ప్రొఫెసర్ వి వి ఎస్ ఎస్ శర్మ అవగాహన ఒప్పందం పత్రాలున మార్చుకున్నారు. రెండు సంస్థలు మధ్య కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా సంయుక్త పరిశోధన ప్రాజెక్టులను నిర్వహించడం విశ్వవిద్యాలయంలో పరిశోధకులకు ఎన్ఐఒ శాస్త్రవేత్తల మార్గదర్శకం వహించడం గీతం అధ్యాపకులకు వర్క్షాప్లు సదస్సుల నిర్వహణలో సహకరించడం నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు సమాజహిత పరిశోధనలలో సంయుక్త అధ్యయనాలు చేపట్టాలని నిర్ణయించారు. కాగా ఈసందర్భంగా గీతం స్కూల్ ఆఫ్ డీన్ ప్రొఫెసర్ కెఎస్ కృష్ణ మాట్లాడుతూ విశాఖలో సముద్ర సంబంధ పరిశోధనలకు గల విస్తృత అవకాశాల దృష్ట్యా ఎన్ఐఒ, సిఎమ్ఎఫ్ఆర్ఐ వంటి కేంద్ర పరిశోధన సంస్థల సహకారాన్ని తీసుకోను న్నామని తెలిపారు. గీతం బయోటెక్నాలజీ విభాగం అధిపతి డాక్టర్ పి కిరణ్మయి మాట్లాడుతూ గీతంలో దాదాపు 30మంది అద్యాపకులు సముద్ర అధ్యయనాలపై పరిశోధనలు జరుపుతున్నారని 35పరిశోధన ఫలితాలపై పేటెంట్ హక్కులకు ధరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. అలాగే ప్రస్తుతం ఐదు భారీ పరిశోధన ప్రాజెక్టులు నిర్వహణలో ఉన్నాయన్నారు. గీతంలో ప్రారంభించనున్న బయోనెస్ టప్రాజెక్టు వివరాలను ప్రొఫెసర్ ఎమ్ అనిత వివరించారు. కార్యక్రమంలో రీసెర్చి డవలప్మెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్ప ఎన్ఐఒ శాస్త్రవేత్త డాక్టర్ దామోదర్ బెల్లే షెనాయ్, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్చార్జి ప్రిన్సిల్ ప్రొఫెసర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో అధునాతన జిమ్నాజియం ప్రారంభం

విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త




గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులకు శరీరక వ్యాయామం ప్రాధాన్యతను తెలి యజేస్తూ కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన అధునాతన వ్యాయామశాల (జిమ్నాజియం)ను బుధవారం బాక్సింగ్లో అర్జున అవార్డు గ్రహీత జయరామ్తో కలిసి గీతం అధ్య క్షుడు ఎమ్ శ్రీభరత్ ప్రారంభించారు. విద్యార్థులు మానిసిక శ్రమతో పాటు శరీరక శ్రమ అవసరమని తద్వారా ఒత్తిడులను దూరం చేసుకోవచ్చునని వారు పేర్కొన్నారు. అన్ని సదుపాయాలతో పాటు వ్యాయమం పూర్తి చేసుకున్న విద్యార్థులకు పోషకాహారాన్ని అందించే ప్రత్యేక విభాగాన్ని అనుబందంగా ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో గీతం ప్రొవైస్ ఛాన్సలర్ వై. గౌతమ్రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖర్ గీతం క్రీడా విభాగం డైరెక్టర్ డాక్టర్ యు విజయ కుమార్, వివిధ విభాగాల డైరెక్టరులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, NIMMANA MANGAMMA W/o Donthala Venkata Ramana R/o 6-112, Raja Street, Simhachalam, Chinagadili, Vizag changing my name from Nimmana Mangamma to Donthala Laxmi W/o Donthala Venkata Ramana henceforth being called as DONTHALA LAXMI for all purposes.

(Ro.No.42262)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగాపాఠకులకుసూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## కోవిడ్ జాగ్రత్తలు పాటించాలి

పీఎం పాలెం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం డా.పి.జగదీశ్వర రావు వారు తెలియచేయునది ఏమనగా కోవిడ్ కేసులు అక్కడక్కడా వస్తున్నాయని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోవిడ్ జాగ్రత్తలు పాటించాలని, మాస్క్ ధరించాలని, భౌతిక దూరం పాటించాలని, చేతులు శుభ్రంగా కడుగుకోవాలని తెలియచేసారు. బాదంపూడి సోమకళ (51 సం.) మహిళ ఎఆర్డీఎస్ (అక్యూట్ రెస్పిరేటరీ డిస్ట్రెస్ సిండ్రోమ్)తో బాధపడుతూ తీవ్రమైన కిడ్నీ ఫెయిల్యూర్‌తో ఎంసిడిఎస్ (మల్టీ ఆర్గాన్ డిస్ ఫంక్షన్ సిండ్రోమ్)తో 22న ఛాతీ ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారని రొటీన్ ఇన్వెస్టిగేషన్‌లో భాగంగా కోవిడ్ పరీక్ష కూడా నిర్వహించడం జరిగిందని ఆర్టీపిసిఆర్ నమూనా పోజిటివ్‌గా గుర్తించబడిందని తెలిపారు. తదుపరి నిర్వహణ, డయాలసిస్ కొరకు రోగిని కేజీహెచ్‌కు తరలించామని కేజీహెచ్‌లో వైద్యులు, సిబ్బంది ఉత్తమ చికిత్స అందించారు. కరోనా జినోమ్ నిర్ధారణకు నమూనాను విజయవాడ సెంట్రల్ ల్యాబ్‌కు పంపించడం జరిగిందని ఫలితం కోసం వేచి చూస్తున్నామని ఐతే ఎంత ప్రయత్నించినప్పటికీ రోగిని రక్షించలేకపోయామని 26న ఉదయం 3గం.కు మరణాన్ని ప్రకటించామని కేజీహెచ్ సూపరింటెండెంట్ తెలినారు. ఈ మరణం రోగికి ముందుగా ఉన్న వ్యాధుల వలన సంభవించిందే కానీ కేవలం కరోనా వలన సంభవించలేదని వైద్య నిపుణుల అభిప్రాయమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం డా.పి.జగదీశ్వర రావు వారు ప్రజలందరూ కోవిడ్ జాగ్రత్తలు పాటించాలని తెలియచేస్తున్నారు.

## పురపాలక సంఘ కౌన్సిల్ అత్యవసర సమావేశం



యలమంచిలి, డిసెంబర్ 27, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపల్ కార్యాలయంలో పురపాలక సంఘ కౌన్సిల్ అత్యవసర సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్ల రమాకుమారి అధ్యక్షతన ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో యలమంచిలి పురపాలక సంఘమునకు చెందిన సాధారణ నిధులు 2023,2024 సంవత్సరపు సవరించిన బడ్జెట్ అంచనాలు 2024, 2025 సంవత్సరపు బడ్జెట్ అంచనాలు ఆమోదమునకు కౌన్సిల్ ముందు ప్రతిపాదించారు. 2024, 2025 బడ్జెట్ అంచనా రెవెన్యూ ఆదాయం ఏడు కోట్ల 94 లక్షలు రెవెన్యూ ఖర్చులు ఏడు కోట్ల 23 లక్షలు అంచనా వేస్తూ 70 లక్షలు మిగులు నిల్వగా చూపడం అయినది. దీనిని కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపినారు. ఈ సందర్భంగా మున్సిపల్ రెవెన్యూ అధికారులు బడ్జెట్ అంచనాలను కౌన్సిల్ సభ్యులకు పూర్తిగా వివరించారు. అనంతరం చైర్పర్సన్ రామాకుమారి మాట్లాడుతూ పట్టణంలో కోతులు పెడితే ఎక్కువగా ఉన్నదని దీనిని నివారించడానికి చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కౌన్సిల్ సభ్యులు కుక్కల బెడద కూడా ప్రస్తావించగా వాటి మీద కూడా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు పట్టణంలో కొన్ని ప్రాంతాల్లో రాత్రి వేళలా స్ట్రీట్ లైట్లు వెలగడం లేదని దీనివల్ల చాలా ఇబ్బందులు గురవుతున్నామని కౌన్సిల్ సభ్యులు చైర్పర్సన్ దృష్టికి తీసుకురాగా దీనిపై పూర్తిస్థాయిలో ఎక్కడైతే స్ట్రీట్ లైట్లు వెలగడం లేదో తక్షణం అక్కడ మార్పులు చేసి కొత్త లైఫ్ లోనే ఏర్పాటు చేయవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు గుప్త కౌన్సిల్ సభ్యులు మున్సిపల్ కమిషనర్ కేఏ కొండలరావు మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్‌పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, రెవెన్యూ అధికారి నీలిమ టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి వివిధ శాఖలకు చెందిన అధికారులు కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## సబ్ ఇన్స్‌పెక్టర్‌గా ఎంపికైన అల్లూరి గిరిజన బిడ్డ సీదరి శ్రీనివాస్

### శ్రీనివాస్ ఘనంగా సత్కరించిన చైర్‌పర్సన్ సుభద్ర, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



పాడేరు, డిసెంబర్27, ప్రభాతవార్త

ఎస్సైగా ఎంపికైనప్పటికి తన తండ్రి కోరిక మేరకు యూపీఎస్సి సివిల్స్ లక్ష్యంగా ముందుకు వెళతానని సీదరి శ్రీనివాస్ తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం గబ్బంగి పంచాయితీ దేవరాపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ, వైసీపీ నాయకులు సీదరి మంగ్లన్న ఐదవ కుమారుడు శ్రీనివాస్ చిన్ననాటి నుండి చదువుపై మక్కువ చూపించే శ్రీనివాస్‌కు గత ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ గిరిజన నిరుద్యోగులకు ఐటీడీఏ ద్వారా అందించిన ఉచిత శిక్షణ ఎంతగానో ఉపయోగపడింది. కాగా పాడేరు ప్రాంతానికి చెందిన గిరిజన యువకుడు సబ్ ఇన్స్‌పెక్టర్‌గా ఎంపికవ్వడం పట్ల పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో జెడ్పి చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్రతో కలసి శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ యూపీఎస్సి సివిల్స్ లక్ష్యం సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ తండ్రి మాజీ ఎంపిపి సీదరి మంగ్లన్న దొరను చైర్‌పర్సన్, ఎమ్మెల్యే అభినందిస్తూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## పెద్దిటి ధాత్రిరెడ్డి సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరణ

పాడేరు, డిసెంబరు 27, ప్రభాతవార్త



పాడేరు సబ్ కలెక్టర్‌గా పి.ధాత్రిరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 2020 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ధాత్రిరెడ్డి శిక్షణ అనంతరం అనకాపల్లి జిల్లాలో అసిస్టెంట్ కలెక్టర్‌గా విధులు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వం పాడేరు సబ్ కలెక్టర్‌గా నియమించింది. ఈ మేరకు ఇన్చార్జి సబ్ కలెక్టర్, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ నుండి సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఐ.టి.డి.ఏ పిఓ సబ్‌కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రెవెన్యూ అధికారులు సబ్ కలెక్టర్ కార్యాలయం పరిపాలనాధికారి నాగరాజు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన మార్క్‌ఫెడ్ ఎం.డి.రాహుల్ పాండే

పాడేరు, డిసెంబర్27, ప్రభాతవార్త



మార్క్ ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్, మార్కెటింగ్ కమిషనర్ రాహుల్ పాండే జిల్లాలో పర్యటనలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ను కలెక్టర్ ఛాంబర్‌లో కలిశారు. జిల్లాలో మార్కెటింగ్ సదుపాయాలు, రవాణా సదుపాయాలు, మౌలిక వసతులు, వాణిజ్య పంటల విస్తరణ, కూరగాయలు, పండ్లకు ఉన్న డిమాండ్, సరఫరా, ధరలు, ధాన్యం సేకరణ, రైతులకు చెల్లింపులు, తదితర అంశాలపై ఇరువురు చర్చించారు.

## ధాన్యం సేకరణ వేగవంతం చేయండి: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం

పాడేరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త



ధాన్యం, రాగులు సేకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. వ్యవసాయాధికారులు, తహశీల్దార్లు, పౌర సరఫరాల అధికారులతో బుధవారం ఆయన క్యాంపు కార్యాలయం నుండి ధాన్యం సేకరణపై జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడేరు డివిజన్ అధికారులతో రాగుల సేకరణ, రంపచోడవరం డివిజన్ అధికారులతో ధాన్యం సేకరణపై సమీక్షించారు. వ్యవసాయాధికారులు, సచివాలయ సిబ్బంది, ఉద్యానవన సిబ్బంది గ్రామాల్లో పర్యటించి ధాన్యం, రాగులు సేకరణపై రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. ధాన్యం, రాగులు సరఫరా చేసిన రైతులకు వారం రోజుల్లో నగదు సంబంధిత రైతుల ఖాతాలకు జమ చేయడం జరుగుతుందన్నారు. ధాన్యం, రాగులు సరఫరాకు సంబంధించిన ఎఫ్టిఓలు సకాలంలో జనరేట్ చేసి చెల్లింపు వేగంగా జరిగే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పాడేరు ఐటిడిఏ పిఓ వి.అభిషేక్, రంపచోడవరం ఐటిడిఏ పిఓ సూరజ్ గనోరే, జిల్లా ఉద్యాన వన అధికారి ఎ.రమేష్ కుమార్ రావు, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆపేది లేదు

### సిఐటియు నేత పూనెం సత్యనారాయణ

వి.ఆర్.పురం, డిసెంబర్ 27,ప్రభాతవార్త



గత పదహారు రోజులుగా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ, సిఐటియు, అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసనలు చేస్తున్న, అంగన్‌వాడీల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించే వరకు నిర్విరామంగా పోరాటం చేస్తామని, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పూనెం సత్యం చేశారు. బుధవారం సిఐటియు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో అంగన్ వాడీ కార్యకర్తలు రేఖపల్లిలోని నిరసన శిబిరం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాలుగా వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ శ్రీధర్‌కు సమర్పించారు. వినతి పత్రాన్ని పరిశీలించిన తహశీల్దార్ సమస్యను ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకొని వెళ్తి తగున్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పూణెం సత్యనారాయణ మాట్లాడారు. అంగన్‌వాడీల సమస్యలు ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలన్నిటిలో భాగస్వామ్యులై ఎంతో సేవచేస్తున్న అంగన్ వాడీలను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుండడం బాధాకరం. అంగన్ వాడీల సేవలు పాలిచ్చిన వేతనాలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి అంగన్‌వాడీ కార్యకర్తకు నెలకు రూ.26 వేల వేతనం ఇవ్వాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అనుగుణంగా గ్రాట్యుటీ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మినీ అంగన్ వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా గుర్తించి వారికి పదోన్నతి కల్పించాలని, అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, అప్పటి వరకు అంగన్ వాడీ ఆందోళనలు కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు జిల్లా నాయకులు నాగమణి మండల కార్యదర్శి మునురు రాజేశ్వరి, సున్నం రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించిన అంగన్వాడీలు



ఎస్.రాయవరం, డిసెంబరు27, ప్రభాతవార్త

అంగన్వాడీలు చేస్తున్న సమ్మె పదహారవ రోజుకు చేరడంతో సిఐటియు రాష్ట్ర పిలుపు మేరకు స్థానిక ఎమ్మెల్యే ఇంటి ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. బుధవారం ఉదయం సిఐటియు సభ్యులు ఎం.అప్పలరాజు అంగన్వాడీ ప్రాజెక్టు అధ్యక్షురాలు సుబ్బలక్ష్మిల నేతృత్వం నియోజకవర్గంలోని అంగన్వాడీ కార్యకర్తలు అడ్డురోడ్డు నుండి కొరుప్రోలులోని స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఇంటి వద్దకు భారీ ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఇంటి వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. పలువురు వక్తలు అంగన్వాడీ కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా నక్కపల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి.అప్పన్న, ఎస్.రాయవరం ఎస్ఐ పి.ప్రసాదరావు, నక్కపల్లి ఎస్ఐ విభీషణరావులు బందోబస్తు నిర్వహించారు.

## నక్కపల్లి మాజీ ఎంపీటీసీ మృతి..



నక్కపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త

నక్కపల్లి మాజీ ఎంపిటిసి గోడి నాగలక్ష్మి అనారోగ్యంతో మంగళవారం సాయంత్రం మృతి చెందారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం కాకినాడలో మృతి చెందారు. నాగలక్ష్మి మృతి కుటుంబ సభ్యులను తీవ్ర దిగ్భ్రాంతి గురిచేసింది నాగలక్ష్మి మృతి పట్ల పట్టణానికి చెందిన పలువురు నాయకులు వీసం రామకృష్ణ, కొప్పిశెట్టి వెంకటేష్, వీసం నానాజీ, మీగడ సత్యనారాయణమూర్తి, మేడేటి శంకర్, మీసాల ఉమామహేశ్వరరావు, వీసం రాజు, సర్పంచ్ నేతల జయరత్న కుమారితో పాటు పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

## ఆడదాం -ఆంధ్ర ప్రారంభం



నక్కపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం గొడిచర్ల గ్రామంలో ఆడదాం -ఆంధ్ర ప్రారంభం కార్యక్రమంలో భాగంగా మండల వైఎస్సార్ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు గొల్ల బాబురావు ఘనంగా సత్కరించిన గ్రామస్తులు పార్టీ నాయకులు క్రీడాకారులు సత్కరించారు.

## ఘనంగా ప్రారంభమైన ఆడుదాం- ఆంధ్ర ఆటలు పోటీలు...

నక్కపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త



ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలను పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు మంగళవారం మండలంలోని గొడిచర్ల గ్రామంలో ప్రారంభించారు. ముందుగా సరస్వతి విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి వెలిగించి వాలీబాల్ ఆడి క్రీడాకారులను ప్రోత్సహించారు. గ్రామీణ క్రీడల్లో పాల్గొన్నవారు జాతీయస్థాయిలో ఆడే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రోత్సహిస్తున్నారని క్రీడాకారులు పెద్దఎత్తున పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తున్నారని ఇక్కడ ఆడే ప్రతి ఒక్కరు జాతీయ స్థాయి వరకు చేరుకోవాలని ఆలోచనతో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ప్రభాకర్, ఎంఈఓ నరేష్, ఎండిఓ శ్రీనివాసరావు, ఈవోపిఓపిఆర్డి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, సర్పంచ్ అల్లు పార్వతి, రమణ, జిల్లా కన్వీనర్ సురకాసుల గోవిందు, సింహాచల దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, నల్లల రామకృష్ణ, స్కూల్ కమిటీ చైర్మన్ ముల్లి శ్రీను, ప్రధానోపాధ్యాయులు సచివాలయ, గ్రామ వాలంటీర్లు, మహిళా పోలీసులు, పలువురు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారుల గుర్తింపే ఆడుదాం- ఆంధ్ర వీసం



నక్కపల్లి, డిసెంబరు 27, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఉపయోగించుకునేందుకు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. మంగళవారం ఉదయం నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆడుదాం-ఆంధ్ర కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. పాఠశాలలోని జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. అనంతరం వాలీబాల్ బ్యాడ్మింటన్ ఆటల పోటీలకు రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని మట్టిలోని మాణిక్యాలను వెలికి తీసేందుకు గాను ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టారన్నారు. గ్రామస్థాయి, మండలస్థాయి, నియోజకవర్గసాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిల్లో ఈ పోటీలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారు గెలుపు ఓటములను సమానంగా చూసుకోవాలన్నారు. ఎంపీపీ ఏనుగు పల్లి రత్నం, స్కూల్ చైర్మన్ కర్రీ పద్మ, మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ దెందుకూరి సీతారామ రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలిత, కార్యదర్శి పివిపి రాజశేఖర్, వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు, సీనియర్ అసిస్టెంట్ కుమారస్వామి, మహిళా పోలీసులు వాలంటీర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## 15వ రోజు చేరిన అంగన్వాడీల ఆందోళను జనసేన మద్దతు

నక్కపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త

తమ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ అంగన్వాడి కార్యకర్తలు చేపట్టిన ఆందోళన 15 రోజుకు చేరుకుంది. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన కొనసాగించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. మంగళవారం వీరు చేపడుతున్న ఆందోళనకు పాయకరావుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి గెడ్డం బుజ్జి ఆదేశాల మేరకు జనసేన పార్టీ మద్దతు తెలిపింది శిబిరంలో వారితో పాటు పాల్గొని ఆందోళన చేపట్టారు. అంగన్వాడీ కార్యకర్తలకు న్యాయం జరిగేంత వరకు గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వెలగా సుధాకర్, నల్లల రత్నాజి, జిల్లా కార్యదర్శి కురందాసు అప్పలరాజు, కోసూరి నాని, తుమ్మల శ్యామ్,నరసింగ్, ఉమా మహశ్వరరావు, గణేష్, నగేష్, గర్లంక దివాణం, సూరిబాబు, వాసు, జమ్మి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటికి ఘన నివాళులు...



నక్కపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రాజకీయ చరిత్ర కలిగిన మహోన్నత వ్యక్తి పేదల పక్షాన పోరాడిన వ్యక్తి వంగవీటి మోహన రంగా అని ప్రజలు ఆయన ఎన్నటికీ మర్చిపోరని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. వంగవీటి మోహన రంగా వర్ధంతి కార్యక్రమాన్ని నక్కపల్లిలో బుధవారం నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరి శ్రీను జిల్లా ఉపాధ్యక్షులు పోలినాటి నానాజీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మేడేటి శంకర్, మోహనరంగా మండల శాఖ అధ్యక్షుడు ముద్ద త్రినాథ్, ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ నాయకులు కర్రీ నానాజీ, టిడిపి నాయకులు మేగడ సత్యనారాయణమూర్తి, క్షత్రియ సంఘం నాయకులు రాముర్రాజు, వార్డు సభ్యులు అల్లాడ కొండబాబు, దేశెట్టి ఉన్నారు.

## 15వ రోజు చేరిన అంగన్వాడీల ఆందోళకు జనసేన మద్దతు



నక్కపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త

తమ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ అంగన్వాడి కార్యకర్తలు చేపట్టిన ఆందోళన 15వ రోజుకు చేరుకుంది ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయం వద్ద పెద్దఎత్తున సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన కొనసాగించారు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. మంగళవారం వీరు చేపడుతున్న ఆందోళనకు పాయకరావుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి గెడ్డం బుజ్జి ఆదేశాల మేరకు జనసేన పార్టీ మద్దతు తెలిపింది శిబిరంలో వారితో పాటు పాల్గొని ఆందోళన చేపట్టారు. అంగన్వాడీ కార్యకర్తలకు న్యాయం జరిగేంత వరకు గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వెలగా సుధాకర్, నల్లల రత్నాజి, జిల్లా కార్యదర్శి కురందాసు అప్పలరాజు, కోసూరి నాని, తుమ్మల శ్యామ్, నరసింగ్, ఉమా మహశ్వరరావు, గణేష్, నగేష్, గర్లంక దివాణం, సూరిబాబు, వాసు, జమ్మి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ఉద్యమించిన ఉపాధ్యాయులు

నక్కపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజవర్గంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం సాయంత్రం ఆందోళన చేపట్టారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయ నిర్వాహకులకు, ఉపాధ్యాయుల పిఎఫ్, ఏపీజిఎల్ఐ బకాయిలు 18,096 కోట్లు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, ఒకటవ తారీఖున జీతాలు చెల్లించాలని, బకాయి పడ్డ డిఏలు వెంటనే చెల్లించాలని, ఉపాధ్యాయ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, జీవో నెం.117ని వెంటనే రద్దు చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మెమోరాండం అందజేశారు. యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికై దశల వారి ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తుంది.

## మహిళా శక్తి ఆటో రిక్షాలతో ఉన్నతి : డిప్యూటీ సీ.ఎం.బూడి ముత్యాల నాయుడు



అనకాపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త

ఉన్నతి పథకంలో మహిళా సంఘాల ద్వారా పేద ఎస్సీ మహిళలకు వడ్డీలేని ఋణాలనిచ్చి, వారికి స్థిరమైన జీవనోపాధి కల్పించడం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గొప్ప ఆలోచన అని డిప్యూటీ సీ.ఎం. పంచాయతీరాజ్ మంత్రి బూడి ముత్యాల నాయుడు చెప్పారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం వద్ద డి.ఆర్.డి.ఎ. ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ఎం.పీ. డా.బి.వి. సత్యవతితో కలిసి జిల్లాలోని 9మంది ఎస్సీ మహిళలకు ఆటోలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న పథకాలను అందరూ వినియోగించుకోవాలని కోరారు. లబ్ధిదారులు వాహనం ఖరీదులో 10శాతం చెల్లించగా మిగిలిన 90 శాతం ఋణము వడ్డీ లేకుండా మంజూరు చేసారన్నారు. జిల్లాలో 9 మండలాలలో 9 మంది మహిళా సభ్యులకు రూ.24,60,524లు అప్పుగా ఒక్కొక్కరికి రూ.3,03,434ల విలువైన ఆటోను ఇవ్వడం జరిగిందన్నారు. దీనివలన మహిళలు ఆర్థిక స్వావలంబన కలిగి తమ కుటుంబానికి తమ వంతు సహకారం అందిస్తారని చెప్పారు. ఎంపీ డా.బి.వి.సత్యవతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయన్నారు వాటిలో ఉన్నతిలో మహిళా సాధికారతకు మహిళా శక్తి పథకంలో జిల్లాలోని మాడుగుల పాయకరావుపేట కోటవురట్ల సబ్బవరం మునగపాక అచ్యుతాపురం బుచ్చయ్యపేట రావికమతం చోడవరం మండలాల మహిళలు ముందుకు వచ్చి ఆటోలు తీసుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎంపీ సత్యవతి రిబ్బను కత్తిరించగా డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు జెండా ఊపి ఆటోలను ప్రారంభించారు. మహిళా డ్రైవర్లు ఆటోలను నడిపి చూపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, డిఆర్‌డిఎ పీడీ శచీదేవి, గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి మంజులవాణి, ఏపీడి డైజీ తదితరులు పాల్గొన్నారు.

## హంస వాహనంపై స్వామి వారి తిరువీధి సేవ

నక్కపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కలికి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవములలో భాగంగా బుధవారం ఉదయం స్వామివారి ఉత్సవమూర్తులకు హంస వాహనంపై తిరిగి సేవా జరిగింది. ఉదయం ఆలయంలో అర్చక బృందం ఆధ్వర్యంలో నిత్య కార్యక్రమంలో పూర్తి చేసిన తర్వాత శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారిని హంస వాహనంపైన గోదాదేవి అమ్మవారిని పల్లకీలోను అధిష్టింప చేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి సన్నిధిలో మీ రాజన్న మంత్రపుష్పములు నిర్వహించి తిరుప్పావైలోని కనైత్తిళం కత్తెరుమై కన్రుక్కిరంగి పన్నెండవ పాశురముతో ప్రత్యేక నీరాజనాలు సమర్పించారు. అనంతరం తీర్థ గోష్టి భక్తులందరకూ ప్రసాద వినియోగం నిర్వహించారు. సాయంత్రం రాపత్తు అధ్యయన ఉత్సవములలో భాగంగా ఆస్థాన మండపంలో ద్రావిడ వేద ప్రబంధ పారాయణం నిర్వహించారు. అనంతరం నిత్య కార్యక్రమములు యధావిధిగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది పలువురు భక్తులు పాల్గొన్నారు.

## లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేయాలి : జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి

అనకాపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త



జిల్లాలో లక్ష్యాల మేరకు రుణాల మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి బ్యాంకు అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన డిసిసి డిఎల్ఆర్ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాఖల ద్వారా లబ్ధిదారులకు సంబంధించిన రుణాలు మంజూరు చేయడంలో అవసరమైన డాక్యుమెంట్ల పట్ల వారికి అవగాహన కల్పించాలన్నారు. అవసరమైన రుణా లను వీలైనంత వేగంగా అందజేసేందుకు కృషి చేయాలన్నారు. గతంలో వారు చేసిన రుణ చెల్లింపులు, బ్యాంకు లావాదేవీలను ప్రామాణికంగా తీసుకోవచ్చున్నారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి రుణాలు కూడా త్వరగా అందజేయాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులతో మాట్లాడాల న్నారు. డిఆర్‌డిఏ, వ్యవసాయ పశుసంవర్ధక, పరిశ్రమల శాఖల అధికారులు బ్యాంకు అధికారులను సమన్వయం చేసుకుంటూ వారి శాఖకు చెందిన లబ్ధిదారులకు రుణాలు వీలైనంత వేగంగా మంజూ రయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అంతకుముందు లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ శాఖల ద్వారా అందజేసిన రుణాలను వివరించారు. ఈ సమావేశంలో కన్వీనర్, యు.బి.ఐ. రీజనల్ మేనేజర్ పి.నరేష్, ఆర్బిఐ ఏజీఎం హనుమ కుమారి, మెప్మా పీడీ సరోజినీ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ప్రసాద్ రావు వ్యవసాయశాఖ జెడి మోహనరావు ఉద్యానవన శాఖ డిడి ప్రభాకర్ రావు డిఆర్‌డిఏ పి.డి. శచీదేవి, మత్స్య శాఖ డిడి ప్రసాద్ రావు, జిఎం డిఐసి శ్రీధర్, వివిధ శాఖల బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ హాకీ పోటీలకు నక్కపల్లి క్రీడాకారులు

నక్కపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త



గత నెల నవంబర్ 11 నుండి 13 వరకు చిత్తూరు జిల్లా మదనపల్లిలో జరిగిన ఎస్జీఎఫ్ అండర్ 14 బాలికల విభాగంలో జె.గాయత్రిదేవి, డి.హర్షిని బాలురు విభాగంలో కె.దుర్గ వెంకట సాయి, ఎన్.తేజ ప్రశాంత్ ప్రతిభ చూపడంతో జాతీయ పోటీలకు ఎంపిక అయ్యారని ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరావు. బియేస్ హాకీ క్లబ్ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు తెలిపారు. ఈ క్రీడాకారులు మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ కెంపు స్టేడియంలో ఈనెల 28 నుండి జనవరి 1వరకు జరగబోయే జాతీయ స్థాయి హాకీ టోర్నమెంట్‌లో ఆడుతారని అన్నారు. ఈ క్రీడాకారులను క్లబ్ అధ్యక్షులు చిన్న అప్పారావు ప్రధానోపాధ్యా యులు, రాణి లలిత, పీడీలు లక్ష్మి, బి.బి.కోచ్ రాంబాబు, కార్యదర్శి కొల్నాటి తాతాజీ, గాజుల రామచంద్ర రావు, కొల్నాటి నానాజీ, ఆకేటి రమణ, రమేష్. గ్రామ పెద్దలు, క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

## కరోనా నేపథ్యంలో ప్రత్యేక వైద్య శిబిరం



గాజువాక, డిసెంబర్ 27,ప్రభాతవార్త

కరోనా మహమ్మారి విలయతాండవం చేస్తున్న నేపధ్యంలో ప్రజల కోసం ఆరోగ్య శిబిరాలు, అవగాహన సదస్సులు నిర్వ హిస్తున్నట్లు గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగ రావు అన్నారు. జీవీఎంసీ 67వ వార్డు, కొత్త గాజువాక హైస్కూలు రోడ్డులో మండల అధ్యక్షుడు గూటూరు శంకర రావు అధ్యక్షతన కేఎస్ఆర్ ఫౌండేషన్, స్ఫూర్తి హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా నరసింగరావు మాట్లాడుతూ కరోనా బారిన పడకుండా ప్రతిఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అన్ని రకాల వైద్యాన్ని ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా ప్రాంతాల వారీగా వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ విశిష్టతను ప్రతి ఒక్కరికీ తెలియజేస్తున్నట్లు తెలిపారు. దేశం ఎక్కడైనా వైద్య సేవలు ఐదు లక్షల రూపాయల వరకు ఉచితంగా పొందడానికి ఈ గుర్తింపు కార్డు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. మెడికవర్ హాస్పటల్ డాక్టర్లు ధనుష్, డా.రవికుమార్ నర్సులు లేబ్ టెక్నీషియన్లు వైద్య సేవలు అందించారు. లబ్ధిదారులకు ఐదు లక్షల ఆరోగ్య భీమా ఆయుస్మాన్ భారత్ కార్డులను అక్కడికక్కడే తయారు చేసి అందజేసారు. ఈ కార్యక్రమంలో కో-కన్వీనర్ లక్కరాజు సోంబాబు, బాటా శ్రీనివాస్, గౌరీ సంఘం అధ్యక్షులు బొడ్డేడ అచ్చింనాయుడు, నాగు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంఘాలపై ఆరోపణలు సరికాదు... ఐక్య ఉద్యమాలను దెబ్బతీయవద్దు

### ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్



గాజువాక, డిసెంబర్ 27,ప్రభాతవార్త

విశాఖ స్టీల్‌ప్లాంట్లో గల కార్మిక సంఘాలపై కొన్ని కార్మిక సంఘ నేతలు ఆరోపణలు చేయటం సరికాదని ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. ప్లాంట్లో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్లాంట్ పరిరక్షణకు కార్మిక సంఘాలు ఐక్య ఉద్యమాలతో ముందుకు సాగుతున్నారని, ఈ క్రమంలో కొంత మంది లేని పోని ఆరోపణలు లేని ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేసేందుకు చేస్తున్న ప్రయత్నం సరి కాదన్నారు. జిందాల్ సంస్థత ఎంవోయూను తక్షణమే రద్దు చేసుకోవాలని అన్ని కార్మిక సంఘాలు కలిసి సీఎండిను దిగ్బంధం చేశామన్నారు. జిందాల్ సంస్థతో స్టీల్‌ప్లాంటుకు ఎప్పటికైన ముప్ప ఉందని గ్రహించి పోరాట కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు పరిపాలన భవనం ముట్టడి కార్యక్రమం చేశామన్నారు. కార్మిక సంఘాలు ఏ నిర్ణయం తీసుకున్న అది ప్లాంట్ పరిరక్షణకు మాత్రమేనని పేర్కొన్నారు. కార్మిక సంక్షేమంతో పాటు ప్లాంట్ పరిరక్షణ, కార్మికకుల ఆర్థిక ప్రయోజనాలు కల్పనే ధ్యేయంగా ఇంటక్ ముందుకు సాగుతుందన్నారు. తక్షణమే వేతన సవరణతో పాటు నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఎన్.రాజు, బీఎంకె.నాయక్, పీవీ.రమణమూర్తి, వెంకటరాజు, గొందేశి ప్రభాకర్రెడ్డి, గంటా కామరాజు, కొవిరి అవతారం, డి.మోహన్, ఆర్.కోటేశ్వరరావు, ఎ.గోపాలరాజు, ఎంఎస్ఆర్.ప్రసాద్, మింది దేముడు, ఎస్ఏ.నాయుడు, పీవీ.నగేష్, డి.సాహూ, సుబ్బారావు, గంగవరం గోపి, నర్సింగరావు, లోకేష్, పోలీస్ నాయుడు, పల్లం గోపి, పి.పోతారెడ్డి పాల్గొన్నారు.

## కాపు సంఘం చైర్మన్ బలిరెడ్డి అప్పారావు



గాజువాక, డిసెంబర్ 27,ప్రభాతవార్త

ప్రముఖ పారిశ్రామికవేత్త, సీనియర్ రాజకీయవేత్త, ఎస్‌విఎల్ ఎంటర్‌ప్రైజెస్ అధినేత, ఇండస్ట్రియల్ ఏరియా కాపు సంఘం చైర్మన్ బలిరెడ్డి అప్పారావు వైఎస్సార్సీపీ నుంచి జనసేన పార్టీలోకి చేరిన సందర్భంగా ఇండస్ట్రియల్ ఏరియా కాపు సంఘం సభ్యులు ఆయనను కలిసి అభినందించారు. మజ్జి మాలి నాయుడు తదితరులు ఉన్నారు.



## పీతల వేటకు వెళ్లి యువకుడు మృతి

హుకుంపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల పెద్ద గెడ్డలో బుధవారం పీతల వేటకు వెళ్లి యువకుడు మృతి చెందాడు. దీనికి సంబంధించిన వివరాలు ప్రకారం బారాపల్లి గ్రామానికి చెందిన బోనంగి రవికుమార్ (32) తన స్నేహితులతో కలిసి హుకుంపేట గెడ్డలో పీతల వేటకు వెళ్లారు. అయితే పీతలను వేటా డుతూ అకస్మాత్తుగా లోతైన ప్రదేశంలోకి జారిపోయాడు. అతని రక్షించడానికి స్నేహితులు ఎంతగా ప్రయత్నించినా కష్టతరంగా మారింది దీంతో రవికుమార్ మునిగిపోయాడు ఎంతగా వెతికినప్పటికీ ఆచూకీ దొరకలేదు దీంతో పోలీసు సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది కలిపి ఆచూకీ కోసం గాలిస్తున్నప్పటికీ బుధవారం సాయంత్రం వరకు మృతదేహం లభ్యం కాలేదు. మృతి చెందిన రవికుమార్‌కు భార్య సుశీల, ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. తమ తండ్రి గెడ్డలో పడి మృతి చెందాడని వార్త తెలుసుకొని పిల్లలు తీవ్ర దుఃఖసాగరంలో మునిగిపోయారు.

## గంజాయి మాఫియా గుట్టురట్టు

### కంటైనర్‌లో తరలిస్తున్న కోటిన్నర విలువచేసే 725 కేజీలు గంజాయి పట్టివేత -ఇద్దరి అరెస్ట్ కారు లారీ సీజ్ - పరారీలో మరో ముగ్గురు



గూడెంకొత్తవీధి, డిసెంబర్ 27, ప్రభాతవార్త

గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసు యంత్రాంగం నిరంతరం వాహనాలు తనిఖీలు చేపడుతూ గంజాయి మాఫియా గుండెల్లో గుబులు రేపుతున్నారు. గంజాయి అక్రమ రవాణా నియంత్రణ చర్యలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు చింతపల్లి ఏఎస్పి ప్రతాప్ శివ కిషోర్ ఆధ్వర్యంలో జీకేవీధి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ అశోక్ కుమార్ నేతృత్వంలో సీలేరు సబ్ ఇన్స్‌పెక్టర్ రామకృష్ణ తమ బృందంతో వాహనాలు తనిఖీలు చేపడుతుండగా ఎమ్‌హెచ్ 16 సిఏ 5551 నెంబర్ గల కంటైనర్‌లో తరలిస్తున్న కోటిన్నర విలువ చేసే 725 కేజీల అక్రమ గంజాయి పట్టుకొని మహారాష్ట్ర అహ్మదానగర్ జిల్లాకు చెందిన సోనల్ కిషన్ కాలే, సచిన్ లక్ష్మణ్ కాలే అనే ఇద్దరి ముద్దాయిలను అరెస్టు చేసి 2200 నగదు రెండు సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. సిఐ అశోక్ కుమార్ ఎస్సై రామకృష్ణ అందించిన వివరాలిలా ఉన్నాయి. మహారాష్ట్ర కేరళ ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన ముఠా బృందంగా ఏర్పడి గంజాయి రవాణాతో సులభంగా డబ్బు సంపాదించవచ్చనే ఉద్దేశంతో మహారాష్ట్ర ధారా శివ డిస్ట్రిక్‌కు చెందిన గంజాయి వ్యాపారి వసంత్ బాబురావు దూకాలే అనే వ్యక్తితో పరిచయం చేసుకొని భద్రాచలం మీదుగా మహారాష్ట్రకు గంజాయి రవాణా చేస్తు లాభాలను పంచుకునేవారు సులభతరంగా డబ్బుకు అలవాటు పడినవారు మళ్లీ గంజాయిని తరలించేందుకు ఒరిస్సా రాష్ట్రం పప్పులూరు పంచాయితీ పసుపులంక గ్రామానికి చెందిన కిల్లో మాదేవ్ కు ఫోన్ చేసి 700 కేజీల గంజాయి సిద్ధం చేయాలని చెప్పడంతో సిద్ధం చేసి ఫోన్ చేయగా మహారాష్ట్ర నుండి వచ్చి కంటైనర్‌లో తరలించేందుకు పైలట్ వాహనంగా ఎమ్‌హెచ్ 25 బిఏ 0725 అనే నెంబర్ గల మారుతి సుజుకి వాహనంతో పాటు బయలుదేరగా ముందుగా వచ్చిన సమాచారం మేరకు కాపు కాసి పట్టుకోవడం జరిగిందని మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారని పట్టుకున్న నిందితులను కోర్టుకు హాజరు పరుస్తామని సిఐ అశోక్ కుమార్ ఎస్సై రామకృష్ణ తెలిపారు. గంజాయి అక్రమ రవాణాకు దూరంగా ఉండాలని గంజాయి రవాణాకు పాల్పడితే పిడియాక్ట్ నమోదు చేసి ఆస్తులు జప్తు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## తాంగులగుడలో ఘనంగా శాంతి కళ్యాణ మహోత్సవం



అరకులోయ, డిసెంబర్ 27, ప్రభాతవార్త

సింహాచలం శ్రీ వరహాలక్ష్మి నృసింహ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో బుధవారం అరకలోయ మండలంలోని తాంగులగుడ వేణుగోపాల స్వామి దేవాలయం వద్ద భక్తి శ్రద్ధలతో శాంతి కళ్యాణ మహోత్సవం వైభవోపేతంగా జరిగింది. అరకలోయలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని, విద్యాభివృద్ధిలో అన్ని కలగాలని, ఉద్యోగ అవకాశాలు అందరికీ కలగాలని స్వామి యొక్క ఆశీర్వచనముతో శాంతి కళ్యాణ మహోత్సవంను సింహాచలం దేవస్థానం ప్రధాన అర్చకులు జి.శ్రీనివాసచార్యులు, ముఖ్య అర్చకులు జివివిఎస్ సింహగిరి, అర్చకులు ఎస్‌టియుపివిఆర్ శ్రావణి, ముఖ్య అర్చకులు కేకే రంగనాథ్, అర్చకులు ఐవీఎస్ నరసింహనాద్, వేద పండితులు కే సంతోష్, కే నరసింహమూర్తి, గోవిందరాజు ఘనంగా నిర్వహించారు. అంతకుముందు శ్రీ వరహాలక్ష్మి నృసింహ స్వామి వారి దేవస్థానం కు చెందిన ప్రచారరథం అరకులోయ ప్రధాన రహదారిలో ప్రచారం నిర్వహించి భక్తులకు స్వామివారి దర్శనాన్ని కల్పించారు. అక్కడనుండి ప్రచార రథం తాంగుల గుడ వేణుగోపాలస్వామి ఆలయం వద్దకు చేరుకుంది. కాగా శాంతి కళ్యాణ మహో త్సవంలో స్వామి వారి దీక్ష ధరించిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు, వేద పండితులు మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని స్వామివారి ఆశీర్వచనంతో అరకులోయ తాంగుల గుడలో శాంతి కళ్యాణ మహోత్సవమును నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి



అరకులోయ, డిసెంబర్ 27, ప్రభాతవార్త

అంగన్వాడీల సమస్యల పట్ల ప్రభుత్వం అవలంభి స్తున్న మొండి వైఖరి నశించాలని, తక్షణమే సమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ సంఘం అల్లూరి జిల్లా నాయకులు డి.నాగమ్మ, పాంగి వెంకటలక్ష్మి, కొర్ర లక్ష్మి, రాధా భారతి, మంజులమ్మ, పవిత్ర తదితరులు డిమాండ్ చేశారు. బుధవారం అరకులోయలో జరుగుతున్న అంగన్వాడీల సమ్మెను ఉద్దేశించి ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ డిమాండ్లు సాధనకై గత 16 రోజులుగా అంగన్వాడీల సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం తగదన్నారు, ప్రభుత్వ మొండి వైఖరి నశించాలని, అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని అన్నారు. అంగన్వాడీ లకు కనీస వేతనం రూ.26 వేల ఇవ్వాలని, తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీ వర్కర్లకు పదోన్నతి కల్పించాలని, ఎఫ్ఆర్ఎస్ యాప్ రద్దు చేయాలని, అన్ని యాప్‌లు కలిపి ఒకే యాప్‌గా మార్చాలని, సర్వీస్‌లో ఉండి చనిపోయిన కుటుం బాలలో ఒకరికి ఉద్యోగం, బీమా అమలు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. అనం తరం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శాసనసభ్యుల క్యాంప్ కార్యాలయాల ముట్టడి పిలుపులో భాగంగా అరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి అంగన్వాడీలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు సంఘం నాయకులు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## చిన్నయ్యపాలెంలో వికసిత భారత్ సంకల్ప యాత్ర



గొలుగొండ, డిసెంబర్ 27, ప్రభాతవార్త

వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం మండలంలో జోరుగా కొనసాగుతుంది. బుధవారం మండల కేంద్రం గొలుగొండతో పాటు చిన్నయ్య పాలెంలో ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై గ్రామ సచివాలయంలో అవగాహన కల్పించి వివరించారు. గొలుగొండ పీహెచ్సీ వైద్య అధికారి శ్యాం కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా అన్ని వర్గాల వారికి అన్ని శాఖల ద్వారా అందించే ప్రయోజనాలు పథకాలను వివరించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ రంగం ద్వారా రైతులకు చేకూరే సహాయం సూచనలు, వైద్య రంగం ద్వారా ప్రతి ఒక్కరికి ఉచిత వైద్యం అందేలా చర్యలు తీసుకుంటుంది, గృహ నిర్మాణం, విద్యుత్ సౌకర్యం, పారిశుద్యం మెరుగైన ఆరోగ్య విధానం, అంగన్వాడీ ద్వారా పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు, అందిస్తున్న పౌష్టిక ఆహారం తోపాటు గ్రామీణ ప్రాంతాల్లో మరింత మెరుగుగా ఈ సేవలను నిర్వ హించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలియజేశారు. అనంతరం ఎంపీడీవో ఎన్ డేవిడ్ మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు తెలిసేలా చేయడం వాటి ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరూ లబ్ది పొందేలా జీవనోపాధికి అనుగుణంగా వినియోగించుకోవాలని కోరారు. ఎంపీడీవో ఎస్ డేవిడ్ రాజు, ఈవోపీఆర్డి రఘురాం, స్థానిక సర్పంచ్ కొసిరెడ్డి అప్పారావు, సింగంపల్లి రాజేశ్వరి, ఎంపీటీసీ ఎర్రి నాయుడు,ఉత్తర సిబ్బంది కిషోర్, కార్యదర్శి శ్రీను కేంద్ర ప్రభుత్వం ద్వారా వెలువడిన క్యాలెండర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సచివాలయం, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సత్యా డిగ్రీ, పీజీ కళాశాలలో కమ్యూనికేషన్ స్కిల్స్‌పై సెమినార్



మాధవధార, డిసెంబర్ 27, ప్రభాతవార్త

విజయనగరం తోటపాలెంలో సత్యా డిగ్రీ, పీజీ కళాశాలలో కమ్యూనికేషన్ స్కిల్స్‌పై సెమినార్ నిర్వహించబడింది. ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్ కుమార్ కమ్యూనికే షన్ స్కిల్స్ గురించి మార్గనిర్దేశం చేశారు. ఆధునిక సమాజంలో నైపుణ్యాలను పెంపొందిం చడంపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంగ్లీష్ అనేది ప్రపంచ భాష అని ప్రతీ వారికి తెలుసు. ఈ పోటీ ప్రపంచంలో పెరుగుతున్న పోటీలకు సరిపోయేలా ప్రతి ఒక్కరూ భాషపై పట్టు సాధించాలి. జీవితంలో విజయం సాధించాలంటే, లక్ష్యాలను చేరుకోవడానికి విద్యార్థులతో పాటు ఆంగ్ల నైపుణ్యాలు తప్పనిసరి. ఈ సెమినార్‌లో, అశాబ్దిక సంభాషణపై చిట్కాలు మరియు యాక్టివ్ లిజనింగ్‌పై ముఖ్యమైన అంశాలు ఎక్కువగా చర్చించబడ్డాయి. ఈ కార్యక్రమంలో కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం.శశి భూషణ రావు మాట్లాడుతూ విద్యార్థులు కమ్యూనికేషన్ సరిగా చెయ్యలేకపోతే ఇంటర్వ్యూలో విజయం సాధించడం కష్టం అని విద్యార్థులు ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.వి సాయి దేవ మణి, ఇంగ్లీష్ లాంగ్వేజ్ అధ్యాపకులు, డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగంపై.. అవగాహన



గొలుగొండ, డిసెంబర్ 27, ప్రభాతవార్త

రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలో తెలియజేస్తూ మాక్ ఓటింగ్ కార్యక్రమాన్ని లింగంపేట గ్రామంలో స్పెషల్ డిటి సుధావాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఓటర్ల జాబితా లో పేర్లు ఆధారంగా ప్రతి ఒక్కరూ తమ గుర్తింపు కార్డుతో పోలింగ్ కేంద్రానికి వెళ్లి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ఓటు హక్కును నిర్భయంగా ఎలా వినియోగిం చుకో వాలో తెలియజేస్తూ యంత్రాల మీద స్థానిక వాటర్ ఇచ్చే మాకు ఓటింగ్ ఏర్పాటు చేశారు. మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో ఓటు హక్కు వినియోగం ఓటర్ల జాబితా పై అవగాహన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఓటర్లతో పాటు బిఎల్ ఓ మోహన దుర్గ, స్థానిక వైసీపీ నాయకులు పరవాడ కపిలేశ్వర రావు ఎంపీటీసీ సభ్యులు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమ్మెను ప్రారంభించిన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు వి.వెంకటేశ్వర్లు



ఎటపాక, డిసెంబర్ 27, ప్రభాతవార్త

ఎటపాక మండల కేంద్రములో సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఎటపాక తహశీల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏలు రిలే దీక్ష చేపట్టారు ఈ దీక్షను వ్యవ సాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు వి.వెంకటేశ్వర్లు ప్రారంభించారు. వీఆర్ఏలకు పే స్కేలు తెలంగాణ కన్నా అధికంగా అమలు చేయాలని, ఖాళీగా ఉన్న విఆర్ఓ పోస్టులను వీఆర్ఏల చేత భర్తీ చేయాలని, ప్రభుత్వం ప్రకటించిన రూ.500ల డిఏలు 2018 జూన్ నుండి జీతంతో కలిపి ఇవ్వాలని ఇలా నాలుగు ప్రధానమైన డిమాండ్లతో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె పిలుపులో భాగంగా ఎటపాక వీఆర్ఏలు దీక్షలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు జి.హరి, సిఐటియు ఎటపాక బాధ్యులు ఆకిశెట్టి రాము, సిపిఎం మండల కార్యదర్శి ఐవి తదితరులు పాల్గొన్నారు.

## 30న జరిగే సాధికార బస్సు యాత్రను జయప్రదం చేయాలి : ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

ఈ నెల 30న నర్సీపట్నంలో జరిగే సాధికార బస్సుయాత్రను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పిలుపునిచ్చారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశమ య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గం ముఖ ద్వారమైన మాకవరపాలెం మండలం శెట్టిపాలెం వద్ద సామాజిక సాధికార బస్సుయాత్రకు వస్తున్న నాయకులకు స్వాగతం పలుకుతారన్నారు. నర్సీపట్నం నుంచి సుమారు 1000 బైకులతో నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి బస్సుయాత్రకు స్వాగతం పలకాలని నిర్ణయించామన్నారు. అనంతరం మాకవరపాలెం మండలం రామన్నపాలెం వద్ద మెయిన్ రోడ్డును అనుకుని నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాల పనులను పరిశీలిస్తారన్నారు. అనంతరం అక్కడి నుంచి ముందు బైక్ ర్యాలీ, వెనక బస్సుయాత్ర నర్సీపట్నం అబిద్ సెంటర్‌కు చేరుకుంటారన్నారు. 30న మధ్యాహ్నం 2గం.కు సభ ప్రారంభమౌతుందన్నారు. ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రెండోవ రోజు కొనసాగిన మున్సిపల్ కార్మికుల సమ్మె



నర్సీపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

తమ సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మె రెండో రోజు బుధవారం కొనసాగింది. ఈ సందర్భంగా నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియం వద్ద నిరసన తెలిపారు. అనంతరం మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) నర్సీపట్నం ప్రెసిడెంట్ బొర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ నర్సీపట్నం మున్సిపాలిటీలో మున్సిపల్ కార్మికులకు సుమారు 100 మంది వరకు పని చేస్తున్నారని, వారికి పర్మినెంట్ చేస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చలేదన్నారు. కరోనాలో కార్మికులు ప్రాణాలు తెగించి ప్రజలకు సేవలు అందిస్తే కరోనాలో పని చేసిన పారిశుధ్య కార్మికులను తొలగించడం అన్యాయమన్నారు. పనిలో పర్మినెంట్ కార్మికులతో సమానంగా పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు జీతంలో వివక్ష చూపుతున్నారన్నారు. ఇప్పటికైనా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగం పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవిజిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి, మున్సిపల్ కార్మికులు కుపరాల రాజు, దేముడు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



నర్సీపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

నర్సీపట్నంలో అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె 16వ రోజుకు చేరింది. బుధవారం పెదబడ్డేపల్లి మార్కెట్ నుండి ర్యాలీగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు మాట్లాడుతూ కనీస వేతనాలు ఇవ్వాలని, గ్రాడ్యూటీ అమలు చేయాలని, ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచాలని, లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు ఎల్.గౌరి, కేవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి, అంగ న్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) గొలుగొండ ప్రాజెక్టు నాయకులు వి.సామ్రాజ్యం, మహాలక్ష్మి, ఎం.మంగతాయారు, సిహెచ్.భ్రమరాంభ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమద్భగవద్గీత కంఠస్థ పోటీలలో ప్రథమ స్థానంలో విద్యార్థిని సిబాని

### ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి పట్టణ ప్రముఖుల ఘన సత్కారం



పాయకరావుపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త

విశ్వహిందూ పరిషత్ నిర్వహించిన శ్రీ మద్భగవద్గీత కంఠస్థ పోటీలలో పేట పట్టణానికి చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని జి.సిబాని ప్రథమ స్థానం సాధించారు. ఈనెల 25న విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల లో ఈ మేరకు సిబాని ప్రథమ స్థానంలో గెలుపొందినట్లు విశ్వహిందూ పరిషత్ పోటీల నిర్వాహక న్యాయ నిర్ణేతలు ప్రకటించారు. శ్రీ మద్భగవద్గీత కంఠస్థ పోటీ లలో ప్రథమ స్థానంలో గెలుపొందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని తల్లిదండ్రులు సాయి కృష్ణ, నాగరత్న మాల తదితర బంధుగణం సమక్షంలో సిభానిని పట్టణ ప్రముఖులు పలువురు బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర బిజెపి నాయకులు ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ సహా ప్రముఖులు పలువురు విద్యార్థిని సిబానికి జ్ఞాపికను బహుకరించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కలగా రామ జోగేశ్వర శర్మ, ప్రఖండ అధ్యక్షులు రామాల శివ నాగేశ్వరరావు, ఇసరపు నాగ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాబురావు అన్న నీకు నేనున్నాను... జగనన్న కలిసిన బాబురావు..



నక్కపల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే గొల్ల బాబురావుకు నేనున్నానంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి భరోసా ఇచ్చారు బుధవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ సమయంలో పాయకరావుపేట నియోజకవర్గం పరిస్థితులను ఆయనతో మాట్లాడిన అనంతరం జగన్మోహన్ రెడ్డి, వచ్చే సంవత్సరం ఫిబ్రవరి నెలలో రాజ్యసభ సభ్యుడుగా మిమ్మల్ని పంపిస్తానని మాట ఇచ్చినట్లు నేను నీకు ఉన్నానని చెప్పినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. దీంతో సంతోషం వ్యక్తం చేసిన గొల్ల బాబురావు మీరు ముఖ్యమంత్రిగా 2024 సంవత్సరంలో చూడడమే నా లక్ష్యమని అందుకోసం ఎటువంటి త్యాగానికైనా సిద్ధమేనని అన్నట్లు తెలిసింది. దీన్ని బట్టి చూస్తే పాయకరావుపేట నియోజకవర్గం టిక్కెట్ వేరే వ్యక్తి కేటాయిస్తారని అర్థమవుతుంది ఒకటి రెండు రోజుల్లో చింత అనురాధ లేక పెదపాటి అమ్మాజీ లేదా పాయకరావుపేట నియోజకవర్గంలో ప్రజా వైద్యుడిగా పేరుపొందిన రిటైర్డ్ ఆర్ఎంఓ బంగారయ్యకు కేటాయిస్తారా వేచి చూడాల్సిందే..!

## తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్న పెద్దపల్లి గ్రామస్తులు

యలమంచిలి, డిసెంబర్ 27, ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో పెద్దపల్లి, చిన్న గొల్లలపాలెం గ్రామాల నుండి సుమారు వందమంది తెలుగుదేశం పార్టీలో జాయిన్ అయ్యారు. యలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నాగేశ్వరరావు సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీ చలపతిరావు వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జగ్రిపోతుల అప్పారావు, అన్నారి కృష్ణ, వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వేరుతో పాటు 100 మంది తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ జనసేన కలిసి ప్రభుత్వమే ఏర్పాటు చేయు దిశగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. బొద్దపు నాగేశ్వర రావు, నమ్మి రమణ, ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు విజయబాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంగనాయకులు, యలమంచిలి తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గొర్ల నానాజీ, రమణబాబు, ఆదిమూర్తి, పెద్దపల్లి, చిన్న గొల్లల పాలెం చెందిన తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

## మాడుగుల మండలంలో ప్రారంభమైన గవిరెడ్డి పాదయాత్ర



మాడుగుల, డిసెంబర్ 27, ప్రభాతవార్త

బాబు షూరిటీ భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే బుధవారం నుంచి తలపెట్టిన పాదయాత్ర శంకరం గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కార్యకర్తలు నాయకులతో కలిసి గ్రామాలలో ఇంటింటికి తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా వ్యతిరేక విధానా లను ఎండగడుతూ ఈ వైసీపీ ప్రభుత్వానికి గట్టి బుద్ధి చెప్పాలని రానున్న ఎన్నికల్లో వైసిపికి డిపాజిట్ రాకుండా చేయాలని పిలుపునిచ్చారు. అలాగే అభివృద్ధి రథసారథి తెలుగుదేశం అగ్రనేత నారా చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యేవిధంగా ఎన్నికల్లో ప్రజలంతా సహకారం అందించాలని కోరారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో పరిస్థితి దయనీయంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శంక రం గ్రామంలో అమ్మవారిని దర్శించుకున్న ఆయన అనంతరం మునిపల్లి కృష్ణంపాలెం కాశీపురం తాటి పర్తి గ్రామంలో పర్యటించారు మధ్యాహ్నం ఎం.కోడూరు సాగరం సురవరం గుడివాడ గ్రామాల్లో పర్య టించి రాత్రి సత్యవరంలో పల్లె నిద్ర చేశారు. ఆ గ్రామంలో కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఉండూరు దేవుడు, లెక్కల కాశిబాబు మార్వాడి ఈశ్వరరావు, మజ్జి తాతబాబు ఒంటు గంగమ్మ, జి.శ్రీరామ్ మూర్తి అప్పన్న వెంకటరమణ వద్దే రాజ కుమార్‌తో పాటు చీడికాడ దేవరపల్లి మండలాలు చెందిన పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలంటూ డిప్యూటీ సీఎంకు అంగన్వాడీల వినతి



మాడుగుల, డిసెంబర్ 27, ప్రభాతవార్త

దేవరాపల్లి మండలం తారువాలో అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను పరిష్కారానికి తగు చొరవ చూపాలని మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల అంగన్వాడీ కార్య కర్తలు బుధవారం ఉపముఖ్యమంత్రి బూడిముత్యాల నాయుడుని కలిసి వినతిపత్రం అందజేశారు. అంతకు ముందు క్యాంపు కార్యాలయం ఎదుట అందోళన చేపట్టారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందిం చారు. ముఖ్యమంత్రి దృష్టికి అంగన్వాడీలు సమస్యలు తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. అనంతరం అంగన్వాడి కార్యకర్తలు మాట్లాడుతూ మంగళవారం మంత్రి బొత్స సత్యనారాయణ సజ్జల రాక్రుష్ణ రెడ్డితో జరిగిన చర్చలు మొక్కుబడిగా జరిగాయని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అంగన్వాడి వర్కర్స్ మినీ వర్కర్స్ హెల్పర్స్ వేతనాలు పెంచాలని గ్రాట్యూటి అమలు చేయాలి ఐసిడిఎస్ పటిష్ట పర్చాలని నాణ్యమైన సరు కులు అందించాలని డిమాండ్ చేస్తు అంగన్వాడీలు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సమ్మె 16వ రోజుకు చేరు కుందన్నారు. కాబట్టి ప్రభుత్వం తక్షణమే స్పందించి తమ సమస్యలు పరిశీలించాలని కోరుతున్నారు. ప్రాజెక్టు కార్యదర్శి జి వరలక్ష్మి అధ్యక్షురాలు జి.కూమారి ప్రాజెక్టు అధ్యక్షరాలు భవానీ కోమాలి అమ్మాజి సన్యాసమ్మతో పాటు నాలుగు మండలాలకు చేందిన అంగన్వాడీలుతో పాటు సిఐటియు జిల్లా నాయకులు ఆర్.దేముడు నాయుడు ఇ.నరసింహమూర్తి బిటి దోర డి వెంకన్న మద్దతు పలికారు.

## నేత్ర రోగులను శస్త్ర చికిత్సకు తరలింపు



మాడుగుల, డిసెంబరు 27, ప్రభాతవార్త

మాడుగుల మండలం వంటర్లపాలెం గ్రామంలో కేజేపురం భానోదయ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వ ర్యంలో విశాఖ అనిల్ నీరుకొండ నేత్ర వైద్యశాల సహకా రంతో నిర్వహించిన ఉచిత నేత్ర శాస్త్ర చికిత్స శిబిరంలో ఆపరేషన్‌కి ఎంపికైన 16 మంది నేతల రోగులను బుధవారం శాస్త్ర చికిత్సకు తరలించారు. ఏసుప్రభులో మొత్తం 130 మంది రోగులను పరీక్షించి అవసరమైన వారికి మందులు అందజేశారు. కేజీపురం వండర్లపాలెం గ్రామానికి చెందిన నేతల రోగులు ఈ శిబిరానికి హాజరయ్యారు. ఎంపికైన రోగులకు ఉచితంగా ఆపరేషన్లు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు ఆర్ రామ కొండలరావు, గ్రామ మాజీ సర్పంచ్ కే రాజు, ఆడారి కన్నారావు, పి ఆర్ రాజు కాల్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అక్షితలు పంపిణీ, ఘనంగా అక్షితల కళాశాల శోభాయాత్ర



### యలమంచిలిలో మార్మోగిన రామనామం

యలమంచిలి, డిసెంబర్ 27, ప్రభాతవార్త

మండల కేంద్రమైన యలమంచిలి నుంచి అన్ని గ్రామాల ప్రజలకు అయోధ్య శ్రీరాముల వారి అక్షతల కళాశాలను బుధవారం పంపిణీ చేశారు. స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నుంచి అక్షతలు కలశాలతో ప్రతి గ్రామం నుంచి వచ్చిన రామభక్తులు పట్టణంలో శోభాయాత్ర నిర్వహించి అనంతరం ఊరేగింపుగా గ్రామాల రామాలయాలకు చేరుకున్నారు. విశ్వహిందూ పరిషత్, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అక్షతల పవిత్రత, పంపిణీ విధానం తదితర అంశాలను తెలియజేశారు. వి.హెచ్.పి మండల అధ్యక్షులు, ఆర్ఎస్ఎస్ విశాఖ విభాగ్ అక్షింతలు పంపిణీ కార్యక్రమం గురించి వివరిస్తూ ఈ అక్షితలు కళాశాలను రామాలయాలలో ఉంచి ప్రతిరోజు రామనామ జపం చేయాలని, జనవరి ఒకటో తేదీ తర్వాత ప్రతి గడపకి అక్షింతలు పంపిణీ చేయాలని, గ్రామ రామాలయాల ఆధ్వర్యంలోనే ఈ పని పవిత్రంగా పూర్తి చేయాలని సూచించారు. జనవరి 22వ తేదీన అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగుతున్నందున ఈలోపు రామాలయాల ద్వారా గ్రామాలలో జరగవలసిన భక్తి కార్యక్రమాలను రామభక్తులందరికీ వివరించారు. మూడు సంవత్సరాల క్రితం అయోధ్య రామాలయం కోసం నిధి సహాయం చేసిన ప్రతి గడపకి, శ్రీరాముల వారి ఆశీస్సులుగా ఈ అక్షితలు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని రామాలయాల నుంచి విచ్చేసిన భక్తులతో పాటు, రామసేవకులు పడాల శ్రీరాములు, సన్యాసి బాబు, బండి నాగేంద్ర, రాజాన సత్యనారాయణ, అన్ని గ్రామాల నుంచి మహిళా భజన బృందాలు పాల్గొన్నారు.

## ఆర్థిక బకాయిల తక్షణమే చెల్లించాలి: యుటిఎఫ్ పోరుబాట



పాడేరు, డిసెంబర్27, ప్రభాతవార్త

అధికారంలోకి వస్తే.. 1న జీతం, మెరుగైన పిఆర్సీ.. సకాలంలో డిఏలు.. పిఎఫ్, ఏపీజిఎల్ఐ తదితర ఆర్థిక బకాయిలు సకాలంలో చెల్లిస్తామని చెప్పి వైసిపి ప్రభుత్వం మాటతప్పిందని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వి.మహే శ్వరరావు ఏకరువు పెట్టారు. ప్రస్తుతం 18096 కోట్లు బకాయిలును వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆర్థిక బకాయిలు సాధనకు రాష్ట్ర వ్యాప్తంగా యుటీఎఫ్ పిలుపు మేరకు.. స్థానిక పాడేరు తహశీల్దార్ కార్యాలయం(తాలూక కేంద్రం) వద్ద ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా సహా అధ్యక్షులు సిహెచ్ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ధర్నాలో పాల్గొని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పాడేరు తశీల్దారుకు వినతి పత్రం అంద జేశారు. ఈ ధర్నాలో ముంచంగిపుట్టు, పెదబయలు, హుకుంపేట, పాడేరు, జి.మాడుగుల మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులతో పాటు రెండు మండలాలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 16వ రోజు పాడేరు ఎమ్మెల్యే ఇంటి ముందు అంగన్వాడీ బైఠాయింపు



పాడేరు, డిసెంబర్27, ప్రభాతవార్త

అంగన్వాడీ సమస్యలు పరిష్కారం చేయాలని అంగ న్వాడీ కార్మికులు పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఇంటి ముందు బైటయించారు. అనంతరం ఎమ్మెల్యే ఇంట్లో లేకపోవడంతో గోడమీద అంగన్వాడీ వినతిపత్రం అతి కించారు. అంతకుముందు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసు నుంచి ర్యాలీగా పాత బస్టాండ్, కాంప్లెక్స్ మీదుగా తలారీసింగి ఎమ్మెల్యే ఇంటి ముందు వరకూ ర్యాలీ అంగన్వాడీ నిర్వహించారు. పోలీసు పహారతో ఉండడంతో ఎమ్మెల్యే ఇంటి ముందు బైఠాయించి తమ సమస్యలు పరిష్కారం చేయాలని నినాదాలు చేసారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎల్.సుం దర్రావు, అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.భాగ్యలక్ష్మి, చిన్ని, అంబిక, ఇంద్ర, ఆయాలు టీచర్లు పాల్గొన్నారు.

## గిరిజనుల పట్ల ప్రభుత్వం చిన్న చూపు

### దిలీప్ మృతి అంబులెన్సు ఏర్పాటు చెయ్యలేని ప్రభుత్వం : టిడిపి డివిజన్ నాయకులు పాండురంగస్వామి

పాడేరు, డిసెంబర్27, ప్రభాతవార్త



అల్లూరి శీతారామరాజు జిల్లా పెదబయలు మండ లం వానభంగి పంచాయతీ ఉక్కుర్భా గ్రామానికి చెందిన 1వ తరగతి చెదువుతున్న దిలీప్‌కు జ్వరం రావడంతో వారి తల్లి తండ్రులు మంగళవారం పాడేరు జిల్లా ఆసుపత్రిలో చేర్పించారు. అయితే మలేరియా ఎక్కువ అయిందని చెప్పడంతో ఉద యం 3గం.ల సమయానికి కెజిహెచ్‌కు తరలిస్తుండగా ఘాటీ మార్గమధ్యలో మరణించారు. మళ్ళీ పాడేరు జిల్లా ఆసుపత్రికి మృతదేహని తీసుకురాగా హాస్పిటల్ సిబ్బంది అంబులెన్స్ ఏర్పాటు చెయ్యక పోవడంతో మోటార్ బైక్‌తో వారి స్వగ్రామం అయిన ఉక్కుర్భ క్రమంలో తల్లిదండ్రులు తీసుకువెళ్లారనే విషయం తెలుసుకొన్న టిడిపి డివిజన్ నాయకులు పాండురంగస్వామి ఆ గ్రామానికి చేరుకొని దిలీప్ మృతదేహని నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పారమర్శించి ఓదార్చారు. పాండురంగస్వామి మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించడంలో జిల్లా ఆసుపత్రి సిబ్బంది విఫలం అయ్యారని మలేరియా జబ్బుకి కూడా ఆసుపత్రిలో మందులు ఉన్నాయో లేదో తెలియని పరిస్థితి ఉందని చనిపోయిన మృత దేహని కనీసం అంబులెన్సు ఇవ్వకపోవడం కేవలం వైసిపి ప్రభుత్వం తప్పిదమే అని ఆదివాసీల ఆరోగ్యం పట్ల మరణాల పట్ల వైసిపి ప్రభుత్వం చిన్న చూపు చూస్తుంది అనడంలో ఇదే నిదర్శనం అని చనిపోయిన తరువాత కూడా అంబులెన్సు లేకపోవడం ఆ కుటుంబానికి ఎంతో మనో వేదనకు ప్రభుత్వంమే గురించేసిందని రాష్ట్రంలో ప్రభుత్వ అసమర్ధ పాలన వల్లే ఆదివాసీ ప్రజలకు కష్టాలు అని అన్నారు. వారితో పాటు పెదబయలు మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి పాంగి నాగేశ్వరరావు, మురళి, అర్మ రామారావు, పూజారి బొంజుబాబు, సోమన్న తదితరులు వెళ్లి నివాళులు అర్పించారు.

28-12Pg7exHMNWJQEo/p:Layout 1 1/1/02 7:21 AM Page 1



# గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రదర్శనలో రావులపాలెం కళాకారులు



**రావులపాలెం, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధనకై ఈనెల 24వ తేదీన హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన నృత్య ప్రదర్శనలో రావులపాలెంకు చెందిన 72 మంది నృత్య కళాకారులు పాల్గొన్నారు. కూచిపూడి వైభవం పేరుతో జరిగిన ఈ ప్రదర్శనలో 4వేల మంది నృత్య కళాకారులు పాల్గొనగా వారిలో రావులపాలెం గ్రామానికి చెందిన శ్రీ విఘ్నేశ వైష్ణవి కూచిపూడి నాట్యాలయ విద్యార్థులు 72 మంది ఉన్నారని నాట్య గురువు శారద తెలిపారు. ఈ ప్రదర్శన గిన్నిస్ బుక్‌లో స్థానం సంపాదించిందన్నారు. మన సాంప్రదాయ కళలను ఎంతగానో ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులను పలువురు అభినందించారు.

# ఎన్నికల తర్వాత.. నా పాత జీవితంలోకి వెళ్తా..

## - ఎమ్మెల్యే కేతిరెడ్డి ఎద్దారెడ్డి సంచలన వ్యాఖ్యలు



**అనంతపురం, డిసెంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో**
తాడిపత్రి ప్రజలకు జెసి కుటుంబ బానిసత్వం నుంచి స్వేచ్ఛను అందించేందుకై తాను ఫ్యాక్షన్ వీడి ప్రశాంత జీవితానికి అలవాటు పడ్డానని, అయితే తన వ్యక్తిత్వాన్ని హరించేలా కొందరు వ్యవహరిస్తున్నారని వారందరికీ ఎన్నికల తర్వాత నాలుగు నెలలపాటు తానేంటో చూపిస్తానని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. దాదాపు 30 ఏళ్లపాటు ఫ్యాక్షన్‌కొనసాగానని మార్పు కోసం చేసిన ప్రయత్నంలో భాగంగా ఫ్యాక్షన్‌ని వీడాల్సి వచ్చిందని తన సహనాన్ని పరీక్షించాల్సి వస్తే తానేంటో చూపిస్తానని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అనంతపురం నగరంలో ఆర్ అండ్ బి అతిథి గృహంలో బుధవారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాడిపత్రిలో తన ఆస్తులపైన, తన బంధువుల ఆస్తులను చూపించి తాను అక్రమంగా ఆస్తులు సంపాదించినట్లుకరపత్రాలు వేశారన్నారు. ఎదుటి వారు దిగజారినప్పుడు ఉనికి కోల్పోయినప్పుడు తన చుట్టూ ఎవరూ లేనప్పుడు దిక్కుతోచని పరిస్థితుల్లో కరపత్రాలు వేసే పరిస్థితికి దిగజారుతారన్నారు. తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి కరపత్రాలను వేసి నీచమైన సంస్కృతికి పాల్పడుతున్నానన్నారు. తాను తన కుమారులు వ్యాపారాలు చేసి సంపాదించిన వాటితో ఆస్తులు కొంటున్నామని స్పష్టం చేశారు. 1985లోనే తాము కమాండర్ జీపులోనే తిరిగామన్నారు. అప్పట్లో బైకులో జెసి ప్రభాకర్‌రెడ్డి తిరిగేవాడన్నారు. అప్పట్లోనే జెసి దివాకర్‌రెడ్డి ఎన్నికల కోసం తన అన్న జీపును కొనించి ఇచ్చి రూ.10వేలు ఎన్నికల ఖర్చుల కోసం అందించి అతని గెలుపుకోసం పని చేశారని పేర్కొన్నారు. ప్రస్తుత తరం వారికి కాకుండా తనవయస్సు ఉన్నవారందరికీ వారి చరిత్ర ఏమిటో, నా చరిత్ర ఏమిటో తాడిపత్రిలో అందరికీ తెలుసన్నారు. తాడిపత్రిలో సుందరీకరణ పేరిట అనుమతులు పొందిన జెండాలను తొలగించే ప్రయత్నం చేసి వివాదాన్ని జెసి ప్రభాకర్‌రెడ్డి సృష్టిస్తున్నారని, అడ్డుకున్న పోలీసులు, మున్సిపల్ అధికారులను బెదిరిస్తున్నారని ఆయన విమర్శించారు. జెండాలను తొలగించడం వల్ల తమ వర్గీయులు అడ్డుకుని ఏదైనా గొడవ చేస్తే దానిని చూపి సానుభూతి పొందే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. జెసి దివాకర్‌రెడ్డి మున్సిపల్ కాంప్లెక్స్‌లో 23 గదులను బినామీల పేరిట నామమాత్రపు ధరకు పొంది వాటిని అధిక ధరలకు లీజుకు ఇచ్చి ఆ డబ్బుతో తన కుటుంబ జీవితాన్ని గడపుతున్నారని విమర్శించారు. వేల కోట్ల ఆస్తులు ఉన్నా ఇంతటి నీచ స్థాయిలో జీవనం కొనసాగిస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా గతంలో మున్సిపల్ కాంప్లెక్స్‌లో బకాయిలను కూడా రద్దు చేయించారని విమర్శించారు. తనపైన తన కుటుంబంపైన కొందరి చేత రెచ్చగొట్టేలా వీడియోలు సోషియల్ మీడియా ద్వారా యూటూబ్‌ల ద్వారా చేయిస్తున్నారని అలాంటి వారు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. వ్యక్తిగత దూషణలు చేస్తున్న వారు మూల్యం చెల్లిస్తామని తమ ఓపికను పరీక్షిస్తున్నారన్నారు. ఎన్నికలప్పుడు సానుభూతి తెచ్చే పరిస్థితులు రాకూడదని తాడిపత్రి ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట మేరకు గొడవలకు దూరంగా ఉంటున్నామన్నారు. జేసి ప్రభాకర్‌రెడ్డి శాసిస్తే.. భయపడే పరిస్థితుల్లో తాడిపత్రి ప్రజలు లేరని ఆయన స్పష్టం చేశారు. బానిసత్వం నుంచి స్వేచ్ఛను అందించాలన్న ప్రయత్నంలో భాగంగానే తాను ప్రశాంతత కోసం పని చేస్తున్నానన్నారు. తనపై ఇష్టాను సారంగా నోటి దూల చూపిస్తున్న వారికి 1985 నుంచి 2003 వరకు కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎలా ఉండేవాడో అలాంటి రూపాన్ని ఎన్నికల తర్వాత చూపిస్తానని హెచ్చరించారు. పాత జీవితంలోకి వెళ్లకూడదనే తాను ఇంత కాలం శాంతంగా ఉన్నానని, ఎన్నికల తర్వాత కొంత కాలం పాటు పాత పెద్దారెడ్డి రూపం చూపిస్తానని వైసీపీ ప్రభుత్వం కాదు ఏ ప్రభుత్వం వచ్చినా తాను ఏంటో జెసి కుటుంబంతోపాటు వారి చుట్టూ ఉంటూ తమపై ఇష్టాను సారంగా మాట్లాడుతున్న వారికి చూపిస్తానని స్పష్టం చేశారు.

# ప్రధాని మోడీకి కలెక్టర్ సృజన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్

## బాల్యవివాహాలపై గళం విప్పనున్న అధికారిణి

**కర్నూలు, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా కలెక్టర్ దేశ ప్రధాని నరేంద్ర మోడీకి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇవ్వనున్నారు. దేశంలో వేళ్లూనుకుపోయిన సున్నితమైన సమస్యలను ప్రధాని దృష్టికి తీసుకురానున్నారు. తరాలుగా తిష్ట వేసిన బాలికల, మహిళల సమస్యలు-పరిష్కారాలపై గురువారం పీఎం ఆధ్వర్యంలో జరుగుతున్న నీతి అయోగ్ సమావేశాలలో వివరించనున్నారు. ఇలాంటి సమస్యలపై కలెక్టర్‌గా ఆమె చేస్తున్న పోరాటం.. వచ్చిన సత్ఫలితాలను ఆమె వివరించనున్నారు. ఇలాంటి సమస్యలు కర్నూలు జిల్లాకు మాత్రమే పరిమితం కాదని దేశవ్యాప్తంగా ఉన్నాయని... అలాంటి సమస్యల పరిష్కారంపై నీతి అయోగ్ ప్రత్యేక కార్యాచరణతో ముందుకు నడవాలని కర్నూలు కలెక్టర్ డా.గుమ్మళ్ల.సృజన వివరించమన్నారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన ఢిల్లీలో జరుగుతున్న నీతి అయోగ్ సమావేశాలకు ఆమె హాజరయ్యారు. వందల మంది కలెక్టర్‌లతో కలిసి ఆమె కార్యక్రమానికి హాజరు కాలేదు. రాష్ట్రం నుంచి ఒకరుగా... అంతకుమించి దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల నుంచి కేవలం ఐదు మంది కలెక్టర్లు సమావేశాలకు హాజరుకాగా అందులో జిల్లా కలెక్టర్‌గా హాజరు కావడం విశేషం, గర్వకారణం. ఎందరో అధికారులు బాల్య వివాహాలు మొదలు మహిళల పోషకాహారం, విద్యాభివృద్ధి సమస్యలపై పోరాడుతూనే ఉన్నారు. అయితే స్పష్టమైన లక్ష్యంతో ప్రత్యేక ప్రణాళికతో కర్నూలు కలెక్టర్ సమస్యలకు పరిష్కారం చూపుతున్నారు. ఈ విషయాలపై నీతి అయోగ్ సమావేశంలో కలెక్టర్ సృజన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అందించనున్నారు. దేశంలోనికి చాలా అంశాలపై నీతి అయోగ్ సమావేశాల్లో చర్చించేందుకు ఈనెల 26వ తేదీ నుండి 29వ తేదీ వరకు ఢిల్లీలో నీతి అయోగ్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆ సమావేశాలకు అధ్యక్షత వహిస్తున్నారు. ఈ సమావేశాలలో కీలక అంశాలపై మాట్లాడేందుకు కేవలం ఐదు రాష్ట్రాల నుండి ఐదు మంది కలెక్టర్లు మాత్రమే ఎంపిక అయ్యారు. ఆంధ్ర ప్రదేశ్, గుజరాత్, ఝార్ఖండ్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాల నుండి ఐదుగురు కలెక్టర్లు సమావేశాలకు హాజరయ్యారు. అందులో ఆంధ్రప్రదేశ్ నుండి కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్.జి.సృజన సమావేశాలకు హాజరయ్యారు. ఈ సమావేశాలలో గురువారం రోజు డాక్టర్ సృజన ప్రధానమంత్రి ముందు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన కర్నూలు జిల్లాలో గ్రామ వార్డు సచివాలయాల సహకారంతో బాల్యవివాహాల నియంత్రణకు జరుగుతున్న కృషి, బడి బయట పిల్లలు బడిలో చేర్పించడం, 10 నుండి 19 సంవత్సరాల బాలికలకు గర్భిణీ స్త్రీలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించడం, రక్తహీనత నివారణకు పాఠశాలల్లో విద్యార్థులకు ఐరన్, ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ పంపిణీ చేయడం, అంగన్వాడీ సెంటర్లలో గర్భిణీ స్త్రీలకు పిల్లలకు పోషకాహారం అందించడం, విద్యాభివృద్ధి తదితర అంశాలపై కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మోడీకి వివరించనన్నారు, జిల్లాలో కలెక్టర్ చేపట్టిన ఈ కార్యక్రమాలు దేశానికి ఆదర్శవంతంగా నిలుస్తాయనడంలో సందేహం లేదు.

# ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలను తెలుసుకోవాలి

## వికసిత్ భారత్ సంకల్పయాత్రను ప్రారంభించిన గవర్నర్ తమిళిసై సౌందర రాజన్

**తార్నాక, డిసెంబర్ 27 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలుసుకోవాలని వాటిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అధికారులు కూడా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గవర్నర్ తమిళి సై సౌంద రాజన్ పేర్కొన్నారు. బుధవారం సికింద్రాబాద్ లాలాపేట్ మున్సిపల్ గ్రౌండ్‌లో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంభందించి సమగ్ర సమా చారం అందించే వీడియో వ్యాన్‌ను ముఖ్య అతిథులుగా హాజరైన గవర్నర్ తమిళి సై సౌందరాజన్ ప్రారంభించారు. ఈ సందర్బంగా గవర్నర్ తమిళి సై మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ గృహిణులకు ఇబ్బంది పడకుండా ఉజ్వల యోజన ద్వార వంట గ్యాస్‌ను, ఆయుష్మాన్ భారత్ ద్వార ఉచితంగా వైద్య సదుపాయం కల్పించారని వెల్లడించారు. ఎలాంటి గ్యారెంటీ లేకుండా ముద్రలోన్, ఇన్సూరెన్స్ స్కీమ్‌లను తీసుకొచ్చారని వాటన్నింటిని అర్హులైన వారు దరఖాస్తు చేసుకొని లబ్ధిపొందాలని సూచిం చారు. 2025 సంత్సరంలోగా టీబీ ముక్త్ భారత్ కోసం ప్రధాని సంకల్పించారని గుర్తు చేశారు. పీఎం ఆవాస్ యోజన, ఆటల్ పెన్షన్ యోజన, ఎంజీఎన్ఆర్ఈజీపీ, వడ్డీలేని రుణాలు, వ్యవ సాయ సంబంధిత పథకాలపై ఆడియో విజువల్ వ్యాన్లు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా యన్నారు. ఈ యాత్ర రాష్ట్రంలో జనవరి 25 వరకు కొనసాగుతుందన్నారు. కేంద్రప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు వందశాతం అందిజేయడమే సంకల్ప్ యాత్ర ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ కేంద్ర ప్రభుత్వ సమాచారంతో కూడిన ఐఈసీ మెటిరియల్‌ను ఆవిష్కరించి ఇక్కడ ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ స్టాళ్లను గవర్నర్ తమిళిసై సౌందరాజన్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ మేకల సారంగపాణి, నాయకులు బండ శివారెడ్డి,సుక్క గణేష్ ముదిరాజ్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.




బుధవారం వికసిత్ భారత్ సంకల్పయాత్రను ప్రారంభిస్తున్న గవర్నర్ తమిళి సై సౌందరాజన్

## మంత్రి కొండా సురేఖను కలిసిన కాలుష్య నియంత్రణ మండలి ఉద్యోగులు

**హైదరాబాద్, డిసెంబరు 27 ప్రభాతవార్త:** ప్రభుత్వం ఉద్యోగులతో సౌమ్యంగా స్నేహంగా ఉంటుందని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం కాలుష్యనియంత్రణ మండలి ఉద్యోగులు మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్బంగా కొండా సురేఖ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజలందరికి ఆరు గ్యారెంటీలు అందించి తీరుతాం అన్నారు. మన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అన్నారు. సమ్మక్క, సారలమ్మ జాతరలో ప్లాస్టిక్ కాలుష్యం లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు నాలాల్లో చెత్త పడేయకుం డా ప్రజలలో చైతన్యం అవసరం అన్నారు.

# రాజకీయ పార్టీలో అలకలు,అసంతృప్తులు సాధారణ విషయం

## - సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ,డిసెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయ పార్టీలో అలకలు సాధారణ విషయమని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఏ పార్టీలోనైనా కొన్ని అసంతృప్తులు సహజమన్నారు.తమ పార్టీలో ఒక్కరిద్దరు నాయకులు పార్టీ నిర్ణయాలపై తాత్కాలికంగా ఇబ్బంది పడినా అర్థం చేసుకుంటారన్నారు.ఎంఎల్సీ వంశీకృష్ణ జనసేనలో చేరడం ఆయన సంస్కారానికి,వివక్షకు సంబంధించిన వ్యవహారం అన్నారు.సీఎం జగన్‌గాని,పార్టీగాని ఎటువంటి అన్యాయం చేయలేదన్నారు.ఎవ్వరో ఏదో చెబుతారు,ప్రలోభపెడతారు,వాటిని నమ్మి బయటకు వెళ్తారు.అటువంటి నాయకుల గురించి వ్యాఖ్యానించాల్సిన అవసరం లేదన్నారు. బుధవారం వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడుతూ, మా పార్టీ మంచి ఫామ్‌లో ఉంది కాబట్టే పోటీ చేయటానికి నాయకులు పెద్దసంఖ్యలో వస్తున్నారన్నారు. మా పార్టీ మంచి ఫామ్‌లో ఉంది కాబట్టే. పోటీ చేయటానికి నాయకులు పెద్దసంఖ్యలో వస్తున్నారన్నారు. అసంతృప్తుల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అసంతృప్తులు లేకపోతే అది చెల్లని పార్టీ అనుకుంటారు. అని పేర్కొన్నారు. జనవరిలో విజయవాడలో భారీ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించబోతున్నాం అంబేద్కర్ ఆశయ సాధనలో వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ ముందుంటుందని సజ్జల అన్నారు. పార్టీలోనైనా కొన్ని అసంతృప్తులు సహజమని అసంతృప్తుల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అసంతృప్తులు లేకపోతే అది చెల్లని పార్టీ అనుకుంటారు అని పేర్కొన్నారు. జనవరిలో విజయవాడలో భారీ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించబోతున్నాం. అంబేద్కర్ ఆశయ సాధనలో వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ ముందుంటుందని సజ్జల అన్నారు. ఈ విగ్రహం విజయవాడకు విశ్వనగరంగా గుర్తింపును తీసుకుని వస్తోందన్నారు.



# వీఆర్ఓ గ్రేడ్2 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### సిసిఎల్ఏ అండ్ స్పెషల్ చీఫ్ సెక్రటరి జి సాయిప్రసాద్, అడిషనల్ జాయింట్ సెక్రటరి ఇంతియాజ్‌లకు వినతి

**విజయవాడ, డిసెంబర్ 26, ప్రభాతువార్త' :** వీఆర్ఓ గ్రేడ్ 2 ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్ర రాజు కోరారు. బుధవారం ఆయన మంగళగిరిలోని సిసిఎల్ఏ అండ్ స్పెషల్ ఛీఫ్ సెక్రటరి జి సాయిప్రసాద్, అడిషనల్ జాయింట్ సెక్రటరి ఇంతియాజ్‌ను సంఘనేతలతోపాటు కలిసి ఈ మధ్యకాలంలో సర్వేసప్లిమెంటరీ ఎగ్జామ్స్ రిజల్ట్స్‌లో సుమారు 650 మంది పాస్ అయ్యారని, ఇంకా సర్వే ఎగ్జాంస్ పాస్‌కాని వారు, సర్వే ట్రైనింగ్‌కి వివిధ కారణాలతో హాజరు కానివారిని, అలాగే సిపిటి పరీక్ష పాస్ కాని వారికి, ప్రస్తుత ఎలక్షన్ షెడ్యూల్ వచ్చే అవకాశముండడంతో ఆ ఎగ్జాంస్ నిర్వహించే అవకాశం లేనందున మిగిలిన గ్రేడ్ 2 వీఆర్ఓలందరికి ముందుగా ప్రొబిషన్ డిక్లేర్ చేసేలా ఆదేశాలివ్వాలని ఈ మేరకు వినతి చేశారు. 13 జివో ప్రకారం సిపిటి, సర్వే పరీక్ష తప్పకుండా పాసవ్వాలని ఉన్న నిబంధన మేరకు పాస్‌కావడానికి ఒక సంవత్సరం గడువివ్వాలని కోరారు. దీనిపై ఆ ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించారు.



# ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ఇంటి వద్ద అంగన్వాడీల నిరసన

**రావులపాలెం, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** గత 15 రోజులుగా తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలో సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు 16వ రోజు బుధవారం ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఇంటిని పరామర్శించారు. నియోజకవర్గ పరిధిలోని ఆలమూరు, ఆత్రేయపురం, రావులపాలెం, కొత్తపేట మండలాలకు చెందిన వందలాది మంది అంగన్వాడీ కార్యకర్తలు, మినీ అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు ర్యాలీగా రావులపాలెం మండలం గోపాలపురంలోని ఎమ్మెల్యే జగ్గిరెడ్డి స్వగృహం వద్దకు చేరుకుని ముట్టడించారు.ఇంటి వద్ద బైఠాయించి తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకురాలు వెంకటలక్ష్మి మాట్లాడుతూ తమ యూనియన్ నాయకులను నాలుగు సార్లు చర్చలకు పిలిచిన రాష్ట్ర ప్రభుత్వం తమ డిమాండ్ల విషయంలో ఒకే మాట మీద ఉండటం వల్లే చర్చలు విఫలం అవుతున్నాయన్నారు. ఇప ్పటికైనా ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి తమ సమస్యలపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంత వరకు సమ్మె విరమించేది లేదని స్పష్టం చేశారు.

పోలీసులకు, అంగన్వాడీల మధ్య వాగ్వాదం...

ఈ సమయంలో సిబ్బందితో అక్కడికి చేరుకున్న రావులపాలెం ఎస్సై ఎం.వెంకటరమణ అంగన్వాడీ కార్యకర్తల నాయకులతో చర్చలు జరిపారు. ఎమ్మెల్యే ఇంటి వద్ద కాకుండా ఎదురుగా ఏర్పాటు చేసిన టెంటులో ఆందోళన చేయాలని సూచించారు. అయితే దానికి వారు నిరాకరించారు. ఎండలో ఎమ్మెల్యే ఇంటి వద్దనే ఆందోళన చేస్తామని తమ సమస్యలు, ఉద్యమ తీవ్రత ప్రభుత్వానికి తెలియాలని అన్నారు.

# వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయను

## - గిద్దలూరు వైఎస్సార్సీ ఎమ్మెల్యే

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** మూడు దశాబ్దాల కాలంగా ప్రకాశం జిల్లాకు మాగుంట కుటుంబం చేసిందేమి లేదని, ఓట్లు దండుకోవడం తప్ప ప్రజలకు వనకూరిందేమి లేదని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు స్పష్టం చేశారు. మార్కాపురం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయడం లేదని, 24 ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏ అభ్యర్థిని బరిలో దించిన శాయశక్తుల విజయానికి కృషి చేస్తానన్నారు. అనారోగ్య కారణాల వలన ఎన్నికకు దూరం కావాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2009లో చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీ నుండి గిద్దలూరు ఎమ్మెల్యేగా విజయం సాధించడం జరిగిందన్నారు. ప్రజారాజ్యం పార్టీ కాంగ్రెస్‌లో విలీనం కావడంతో తామంతా ఆనాడు కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగామని అన్నారు. రాష్ట్ర విభజన పరిస్థితుల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీలో చేరి 2014 ఎన్నికల్లో పోటీ చేయడం జరిగిందన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వైసీపీ పార్టీకి చెందిన 23 మంది ఎమ్మెల్యేలను టీడీపీలోకి చేర్చుకుని వారికి మంత్రి పదవులు ఇవ్వడాన్ని తాను వ్యతిరేకించి ఆనాటి పరిస్థితుల్లో టీడీపీని వీడాల్సి వచ్చిందన్నారు. 2018 డిసెంబర్‌లో వైఎస్సార్ పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో 2019లో జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర చరిత్రలోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తరువాత 81500మెజార్టీతో సంచలన విజయాన్ని సొంతం చేసుకున్నానని అన్నారు. తాను గత దశాబ్దన్నర కాలం రాజకీయ జీవితంలో నిరంతరం ప్రజలతో మమేకం కావడం జరిగిందన్నారు. కొంత మంది కావాలనే ఉద్దేశంతో ఒక సామాజిక వర్గానికి తాను వ్యతిరేకం అని, ఆ విధంగా ముద్ర వేసే ప్రయత్నం చేసి వ్యక్తిగతంగా నన్ను, నా కుటుంబాన్ని మానసిక వేదింపులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఏ ఒక్కరి దగ్గర నుండి ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో ఒక పైసా కూడా తీసుకోకుండా ప్రజలకు నిస్వార్థ సేవలు అందించానని అన్నారు. నియోజకవర్గంలో తనపై జరుగుతున్న దుష్ప్రచారం గురించి జిల్లాలోని పార్టీ పెద్దలకు అనేక పర్యాయాలు తెలియజేసినప్పటికి స్పందన కరువైందన్నారు. తాను ఎన్నికల్లో పోటీ చేయనప్పటికి జగన్‌మోహన్‌రెడ్డి వెంటే నడుస్తానని, ఆ పార్టీలోనే కొనసాగి వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బరిలో దించే అభ్యర్థి విజయానికి ఒక కార్యకర్తలా పనిచేస్తానని స్పష్టం చేశారు.



దేవదాయశాఖమంత్రి కొట్టు సత్యనారయణ దంపతులు,

# శ్రీశైల మల్లన్న సన్నిధిలో ప్రముఖులు

**శ్రీశైలంప్రాజెక్టు,డిసెంబర్27,ప్రభాతవార్త** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను బుదువారం ఏపి ఉపముఖ్యమంత్రి,దేవదాయశాఖమంత్రి కొట్టు సత్యనారయణ దంపతులు,దేవదాయశాఖ మీసనర్ ఎస్.సత్యనారయణ ఇరువురు ప్రముఖులు వారు శ్రీశైల మల్లన్న దర ్శనార్థమై ఆలయం వద్దకు చేరుకున్నారు.వారికి ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయబద్దంగా ఆలయ ఈఓ పెద్దిరాజు,అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు.తదనంతరం వారు శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.తదుపరి అమ్మవారి అశీర్వచన ప్రాకార మండపంలో ఇరువురు ప్రముఖులకు వేదపండితులు వేదాశీర్వాచనాలు వల్లించగా అర్చకస్వాములు తీర్థప్రసాదాలను అందించారు.తదుపరి మంత్రి కొట్టు సత్యనారయణ దంపతులకు,కమీషనర్ సత్యనారయణకు వారికి శేష వస్త్రములతో సత్కరించి లడ్డూ ప్రసాదాలు అందించారు.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను ఈఓ భహుకరించారు.

# రాష్ట్రంలోని మూడు వాటర్‌వేస్ ద్వారా 8మిలియన్ టన్నుల ఎగుమతులు : దిలీప్‌కుమార్

**విజయవాడ(గన్నవరం), డిసెంబర్ 27, ప్రభాతవార్త :** ప్రస్తుతం రాష్ట్రంలో అందుబాటులో ఉన్న మూడు జాతీయ జలరవాణా మార్గాల ద్వారా ఏటా 8మిలియన్ టన్నుల సరుకు ఎగుమతి అవుతుందని ఆంధ్రప్రదేశ్ ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీబోర్డు చైర్మన్ దిలీప్‌కుమార్ దంతలూరి తెలిపారు. రాష్ట్రంలో జలరవాణా, కార్గోరవాణాకు సంబంధించి స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్(ఎస్ఓపి) తీసుకురావాలని రాష్ట్రప్రభుత్వం భావిస్తుందని ఇందుకోసం స్టేక్‌హోల్డర్స్ అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు ఆయన చెప్పారు. రాష్ట్రంలో జలరవాణా అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై స్టేక్‌హోల్డర్స్‌తో బుధవారం ఉదయం విజయవాడలోని ఓహోటల్ ఆయన సవేశమయ్యారు. అనంతరం దిలీప్‌కుమార్ పాత్రికేయులతో మాట్లాడుతూ మన దేశంలో ఇతర రాష్ట్రాల కంటే ముందుగా మన రాష్ట్రంలో ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ బోర్డును ప్రభుత్వం ఏర్పాటు చేసిందని చెప్పారు. రాష్ట్రంలో జలరవాణా అభివృద్ధికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈసమావేశానికి 150మంది స్టేక్‌హోల్డర్స్ హాజరయ్యారని వీరంతా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుంటూ ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ అభివృద్ధిలో బాగస్వాములు కావాలని కోరారు. ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ సిఈఓ ఎస్.వి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్‌కు సంబందించి సర్వే చేస్తున్నామన్నారు. కేంద్రప్రభుత్వం వెజర్‌యాక్ట్‌ను సవరణ చేసిందని వివరించారు. వెజర్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఛానల్‌సర్వే అన్నింటినీ కలిపి ఒకే గొడుగు కిందకు తెస్తూ ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం నుండి హరిశ్చంద్రపురం లింగాయపాలెం మార్గాల్లో కార్గోరవాణా సంబందించిన సర్వే జరుగుతున్నట్లు ఆయన చెప్పారు. గోదావరినదిలో సీతానగరం నుండి తాటిపూడి వరకు మరో సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముక్త్యాల నుండి మచిలీపట్నం వరకు, ముక్త్యాల నుండి కాకినాడపోర్టుకు జలరవాణా అనుసంధానంపై సర్వే జరుగుతుందన్నారు. పెన్నా నదిలో గండికోట నుండి కృష్ణపట్నం పోర్టుకు క్లూజ్‌వెజర్ రవాణాకు సర్వేజరుగుతుందన్నారు. కృష్ణాజిల్లాలోని 8ప్రముఖ ఆలయాల టెంపుల్ టూరిజం అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన వివరించారు.

## 2024 వివిధంశాలపై దరఖాస్తుల నమోదుకు తుది గడువు జనవరి12

**విజయవాడ,డిసెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** ఓటర్ల జాబితా సమగ్రసవరణ -2024 కార్యక్రమంలోఓ భాగంగా వచ్చిన ఫిర్యాదులు, నమోదులు, అభ్యంతరాల దరఖాస్తుల పరిష్కారం గడువును కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీఐ) పొడిగించింది.తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నిన్నటితో ముగిసింది. ఓటు నమోదు తొలిగింపులు,సవరణల కోసం భారీ సంఖ్యలో దరఖాస్తులు రావడంతోను,వాటి పరిష్కారానికి సమయం చాలకపోవడంతో వివిధ రాష్ట్రాల చీఫ్ ఎలక్టోరల్ అధికారులు(సీఈవో) విజ్ఞప్తి మేరకు ఈసీఐ తుది గడువును జనవరి12 వరకు పొడిగించింది. ఆంధ్రప్రదేశ్, బిహార్,హర్యానా, జార్ఖండ్, కర్ణాటక, కేరళ,మహారాష్ట్ర, పంజాబ్, తమిళనాడు, ఉత్తరాఖండ, ఉత్తరాఖండ్ ఉత్తర్‌ప్రదేశ్, ఢిల్లీలకు ఇది వర్తి ంచనుంది.దాంతో జనవరి5 ప్రచురించాల్సిన తుది జాబితాను 22న విడుదల చేస్తామని పేర్కొంది.ఈ మేరకు ఆయా రాష్ట్రాల సీఈవోలకు లేఖలు పంపించింది.ఇదే క్రమంలో రాష్ట్రంలో ఓటర్ల చేర్పులు,మార్పుల అంశాల్లో అవకతవకలపై ఎన్నికల కమిషన్ విచారణను నిర్వహించింది. ఓటర్ల జాబితాలకు సంబంధించిన అవినీతిపై అధికార వైకాంగ్రెస్ తెలుగుదేశం జనసేనలు కమిషన్‌కు ఫిర్యాదు చేసాయి.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## వైద్యులు సమ్మె




విజయనగరం అర్బన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

తమ న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విజయనగరం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న వైద్య విద్యార్థులు బుధవారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. తమకు రావాల్సిన స్టయిఫండ్ బకాయిలను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం వైద్య విద్యార్థులు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి గేటు వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమకు రావాల్సిన స్టయిఫండ్ బకాయిలను ఇంతవరకు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య విద్యాభ్యాసం గావిస్తూ మాతో వైద్యాన్ని కూడా ప్రభుత్వం చేయించుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. అయినాసరే తాము ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో సర్వీసులను కూడా చేస్తున్నామని అన్నారు. ఆరు మాసాలు పూర్తయిన సరే మాకు అందజేయాల్సిన స్టయిఫండ్ డబ్బులు ఇవ్వకపోవడంతో నానా అవస్థలు పడుతున్నామని వీటిపై అనేక మార్లు వివిధ రూపాల్లో ప్రభుత్వానికి తెలియజేసినప్పటికీ ఆశించిన ఫలితం రాలేదని వైద్య విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు రావాల్సిన స్టయిండ్‌ను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ల సెమ్మెకు సంఘీభావం తెలిపిన పి.అతిథి గజపతిరాజు



విజయనగరం అర్బన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

విజయనగరం జిల్లా కేంద్రాసుపత్రి వద్ద జూనియర్ వైద్యులు వారికి రావాల్సిన స్టయిఫండ్ బకాయిల కోసం చేస్తున్న నిరసనకు విజయనగరం నియోజక వర్గం ఇన్‌చార్జి పూసపాటి అశోక్‌గజపతిరాజు సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనాటి ప్రతిపక్ష నాయకుడు, నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా అన్ని వర్గాల ప్రజలకు హామీలు ఇచ్చారని, వాటిలో ఏ ఒక్కటి నెరవేర్చిన దాఖలాలు లేవని ఆక్షేపించారు. అందులో భాగంగా విజయనగరం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న జూనియర్ డాక్టర్లకు ఇంతవరకు స్టయిఫండ్ ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. వీరి పోరాటానికి తమవంతు మద్దతు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ఆరోపించారు. వైద్య విద్యార్థులకు స్టయిఫండ్ ఇవ్వకపోతే విద్య ఎలా కొనసాగుతుందని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఏ రంగలో చూసిన ఈ ప్రభుత్వం డొల్లతనం కనిపిస్తుందన్నారు. వైద్య విద్య పూర్తి చేసి ఈ సమాజానికి ఉపయోగపడాల్సిన వైద్య విద్యార్థులకు ఇలా అన్యాయం జరుగుతుంటే సామాన్యుల పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డాక్టర్లకు బకాయిపడ్డ స్టయిఫండ్‌ను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఐ.వి.పి.రాజు, పట్టణ అద్యక్షుడు ప్రసాదుల లక్ష్మీప్రసాద్, టి.ఎన్.ఎస్ఎప్ నాయకుడు బెవర భరత్ తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న ప్రదర్శన చేసిన మున్సిపల్ కార్మికులు



విజయనగరం అర్బన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

మున్సిపల్ కార్మికుల సమ్మె రెండవ రోజుకు చేరింది. బుధవారం మున్సిపల్ కార్మికులు మోకాళ్లపై నిల్చొని తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాదయాత్ర కార్యక్రమంలో నినున్నాను.... నేనువిన్నాను... నన్ను నమ్మండి అన్న జగన్మోహన్‌రెడ్డి నేడు ఎక్కడ ఉన్నారని కార్మికులు ప్రశ్నించారు. కార్మికుల రోదన వినిపించడం లేదా, కనిపించడం లేదా వారు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికులకు జగన్మోహన్‌రెడ్డి నమ్మక ద్రోహం చేశారని అన్నారు. నాలుగు సంవత్సరాలుగా మున్సిపల్ కార్మికులు చేయని పోరాటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు శంకరరావు, సూర్యనారాయణ, వంశీ, మురళీ, తదితరులు పాల్గొన్నారు.

## 28 నుంచి రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ జిల్లా పర్యటన



విజయనగరం, డిసెంబర్ 27 ప్రభాతవార్త ప్రతినిధి

రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ జిల్లా పర్యటించనున్నారు. ఆ రోజు మద్యాహ్నం 3 గంటలకు గుర్ల మండలం కోటగండ్రేడు చేరుకుని గ్రామ సచివాలయం, వెల్నెస్ సెంటర్, రైతుభరోసా కేంద్రం భవనాలను, తాగునీటి పథకాలను ప్రారంభిస్తారు. ఇళ్ల పట్టాల పంపిణీ చేపట్టడంతో పాటు గ్రామంలో గడపగడపకు కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 5.30 గంటలకు రామలింగాపురం చేరుకుని విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవం, సొసైటీ గొడౌన్, సచివాలయం, రైతుభరోసా కేంద్రం, వెల్నెస్ భవనాలను ప్రారంభించి అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారు. 29న ఉదయం 10.30 గంటలకు జడ్పీ సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 4 గంటలకు గరివిడి వెదుళ్లవలస బిటిరోడ్డు ప్రారంభించి, విద్యుత్ సబ్‌స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని బహిరంగ సభలో ప్రసంగిస్తారు. 30న మెరకముడిదాం మండలం శాతాంవలసలో పెరుమాళి వరకు నిర్మించిన రోడ్డును రైతుభరోసా కేంద్రం, గ్రామ సచివాలయంలో ప్రారంభిస్తారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారు. 31 ఉదయం 10.30 గంటలకు బొబ్బిలి మండలం పక్కిలో గడపగడపకు కార్యక్రమంలో పాల్గొని 2.30 గంటలకు స్వగృహానికి చేరుకుంటారు.

## గడపగడపలో జగనన్న మాటే : ఎమ్మెల్యే కడుబండి



శృంగవరపుకోట, డిసెంబర్ 27 ప్రభాతవార్త

గడపగడపలో జగనన్న మాటే వినపడుతుందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఎస్.కోట సచివాలయం -1 పరిధిలో పుణ్యగిరి, రేగపుణ్యగిరి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం ప్రస్తుతం వైసిపి ప్రభుత్వం పాలన విధానాలలో గల వ్యత్యాసాలను ఆయన ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ పరిపాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగిందన్నారు. సచివాలయాల వ్యవస్థలను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పరిపాలన అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి దక్కిందని ఆయన తెలిపారు. అనంతరం గ్రామంలో ఉన్న సమస్యలపై ఆయేన ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ వాకాడ రాంబాబు, మండల వైసిపి అధ్యఓఉడు మోపాడ కుమార్, పోతనాపల్లి సర్పంచ్ కె.వెంకటరావు, ఎంపిటిసి దారగిరి, వైసిపి నాయకులు ఆవాల కృష్ణ, రెహమాన్, కె.జయశంకర్, కె.అప్పయ్య, యలమంచిలి ఈశ్వరరావు, పలువురు కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంద్రా ఆటలను ప్రారంభించిన ఎంపిపి గేదెల



లక్కవరపుకోట, డిసెంబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని పోతంపేట చందులూరు లచ్చంపేట గ్రామాలలో బుధవారం ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలను ఎల్.కోట ఎంపిపి గేదెల శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నివసించే క్రీడాకారులలో మట్టిలో మాణిక్యాలను కనుగోని జాతీయ అంతర్జాతీయ వేదికలపై పటీపడేలా తీర్చిదిద్దడమే జగనన్న లక్ష్యంగా చేసుకుని ఆడుదాం ఆంధ్ర క్రీడల పోటీలకు సీఎం జగన్ శ్రీకారం చుట్టాని ఎంపిపి గేదెల శ్రీనివాసరావు అన్నారు. ఆడుదాం ఆంధ్ర ఇది అందరి ఆట ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయిలో జరుగుతున్న మొట్టమొదటి స్పోర్ట్స్ టోర్నమెంటు అని పేర్కొన్నారు. క్రీడల ద్వారా గ్రామ స్థాయి నుంచి ఆరోగ్యకమైన జీవనశైలిని పెంపొందించడమే లక్ష్యంగా జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమని ప్రతిభను గుర్తించి మట్టిలో మాణిక్యాలను కనుగోని జాతీయ అంతర్జాతీయ వేదికలపై పోటీపడేలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ యడ్ల కిశోర్‌కుమార్, పోతంపేట, ఎంపిటిసి భూమి రెడ్డి స్వామినాయుడు, బోకం అప్పారావు, భూమిరెడ్డి రామారావు, సిరా తాతబాబు, సిరా కృష్ణ, చందులూరు వైస్ సర్పంచ్ పెదిరెడ్ల అప్పారావు పాత్రుడు, ఎం.రామారావు, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జిల్లా సహకార కేంద్రబ్యాంకు ప్రారంభం

భోగాపురం, డిసెంబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని సవరివల్లి గ్రామంలో జిల్లా జిల్లా సహకార కేంద్రబ్యాంకు ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీసీసీబీ చైర్మన్ వెంకట చినరామునాయుడు పాల్గొన్నారు. ఈ క్యాక్రమంలో మండల ఎంపిపి ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, జడ్పీటీసీ పడాల భానుప్రకాష, వైస్ ఎంపిపి రావాడ బాబు, మండల యువజన అధ్యక్షుడు సుందర హరీష్, రాష్ట్ర డైరెక్టర్లు స్థానిక సర్పంచ్‌లు, ఎంపిటసి నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి బొత్స క్యాంప్ కార్యాలయం ముట్టడికి అంగన్వాడీ సిబ్బంది



గరివిడి, డిసెంబర్ 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల మంత్రి బొత్స సత్యనారాయణ క్యాంపు కార్యాలయం ముట్టడికి అంగన్వాడీ సిబ్బంది యత్నించారు. తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న రిసన శిబిరం నుంచి గుర్ల, గరివిడి మండలాల అంగన్వాడీ సిబ్బంది ర్యాలీగా మంత్రి బొత్స సత్యనారాయణ క్యాంపు కార్యాలయానికి చేరుకుని ఆందోళన చేపట్టారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత 16 రోజులుగా చేపట్టిన సమ్మెలో భాగంగా వారు బుధవారం కార్యాలయం ముట్టడికి ప్రయత్నించారు. మంత్రి క్యాంపు కార్యాలయం బయట నిరసనకు దిగి బైఠాయించారు. పెద్ద సంఖ్యలో అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన నిరసనలో గుర్ల మండలానికి చెందిన సంతోషి అనే అంగన్వాడీ బోధకురాలు స్పృహ తప్పింది. సహ కార్యకర్తలు, పోలీసులు సకాలంలో ఆమెకు నిమ్మరసం ఇతర ద్రావణాలు అందివ్వడంతో కోలుకున్నారు. కాగా నిరసన ప్రదర్శనలో ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో ఆ ప్రాంగణం హోరెత్తింది. మంత్రి బొత్స సత్యనారాయణ అందుబాటులో లేని కారణంగా క్యాంపు కార్యాలయ ప్రతినిధులకు వినతి పత్రం అందివ్వనున్నట్లు అంగన్వాడీ యూనియన్ నాయకురాలు వరలక్ష్మి తెలిపారు. ప్రభుత్వ తీరుపై ఆమె మండిపడ్డారు. కాగా సీపీఎం డివిజన్ కార్యదర్శి అంబళ్ల గౌరినాఉడు, అంగన్వాడీ సిబ్బంది ఆందోళన పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ వైఖరిని ఆయన దుయ్యబట్టారు.

## ఆడుదాం ఆంధ్రపై అధికారుల నిర్లక్ష్యం తగదు : కలెక్టర్



రామభద్రపురం, డిసెంబర్ 27 ప్రభాతవార్త

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడితే స్థానిక అధికారుల నిర్లక్ష్యం వహిస్తే కార్యక్రమం ఎలా విజయవంతమవుతుందని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఎంపిడిఒ, మండల ప్రత్యేక అధికారులపై సుతిమెత్తగా ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం స్థానిక మండల కేంద్రంలోని జిలా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రారంభంలోనే ఆర్చీ లేకపోవడంతో ఆమె అక్కడే నిలబడి ఎంపిడిఒ రమామణితో కార్యక్రమానికి అవసరమైఔన వసతులు ఏమి చేయాలో అధికారులం దరితో ఉదయాన్నే సంయుక్త కలెక్టర్ కాన్పరెన్స్ ద్వారా తెలియపరుస్తున్నా మీరు ఇంత నిర్లక్ష్యం వహిస్తే ఎలా ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రారంభంలోనే ఆర్చి ఉండాలని, ఆహుతులకు, క్రీడాకారులకు షామి యానాలు వేయించాలని క్రీడాకారులకు ఆయా క్రీడల సామాగ్రితో పాటు స్కోర్ బోర్డులు, సచివాలయ పరిధిలో క్రీడల షెడ్యూల్ తెలుపుతూ బ్యానర్లు ఉండాలని, వాటి కోసం ప్రతీ సచివాలయానికి పది వేల రూపాయలు మంజూరు చేశాం కదా, ఇంత నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. రామభద్రపురం గ్రామ పరిధిలోని మూడు సచివాలయాలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోనే క్రీడా పోటీలు నిర్వహిస్తుండటంతో ఏర్పాట్లు మీరు సమన్వయంతో చేయాలని, రెండవ రోజు కాబట్టి కొంత సంతృప్తి వ్యక్తం చేసినప్పటికీ మిగతా రోజులు అంతా ప్రభుత్వం నిర్దేశించిన ఏర్పాట్లు పక్కాగా జరగాలని మండల ప్రత్యేక అధికారి కె.గోవిందరావును ఆదేశించారు. మూడు సచివాలయాల పరిధిలో ఈ రోజు జరుగుతున్న షటిల్ బాడ్మంటన్, కబడ్డీ పోటీలపై ఎన్ని టీంఉలు వచ్చాయి. ఎన్ని పూర్తయ్యాయని అని ఆరా తీస్తూ ఎప్పటికప్పుడు ఆప్‌లోడ్ చేయాలని క్రీడా పోటీల సచివాలయం ఇన్‌చార్జి సాయిని ఆదేశించారు. అనంతరం స్థానిక తహశీల్దార్ ఆకుల సులోచనరాణితో కలిసి ఆరికతోటలో జరుగుతున్న కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పీటీసీ సభ్యురాలు అప్పికొండ సరస్వతమ్మ, మండల ప్రత్యేక అధికారి, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఏడి కె.గోవిందరావు, తహశీల్దార్ ఆకుల సుచోన రాణి, ఎంపిడిఒ కె.రమామణి, మండల విద్యాశాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తూతూ మంత్రంగా సాధారణ సర్వసభ్య సమావేశం

దత్తిరాజేరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త

మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బుధవారం మండల అధ్యక్షుడు సింహాద్రప్పల నాయుడు అధ్యక్షతన మండల సర్వసభ్యసమావేశం తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం జరిగింది. ముందుగా గత సాధారణ సమావేశంలో ఆయా శాఖ అధికారులకు సభ్యులు తెలియజేసిన సమస్యలు ఎంపిపి చదివి వినిపించారు. 10.30 గంటలకు జరగాల్సిన సర్వసభ్యసమావేశం షికారుగంజి, కె.కొత్తవలస గ్రామంలో సచివాలయ రైతుభరోసా భవనాలు ఎమ్మెల్యే ప్రారంభించారు. కాబట్టి 12.30 గంటలకు సాధారణ సమావేశం ప్రారంభం కావడంతో కొంతమంది ప్రజాప్రతినిధులు వెళ్ళి పోవడంతో డమ్మీలతో సమావేశం నిర్వహించారు. సభ్యులు తెలియజేసి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ధాన్యం కొనుగోలులో లోపాలను సరిచేయాలని చినకాద ఎం.లింగావలస ఎంపిటిసి ఏఒ అనురాధకు తెలియజేశారు. ఏఓ మాట్లాడుతూ మండలంలో ఇపపటి వరుక 145 వెహికల్స్‌కి జిపిఎస్ చేశామని యాప్ అవడం లేదని తహశీల్దార్ తెలియజేశారు. అకాల వర్షాలకు నాలుగున్న ఎకరాలు పంట నష్టం జరిగినట్టు నివేదికలు అధికారులకు అందజేశామని ఆమె తెలిపారు. జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటి కొళాయిలకు సంబందించి అన్ని గ్రామాలకు టెండర్లు అయిపోయాయని త్వరలో ప్రారంభిస్తామని ఆర్‌డబ్ల్యుఎస్ జెఈ తెలిపారు. అంగన్వాడీలు సమ్మెలో ఉన్నారు కాబట్టి సచివాలయ సిబ్బందికి గ్రామాల్లో ఉన్న ప్రజాప్రతినిధుల సహకరించాలని గర్భిణీల బాలింతలకు పౌష్టికాహారం సంబందించిన కిట్లను పంపణీ చేయాలని ఐసిడిఎస్ అదికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రౌతురాజేశ్వరి, వైస్ ఎంపిపిలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, పిఎసిఎస్ చైర్మ్ సుమల శ్రీనివాసరావు, ఎఎంసి వైస్ చైర్మన్ మండల శ్రీనివాసరావు, ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం, సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

## అక్రమంగా పశువులు రవాణా చేస్తున్న వాహనం బోల్తా

సాలూరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త



అక్రమంగా పశువులను రవాణా చేస్తున్న వాహనం అదుపు తప్పి బోల్తా పడిన ఘటన పట్టణ బైపాస్ రోడ్డులో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఒడిసా సిమిలిగూడ నుంచి సాలూరు పట్టణం మీదుగా మానాపురం సంతకు పశువులను తరలిస్తున్న గూడ్స్ కేరియర్ వాహనం బుధవారం ఉదయం బైపాస్ రోడ్డులో బోల్తా పడింది. వాహనం నడుపుతున్న డ్రైవర్, క్లీనర్‌కు స్వల్పగాయాలు అయ్యాయని, ఈ ప్రమాదంలో సుమారు 15 ఆవులు మృతి చెందగా కొన్ని పశువులకు గాయాలయ్యాయి. ఈ ఘటనపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్త చేస్తున్నారని సమాచారం.

## రహదారులతో కల నెరవేరిన గిరిసీమలు

కురుపాం, డిసెంబర్ 27 ప్రభాతవార్త



స్వతంత్రం వచ్చి రహదారి సౌకర్యం లేని ఎన్నో గిరిజన గ్రామాలకు ఎమ్మెల్యే పుష్పశ్రీవాని రడ్డు నిర్మాణం చేపట్టి గిరిజనుల కలలను నెరవేర్చడంతో గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం కురుపాం నియోజవర్గంలో గల కురుపాం మండలం గోటివాడ పంచాయతీలో గోటివాడ గ్రామానికి మన్యం జిల్లా కురుపాం మండలం తోటపల్లి -గుణుపూర్ నుంచి గొటివాడ గ్రామానికి ఒక కోటి 20 లక్షలు రూపాయలతో 1.5 కిలోమీటర్లు బి.టి రోడ్డు నిర్మాణం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. అలాగే నూతనంగా వేసిన టేకర గండి ఉంచి గొటివాడ పంచాయతీ బళ్ల కోట వరకు 3.2 కిలోమీటర్లు ఒక కోటి 76 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన బి.టి రహదారిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ రహదారి నిర్మాణంతో దశాబ్దాల సమస్య తీరిందని బల్లుకోట గ్రామస్తులు అన్నారు. రహదారి సౌకర్యం లేక దశాబ్దాల కాలం నుంచి ఎన్నో ఇబ్బందులు పడుతుండే వారు అత్యవసర సమయంలో వాహనాలు లేక డోలీపై రోగులకు తీసుకొచ్చేవారు. అటువంటి గ్రామాలకు పుష్పశ్రీవాని ఎమ్మెల్యే అయిన తరువాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో తమకు రహదారి సౌకర్యం కల్పించడంతో ఎంతో రుణపడి ఉంటామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి మాట్లాడుతూ తాను నియోజకవర్గంలో రహదారులను గ్రామాల గిరిజనుల కష్టాలను వారుపడే బాధలను చూశానని తాను ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలనే ధ్యేయంతోనే మారుమూల గిరిజన గ్రామాలకు మైదాన ప్రాంతాలకు బిటి రోడ్ల నిర్మానం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వెట్టి పద్మావతి, జడ్పీటీసీ జి.సుజాత, పార్టీ అధికార ప్రతినిధి నాగేశ్వరరావు, మండల కన్వీనర్ గౌరీశంకరరావు, మాజీ జడ్పీటీసీ అంధవరపు కోటేశ్వరరావు, కురుపాం వైస్ ప్రెసిడెంట్ షేక్ అదిల్, కురుపాం గొటివాడ ఎంపిటిసిలు, పలువురు సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీల హామీలను నెరవేర్చాలి : జనసేన ఇన్‌చార్జి వబ్బిన డిమాండ్

శృంగవరపుకోట, డిసెంబర్ 27 ప్రభాతవార్త



జగన్ పాదయాత్రలో అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఎస్.కోట నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్‌చార్జి వబ్బిన సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఎస్.కోట ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట గత 15 రోజులుగా సమస్యలను పరిష్కారించాలని కోరుతూ అంగన్వాడీ చేస్తున్న సమ్మెకు బుధవారం జనసేనపార్టీ ఇన్‌చార్జి వబ్బిన మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మడం తిపపం మాట తప్పం అన్న జగనన్న ఈ రోజు మాటతప్పి అంగన్వాడీలను మోసం చేశారని ఆయన మండిపడ్డారు. అలాగే నా అక్కచెల్లెమ్మలకు అంటూ సీఎం జగన్ వేదికలపైన ఎనలేని కపట ప్రేమలు గుప్పిస్తూ ప్రసంగాలు చేస్తారని 15 రోజులుగా అంగన్వాడీల ఆడపడుచులు సమస్యల పరిష్కారం కోసం న్యాయ బద్దంగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం ఇప్పటికీ స్పందించకపోవడం అన్యాయమని ఆరోపించారు. ఇప్పటికైనా స్పందించి అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేకపోతే అంగన్వాడీలకు అండగా జనసేన పార్టీ పోరాటం సాగిస్తుందని జనసేన పార్టీ ఇన్‌చార్జి వబ్బిన సత్యనారాయణ ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గంధవరపు సతీష్, కిరణ్, రుద్రమనాయుడు, లోక్‌సత్తా నాయకులు కాండ్రేగుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 29న తోటపల్లి హుండీలు లెక్కింపు



గరుగుబిల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త

తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 29న హుండీలను ఉదయం 10 గంటలు హుండీలు లెక్కించనున్నారని ఆలయ దర్మకర్త మండలి చైర్మన్ తెలిపారు. కాబట్టి ఆసక్తి గల భక్తులు, సేవకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. హుండీలు లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనే భక్తులు, సేవకులు తప్పనిసరిగా తెల్లని పంచే, తెల్లటి బనియన్ మాత్రమే ధరించి ఈ కార్యక్రమంలో పాల్గోవాలన్నారు.

## వైసిపి నుంచి టీడీపీలోకి విజయ్‌చంద్ర ఆధ్వర్యంలో చేరికలు



పార్వతీపురం, డిసెంబర్ 27 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని సీతానగరం మండలం బక్కుపేట గ్రామానికి చెందిన వైసిపి సర్పంచ్ గొట్టాపు మంగ, భర్త అప్పారావు, మాజీ సర్పంచ్, అదే గ్రామానికి చెందిన వైసిపి నాయకులు సుమారుగా 200 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం పట్టణ బైపాస్ రోడ్డలో ఉన్న టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి బోనెల విజయచంద్ర ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం వారందరికీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గొట్టాపు మంగ, అప్పారావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పార్టీలో సర్పంచ్‌లకు కనీసం విలువ లేకుండా పోయిందని ఆరోపించారు. వైకాపా ప్రభుత్వంపై పూర్తిగా విరక్తి చెంది ఉన్నామని అందుకోసమే చంద్రబాబునాయుడు ఆశయాలు సిద్దాంతాలను నమ్మి తెలుగుదేశంపార్టీలో చేరామని, బోనెల విజయ్‌చంద్ర ఆధ్వర్యంలో నడిచి నియోజకవర్గంలో టీడీపీకు మెజారిటీ తెప్పించడానికి తమవంతు బాధ్యతగా కృషి చేస్తామని అన్నారు. అనంతరం ఇన్‌చార్జి బోనెల విజయ మాట్లాడుతూ రాబోయే కాలంలో రాష్ట్రం అభివృద్ధి చెందాలని, తమ బతుకులు బాగుపడాలని కోరుకునే ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీలో చేరాలనుకుంటారని, రాబోయే తరాల్లో అభివృద్ధి కాంక్షించేవారు తెలుగుదేశం వైపు చూస్తున్నారని అన్నారు. టీడీపీ పార్టీలోకి వచ్చినందుకు వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇక నుంచి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని మరింత బలపరచి రాబోయే రోజుల్లో తెలుగుదేశంపార్టీని అధికారంలో తీసుకురాడమే ధ్యేయంగా అలాగే నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగరవేయాలని కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల పట్టణ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## గుణశ్రీ బృందానికి గిన్నిస్ బుక్ అవార్డు



నెల్లిమర్ల, డిసెంబరు 27 ప్రభాతవార్త

హైదరాబాద్‌లో ఇటీవల భారత్ ఆర్ట్స్ అకాడమీ ధ్వర్యంలో జరిగిన కూచిపూడి బృందనృత్య ప్రదర్శన గిన్నిస్ బుక్ ఆప్ వరల్డ్ రికార్డుసాధించింది. ఒకే సారి 3782 మంది చిన్నారులు ఏడు నిముషాల పాటు లయబద్ధ ంగా కూడిపూడి నృత్యాన్ని ప్రదర్శించి ఈ రికార్డును సాధించారు. ఈ బృందంలో నెల్లిమర్ల మండలం సారిపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని కొవ్వాడ గుణశ్రీ పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా ఆ చిన్నారిని సారిపల్లికి చెందిన శ్రీజానకి రామ మందిర్ సేవా సంఘం ప్రతినిధులు అభినందించారు.

## ఇవిఎంల వినియోగంపై అవగాహన కార్యక్రమం

నెల్లిమర్ల, డిసెంబరు 27 ప్రభాతవార్త



ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వినియోగంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని రెవెన్యూ సిబ్బంది సూచించారు. మండలంలోని రామతీర్థం, సారిపల్లి గ్రామాల్లో బుధవారం ఇవిఎంల వినియోగం వారు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ యంత్రాల వినియోగంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వినియోగం వల్ల సమయం ఆదాతో పాటు విశ్వసనీయత ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓతో పాటు విఆర్ఎ నేతల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా

### ఎంఎల్ఏ అప్పలనర్సయ్య



గజపతినగరం, డిసెంబరు 27 ప్రభాతవార్త

అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని ఎంఎల్ఏ బొత్స అప్పలనర్సయ్య భరోసా ఇచ్చారు. అంగన్‌వాడీలు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత కొద్ది రోజులుగా గజపతినగరంలో ధర్నా శిబిరాన్ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీల రాష్ట్ర సంఘం పిలుపు మేరకు బుధవారం స్థానిక ఎంఎల్ఏ అప్పలనర్సయ్య క్యాంప్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఆఫీస్‌లో ఉన్న ఎంఎల్ఏ అప్పలనర్సయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. అంగన్‌వాడీల నాయకురాళ్లు వి.లక్ష్మి, ఎం.సుభాషిణి, ఎ.హైమావతి తదితరులు తమ సమస్యలను ఎంఎల్‌కు వివరించారు. వాటి ని తక్షణం పరిష్కరించేందుకు ప్రభుత్వం పై వత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. ఇందుకు స్పందించి ఎంఎల్ఏ అప్పలనర్సయ్య మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకురాళ్లు పి.కుమారి, కె.శాంత కుమారి, డి.నాగమణి, ఎస్.రాములమ్మ, కె.రమణమ్మ, ఆర్.నారాయణమ్మ, బి.పైడిరాజు, కె.వాణిగణపతి, వై.పద్మావతి, ఆర్.దమయంతి తదితరులు పాల్గొన్నారు.

# సరిపోదా శనివారం...షూటింగ్ ప్రారంభం



నాని, టాలెంటెడ్ దర్శకుడు వివేక్ ఆత్రేయ రెండోసారి కలిసి పనిచేస్తున్నారు.. ఈ క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న సరిపోదా శనివారం లో నానిని కంప్లీట్ యాక్షన్ ప్యాక్డ్ అవతార్‌లో అలరించ నున్నారు.. డివివి ఎంటర్‌టైన్ మెంట్‌పై డివివి దానయ్య కల్యాణ్ దాసరి హైబడ్జెట్, భారీ కాన్వాయ్‌తో ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు.. గత నెలలో ఈసినిమా ఒక షూటింగ్ షెడ్యూల్ పూర్తిచేసుకుంది.. తాజాగా యూనిట్ కొత్త షూటింగ్ షెడ్యూ ల్‌ను ప్రారంభించింది... ఇది లెన్టీ షెడ్యూల్‌లో ఇంటెన్స్ యాక్షన్ బ్లాక్‌తో పాటు ప్రధాన తారాగణంపై కొంత టాకీ పార్ట్‌ను చిత్రీకరించ నున్నారు.. నాని, ఇతర కీలక తారాగణం షూటింగ్‌లో పాల్గొం టారు. నాని ఇందులో రగ్డ్ లుక్‌లో కన్పించనున్నారు. ప్రియాంకా అరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఎస్‌జె సూర్య కీలకపాత్రలో అలరించనునానరు.. బిజోయ్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రంలో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ , హిందీ భాషల్లో విడుదల కానుంది.

# 'ఈగల్' డిఫరెంట్ ఫిల్మ్: రవితేజ

మాస్ మహారాజా రవితేజ, కార్తీక్ ఘట్టమనేని, టీజీ విశ్వప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈగల్.. నుంచి సెకండ్ సింగిల్ గల్లంతే సాంగ్ గ్రాండ్‌గా లాంచ్ చేశారు.. హృదయాన్ని కదిలించే అందమైన మెలోడీగా దావ్‌జాంద్ ఈ పాటను స్కోర్ చేశారు.. బీటలు ఎలక్ట్రానిక్ ప్రోగ్రామింగ్‌లో ట్రెండీగా ఉన్నాయి. సెయింట్ మార్టిన్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఈవెంట్‌లో రవితేజ మాట్లాడారు.. మీ అందరి ఎనర్జీ చూస్తుంటే, చాలా ఆనందంగా ఉందన్నారు.. ఈగల్ డిఫరెంట్ మ్యాసీ ఫిలిం ఎంటర్‌టైన్‌మెంట్ అద్భుతంగా ఉంటుంది... మీ అందరికీ తెగ నచ్చుతుందని అన్నారు. నాకు విపరీతంగా నచ్చిందన్నారు. జనవరి 13న అందరూ థియేటర్స్‌కి వచ్చేయండి... గోలగోల చేద్దామని అన్నారు. కావ్యా థాపర్ మాట్లాడుతూ, మీ అందరికీ అభిమానానికి ధన్యవాదాలు అన్నారు. ఈపాట వెరీ స్పెషల్ అన్నారు. రవితేజగారితో కలిసి నటించటం ఒక గౌరవంగా భావిస్తున్నానని అన్నారు.. నేను ఆయనకి పెద్ద ఫ్యాన్‌ని జనవరి 13న అందరూ తప్పకుండా ఈగల్‌ను థియేటర్స్‌లో చూడాలని అన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు దేవ్ జాంద్ తదితరులు మాట్లాడారు.. రవితేజ సరసన



అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. కావ్యాథాపర్ మరో హీరోయిన్... నవదీప్,మధుబాల ఇతరపాత్రల్లో నటిస్తు న్నారు. ఈచిత్రం జనవరి 13న అన్ని దక్షిణ భారత భాషల్లో హిందీలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

# పాన్‌ఇండియా యాక్షన్ థ్రిల్లర్ 'హిట్లర్'

పలు వైవిధ్యమైన చిత్రాలతో సౌత్ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటునన హీరో విజయ్ అంటోనీ, తన కొత్త సినిమా హిట్లర్‌తో తెరపైకి రాబోతున్నారు.. గతంలో విజయ్ రాఘవన్ అనే మూవీని నిర్మించిన చెంచూర్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ సంస్థ తమ 7వ ప్రాజెక్టుగా హిట్లర్ సినిమాను నిర్మిస్తోంది. .. టీటీ రాజా, డిఆర్ సంజయ్‌కుమార్ నిర్మాతలు... హిట్లర్ సినిమాను యాక్షన్ థ్రిల్లర్ కథతో



దర్శకుడు ధన రూపొంది స్తున్నారు.. బుధవారం ఈసినిమా టీజర్‌ను విడుదల చేశారు. డిక్టేటర్‌లాంటి ఒక రాజకీయ నాయకుడు, అతన్ని వేటాడే ఓ కిల్లర్, ఆప్లాన్‌ను అడ్డుకుని, కిల్లర్‌ను టార్గెట్ చేసిన ఓ పవర్‌ఫుల్ పోలీసు ఆఫీసర్, ఈమూడు పాత్రల ను పరిచయం చేస్తూ టీజర్ సాగింది.. పోలీసు ఆఫీసర్ టార్గెట్ రీచ్ అయ్యి కిల్లర్ ను పట్టుకోవటం, అయినా కిల్లర్ నవ్వుతూ కన్పించటం టీజర్‌పై ఇంట్రెస్ట్ క్రియేట్ చేసింది. ప్రజాస్వామ్యం పేరుతో కొందరు పాలకులు నియంతలా వ్యవహరి స్తున్నారని, అలాంటి నియంతను ఎదుర్కొనే ఓసాధారణ పౌరుడి కథే హిట్లర్ అని మేకర్స్ తెలి పారు. త్వరలో పాన్‌ఇండియా స్థాయిలో హిందీతోపాటు తమిళ, తెలుగు, మలయాళ, కన్నడ భాషల్లో థియేటర్లలో విడుదల చేయబో తున్నారు.

# 'బబుల్ గమ్' చాలా కొత్తగా ఉంటుంది

**టాలెంటెడ్ డైరెక్టర్ రవికాంత్ పేరేపు దర్శకత్వంలో రోషన్ కనకాల హీరోగా పరిచయం అవుతున్న చిత్రం బబుల్‌గమ్.. మానస చౌదరి హీరోయిన్‌గా నించింది... ఇప్పటికే ఈసినిమా టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి మహేశ్వరి మూవీస్ నిర్మిస్తోంది... ఈసినిమా డిసెంబర్ 29న విడుదల కానుంది... ఈనేపథ్యంలో సంగీత దర్శకుడు శ్రీచరణ్ పాకాల మీడియాతో మాట్లాడారు.**

**మీరు ఎక్కువగా థ్రిల్లర్స్ చేశారు కదా.. బబుల్‌గమ్ లాంటి న్యూఏజ్ లవ్‌స్టోరీ ఎలా అన్పించింది?**

చాలా ఎంజాయ్ చేశాను. నిజానికి అలాంటి ప్రేమకథలు, మాస్, కామెడీ, హ్యూమర్ ఉన్న చిత్రాలు చేయటానికి ఇష్టపడతాను.. ఇప్పటి వరకు ఇచ్చింది ఇచ్చేశాను.. ఇకపై నన్ను నేను కొత్తగా ఆవిష్కరించాటానికి ప్రయత్నిస్తా..

**ఇందులో హీరో డీజే కదా... అలాంటి మ్యూజిక్ కోసం కసరత్తు చేశారా?**

చిన్నప్పటి నుంచి చాలా ఎలక్ట్రానిక్ మ్యూజిక్ విన్నాను.. నేను గిటారిస్టుని, నా ఫ్రెండ్స్ అంతా దాదాపు డిజేలు, ఇపుడీ చిత్రంలో అలాంటి మ్యూజిక్ ఇచ్చే చాన్స్ వచ్చింది. క్యారెక్టర్‌కు తగ్గట్టుగా మ్యూజిక్ చేయటం జరిగింది.



**దర్శకుడు రవికాంత్‌తో మీకున్న అనుబంధం గురించి?**

రవికాంత్ స్కూల్‌డేస్ నుంచి తెలుసు.. తన షార్ట్‌ఫిల్మ్స్‌కు నేను మ్యూజిక్ చేశాను. క్షణం చేసిన పుడు తనలో ప్రతిభ మరింత తెలిసింది.. ఆ సినిమా పెద్ద విజయం సాధించింది.. అలాగే మా కాంబినేషన్‌లో వచ్చిన రెండో సినిమా కృష్ణ అండ్ లీలా కూడ మంచి విజయం సాధించింది..

ఈసినిమా ఓటిటిలో విడుదలైనప్పటికీ మ్యూజిక్‌కు చాలా పేరు వచ్చింది.. ఇపుడు ఈచిత్రంలో కూడ అద్భుతమైన మ్యూజిక్ కుదిరింది..

**రోషన్ వర్కింగ్ స్టైల్ ఎలా ఉంది?**

రోషన్ చాలా డెడికేటెడ్, హంబుల్ . తనలో చాలా ప్రతిభ ఉంది.. మంచి నటుడు, డ్యాన్సర్‌కూడా..ఎమోషన్స్‌ను చాలా చక్కగా పలికించాడు.. తను డబ్బింగ్ చెప్పిన తీరు కూడ అద్భుతంగా ఉంది..

**ఈచిత్రం చూసిఉంటారు కదా.. ఎలా అన్పించింది?**

చాలా నచ్చింది.. ఇప్పటి వరకు చూసిన మిగతావారు కూడ చాలా ఇష్టపడ్డారు.. మ్యూజిక్ పరంగా ఇంటర్వెల్ బ్యాంగ్, క్లైమాక్స్ పాటలను చాలా ఎంజాయ్ చేశారు.

**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో సంగీతాన్ని చేసుకున్న వీలున్న ఈ యుగంలో , ఒక రియల్ టైమ్ కంపోజర్‌కు అది ప్రమాదమా? ఉపయోగమా?**

ప్రతి రంగం అడ్వాన్స్ అవుతూనే ఉంటుంది.. ఎప్పటికపుడు టెక్నాలజీ పెరుగుతుంది.. అయితే ఎంత ఏఐ అడ్వాన్స్ అయినప్పటికీ ఎమోషన్ కనెక్ట్ చేయాలంటే హ్యూమన్ టచ్ ఉండాల్సిందే.. పర్సనల్ కనెక్షన్ హ్యూమర్ టచ్‌తోనే సాధ్యపడుతుందని నమ్ముతాను..

**కొత్తగా చేస్తున్న సినిమాలు?**

సత్యభామకి చేస్తున్నాను.. గూఢచారి 2 స్టార్ట్ అవుతుంది.



న్యూ ఫోటో షూట్ జాన్వీకపూర్

# 'బద్మాష్ గాళ్లకి బంపర్ ఆఫర్' రిలీజ్ డేట్

నంది అవార్డుగ్రహీత రవి చావలి దర్శకత్వంలో , ఎన్.రమేష్‌కుమార్ నిర్మాతగా రూపొందిన చిత్రం బద్మాష్ గాళ్లకి బంపర్ ఆఫర్... శాసన సభ చిత్రంతో హీరోగా గుర్తింపు పొందిన ఇంద్రసేన, మ్యాడ్ చిత్రంలో నటించిన సంతోష్ హీరోలుగా ప్రజు నయన , నవీనరెడ్డి హీరోయిన్లుగా నటించారు. డబ్బుకోసం రియల్ ఎస్టేట్ దందా చేసే ఒక వ్యక్తి దగ్గరపనిచేసే ఇద్దరు



కుర్రోళ్లు, అతన్నే ఎందుకు కిడ్నాప్ చేశారు... ఆ కిడ్నాప్‌లో తెలిసిన రహస్యాలు ఏమిటి... చివరకు వాల్లు అనుకున్న డబ్బు సంపాదించారా లేదా అనే పాయింట్ ,. ఫుల్‌కమర్షియల్ ఎలిమెంట్స్‌తో సినిమా కథ నడుస్తుంది... మలయాళీ నటి మెర్లిన్ ఫిలిప్, తమిళ నటుడు తారక్, శుభలేఖ సుధాకర్ ప్రత్యేక పాత్రలో నటించారు.. ఈచిత్రం రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు బెంగళూర్, టెక్సాస్ , అండమాన్‌లో ఈనెల 29న రిలీజ్ అవుతుంది.

# సత్యం రాజేష్ 'టెనెంట్' సాంగ్

నటుడిగా అందరి ప్రశంసలు అందుకున్న నటుడు సత్యం రాజేష్ హీరోగా నటిస్తునన మరో చిత్రం టెనెంట్.. మేఘాచౌదరి హీరోయిన్... చందన పయావుల,. భరత్ కాంత్, తేజ్ దిలీప్, అడుకలం నరేష్, ఎస్తేర్ నోరోన్హ తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తు న్నారు.. ఈచిత్రానికి యుగం ధర్ దర్శకుడు.. మహాతేజ క్రియే షన్స్ పతాకంపై మోగుళ్ల చంద్రశేఖర్‌రెడ్డి నిర్మాత... ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం నుంచి నా కథలో నువ్వున్నా వా? నీకథనే నేను అయ్యానా?.. అనే పాటను విడుదల చేశారు. దర్శకుడు మాట్లాడుతూ, చిత్రంలో భార్యభర్తల అనురాగాన్ని ఆప్యాయతను తెలియజేసే పాట అన్నారు.. ఇది ఈ బ్యూటిఫుల్ మెలోడీ సాంగ్ అందరికీ నచ్చుతుందన్నారు.. జీవితం ఆడే వైకుంఠపాళిలో ఎంచుకున్న పాచికల్లాంటి ఆరు ముఖ్యపాత్రలకి మధ్య జరిగే కథ అన్నారు..



# యూనిక్ క్రైమ్ థ్రిల్లర్‌గా 'డబుల్ ఇంజన్' ట్రైలర్

రోహిత్, శశిరచన దర్శకత్వంలో రూపొందిన యూనిక్ క్రైమ్ థ్రిల్లర్ డబుల్ ఇంజన్... వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మించిన ఈచిత్రం ట్రైలర్ విడుదలైంది.. జానీ , మౌళి, నర్సింగ్ గోపి, ఈ నలుగురు స్నేహితులు డబ్బు సంపాదంచటానికి డబుల్ ఇంజన్ కోసం పనిచేసిన ప్రయత్నాలను చాలా థ్రిల్లింగ్ అడ్వంచరస్ జర్నీగా ప్రజెంట్ చేసింది ట్రైల ర్...



ముని, రోహిత్, రాపజు, అజిత్, గాయత్రి గుప్తా, సాయి కిరణ్ యాదవ్, పవన్‌కృష్ణ తన సహజమైన నటనతో ఆకట్టుకు న్నారు. కథ, కథనంకు తగ్గట్టుగా ఎక్స్‌ట్రార్డినరీ పెర్ఫా మెన్స్ ఇచ్చారు. టెక్నికల్‌గా ట్రైలర్ బ్రిలియంట్‌గా ఉంది.. రోహిత్, ఓ శశి ట్రైలర్‌ని గ్లిప్పింగ్‌గా ప్రజెంట్ చేశారు.. విజువల్స్‌లో రానెస్ అద్భుతంగా చూపించారు.. స్టార్ కంపోజర్ వివేక్ సాగర్ తన బీజిఎంతో కంటెంట్ ని నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లారు.. ఈచిత్రం జనవరి 5న థియేటర్లలో విడుదల కానుంది.

# 'హను-మాన్'లో కోటి పాత్రకు రవితేజ వాయిస్

హనుమంతుడిని వానర రూపంలో కొలుస్తారు హిందువులు..., వానరములును దేవతలుగా భావించి పూజిస్తారు.. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో మొదటి సినిమా అయిన మోస్ట్ అవైటింగ్ మూవీ హనుమాన్... వానరం యొక్క ప్రత్యేకపాత్ర ఉంది. హనుమాన్‌లో వానరం పేరు కోటి.. అది సినిమా అంతటా ఉంటుంది... ఈకీలకపాత్రకు మాస్ మహారాజా రవితేజ తన వాయిస్ అందించారు. కోటి పాత్రకు రవితేజ డబ్బింగ్ చెప్పారు... సాధారణంగా, వానరములు వాటి చంచలమైన స్వభావం, చమత్కారమైన చర్యలు, అత్యంత శక్తికి ప్రసిద్ధి చెందాయి.. రవితేజ





వాయిస్‌తో పాత్ర మరింత హ్యూ మర్స్ ఎనర్జిటిక్‌గా ఉండబోతుంది.. తేజ సజ్జ హీరోగా నటిస్తున్న ఈచిత్రానికి రవితేజ పసోర్ట బిగ్ బెనిఫిట్.. అంజనాద్రి అనే ఫాంటసీ లోకం నేపథ్యలో కథ సాగు తుది.. ఈసినిమా ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. అమృత అయ్యర్ హీరోయిన్‌గా, వినయ్ రాయ్ విలన్‌గా నటిస్తున్నారు. సముద్రఖని, వరలక్ష్మి శరత్‌కుమార్ కీలకపాత్రల్లో నటిస్తు న్నారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు.. ఎగ్జిక్యూ టివ్ ప్రొడ్యూసర్‌గా అస్రిన్‌రెడ్డి, లైన్ ప్రొడ్యూ సర్‌గా వెంకట్ కుమార్ జెట్టి, అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా కుశాల్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు.. ఈచిత్రం జనవరి 12న సంక్రాంతి కానుకగా తెలుగు, హిందీ, మరాఠీ, తమిళ, కన్నడ, మలయాళం, ఇంగ్లీష్, స్పాని ష్, కొరియన్, చైనీస్,జపనీస్‌తో సహా పలు భారతీయ భాషల్లో పాన్‌వరల్డ్ విడుదల కానుంది.

# చిన్న చిత్రాలే ఇండస్ట్రీని బతికిస్తున్నాయి...

శివ కంఠమనేని హీరోగా, రాశి, నందితా శ్వేత ప్రధాన పాత్రధారులుగా రూపొందుతున్న చిత్రం రాఘవరెడ్డి స్పేస్ విజన్ నరసింహారెడ్డి సమర్పణలో లైట్‌హౌస్ సినీ మ్యూజిక్ బ్యానర్‌పై సంజీవ్ మేగోటి దర్శకత్వంలో కెఎస్ శంకర్‌రావ్, జి.రాంబాబు యాదవ్, ఆర్.వెంకటేశ్వరరావు నిర్మించారు... ఈ మూవీ జనవరి 5న విడుదల కానుంది.. ఈమేరకు యూనిట్ రిలీజ్ డేట్‌ను ప్రకటించింది.. అనం తరం మీడియాతో మాట్లాడారు.. నిర్మాతల మండలి కార్యదర్శి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, చెన్నై నుంచి హైదరా బాద్‌కు ఇండస్ట్రీ షిఫ్ట్ అవుతున్న టైంలో వెంకటేశ్వరరావు ఎంతోసహ కరించారని అన్నారు. ఈచిత్రంలో అన్నిరకాల అంశాలు కన్పిస్తున్నా యన్నారు.. చిన్నచిత్రాల వల్లే ఇండస్ట్రీ బతుకుతోందన్నారు. ఇలాంటి సినిమాలుంటేనే ఇండస్ట్రీ నిలబడుతుం దన్నారు. కార్యక్రమం లో శివ కంఠమనేని మాట్లాడుతూ, ఈ చిత్రం అందరినీ ఆకట్టుకుం టుందనే నమ్మకం ఉందన్నారు. రాశి మాట్లాడుతూ, హీరోయిన్‌గా నేను ఇది వరకు చాలా చిత్రాలు చేశానని, ఈ కథ చెప్పిన వెంటనే ఓకే చెప్పానని అన్నారు. ఇందులో నేను ఫుల్ సీరియస్ మోడ్‌లోనే ఉంటానని అన్నారు.. కార్యక్ర మంలో దర్శకుడు సంజీవ్ మేగోటి, నిర్మాత శంకర రావు, కోప్రొడ్యూసర్ శ్రీధర్‌రెడ్డి, స్పేస్ విజన్ నరసిం హారెడ్డి తదితరులు మాట్లాడారు.



## ఎంపీ ల్యాడ్స్ పనులను త్వరితగతిన చేపట్టాలి : జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్
### నిధులు వినియోగంలో శ్రీకాకుళానికి మొదటి స్థానం : ఎంపీ రామ్మోహన్ నాయుడు హర్షం

శ్రీకాకుళం, డిసెంబర్ 27, ప్రభాతవార్త



జిల్లాలో ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడుతో కలిసి 17వ లోక్ సభ పార్లమెంట్ సభ్యుల స్థానిక ప్రాంత అభివృద్ధి పథకం కింద నిధుల వినియోగం, పూర్తయిన పనులు, యూసీల సమర్పణ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో బుధవారం సాయంత్రం సమీక్షించారు. ఎంపీ ల్యాడ్స్ నిధుల వినియోగంలో రాష్ట్రస్థాయిలో శ్రీకాకుళం పార్లమెంట్ తొలిస్థానంలో నిలిచిందని కలెక్టర్ పేర్కొన్నారు. మిగతా మంజూరైన పనులన్నీ కూడా వేగవంతం చేయాలని, వాటిని ఒక నెలలోగా పూర్తి చేయాలని, యూసీలు (యుటిలైజేషన్ సర్టిఫికేట్) సబ్మిట్ చేయాలని సూచించారు. శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ 17వ లోక్ సభకు సంబంధించి మొత్తం రూ.23.24 కోట్లతో 455 పనులు మంజూరు చేశామన్నారు. ఇందులో 298 పనులు పూర్తయ్యాయని, కొత్తగా మరో 20 పనులకు ప్రతిపాదనలు పంపామని, మిగతా పనులు వివిధ దశల్లో ఉన్నాయని పేర్కొన్నారు. ఇప్పటి వరకు రూ.16 కోట్లను బిల్లుల రూపంలో చెల్లించినట్లు వివరించారు. నిధుల వినియోగంలో శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గం రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడం పట్ల అధికారులకు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. పెండింగ్ పనులను త్వరితగతిన ప్రారంభించి, రానున్న రెండు నెలల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని రామ్మోహన్ నాయుడు కోరారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ప్రసన్నలక్ష్మి, నెడ్ క్యాప్ జిల్లా మేనేజర్ సుబ్రహ్మణ్యం, పలువురు ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## 11 మద్యం బాటిళ్లు పట్టివేత

రేగిడి, డిసెంబర్ 27, ప్రభాతవార్త

మండలం కాగితాపల్లి గ్రామం సమీపంలో కోడిస గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అక్రమంగా తరలిస్తున్న 11 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని స్థానిక ఎస్సై ఈ.శ్రీనివాస్ తెలిపారు. ఈ 11 బాటిళ్లను అక్రమంగా తరలించిన వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. తమ సిబ్బందితో ప్రతిక్షణం ప్రత్యేక నిఘా ఉంచడం జరుగుతుందని ఏ ఒక్కరైనా పట్టుబడిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్సై శ్రీనివాస్‌తో పాటు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, కానిస్టేబుల్ శివ, సిబ్బంది ఉన్నారు.

## శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారిని దర్శించుకున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

శ్రీకాకుళం, డిసెంబర్ 26, ప్రభాతవార్త



కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి ఇంద్రకీలాద్రిపై వెలసి ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివారిని దర్శించుకున్న ఆంధ్ర ప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం దంపతులు ముందుగా ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం. స్పీకర్ తమ్మినేని సీతారాం దంపతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనం చేసుకున్న అనంతరం స్పీకర్ తమ్మినేని సీతారాం దంపతులకు వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు స్వామివారి శేష వస్త్రం తీర్థప్రసాదాలు అమ్మవారి చిత్రపటం అందజేశారు.

## బాల్యవివాహాల వల్ల ఉన్న అనర్థాలపై అవగాహన

ఆముదాలవలస, డిసెంబర్ 27, ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతంలో మహిళా స్వయం శక్తి సంఘాల సభ్యులలో సామాజిక చైతన్యం పెంపొందించే ఉద్దేశంతో జండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. మహిళలలో రక్తహీనత, బాల్యవివాహాలు వల్ల ఉన్న అనర్థాలపై అవగాహన కల్పిస్తూ, బాలికా విద్యా, ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవడానికి సమాజంలో చైతన్యం కలిగించే కార్యక్రమము బుధవారం కట్యాచార్యుల పేట సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు ఆధ్వర్యంలో జరిగింది. మహిళలు ర్యాలీ నిర్వహిస్తూ, అవగాహన కల్పించారు. ప్రభుత్వం మహిళల జీవనోపాదులను మెరుగుపరచడానికి అందిస్తున్న వైఎస్సార్ ఆసరా, చేయూత, సున్నావడ్డీ పథకాలపై అవగాహన కల్పించారు. వీ.వో. ఏ.రాజులమ్మతో పాటు గ్రామ సంఘం ప్రతినిధులు, స్వయం శక్తి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## 29న పలాస తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పలాస, డిసెంబర్ 27, ప్రభాతవార్త

పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గ విద్యుత్ వినియోగదారులకు 29న శుక్రవారం 132 కేవీ పలాస సబ్ స్టేషన్ నందు అత్యవసర మరమత్తులు కారణంగా ఉదయం 8గం.ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు పలాస, మందస, వజ్రకొత్తూరు, సోంపేట, కవిటి, కంచిలి, ఇచ్ఛాపురం మండలములలో విద్యుత్‌ని నిలుపు వేయబడును. వినియోగదారులు గమనించగలరు. పలాస డివిజన్ విద్యుత్ శాఖ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ జి.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

## రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మారుమూల గిరిజన గ్రామాల్లో ఆరోగ్యంపై అవగాహన




కొత్తూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త

సింగపూర్ రెడ్ క్రాస్ సౌజన్యంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రశాఖ, శ్రీకాకుళం జిల్లా శాఖ సారధ్యంలో కొత్తూరు మండల రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని పలు మారుమూల గిరిజన గ్రామాలలో ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు గిరిజనుల ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరచడానికి జిల్లా కలెక్టర్ వారి సూచనలతో గిరిజన గ్రామాల్లో ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలతో పాటు పలుసేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రకటనలో తెలియజేసారు. అలాగే కరోనాపై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరిం చారు. ప్రతిఒక్కరు తప్పనిసరిగా మాస్క్ ధరించాలని సామజిక దూరం పాటించాలని సూచించారు. అలాగే పోషకాహారం గురించి వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రతలపై అవగాహన పరిచారు. దీంతోపాటు దోమల బారి నుండి ఎలా రక్షించుకోవాలో తెలిపారు. దోమల రక్షణలో భాగంగా రెడ్ క్రాస్ ఉపశాఖ కొత్తూరు మండలం ఆధ్వర్యంలో చీపురుపల్లి, కొత్తగూడ, ఉల్లిమానుగూడ గ్రామాల ప్రజలకు దోమతెరలు, దుప్పట్లు, హైజిన్ కిట్లు పూరిల్లలో ఉన్న కుటుంబాలకు టార్పాలిన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల రెడ్‌క్రాస్ కన్వీనర్ పొగిరి రవి, బి.చిన్మయరావు, పి.సుజాత, కే.సత్యనారాయణ, జి.పవన్ కుమార్ గిరిజన పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కార్యాచరణపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే కలమట



కొత్తూరు, డిసెంబర్ 27,ప్రభాతవార్త

రానున్న 2024 ఎన్నికలలో నియో జక వర్గంలో పార్టీ గెలుపుకు అవ లంభించాల్సిన అంశాలుపై పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట కార్య కర్తలకు దిశానిర్దేశం చేసారు. బుధవారం మండలంలోని మాతల క్యాంపు కార్యాలయంలో మండల తెదేపా ముఖ్య నేతలతో పాటు పొన్నుటూరు, గురండి, నీలకంఠాపురం, మెట్టూరు బిట్-1 మెట్టూరు పంచాయతీలకు చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పంచాయతీ ముఖ్యలతో సమీక్షా సమావేశం కలమట నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలు, భవిష్యత్ గ్యారంటి నమోదు తదితర అంశాలుపై ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పించాలని సూచించారు. నియోజక వర్గంలో దశల వారీగా తెదేపా ముఖ్యులకు కార్యకర్తలకు ఇటువంటి కార్యక్రమాలకు ఆయన శ్రీకారం చుట్టి తద్వారా ఎన్నికలకు సంసిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. తెదేపా మండల పార్టీ అధ్యక్షులు పొత్రకొండ మోహనరావు, నెల్లి అచ్చుతరావులతో సహా పలువురు తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏటిఎం పద్ధతిలో ప్రకృతి వ్యవసాయ సాగు రైతుకు ఎంతో లాభసాటి



కొత్తూరు, డిసెంబర్ 27,ప్రభాతవార్త

ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ఏటీఎం పద్ధతిలో వ్యవసాయం చేయడం ద్వారా రైతుకు లాభసాటిగా ఉంటుందని ఏపిసిఎన్ఎఫ్ ప్రాజెక్ట్ సిబ్బంది మాస్టర్ శిక్షకులు ఎస్. సూర్యనారాయణ అన్నారు. మండలంలోని మహసింగూడ గ్రామంలో ఎం.టి సూర్యనారాయణ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో భాగంగా ఏటీఎం మోడల్, శాశ్విత ద్రవజీవామృతం ఫిట్ (కుండీ) ఏర్పాటు చేసినట్లు స్థానిక విలేకర్లకు ఒక ప్రకటనలో తెలియజేసారు. కార్యక్రమాన్ని మండలం వైకేపి ఏపిఎం జనార్ధనరావు రైతు దారుల సంఘం సీసీ గోవిందరావులు క్షేత్ర పరిశీలన చేశారు. ప్రధానంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ఎలా ఆచరిస్తున్నారు ఏ ఏ పంటలు వేసుకుంటున్నారు పెట్టుబడి ఖర్చులు తగ్గాయా ఆదాయం రోజు వారి వస్తుందా మీ ఆరోగ్యాలు బాగున్నాయా తదితర అంశాలు గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఏటీఎం పద్ధతిలో వ్యవసాయ సాగు చేయడం ద్వారా ఇప్పటి వరకు రూ.3 వేల ఆదాయం వచ్చిందని రైతు తెలియజేసారు. అలానే ఈ ఏటీఎం మోడల్ వల్ల కలిగే లాభాలు గురించి ప్రకృతి వ్యవసాయ డివిజన్ ఎంటి సూర్యనారాయణ వివరించారు. ఈ ఏటీఎం మోడల్ ఎంఎంఎస్ ఓబిలకు గ్రామ సంఘ లీడర్లకు ఎవరు దగ్గరయినా ఖాళీ ప్రదేశం ఉంటే లేదా భూమిలేని ఎస్సీ ఎస్టీ రైతులకు కౌలుకు తీసుకోవడానికి ఎంఎంఎస్ మరియు గ్రామ సంఘాలు ద్వారా మా వంతు సహాయం చేస్తామని ఏపీఎం జనార్దన్ ముందుకు రావడం విశేషం. ఈ విధానాలను ఎంఎంఎస్ సమావేశాల్లోనూ గ్రామ సంఘ సమావేశాల్లోనూ పాల్గొంటూ పూర్తిస్థాయిలో ప్రకృతి వ్యవసాయ చేయించే విధంగా చేయాలని, దీనికి మా సంఘ సభ్యులు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. అలాగే ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం కొరకు అర్హులైన నిరుపేద ఎస్‌సి, ఎస్‌టి సభ్యులకు గ్రామ సంఘం ద్వారా అప్పుగా ఇవ్వటానికి మ?

## ఓంద్రుజోల ఆడుదాం - ఆంధ్ర ఆటల పోటీలో పాల్గొన్న ఎమ్మెల్యే రెడ్డిశాంతి

కొత్తూరు, డిసెంబర్ 27,ప్రభాతవార్త



రాష్ట్రంలో మొట్టమొదటి రాష్ట్రవ్యాప్త క్రీడ ఆడుదాం...ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఓంద్రుజోల పంచాయతీలో జరిగిన సచివాలయ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు 47 రోజుల పాటు నిర్వహించనున్న ఆడుదాం... ఆంధ్ర ఆటల పోటీల కార్యక్రమంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే రెడ్డిశాంతి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత చదువుతో పాటు ఆటల పోటీల్లోను తన ప్రతిభ చూపించాలని ఆమె యువతకు సందేశమిచ్చారు. ఆటల పోటీల ద్వారా యువత దేహ దారుఢ్యం పెరగడంతో పాటు ఆరోగ్యం మెరుగు పడుతుందని ఆమె మాట్లాడుతూ యువతలో నూతనుత్తేజాన్ని నింపుటకు ఆమె కొంతసేపు యువతతో కలిసి క్రికెట్ క్రీడను ఆడడం ఆటల్లో ప్రతిభా పాటవాల ద్వారా యువత తమ వ్యక్తిగత కుటుంబ గ్రామ మండల జిల్లా రాష్ట్ర దేశ గౌరవాన్ని మరింత పెంపొందించాడనికి ఎంతో దోహదపడతాయని ఆమె యువతకు పిలుపును ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి వెంట వైకాపా మండల అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు కొత్తూరు ఎంపిటిసి ప్రతినిధి గండివలస ఆనందరావు సారిపల్లి తిరుపతిరావు పారాపురం ఎంపిటిసి వనుము లక్ష్మినారాయణ సర్పంచ్ సాదుబాబు ఎన్ వైకుంఠరావు వరాహలింగం ఓంద్రుజోల సర్పంచ్ గంధవరపు ఈశ్వరి సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర పంకజదాసు ఎంపిడిఓ ఎం.పావని సచివాలయం సిబ్బంది యువత పాల్గొన్నారు.

## రోజా నోరు అదుపులో పెట్టుకోవాలి



శ్రీకాకుళం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

రాష్ట్రమంత్రి ఆర్కే రోజా సెల్వమని నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష అన్నారు. ఆమె విలేకరులతో బుధవారం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీపై రోజా చేసిన వ్యాఖ్యలను ఖండించారు. మహిళలు సభ్యత గురించి తెలుసుకోవాలని హితవు పలికారు. రాజకీయాల్లో ఉండేవారు మరింత హుందాగా వ్యవహరించాలని అన్నారు. గతంలో పనిచేసిన మహిళా ప్రతినిధులను చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. తెలుగుదేశం పార్టీ పట్ల నీచంగా మాట్లాడడం తగదని అన్నారు. రోజా వ్యాఖ్యల పట్ల తోటి మహిళలు రోజాను తిడుతున్న కూడా తనకు బాధగా ఉందని అన్నారు. నియోజకవర్గాలులో గెలిచే అభ్యర్థులతో తెలుగుదేశం పార్టీ ఎన్నికలకు సిద్ధంగా ఉందని అన్నారు. రానున్న ఎన్నికల్లో రోజాకు టికెట్టు దక్కదనే భావనతో అవాక్కులు పేళ్తున్నారని అన్నారు. ఎవరు ఎక్కువగా నోరు జారితే వారికే టికెట్లు వస్తాయని భావనతో రోజా నిందించడం తగదని అన్నారు.

## జనవరి 22న తుది ఓటర్ల జాబితా ప్రచురణ
### జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతి రావు

శ్రీకాకుళం, డిసెంబర్ 27, ప్రభాతవార్త



వచ్చే సార్వత్రిక ఎన్నికల కోసం పూర్తి స్థాయి ఓటర్ల తుది జాబితాను జనవరి 22న విడుదల చేస్తామని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతి రావు చెప్పారు. అంతకు ముందు ఈ తేదీ జనవరి 5గా ఉందని అన్నారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లో 24వ వారపు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ఓటరు నమోదు కోసం అక్టోబర్ 28 నుంచి డిసెంబర్ 9 మధ్య జిల్లాలో 49649 మంది దరఖాస్తులు చేసుకున్నారని కానీ సరైన ధృవీకరణ పత్రాలు సమర్పించని కారణంగా వాటిలో 2492 దరఖాస్తులు తిరస్కరించినట్లు చెప్పారు. అలాగే వివిధ కారణాలు చూపుతూ 51,270 ఓట్లు తొలగింపు కోసం దరఖాస్తులు వస్తే వాటిని పరిశీలించి 47,327 ఓట్లను తొలగించామని అన్నారు. వాటిలో మృతుల పేరుతో 14982 ఓట్లు ఉన్నాయని, రెండు ఓట్లు కలిగిన 10,040 మంది ఓట్లు కూడా వాటితో కలిపి తొలగించినట్లు చెప్పారు. ప్రస్తుతం ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, ఇతర సవరణల కోసం వచ్చిన క్లైముల పరిశీలన తుది దశకు చేరిందని ఎన్నికల కమీషన్ సూచనల మేరకు వచ్చే నెల 12వ తేదీ నాటికి వాటిని వాటిని పరిష్కరిస్తామన్నారు. ఇంకా అర్హత ఉన్న వారు ఓటు హక్కు పొందేందుకు ఫారం 6ను నేరుగా గానీ, ఆన్లైన్‌లో గానీ ఇప్పుడు కూడా ఇవ్వ వచ్చునని, ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. వాటిని పరిశీలించి, సాధారణ ఎన్నికల నామినేషన్లకు పది రోజుల ముందు ప్రచురించే అనుబంధ (సప్లిమెంట్) జాబితాలో వాటిని చేర్చడం జరుగుతుందని వివరించారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం చెప్పారు. ఈ సమావేశానికి రౌతు శంకర్రావు (వైఎస్ఆర్సిపి), పి.ఎం.జే.బాబు (టిడిపి), గోవింద మల్లిబాబు (కాంగ్రెస్), ఏ.కేశవరావు, జి.రామారావు (బీఎస్పీ) సీ సెక్షన్ సూపరింటెండెంట్ ప్రకాశరావు, తదితరులు హాజరయ్యారు.

## ఆడుదాం ఆంధ్రాను పండుగలా నిర్వహించాలి
### 1 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశకు శ్రీకారం : జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

శ్రీకాకుళం, డిసెంబర్ 27, ప్రభాతవార్త



ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని అన్ని చోట్లా పండుగ వాతావరణంలో నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. బుధవారం ఉదయం ఆయన జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, వైద్య ఆరోగ్య అధికారులు, ఇతర ఉన్నతాధికారులతో ఆడుదాం ఆంధ్ర, జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశ కార్యక్రమాలపై టెలికాన్ఫరెన్స్ మాట్లాడారు. జిల్లాలో 364 సచివాలయాల పరిధిలో అన్ని చోట్లా క్రీడలు మొదలు కావాలని, మొత్తం 1243 మ్యాచ్‌లను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, నూటికి నూరు శాతం ఫలితాలను రాబట్టాలని ఆదేశించారు. అన్ని చోట్లా ప్రేక్షకుల హాజరు కూడా నమోదు చేయాలని, మ్యాచ్ ఆరంభానికి ముందు, ఫలితం తేలిన తర్వాత తప్పనిసరిగా ఆన్లైన్ చేయాలనీ స్పష్టం చేశారు. ఆడుదాం ఆంధ్రకు ఎలాంటి బడ్జెట్ కొరత లేదని అన్ని సచివాలయాలకు అవసరమైన నిధులను జమ చేయడం పూర్తయిందని చెప్పారు. జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ మాట్లాడుతూ క్రీడలు నిర్వహిస్తున్న మైదానాల్లో క్రీడాకారులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని, వాటి ఫోటోలను కూడా ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని సూచించారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశ గురించి మాట్లాడుతూ 2024 జనవరి 1 నుండి ప్రారంభం కానున్న ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ డాక్టర్ల భాగస్వామ్యంతో సచివాలయాల వారీగా ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలన్నారు. శిబిరం పేరు, వైద్యుల పేర్లతో జియో ట్యాగింగ్ చేయాలని స్పష్టం చేశారు. ఆరోగ్యశ్రీ రిఫరల్ సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో ఆర్ వెంకట్రామన్, డిఎస్‌డిఓ కే.శ్రీధర్, సెట్ శ్రీ సీఈవో ప్రసాదరావు, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి వాసుదేవరావు, డీఈవో వెంకటేశ్వర రావు, డిఎంహెచ్ఓ బి.మీనాక్షి, ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ ప్రకాశ రావు తదితరులు ఉన్నారు.

## శోభాయాత్రగా అయోధ్య రాముని అక్షింతలు



ఇచ్ఛాపురం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

ఇచ్ఛాపురం మండలం కేంద్రం నుండి హిందూ ధర్మ పరిరక్షణ సభ్యుల సమక్షంలో ఈరోజు అయోధ్య రాముని అక్షింతలు శోభయాత్రగా టి.బరంపురం, అరకపద్ర, పి.శాసనం, కే శాసనం, జయపురం గ్రామస్తులు మండల కేంద్రంలో శ్రీ కన్యకా పరమేశ్వరాలయం నుండి ఆయా గ్రామ రామభక్తులు ఘనంగా రామ రామ అంటూ అక్షింతలు తీసుకెళ్లారు. అనంతరం సీతారామాలయం టి బరంపురంలో 5గ్రామాలకు సంబంధించి అక్షంతలు రామాలయంలో భద్రపరిచి జనవరి ఒకటవ తేదీ నుండి ప్రతి గడపకు అక్షింతలతోపాటు శ్రీవారి చిత్రపటం అయోధ్య రామాలయ ఆహ్వాన పత్రిక అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, సత్యం, మోహన్ రావు, దుర్యోధన, లోకేష్, శ్రీను, రంగా, వంశీ, తదితర గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## జయరాం మృతదేహం లభ్యం



ఇచ్ఛాపురం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

రట్టి బీచ్‌లో విహారయాత్రకు వెళ్లిన విద్యార్థులు గల్లంతైన సంగతి తెలిసిందే. బెళ్ళుపడకు చెందిన ఆసి జయరాం(13) శవమై తేలాడు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జయరాం బారువా సమీపంలో శవమై కనిపించాడు. మృతదేహానికి హరిపురం పిహెచ్‌సీలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబీకులకు అప్పగించారు. దేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. అంతిమయాత్రలో ప్రజలు పాల్గొన్నారు. జయరాం మృతితో విషాద ఛాయలు అలముకున్నాయి. తండ్రి హరికృష్ణ కుటుంబ సభ్యులను ఓదార్చడం ఎవరితరం కాలేదు. విహారయాత్ర మిగిల్చిన విషాదంలో మృతువుదే 'జయం'

## ముగిసిన జ్ఞాన భారతి వార్షిక క్రీడలు

ఇచ్ఛాపురం, డిసెంబర్27, ప్రభాతవార్త



స్థానిక జ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో గత కొద్దిరోజులుగా వార్షిక క్రీడలు నిర్వహిస్తున్నారు. జూనియర్ సబ్ జూనియర్ సీనియర్ ఇలా ఆరు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. రన్నింగ్, మ్యూజికల్ చైర్, ఇలా అన్ని విభాగంలలో పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సెక్రెటరీ జోహార్ ఖాన్, ట్రస్టీ రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, ఏఓ ప్రేమ్ ఖాన్, హెచ్ఎం రసీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్ కుమార్, పీఈటీలు పాల్గొన్నారు.

## పురుషోత్తపురంలో ఆడదాం ఆంధ్ర పోటీలు



ఇచ్ఛాపురం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధి పురుషోత్తపురం ఉన్నత పాఠశాల ఆవరణలో ఆడదాం ఆంధ్ర పోటీలు నిర్వహించారు. కబడి ఖోఖో పోటీలు నిర్వహించారు. కమీషనర్ నల్లి రమేష్ పోటీలను పరిశీలించారు. సచివాలయం సిబ్బంది, ఆర్పీలు, వాలంటీర్లు పిఈటిలు పోటీలు పర్యవేక్షించారు.

## ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేయాలి ... న్యాయవాదుల రిలే నిరాహార దీక్ష




ఆముదాలవలస, డిసెంబర్ 27, ప్రభాతవార్త

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ 27/2023ను రద్దు చేయాలని జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఆముదాలవలస బార్ కౌన్సిల్ అధ్యక్షులు కణితి విజయలక్ష్మి భాయ్ డిమాండ్ చేశారు. భూ హక్కుల చట్టం చట్టం జీవో నంబర్ 512 ను గెజిట్ నోటిఫికేషన్ విడుదల న్యాయవాదులకు గొడ్డలి పెట్టుగా ఉందని తక్షణమే ప్రభుత్వం పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం కోర్టు కార్యాలయావరణంలో నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఈ చీకటి చట్టాన్ని తెచ్చారని విమర్శించారు. ప్రజల భూములు, స్థిరాస్తి హక్కులను, న్యాయవ్య వస్థ పరిధి నుండి (సివిల్ కోర్టులు) తొలగించి రాజకీయ దళారీ కబ్జాదారులకు అప్పగించడమే దీని ముఖ్య ఉద్దేశమని విమర్శించారు. ఇటువంటి చీకటి చట్టాలను రద్దు చేసేంత వరకు నిరసనల ఆందోళన కొనసాగిస్తామని వివరించారు. ఈ దీక్ష కార్యక్రమంలో సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## జెన్నఘాయే వాసి ఇరాన్‌లో మృతి



కంచిలి, డిసెంబర్ 27, ప్రభాతవార్త

మండలం జెన్నఘయ్ గ్రామానికి చెందిన ఉమ్మడి సింహాచలం ఇరాన్‌లో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇరాన్ దేశంలో మర్చంట్ నేవీ ఉద్యోగంలో భాగంగా షిప్పులో ఉద్యోగం చేస్తున్నాడు. మూడు రోజుల క్రితం షిప్పు సముద్రం మధ్యలో తిరగబడి మునిగి పోవడంతో సింహాచలంతో పాటు మరో ఇద్దరు ఆంధ్ర రాష్ట్రానికి చెందినవారు మృతి చెందారు. అయితే ఈ విషయాన్ని సింహాచలం స్నేహితులు కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో వారు జిల్లా ఎంపీ రామ్మోహన్ నాయుడుతో బుధవారం జరిగిన విషయాన్ని తెలియజేశారు. సింహాచలం మృతదేహాన్ని ఎలాగైనా స్వదేశం రప్పించాలని కోరారు. దీంతో రామ్మోహన్ నాయుడు కేంద్ర విదేశాంగ మంత్రితో ఫోన్లో మాట్లాడి మృత దేహన్ని స్వదేశం తెప్పించాలని కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించినట్లు సింహాచలం కుటుంబ సభ్యులకు సభ్యులకు తెలియజేశారు. వార్త బోర్డు కంచిలి తెలుగుదేశం పార్టీ నాయకులు మాదిన రామారావు, మద్దిల కేశవరావు కూడా ఉన్నారు.

## వైసీపీ పార్టీని వీడి తెదేపాలో 350 మంది చేరిక



వంగర, డిసెంబర్ 27, ప్రభాతవార్త

మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజక వర్గం ఇన్‌చార్జి కోండ్రు మురళీ మోహన్ ఆధ్వర్యంలో వంగర మండలం కొండచాకరాపల్లి గ్రామంలో మాజీ ఎంపీటీసీ బెవర రమేష్ ఆధ్వర్యంలో 350 మంది వైసీపీ పార్టీని వీడి తెదేపాలో చేరారు. వీరిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి కోండ్రు మురళీ మోహన్ పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కోండ్రు మురళీ మోహన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు పూర్తిగా కుంటుపడ్డా యన్నారు. అధికారంలోకి వస్తే జాబ్ క్యాలండర్ అని, సీపీఎస్ రద్దు అని, విద్యుత్ ఛార్జీలు పెంచనని, మద్యాన్ని పూర్తిగా నిషేధిస్తానని చెప్పిన జగన్ ఇప్పుడు ఏంచేస్తున్నాడు. సీఎం జగన్ చెప్పేదొకటి, చేసేదొకటని ప్రజలకు పూర్తిగా అర్థమైందన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి అసమర్ధ పాలనతో ఆంధ్ర ప్రజల్ని సర్వ నాశనం చేశారన్నారు. రాష్ట్రంలో అన్యాయాలు, అక్రమాలు, దోపిడీలు విపరీతంగా పెరిగాయని దుయ్యబట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ నిధులను దారిమళ్లించడంతో పాటు రాష్ట్రాన్ని సంక్షోభంలోకి వైసీపీ ప్రభుత్వం నెట్టిందన్నారు.

## రాజాం వైసిపి స్థానం ఎవరికి దక్కేను!
### సెట్టింగ్ ఎమ్మెల్యే కా.. డా.రాజేష్‌కా.. అయోమయంలో నియోజకవర్గ ప్రజలు.. తెర లేపేది ఎప్పుడు

రాజాం, డిసెంబర్ 27, ప్రభాతవార్త



రాజాం నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడుకు కేటాయించడంతో మూడు పర్యాయములుగా స్థానిక ఎమ్మెల్యేగా కంబాల జోగులు కొనసాగుతున్నారు. జోగులు హయాంలో ఇంతవరకు స్థానికంగా ఎటువంటి అభివృద్ధి పనులు జరగలేదు, ముఖ్యంగా రహదారి విస్తీర్ణం విషయంలో ప్రజలు విసిగి వేసారి పోయారు. రాజాం నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడుకు కేటాయించడంతో మూడు పర్యాయములుగా స్థానిక ఎమ్మెల్యేగా కంబాల జోగులు కొనసాగుతున్నారు. జోగులు హయాంలో ఇంతవరకు స్థానికంగా ఎటువంటి అభివృద్ధి పనులు జరగలేదు. ముఖ్యంగా రహదారి విస్తీర్ణం విషయంలో ప్రజలు విసిగి వేసారి పోయారు. మాకు ఈ ఎమ్మెల్యే వద్దు బాబోయ్ అంటూ ప్రజల నుంచి ఎక్కువగా గుసగుసలు వినిపిస్తున్నాయి. రాజాం వైసిపి స్థానాన్ని మార్చకపోతే ఇక్కడ ఇబ్బందులు పడక తప్పదు అని స్థానికులు తెగేసి చెబుతున్నారు. ఇదే క్రమంలో వైసిపి పార్టీని రాజాం నియోజకవర్గం ఎస్సీ రిసర్వుడుకు కేటాయించడంతో మూడు పర్యాయాలుగా స్థానిక ఎమ్మెల్యేలుగా కంబాల జోగులు కొనసాగుతున్నారు. జోగులు హయాంలో ఇంతవరకు స్తానికంగా ఎటువంటి అభివృద్ధి పనులు జరగలేదు. ముఖ్యంగా రహదారి విస్తీర్ణం విషయంలో ప్రజలు విసిగి వేశారి పోయారు. మాకు ఈ ఎమ్మెల్యే వద్దు బోబోయ్ అంటూ ప్రజల నుంచి ఎక్కువగా గుసగుసలు వినిపిస్తున్నాయి. రాజాం వైసీపీ స్థానాన్ని మార్చకపోతే ఇక్కడ ఇబ్బందులు పడక తప్పదు అని స్థానికులు తెగేసి చెబుతున్నారు. ఇదే క్రమంలో వైసీపీ పార్టీని నమ్ముకుని ఈ మధ్యకాలంలో మాజీ ఎమ్మెల్యే తలే భద్రయ్య తనయుడు ప్రముఖ వైద్యులు డాక్టర్ తలే రాజేష్ జగన్మోహన్ రెడ్డి హయంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. రాజేష్ నియోజవర్గంలో ఉన్న నాలుగు మండలాలకు చెందిన వైసిపి కార్యకర్తలతో, నాయకులతో సమావేశాలకు, స్వచ్ఛంద సేవ చేయుటకు పాల్గొనడంతో ప్రజల్లో మంచి బలం చేకూరి సత్సంబంధాలతో ముందుకు దూసుకుపోవడంతో, నియోజకవర్గంలో రాజేష్ తన గ్రాఫ్ అంతకంతకు పెరిగిపోతుంది. రాజాం స్థానం జోగులుకా డాక్టర్ రాజేష్ కా అనేది కొద్దిరోజులో తెలిసిపోతుంది. మాకు ఈ ఎమ్మెల్యే వద్దు బాబోయ్ అంటూ ప్రజల నుండి ఎక్కువగా గుసగుసలు వినిపిస్తున్నాయి.

28-12Pg10exHMNWJQEBVR:Layout 1 1/1/02 6:25 AM Page 1



# సెంచూరియన్ హీరో రాహుల్!




**సెంచూరియన్:** దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలిటెస్ట్‌లో టీమిండియా బ్యాటర్ కెఎల్‌రాహుల్ ఇన్నింగ్స్‌ను వెటరన్ ఆటగాళ్లు పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. తాజాగా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్‌కూడాఈ ఇన్నింగ్స్‌కు ఫిదా అయ్యాడు. బౌలర్లకు పూర్తి అనుకూలంగా ఉన్న పిచ్‌పై రాహుల్ మంచి షాట్లతో అలరించాడని అన్నాడు. ఎక్స్‌వేదికగా ట్వీట్‌చేస్తూ లాఫ్టెడ్ డ్రైవ్‌లు, దూకుడైన ఫుల్‌షాట్లు, గోడకట్టినట్లున్న డిఫెన్స్ అద్భుతమైన స్థిరత్వం ఇలా రాహుల్ ఇన్నింగ్స్‌లో అన్నీ ఉన్నాయి. జట్టుకు అవసరమైన సమయంలో అసాధారణ ఆటతీరును చూపించాడని అన్నాడు. ఓపెనర్‌గా రాహుల్‌కు ఉన్న అనుభవం అమూల్యమైనదని టీమిండియా మాజీ బ్యాటర్ సంజయ్ బంగర్ అన్నాడు. తొమ్మిదేళ్ల టెస్ట్ కెరీర్‌లో రెండోసారి మాత్రమే రాహుల్ తొలిమూడుస్థానాలుకాకుండా కింది పొజిషన్‌లో బ్యాటింగ్‌కు దిగాడు. ఈ అంశాన్ని బంగర్‌ప్రస్తావిస్తూ కొత్త బంతిని ఎదుర్కొనడంలో ఆతడికి ఆతడే సాటి అని అన్నాడు. ఆ అనుభవం అత్యంత అమూల్యమైనది 1-6 స్థానాల్లో ఎక్కడైనా రాహుల్ బానయటింగ్‌చేయగలడని అదే ఆతడిని వెల్‌రౌండెడ్ ఆటగాడిగా మార్చిందన్నాడు. తొలిటెస్ట్ రెండోరోజు ఆటలో భారత్ 245 పరుగులకు తొలి ఇన్నింగ్స్ ముగించింది. 92 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయినపుడు రాహుల్ బ్యాటింగ్‌కు దిగాడు. ఈ ఇన్నింగ్స్‌లో ఆతడు 137 బంతుల్లో 101 పరుగులుచేసాడు. వీటిలో 14ఫోర్లు, నాలుగు సిక్స్‌లున్నాయి. పదో వికెట్‌గా ఆతడు వెనుదిరిగాడు.

## సొంతగడ్డపై సెంచరీచేసిన డీన్ ఎల్గార్

### ఇన్నింగ్స్‌లో భారత్‌పై నాలుగు పరుగుల ఆధిక్యం



**సెంచూరియన్:** టీమిండియాతో తొలిటెస్టులో దక్షిణాఫ్రికా బ్యాటర్ డీన్ ఎల్గార్ సెంచరీతో చెలరేగాడు. కఠినమైన పిచ్‌పై వికెట్‌పడకుండా జాగ్రత్తపడుతూనే మంచి ఇన్నింగ్స్‌తో భారత బౌలర్లకు కొరకరానికొయ్యగా మారాడు. ఫేర్‌వెల్ సిరీస్‌లో 140 బంతుల్లోనే వంద పరుగుల మార్కు అందుకుని తన కెరీర్‌లో మూడో అతి వేగవంతమైన సెంచరీ నమోదుచేసాడు. టీమిండియా ఇన్నింగ్స్ 245 పరుగులతో ముగిసిన తర్వాత బరిలోకి దిగిన సౌతాఫ్రికాను భారతపేసర్ మహ్మద్ సిరాజ్ ఆదిలోనే దెబ్బకొట్టాడు. ఓపెనర్ ఐడెన్ మార్‌క్రమ్‌ను ఐదు పరుగులకే పెవిలియన్‌కు పంపించాడు. అయితే ఎల్గర్ ఆ సంతోషాన్ని మరీ ఎక్కువ సేపు నిలవనీయలేదు. యువప్లేయర్ టోనీ డీజోర్జితో కలిసి నిలకడగా ఆడుతూస్కోరు బోర్డును ముందుకు నడిపాడు. కానీ జస్‌ప్రీత్‌బుమ్రా దెబ్బకు టోనీ 28, కీగాన్ పీటర్సన్ రెండు పరుగులకు ఔఇట్ అయ్యారు. సౌతాఫ్రికా మరో రెండు వికెట్లు నష్టపోయింది. ఈనరకమంలోనే యువ బానయటర్ డేవిడ్ బెడింగ్హామ్‌తోచక్కగా ఆడాడు. స్కోరు పెంచుకుంటూ 42.1 ఓవర్‌వద్ద భారత పేసర్ శార్దూల్‌ఠాకూర్ బౌలింగ్‌లో ఫోర్‌బాది శతకం పూర్తిచేసాడు. టెస్టుల్లో ఎల్గార్‌కు ఇది 14వ శతకం. టీమిండియాతో సిరీస్ తర్వాత రిటైర్ అవుతున్న క్రమంలోసెంచరీ బాదడంతో ఈవెటరన్ ఓపెనర్ సంతోషానికి అవధుల్లేకుండాపోయాయి. ఎల్గర్ సెంచరీ సెలబ్రేషన్స్ చేసుకుంటున్న సమయంలో స్లిప్స్‌లో ఫీల్డింగ్‌చేస్తున్న స్టార్ విరాట్‌కోహ్లీచప్పట్లతో ఆతడిని అభినందించాడు. తదనంతరం దక్షిణాఫ్రికా 61.3 ఓవర్లలో 249/4 స్కోరుతో నిలకడగా ఆడుతోంది. భారత్‌పై ప్రొటీస్‌జట్టు నాలుగుపరుగుల ఆధిక్యంలో నిలిచింది. పరుగులు మాత్రమే.



## చిన్నారి అభిమాని కోరికతీర్చిన కోహ్లీ

**సెంచూరియన్:** దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్ ఆడుతున్న మ్యాచ్‌లో విరాట్‌కోహ్లీ ఒకచిన్నారి అభిమాని కోరిక తీర్చాడు. ఆ బాలుడు విరాట్‌కోహ్లీ సంతకం కోసం స్టేడియంలోకి వచ్చాడు. అదికూడా ఆర్సీబీ జెర్సీ చేతపట్టుకుని వచ్చాడు. ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ మార్క్ నికొలస్ ఆ కుర్రాడిని కోహ్లీ వద్దకు తీసుకొచ్చాడు. ఇది గమనించిన కోహ్లీ ఆకుర్రాడితో మాట్లాడాడు. ఆతడు తీసుకువచ్చిన ఆర్సీబీ జెర్సీపై సంతకం చేసి ఇచ్చాడు. తర్వాతయువఫ్యాన్‌మార్క్ నికొలస్‌తో కలిసి ఫోటోకు ఫోజిచ్చాడు. మ్యాచ్ సందర్భంగా కోహ్లీతోకలిసి బ్రిటన్ క్రికెటర్ నికొలస్‌కూడా ఎంజాయ్‌చేసాడు. మొత్తంగా 63.4 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి సౌతాఫ్రికా 253 పరుగులుచేసి భారత్‌పై ఎనిమిది పరుగులు ఆధిక్యంతో ఉంది.



## భర్త మంచి అబ్బాయి కావాలనుకుంటున్నా: స్మృతి మంధాన

**న్యూఢిల్లీ:** భారత మహిళా జట్టు స్టార్‌ప్లేయర్ స్మృతి మంధానక్రికెట్ లవర్స్‌కు చిరపరిచితమే. ఆటతోపాటు తన అందంతోనూ స్మృతి అభిమానులను సంపాదించుకుంది. స్టైలిష్ షాట్లతో పరుగుల వరద పారిస్తూ గత కొన్నేళ్లుగా టీమిండియా విజయాల్లో కీలకంగా నిలిచింది. ఇంగ్లండ్, ఆస్ట్రేలియాలపై టీమిండియా మహిళా జట్టు విజయాల్లోనూ మంధానపాత్ర కీలకం. అయితేకౌన్‌బనేగా కరోడ్‌పతికి స్మృతి తాజాగా వెళ్లింది. తాను క్రికెటర్‌గా రావడానికి కారణాలువివరిస్తూ తన కాబోయే భర్తకు ఉండాల్సిన క్వాలిటీస్,రైట్ హ్యాండర్ అయిన తాను లెఫ్ట్‌హ్యాండర్‌గా ఎలా మారిందన్న అంశాలను వివరించింది. వికెట్‌కీపర్ ఇషాన్ కిషన్‌కూడా స్మృతితో కలిసి పాల్గొన్నాడు. తనభర్త మంచి అబ్బాయి కావాలని, కేరింగ్‌గా ఉండాలని,క్రికెట్ ఆసకినత ఉండాలని, ఈ రెండూ క్వాలిటీస్ పక్కాగా ఉండాలని చెప్పింది. నాపరిస్థితిని ఆటను అర్థంచేసుకునేవాడే నాకాబోయే భర్త అని వివరించింది. ముందు కాసేపు సిగ్గుపడటంతో పక్కనే ఉన్న ఇషాన్‌కిషన్ నవ్వు ఆపుకోలేకపోయాడు. అయినా తడబడకుండా స్మృతి సమాధానాలిచ్చింది. మానాన్న, సోదరుడు ఇద్దరూ క్రికెటర్లేనని, తన పిల్లలను క్రికెటర్లనుచేయాలని నాన్న ప్రోత్సాహంతోనే క్రికెటర్‌గా మారానని, అన్నతో కలిసి ప్రాక్టీస్‌కువెళ్లేదానినని, నెట్స్‌లో వెనుక నిలుచుని చూస్తూ బ్యాటింగ్ నేర్చుకున్నట్లు తెలిపింది.




## కివీస్‌పై చెలరేగుతున్న బంగ్లా టీమ్!

**మెల్‌బోర్న్:** బంగ్లాదేశ్ వరుస సంచలనాలతో దూసుకుపోతోంది. ఇటీవలే తొలి వన్డేవిక్టరీ సాధించిన జట్టు ఈరోజు తొలి టి20 గెలుపు సాధించింది. మెక్లిన్‌పార్క్ వేదికగాజరిగిన తొలి టి20లో ఐదు వికెట్ల తేడాతో విజయం నమోదుచేసింది. మూడు టి20ల సిరీస్‌ను 1-0తో ఘనంగా బోణీ కొట్టింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కివీస్‌నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 134 పరుగులుచేసింది. బంగ్లాబౌలర్ల ధాటికి ఒక్కపరుగుకే కివీస్ మూడు వికెట్లునష్టపోయింది. సీఫర్ట్, ఫిన్ అలెన్,గ్లెన్‌ఫిలిప్స్ వరుసగా పెవిలియన్‌కు చేరారు. ఆకాసేపటికే డారెల్ మిచెల్ 14 పరుగులుచేసి ఔట్ అయితే చాప్‌మన్ 19 పరుగులకే ఔట్ కావడంతో 50 పరుగులకే కివీస్ సగం వికెట్లు నష్టపోయింది. శాంట్నర్ 23, మిల్నే 16 పరుగులతో నీషమ్ 48 పరుగులతో స్కోరునడిపించాడు. బంగ్లా బౌలర్లలో షోరిపుల్‌మూడు వికెట్లు మెహది హసన్ ముస్తాఫిజుర్‌లు చెరో రరెండు వికెట్లు తీసారు. తంజిమ్ హసన్, హోస్సేన్ చెరొక వికెట్‌తీసారు.బంగ్లాదేశ్ ఐదు వికెట్లు నష్టపోయి 18.4 ఓవర్లలోనే లక్ష్యంఛేదించింది. ఓపెనర్ లిట్టన్‌దాస్ 42, చివరివరకూ క్రీజులో నిలిచి జట్టుకు విజయం తెచ్చాడు. కివీస్ బౌలర్లు వరుసగా వికెట్లుసాధిస్తూ ఒత్తిడి తెచ్చినా లిట్టన్ స్కోరు బోర్డుముందుకునడిపించాడు. బంగ్లా బ్యాటర్లలో సౌమ్య సర్కార్ 22, హ్రిదోయ్ 19, నజ్ముల్ 19 మెహదీహసన్ 19 రోనీ పదిపరుగులుచేసారు. కివీస్‌బౌలర్లలో సౌథీ,మిల్నే,నీషమ్, బెన్, శాంట్నర్‌లు తలో వికెట్‌తీసారు.

## పట్టుబిగించిన ఆసీస్..చెలరేగిన ప్యాట్‌కమిన్స్!



**మెల్‌బోర్న్:** పాకిస్థాన్‌తోజరుగుతున్న రెండో టెస్టులో ఆస్ట్రేలియా పట్టు బిగించింది. కెప్టెన్ పాట్ కమిన్స్ 3/37పరుగులతోనిప్పులు చెరగడంతో రెండోరోజు ఆటముగిసే సమయానికి పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో 55 ఓవర్లలో ఆరువికెట్లు 194 పరుగులుమాత్రమే చేయగలిగింది. ఓపెనర్ అబ్దుల్లా షఫీక్ 109 బంతుల్లో ఐదు ఫోర్లతో 62చేస్తే షాన్ మసూద్ 76 బంతుల్లో మూడు ఫోర్లు సిక్స్‌తో 54 పరుగులుచేసాడు. మిగిలిన బ్యాటర్లంతా విఫలం అయ్యారు. బాబర్ ఆజమ్ ఒకటి, ఇమామ్ ఉల్ హక్ పది, సౌద్ షకీల్ 9, ఆఘా సల్మాన్ ఐదు పరుగులతో దారుణంగా విఫలం అయ్యారు. క్రీజులో మహ్మద్ రిజ్వాన్ 29 పరుగులతో బ్యాటింగ్‌చేస్తున్నాడు. అమెర్ జమాల్ రెండు పరుగులతో బ్యాటింగ్‌లోఉన్నారు. ఆసీస్ బౌలర్లలో ప్యాట్‌కమిసన్స్ మూడు వికెట్లకు తోడుగా నాథన్ లయన్ రెండు వికెట్లు తీసాడు. జోష్ హేజిల్‌వుడ్‌కు ఒక వికెట్ దక్కింది. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 187/3తో రెండోరోజు ఆట ప్రారంభించిన ఆసీస్ 318 పరుగులకు ఆలౌట్ అయింది. లబుషేన్ 63 పరుగులు, ఉస్మాన్ ఖవాజా 42, మిచెల్‌మార్ష్ 41, డేవిడ్ వార్నర్ 38 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడారు. పాకిస్థాన్ బౌలర్లలో అమెర్‌జమాల్ మూడు వికెట్లు తీయగా హసన్ ఆలీ, మిర్ హంజా, షాహిన్‌షా ఆఫ్రిది రెండేసి వికెట్లు తీసారు. తొలి ఇన్నింగ్స్‌ప్రారంభించిన పాక్‌కు ఆదిలోనే గట్టిషాక్ తగిలింది. నాథన్ లయన్ బౌలింగ్‌లో ఇమామ్ ఉల్‌హాఖ్ కానయచౌట్‌గా క్రీజును వీడాడు. ఈపరిస్థితుల్లో అబ్దుల్లా షఫీక్, షాన్‌మసూద్ జట్టునున ఆదుకున్నారు. 90 పరుగుల భాగస్వామ్యంతోక్రీజులో పాతుకున్న ఈ జోడిని కమిన్స్ విడదీసాడు. సెంచరీ దిశగా వెళుతున్న అబ్దులా షఫీక్‌ను 62 పరుగులవద్ద పెవిలియన్ చేర్చాడు. ఆవెంటనే బాబర్ ఆజమ్‌ను ఒకే ఒక్కపరుగుతో క్లీన్ బౌల్డ్‌చేసాడు. ఈ బాల్‌కు బాబర్ ఆజమ్ బితనతరపోయాడు. సౌద్‌షకీల్ తొమ్మిది పరుగులవద్ద హేజిల్‌వుడ్ క్లీన్‌బౌల్డ్‌చేయగా ఆఘా సల్మాన్‌ను కమిన్స్ కీపర్‌క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు.

## వాణిజ్యం

# ఆపిల్‌కు షాకిచ్చిన జో బైడెన్

**వాషింగ్టన్, డిసెంబరు 27:** అమెరికాకు చెందిన టెక్ దిగ్గజం ఆపిల్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ కంపెనీకి చెందిన రెండు స్మార్ట్ వాచ్‌లపై విధించిన నిషేధాన్ని ఎత్తివేసేందుకు బైడెన్ సర్కారు నిరాకరించింది. దీంతో అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం నుంచి ఆ వాచ్‌ల విక్రయాలపై నిషేధం అమల్లోకి వచ్చింది. అమెరికాలో 'న్యూఇయర్ హాలిడే' ఈ నిషేధం పడడంతో ఆపిల్ భారీగా నష్టపోయే అవకాశముంది. ఆపిల్ ఇటీవల విడుదల చేసిన సిరీస్9, అల్ట్రా 2 వాచ్‌లకు పేటెంట్‌సమస్య ఎదురైంది. వీటిల్లోని బ్లడ్‌ఆక్సిజన్ స్థాయిలను కొలిచే ఫీచర్ విషయంలో తమ పేటెంట్‌ను ఆపిల్ ఉల్లంఘించిందంటూ 'మాసిమో కార్పొరేషన్', మరో కంపెనీ దావా వేశాయి. దీంతో ఈ రెండు మోడళ్లపై ఇంటర్నేషనల్ ట్రేడ్ కమిషన్ (ఐటిసి) అక్టోబరులో నిషేధం విధించింది. అయితే దీనిని పునఃసమీక్షించేందుకు 60 రోజుల గడువు విధించింది. ఈ నిషేధాన్ని తొలగించేలా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కు వీటో అధికారం ఉంది. కానీ ఆపిల్ విషయంలో జోక్యం చేసుకునేందుకు వైట్ హౌస్ తాజాగా నిరాకరించింది. మరోవైపు ఈ వాచ్ మోడళ్లపై నిషేధం విధిస్తూ ఐటిసి తీసుకున్న నిర్ణయంలో యుఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ కేథరన్ తాయ్ ఎలాంటి మార్పులు చేయలేదని అధికారులు వెల్లడించారు. దీంతో వీటి విక్రయాలపై డిసెంబరు 26 నుంచి నిషేధ్నాలు అధికారికంగా అమల్లోకి వచ్చినట్లయింది.కాగా ఐటిసి ఆదేశాల నేపథ్యంలో ఇప్పటికేఅమెరికాలో ఈ రెండు రకాల వాచ్‌ల విక్రయాలను ఆపిల్ నిలిపివేసింది. డిసెంబరు 21న ఆన్‌లైన్ స్టోర్, డిసెంబరు 24 నుంచి రిటైల్ స్టోర్లలో వీటిని తొలగించింది. క్రిస్మస్, న్యూఇయర్ హాలిడే సీజన్ కావడంతో ఈ నిషేధం ఆపిల్‌పై ఆర్థికంగా ప్రతికూల ప్రభావం చూపనుంది. ఈ సీజన్‌లో కంపెనీ విక్రయాలు 300-400 మిలియన్ డాలర్ల మేర తగ్గే అవకాశాలున్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. మరోవైపు ఈ నిషేధంపై యాపిల్ స్థానిక కోర్టులో ఎమర్జెన్సీ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. పేటెంట్ వివాదంపై తామువేసిన అప్పీల్‌పై తుది నిర్ణయం వచ్చేదాకా ఈ రెండు మోడళ్లను విక్రయించేందుకు అనుమతించాలని దానిలో కోరింది. నిషేధంపై స్టే ఇవ్వకపోతే తమకు భారీ నష్టం వాటిల్లుతుందని తెలిపింది. అయితే దీనిపై కోర్టు ఇంకా ఎలాంటి ఆదేశాలివ్వలేదు. ఈ పరిణామాలతో మంగళవారం నాటి ట్రేడింగ్‌లో ఆపిల్ షేర్లు స్వల్పంగా కుంగాయి.



## విప్రో ఉద్యోగులకు ఫ్లెక్సిబుల్ వర్క్ ప్లేస్..

**ముంబై, డిసెంబరు 27:** యేడాది చివరికి వచ్చిన వేళ మళ్లీ ప్రపంచంపై తన పంజా విసిరింది. కొత్త వేరియంట్ విస్తృతంగా వ్యాప్తి చెందుతున్న వేళ కేసుల పెరుగుదలతో పాటు మరణాలు నమోదవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో రోజురోజుకూ కరోనా విజృంభణతో అనేక రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను అప్రమత్తం చేస్తున్నాయి. అలాగే వ్యాపార సంస్థలు కూడా తమ ఉద్యోగుల భద్రత, ఆరోగ్యంపై ఎక్కువగా దృష్టిసారిస్తున్నాయి. ఈ క్రమంలో దేశంలోని టాప్ ఐటి కంపెనీల్లో ఒకటిగా ఉన్న విప్రో తన ఉద్యోగులు వైరస్ బారిన పడకుండా చూసేందుకు చర్యలు చేపడుతోంది. తాజాగా విప్రో తన ఉద్యోగులకు ఫ్లెక్సిబుల్ వర్క్ ప్లేస్ విధా




నాన్ని అవలంభిస్తున్నట్లు స్పష్టం చేసింది. క్లయింట్ల అవసరాలకు అనుగుణంగా టెక్కీల భద్రత, ప్రతిభావంతుల వృత్తిపరమైన వృద్ధికి భరోసా ఇస్తూనే తన ఉద్యోగుల శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇచ్చేందుకు సౌకర్యవంతమైన కార్యాలయ విధానాన్ని అవలంభించాలని నిర్ణయించింది. దీనికి ముందు నవంబర్ నుంచి పూర్తిగా వ్యాక్సినేషన్ చేసుకున్న ఉద్యోగులను వారానికి మూడు రోజుల పాటు ఆఫీసులకు రావాల్సిందిగా కంపెనీ ఆదేశించిన విషయం విదితమే. అలాగే కంపెనీ స్థానిక ప్రభుత్వాల ఆదేశాలకు అనుగుణంగా అవసరమైన జాగ్రత్తలు పాటిస్తున్నట్లు కంపెనీ వెల్లడించింది. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా కరోనా కొత్త వేరియం జెఎన్1 కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. డిసెంబరు 23న కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం దేశంలో 752 కరోనా వైరస్ కేసులు ఒకే రోజు నమోదయ్యాయి. తెలుగు రాష్ట్రాల పరిస్థితులను పరిశీలిస్తే డిసెంబరు 26న రెండు కరోనా మరణాలు హైదరాబాద్‌లో నమోదయ్యాయని వార్తలు వచ్చాయి. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఎలా ముందుకు వెళ్లాలనే మార్గదర్శకాలను ఇతర టెక్ దిగ్గజాలు వెల్లడించలేదు.

## అదానీ చేతికి మరో కంపెనీ

**ముంబై, డిసెంబరు 27:** అదానీ గ్రూప్ పవర్ రంగంలో వేగంగా విస్తరణను కొనసాగిస్తోంది. ఈ క్రమంలోనే గౌతమ్ అదానీ మరో కంపెనీని విజయవంతంగా దక్కించుకున్నారు. వివరాల్లోకి వెళితే, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్ కంపెనీ తాజాగా హాల్వాద్ ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్ 100శాతం వాటాను కొనుగోలు చేసేందుకు మార్గం సుగమంఅయ్యింది. ఈ రెండు సంస్థల మధ్య కొనుగోలు ఒప్పందంపై సంతకాలు పూర్తయ్యాయి. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ ఈ కంపెనీని పిఎఫ్‌సి కన్సల్టింగ్ లిమిటెడ్ నుంచి కొనుగోలు చేస్తోంది. ఈ వార్తలు బయటకు రావడంతో అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ షేర్లు దాదాపు 3శాతం పెరిగి రూ.1082.40కి చేరుకున్నాయి.




హాల్వాద్ టాన్స్‌మిషన్ లిమిటెడ్ ఒక స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్‌పివి). దీనిని పిఎఫ్‌సి కన్సల్టింగ్ లిమిటెడ్ రూపొందించింది. ఫేజ్ 3 పార్ట్ ఎ ప్యాకేజీ కింద ఖవ్రా రెన్యూవబుల్ ఎనర్జీ పార్క్ నుంచి 7 జిడబ్ల్యు పునరుత్పాదక శక్తిని రవాణా చేయడం దీని లక్ష్యం. టారిఫ్ బేస్డ్ కాంపిటేటివ్ బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా అదానీ గ్రూప్ కంపెనీ ఈ ప్రాజెక్టును గెలుచుకుంది. రాబోయే 24 నెలల్లో కంపెనీ ఈ ప్రాజెక్టును ప్రారంభించనుందని అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ ఎక్చేంజ్ ఫైలింగ్‌లో వెల్లడించింది. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ సుమారు 301 కిలోమీటర్ల మేర ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టును నిర్మించడానికి, స్వంతం చేసుకోవడానికి, నిర్వహించడానికి 3000 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టనుంది.

## వడ్డీరేట్లు సవరించిన యాక్సిస్ బ్యాంకు

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** ప్రైవేట్ రంగ దిగ్గజం యాక్సిస్ బ్యాంకు తన ఫిక్స్‌డ్ డిపాజిట్ రేట్లను సవరించింది. రూ.2 కోట్ల కంటే తక్కువ మొత్తం ఎఫ్‌డిలపై అత్యధికంగా 7.10 శాతం వడ్డీ ఇవ్వనున్నట్లు అధికారిక వెబ్‌సైట్‌లో పేర్కొంది. సీనియర్ సిటిజన్లు గరిష్టంగా 7.75శాతం వడ్డీ రాబడిని పొందనున్నారు. సవరించిన రేట్ల ప్రకారం, 7 రోజుల నుంచి 10 యేళ్ల మధ్య ఎఫ్‌డిలకు 3శాతం నుంచి 7.10 శాతం వడ్డీ అమలు కానుంది. 7-29 రోజుల డిపాజిట్లకు 3శాతం, 30-45 రోజులకు 4.25శాతం, 61 రోజుల నుంచి 3 నెలలకు 4.50 శాతం, 3-6నెలల మధ్య ఎఫ్‌డిలకు 4.75 శాతం, 6-9నెలలకు 5.75శాతం, 9 నెలల నుంచి యేడాదికి 6శాతం, యేడాది నుంచి 15 నెలలకు 6.70శాతం, 15 నెలల నుంచి 5యేళ్లకు 7.10 శాతం, 5-10 యేళ్లకు 7శాతం వడ్డీ వర్తిస్తుంది. అన్ని కాలవ్యవధులపై సీనియర్ సిటిజన్లకు అదనంగా 0.50శాతం ఎక్కువ వడ్డీఅమలవుతుంది.




## హ్యాపీ ఫోర్జింగ్స్ లిస్టింగ్ సూపర్

**ముంబై, డిసెంబరు 27:** హ్యాపీ ఫోర్జింగ్స్ లిమిటెడ్ కంపెనీ షేర్లు బుధవారం స్టాక్ మార్కెట్లో బలమైన లిస్టింగ్ ద్వారా తన సత్తాను చూపించింది. ఈ క్రమంలో ఐపిఒ బిఎస్‌ఇలో 18శాతం ప్రీమియం రేటు రూ.1001.25 వద్ద జాబితా చేయబడింది. అలాగే ఎన్‌ఎస్‌ఇలో స్టాక్ ఒక్కొక్కటి 17శాతం ప్రీమియం రేటు రూ.1000 వద్ద జాబితా చేయబడింది. వాస్తవానికి ఐపిఒ ఇష్యూ ధరను పరిశీలిస్తే, గరిష్టంగా రూ.850గా కంపెనీ నిర్ణయించింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం ఇది డిసెంబరు 19 నుంచి 21 వరకు బిడ్డింగ్ కోసం తెరవబడింది. ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ పరిశీలిస్తే, రిటైల్ ఇన్వెస్టర్ల కేటగిరీ 15.09 రెట్లు, అధిక నికర విలువ కలిగిన వ్యక్తుల కోటా 62.17 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారుల వాటా 220.48 రెట్లు బుక్ చేయబడింది. తాజా ఐపిఒ నుంచి సేకరించిన నిధులను హ్యాపీ ఫోర్జింగ్స్ పరికరాలు, యంత్రాల కొనుగోలుకు వినియోగించాలని నిర్ణయించింది. కంపెనీ స్థిరమైన రాబడి వృద్ధి, లాభదాయకతను చూపు తోంది. కంపెనీ ఆదాయాలు కూడా భారీగా పెరిగాయి. హ్యాపీఫోర్జింగ్స్ ఫోర్జింగ్ సామర్థ్యంపరంగా 2023 నాటికి దేశంలో అధిక నాణ్యత గల యంత్ర భాగాల తయారీలో నాలుగవ అతిపెద్ద సంస్థగా నిలుస్తోంది. కంపెనీ ఇంజినీరింగ్, ప్రాసెస్ డిజైన్, టెస్టింగ్, తయారీ, మార్జిన్ పెంపొందించే, విలువ-జోడించే వివిధ భాగాలను సరఫరా చేయడంలో నిమగ్నమై ఉంది.




## సరికొత్త గరిష్టాలకు సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, డిసెంబరు 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 702 పాయింట్లు పెరిగి 72,038.43 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 213.40 పాయింట్లు పెరిగి 21,654.75 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి 539 పాయింట్లు, నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచి 158 పాయింట్ల మేర లాభపడ్డాయి. ఈ క్రమంలో బుధవారం సెన్సెక్స్ 72వేల మార్కును అధిగమించగా, నిఫ్టీ కొత్త జీవిత కాల గరిష్టం 21,673.80 పాయింట్లకు చేరింది. ఎన్‌ఎస్‌ఇలో అల్ట్రాటెక్ సిమెంట్స్, హిండాల్కో, బజాజ్ ఆటో, జెఎస్‌డబ్ల్యు స్టీల్, టాటా మోటార్స్, గ్రాసిమ్ ఇండియా, భారతీ ఎయిర్‌టెల్, టాటా కన్స్యూమర్, ఎస్‌బిఐ లైఫ్, ఎస్‌బిఐ, ఇన్ఫోసిస్, ఎల్‌అండ్‌టి, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐషర్ మోటార్స్, డాక్టర్ రెడ్డీస్, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు కంపెనీల షేర్లు లాభాలతో టాప్ గెయినర్లుగా తమ ప్రయాణాన్ని ముగించాయి. ఒఎన్‌జిసి, ఎన్‌టిపిసి, అదానీ ఎంటర్‌ప్రైజెస్, బ్రిటానియా, యుపిఎల్, సిప్లా, అదానీ పోర్ట్స్, టెక్ మహీంద్రా, విప్రో, కోల్ ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.35గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 80.87 డాలర్లుగా ఉంది. ఔన్సు బంగారం ధర 2079 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. సిమెంట్‌కు భారత్‌లో గిరాకీ కొనసాగుతుందంటూ బ్రోకరేజీ సంస్థ నొమురా పలు సిమెంట్ కంపెనీలకు బై రేటింగ్ ఇవ్వడంతో సిమెంట్ కంపెనీల షేర్లు రాణించాయి. ముఖ్యంగా ఈ సెక్టార్‌లో అగ్రగామిగా ఉన్న అల్ట్రాటెక్ సిమెంట్ ఏకంగా 4 శాతం మేర పెరిగింది. కంపెనీ మార్కెట్ విలువ కూడా తొలిసారి 3 లక్షల కోట్ల రూపాయలు దాటింది.



## కొవిడ్ అడ్వాన్స్‌లకు ఇపిఎఫ్ఒ ఒత్తిడి

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** కొవిడ్ సమయంలో తీసుకొచ్చిన కొవిడ్ అడ్వాన్స్ సదుపాయాన్ని ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఇపిఎఫ్ఒ) నిలిపివేసింది. కొవిడ్ వేళ ఉద్యోగులు తమ వైద్య, ఆర్థికఅవసరాలు తీర్చుకునేందుకు ఇపిఎఫ్ఒ ఈ సదుపాయాన్ని తీసుకొచ్చింది. హెల్త్ ఎమర్జెన్సీ జాబితా నుంచి కొవిడ్-19ను ప్రపంచ ఆరోగ్య సంస్థ తప్పించిన నేపథ్యంలో ఈ సదుపాయాన్ని నిలిపివేస్తూ ఇపిఎఫ్ఒ ఈ నిర్ణయం తీసుకుంది. వారం క్రితం ఉద్యోగులతో జరిగిన సమావేశంలో ఇపిఎఫ్ఒ ఈ నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన నోటిఫికేషన్ త్వరలోనే వెలువడనుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. అంటే ఇకపై పిఎఫ్ చందాదారులు కొవిడ్ అడ్వాన్స్ పేరిట భవిష్య నిధి నుంచి సొమ్ములను ఉపసంహరించుకోవడం సాధ్యపడదు. ప్రస్తుతం ఉమాంగ్ యాప్‌లోకి వెళ్లి కొవిడ్ అడ్వాన్స్ ఆప్షన్‌పై క్లిక్ చేస్తే 'సర్వీస్ అందుబాటులో లేదు' అనే సందేశం కనిపిస్తోంది. కొవిడ్ కాలంలో తీసుకొచ్చిన ఈ నాన్ రిఫండబుల్ అడ్వాన్స్ సదుపాయం చాలా మందికి ఉపకరించినా, కొందరు మాత్రం వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకున్నారు. ఈ సదుపాయాన్ని ఇన్నేళ్ల పాటు కొనసాగించడం వల్ల చాలా మంది రిటైర్‌మెంట్ సేవింగ్స్‌పై ప్రభావం పడిందని నిపుణులు చెబుతున్నారు.




2020 మార్చి 28న తీసుకొచ్చిన కొవిడ్ అడ్వాన్స్ సదుపాయాన్ని 2.2 కోట్ల మంది వినియోగించుకున్నారు. రూ.48వేల కోట్లు కొవిడ్ అడ్వాన్స్ రూపేణ ఉపసంహరించుకున్నారని ఇపిఎఫ్‌వార్షిక నివేదిక ద్వారా వెల్లడైంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.